# SOCIAL SCIENCE

## India and the Contemporary World - II

### Textbook in History for Class X

1066

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2024*
*New Impression - 2025*

**DISCLAIMER**
Any form of copying of the content, information and illustrations from this text book is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M S.S. Maplitho. Title Page 220 G.S.M. White Art Card.

**ACKNOWLEDGEMENT :** Providing quality education is the prestigious flagship programme of Government of Andhra Pradesh. We are happy to adapt NCERT curriculum in the state to make Andhra Pradesh as knowledge Society to conquer global opportunities. We express our heartfelt gratitude to NCERT for their meticulously designed resources and pedagogical insights, which have greatly enriched the quality of this textbook. The collaborative spirit and expertise of NCERT have ensured that the content aligns with National Educational Standards fostering meaningful learning experiences for students to achieve class specific learning outcomes in the light of NEP 2020.We also extend our thanks to the entire team involved in designing these textbooks.

**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**

State Council of Educational Research & Training
Andhra Pradesh

## Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాంగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ టాగూర్

## Pledge | ప్రతిజ్ఞ

*India is my country. All Indians are my brothers and sisters.*
*I love my country and I am proud of its rich and varied heritage.*
*I shall always strive to be worthy of it.*
*I shall give my parents, teachers and all elders respect,*
*and treat everyone with courtesy. I shall be kind to animals.*
*To my country and my people, I pledge my devotion.*
*In their well-being and prosperity alone lies my happiness.*

*- Pydimarri Venkata Subba Rao*

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

---

Printed in India
at the A.P. Govt., Text Book Press
Amaravathi, Andhra Pradesh

## Social Science
## India and the Contemporary World - II
## Textbook in History for Class X

# Contents


**Section I: Events and Processes**

| | | | |
|---|---|---|---|
| I. | The Rise of Nationalism in Europe | June | 4 |
| I. | ఐరోపాలో జాతీయవాదం - పురోగతి | జూన్ | 5 |
| II. | Natioalism in India | July | 56 |
| II. | భారతదేశంలో జాతీయవాదం | జులై | 57 |





**Section II: Livelihoods, Economies and Societies**

| | | | |
|---|---|---|---|
| III. | The Making of a Global World | August | 100 |
| III. | విశ్వవ్యాప్త ప్రపంచం రూపుదిద్దుకోవడం | ఆగస్టు | 101 |
| IV. | The Age of Industrialisation | September | 152 |
| IV. | పారిశ్రామిక యుగం | సెప్టెంబర్ | 153 |





**Section III: Everyday Life, Culture and Politics**

| | | | |
|---|---|---|---|
| V. | Print Culture and the Modern World | October | 200 |
| V. | ముద్రణా సంస్కృతి ఆధునిక ప్రపంచం | అక్టోబర్ | 201 |




G5C9A9

Teacher Corner

T1Y3Z5

Student Corner

# LEARNING OUTCOMES

**The Students will be able to**

## 1. THE RISE OF NATIONALISM IN EUROPE

1. Define the concepts such as nationalism, colonialism and democracy.
2. Analyse how the French Revolution influenced European countries in the formation of nation-states.
3. Describe how imperialism led to World War - I.
4. Explain how nationalism emerged and led to the formation of nation - states in Europe and other countries.

## 2. NATIONALISM IN INDIA

1. Explain various important events in the Indian National Movement.
2. Analyse the relationship between the print culture and the growth of nationalism in India.
3. Identify the characteristics of Indian nationalism by learning about the Non-Cooperation and the Civil Disobedience Movements.
4. Appreciate the efforts made to foster a sense of collective belonging.

## 3. THE MAKING OF A GLOBAL WORLD

1. Recognise the economic, political, cultural and technical transformations that have revolutionized the world.
2. Explain the negative effects of colonialism on the livelihoods of colonized people.
3. Explain the concept of globalization as a historical process and its evolution over time.
4. Discusse how globalization is experienced differently by different social groups.
5. Assess the impact of Indian indentured labour and their contribution to global economic activities.
6. Understand the impact of the Great Depression.

## 4. THE AGE OF INDUSTRIALIZATION

1. Evaluate the economic, political and social characteristics of pre and post Industrialization.
2. Analyse how industrialization impacted colonies by taking the example of India.
3. Familiarize with the Proto-Industrial phase and Early – Factory system.
4. Analyze both the positive outcomes and negative impacts of Industrialization.
5. Assess how colonial policies affected traditional industries and artisans in India.

## 5. PRINT CULTURE AND THE MODERN WORLD:

1. Describe the evolution of print from its origin in India.
2. Interprets the revolution occurred in society with the invention of print machine.
3. Compare the ancient tradition of manuscripts with print technology.
4. Explain how print culture became a key tool in spreading ideas of liberty, democracy, and nationalism.

# అభ్యసన ఫలితాలు

విద్యార్థులు

### 1. ఐరోపాలో జాతీయవాదం

1. జాతీయవాదం, వలసవాదం, ప్రజాస్వామ్యం వంటి భావనలను నిర్వచిస్తారు.
2. ఫ్రెంచ్ విప్లవం జాతీయ–రాజ్యాల ఏర్పాటులో యూరోపియన్ దేశాలను ఎలా ప్రభావితం చేసిందో విశ్లేషిస్తారు.
3. సామ్రాజ్యవాదం మొదటి ప్రపంచ యుద్ధానికి ఎలా దారి తీసిందో వర్ణిస్తారు.
4. జాతీయవాదం అనే భావన ఉద్భవించిన విధానము, అది యూరప్ మరియు ఇతర దేశాలలో జాతీయ–రాష్ట్రాల ఏర్పాటుకు దారితీసిన విధానము వివరిస్తారు.

### 2. భారతదేశంలో జాతీయవాదం

1. భారత జాతీయ ఉద్యమంలోని వివిధ ముఖ్యమైన ఘట్టాలను వివరిస్తారు.
2. భారతదేశంలో ముద్రణ సంస్కృతి, మరియు జాతీయవాదం యొక్క పెరుగుదల మధ్య గల సంబంధాన్ని విశ్లేషిస్తారు.
3. సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాలను గూర్చి తెలుసుకోవడం ద్వారా భారత జాతీయవాద లక్షణాలను గుర్తిస్తారు.
4. 'సమిష్టి భావన'ను తీసుకురావడానికి జరిగిన ప్రయత్నాలను అభినందిస్తారు.

### 3. విశ్వవ్యాప్తం ప్రపంచం రూపుదిద్దుకోవడం

1. ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చిన ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక మార్పులను గుర్తిస్తారు.
2. వలస ప్రాంతాల ప్రజల జీవనోపాధిపై వలసవాదం యొక్క ప్రతికూల ప్రభావాలను వివరిస్తారు.
3. ఒక చారిత్రక ప్రక్రియగా ప్రపంచీకరణ భావనను, కాలక్రమేణా దాని పరిణామాన్ని వివరిస్తారు
4. ప్రపంచీకరణ అనుభవాలు వివిధ సామాజిక సమూహాలకు విభిన్నంగా ఎలా ఉన్నాయో చర్చిస్తారు.
5. భారతీయ ఒప్పంద కార్మికుల ప్రభావాన్ని మరియు ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలకు వారి వంతు సహకారాన్ని అంచనా వేస్తారు.
6. ఆర్థికమాంద్యం యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.

### 4. పారిశ్రామిక యుగం

1. పారిశ్రామికీకరణకు ముందు, తరువాత ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక లక్షణాలను మూల్యాంకనం చేస్తారు.
2. పారిశ్రామికీకరణ వలసలను ఎలా ప్రభావితం చేసిందో భారతదేశం ఒక ఉదాహరణగా విశ్లేషిస్తారు.
3. పూర్వ పారిశ్రామికీకరణ దశ, తొలి కర్మాగార వ్యవస్థలను గురించి తెలుసుకుంటారు.
4. పారిశ్రామికీకరణ యొక్క సానుకూల, ప్రతికూల ప్రభావాలు రెండింటినీ విశ్లేషిస్తారు.
5. భారతదేశంలోని సాంప్రదాయ పరిశ్రమలు మరియు చేతివృత్తులవారిని వలసవాద విధానాలు ఎలా ప్రభావితం చేశాయో అంచనా వేస్తారు.

### 5. ముద్రణా సంస్కృతి ఆధునిక ప్రపంచం

1. ముద్రణారంగం యొక్క పరిణామాన్ని దాని మూలాలు భారతదేశంలో వ్యాప్తి చెందడం వర్ణిస్తారు.
2. ముద్రణా సాంకేతికత ఆవిష్కరణతో సమాజంలో సంభవించిన విప్లవాన్ని వ్యాఖ్యానిస్తారు.
3. పురాతన వ్రాత ప్రతుల సంప్రదాయాలను ముద్రణ సాంకేతికతతో పోల్చుతారు.
4. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం మరియు జాతీయవాదం – భావనలను వ్యాప్తి చేయడంలో ముద్రణ సంస్కృతి ఎలా కీలక సాధనంగా మారిందో వివరిస్తారు.

# The Rise of Nationalism in Europe




*Fig. 1 — The Dream of Worldwide Democratic and Social Republics – The Pact Between Nations, a print prepared by Frédéric Sorrieu, 1848.*

In 1848, Frédéric Sorrieu, a French artist, prepared a series of four prints visualising his dream of a world made up of 'democratic and social Republics', as he called them. The first print (Fig. 1) of the series, shows the peoples of Europe and America – men and women of all ages and social classes – marching in a long train, and offering homage to the statue of Liberty as they pass by it. As you would recall, artists of the time of the French Revolution personified Liberty as a female figure – here you can recognise the torch of Enlightenment she bears in one hand and the Charter of the Rights of Man in the other. On the earth in the foreground of the image lie the shattered remains of the symbols of **absolutist** institutions. In Sorrieu's **utopian** vision, the peoples of the world are grouped as distinct nations, identified through their flags and national costume. Leading the procession, way past the statue of Liberty, are the United States and Switzerland, which by this time were already nation-states. France,

**New words**

Absolutist – Literally, a government or system of rule that has no restraints on the power exercised. In history, the term refers to a form of monarchical government that was centralised, militarised and repressive

Utopian – A vision of a society that is so ideal that it is unlikely to actually exist

## Activity

In what way do you think this print (Fig. 1) depicts a utopian vision?

# ఐరోపాలో జాతీయవాదం - పురోగతి

A6I2U1




*చిత్రం 1: ప్రపంచవ్యాప్త ప్రజాస్వామ్య సామాజిక గణతంత్రాల స్వప్నం–దేశాల మధ్య ఒప్పందం, **1848** లో ఫ్రెడ్‌రిక్ సోరియు తయారుచేసిన చిత్రం.*

1848లో ఫ్రెడ్రిక్ సోరియు అనే ఫ్రెంచ్ చిత్రకారుడు తను ఊహించుకున్న ప్రజాస్వామ్య, సామ్యవాద గణతంత్రాలతో కూడుకున్న ప్రపంచానికి దృశ్యరూపం ఇస్తూ నాలుగు చిత్రమాలికలను తయారు చేశాడు. వాటిలోని మొదటి చిత్రం (చిత్రం-1)లో అమెరికా, ఐరోపాలకు చెందిన పురుషులు, స్త్రీలు, అన్ని వయస్సుల సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు ఒక పెద్ద వరుసలో నడుస్తూ 'స్టాట్యూ ఆఫ్ లిబర్టీ (స్వేచ్ఛా ప్రతిమ) కి నివాళులు అర్పిస్తున్నట్లుగా చిత్రీకరించారనే విషయాన్ని చూపుతుంది. ఫ్రెంచి విప్లవ కాలంలో చిత్రకారులు 'స్వేచ్ఛను' స్త్రీ రూపంలో చిత్రీకరించారు అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి. స్వేచ్ఛా స్త్రీ ప్రతిమ ఒక చేతిలో జ్ఞానజ్యోతి, మరొక చేతిలో 'మానవ హక్కుల ప్రకటన పత్రం' కలిగి ఉండడాన్ని మీరు గమనించవచ్చును. చిత్రంలో ప్రతిమకు ముందు ఉన్న స్థలంలో నిరంకుశ వ్యవస్థల శిథిల అవశేషాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. సోరియు ఊహించిన ఆదర్శ ప్రపంచ దృశ్యంలో ప్రపంచ ప్రజలందరూ వేర్వేరు దేశాలకు చెందిన సమూహాలుగా ఏర్పడి వారి వారి దేశాలకు చెందిన జెండాలు, వస్త్రధారణతో విలక్షణంగా గుర్తించబడుతున్నారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ మీదుగా సాగే ఈ ఊరేగింపుకు అప్పటికే స్వతంత్ర దేశాలైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, స్విట్జర్లాండ్‌లు నాయకత్వం వహిస్తున్నాయి. విప్లవాత్మకమైన మువ్వన్నెల జెండా

క్రొత్త పదాలు :

నిరంకుశత్వం: అవధులు లేని అధికారాన్ని చెలాయించే ఒక ప్రభుత్వం లేక వ్యవస్థ, చరిత్ర ప్రకారము ఈ పదం ఒక కేంద్రీకృతమైన సైన్యంతో కూడిన అణచివేత ధోరణి కల రాచరిక ప్రభుత్వాన్ని సూచిస్తుంది.

ఆదర్శ ప్రపంచం: వాస్తవానికి అసాధ్యమైన ఆదర్శవంతమైన ఒక సమాజం యొక్క దృశ్యం.

కృత్యం:

ఈ చిత్రం ఒక ఆదర్శ ప్రపంచాన్ని సూచించే దృశ్యం అని నీవు ఎలా భావిస్తావు?

identifiable by the revolutionary tricolour, has just reached the statue. She is followed by the peoples of Germany, bearing the black, red and gold flag. Interestingly, at the time when Sorrieu created this image, the German peoples did not yet exist as a united nation – the flag they carry is an expression of liberal hopes in 1848 to unify the numerous German-speaking principalities into a nation-state under a democratic constitution. Following the German peoples are the peoples of Austria, the Kingdom of the Two Sicilies, Lombardy, Poland, England, Ireland, Hungary and Russia. From the heavens above, Christ, saints and angels gaze upon the scene. They have been used by the artist to symbolise fraternity among the nations of the world.

This chapter will deal with many of the issues visualised by Sorrieu in Fig. 1. During the nineteenth century, nationalism emerged as a force which brought about sweeping changes in the political and mental world of Europe. The end result of these changes was the emergence of the *nation-state* in place of the multi-national dynastic empires of Europe. The concept and practices of a *modern* state, in which a centralised power exercised sovereign control over a clearly defined territory, had been developing over a long period of time in Europe. But a *nation-state* was one in which the majority of its citizens, and not only its rulers, came to develop a sense of common identity and shared history or descent. This commonness did not exist from time immemorial; it was forged through struggles, through the actions of leaders and the common people. This chapter will look at the diverse processes through which nation-states and nationalism came into being in nineteenth-century Europe.

***Source A***

**Ernst Renan, 'What is a Nation?'**

In a lecture delivered at the University of Sorbonne in 1882, the French philosopher Ernst Renan (1823-92) outlined his understanding of what makes a nation. The lecture was subsequently published as a famous essay entitled 'Qu'est-ce qu'une nation?' ('What is a Nation?'). In this essay Renan criticises the notion suggested by others that a nation is formed by a common language, race, religion, or territory:

'A nation is the culmination of a long past of endeavours, sacrifice and devotion. A heroic past, great men, glory, that is the social capital upon which one bases a national idea. To have common glories in the past, to have a common will in the present, to have performed great deeds together, to wish to perform still more, these are the essential conditions of being a people. A nation is therefore a large-scale solidarity ... Its existence is a daily **plebiscite** ... A province is its inhabitants; if anyone has the right to be consulted, it is the inhabitant. A nation never has any real interest in annexing or holding on to a country against its will. The existence of nations is a good thing, a necessity even. Their existence is a guarantee of liberty, which would be lost if the world had only one law and only one master.'

Source

**New words**

Plebiscite – A direct vote by which all the people of a region are asked to accept or reject a proposal

## Discuss

Summarise the attributes of a nation, as Renan understands them. Why, in his view, are nations important?

ద్వారా గుర్తించబడిన ఫ్రాన్స్ ప్రజలు విగ్రహం వద్దకు అప్పుడే చేరారు. జర్మన్ ప్రజలు నలుపు, ఎరుపు, బంగారు రంగుల జెండాలు పట్టుకుని దానిని అనుసరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సోరియు ఈ చిత్రం రూపొందించిన సమయంలో జర్మనీ ప్రజలు ఒక సమైక్య దేశంగా ఏర్పడలేదు. వారి చేతిలో ఉన్న జెండా జర్మనీ భాష మాట్లాడే విభిన్న వర్గాలను ఒకే ప్రజాస్వామిక రాజ్యాంగం కింద ఏకీకృతం చేయాలనే 1848 నాటి ఉదారవాదుల యొక్క ఆశలను వ్యక్తం చేస్తుంది. జర్మనీ ప్రజలను అనుసరించిన వారిలో ఆస్ట్రియా ప్రజలు, రెండు సిసిలీ రాజ్య ప్రజలు, లొంబార్డీ, పోలాండ్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, హంగరీ మరియు రష్యాలు ఉన్నాయి. ఈ దృశ్యాన్ని అంతటినీ పైనున్న స్వర్గం నుండి క్రీస్తు, సాధువులు, దేవతలు చూస్తున్నారు. వివిధ ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వానికి చిహ్నంగా వారిని చిత్రకారుడు వినియోగించాడు.

సోరియు మానసికంగా వీక్షించిన దృశ్యంలోని చిత్రం-1లో అనేక అంశాలను గురించి ఈ అధ్యాయంలో చర్చించడం జరుగుతుంది. 19వ శతాబ్దంలో ఐరోపా యొక్క రాజకీయ, మానసిక స్థితులలో పెనుమార్పులను తీసుకువచ్చే శక్తిగా జాతీయవాదం రూపుదిద్దుకొంది. ఈ మార్పుల తుది ఫలితంగా అనేక బహుళ జాతీయ రాజవంశీయుల సామ్రాజ్యాల స్థానంలో జాతీయ రాజ్యాలు ఏర్పడటం ప్రారంభమైంది. నిర్దిష్ట భూభాగంలో ఒక కేంద్రీకృతమైన సార్వభౌమ అధికారాలు గల, నియంత్రణ కలిగిన వ్యవస్థ అనే ఆధునిక రాజ్య భావనలు, విధానాలు కాలక్రమంలో ఐరోపాలో వృద్ధి చెందుతూ ఉన్నాయి. కానీ జాతీయ రాజ్యం అనేది దానిలోని పాలకులే కాకుండా మెజారిటీ ప్రజలు, తమకు తాము సమానమైన గుర్తింపు, చరిత్ర, వారసత్వం కలవారమనే భావన వృద్ధిచెందడం. ఈ సారూప్యత అనేది అనాది కాలం నుండి లేదు. ఇది పోరాటాల ద్వారా, నాయకులు, సాధారణ ప్రజల ప్రయత్నాల ద్వారా సాధ్యమైంది. ఈ అధ్యాయంలో 19వ శతాబ్దపు ఐరోపాలో జాతీయ రాజ్యాలు, జాతీయవాదం రూపుదిద్దుకున్న వైవిధ్యమైన పద్ధతులను పరిశీలిస్తాం.

*మూలం: A*

**ఎర్నెస్ట్ రేనన్, జాతి అంటే ఏమిటి?**

ఫ్రెంచ్ తత్వవేత్త అయిన ఎర్నెస్ట్ రేనన్ (1823-92) 1882లో సోర్‌బోన్ యూనివర్సిటీలో ఇచ్చిన ఉపన్యాసంలో 'ఒక జాతి ఎలా ఏర్పడుతుంది'? అనే విషయంపై తనకున్న అవగాహనను వివరించాడు. తర్వాత కాలంలో ఈ ఉపన్యాసం 'క్వెస్ట్ సే క్యున్ నేషన్', 'జాతి అనగా ఏమి? అనే శీర్షికతో ప్రముఖ వ్యాసంగా ప్రచురితమైంది. ఈ వ్యాసంలో 'ఒకే ఉమ్మడి భాష, జాతి, మతం లేక భూభాగం ఆధారంగా ఒక జాతి ఏర్పడుతుంది' అనే ఇతరుల అభిప్రాయాన్ని విమర్శించాడు.

ఒక జాతి అనేది సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ప్రయత్నాలు, త్యాగం మరియు అంకితభావముల ఫలితం. జాతీయ భావన అనేది ఒక ఘనమైన గతం, గొప్ప వ్యక్తులు, వైభవం అనే సామాజిక పెట్టుబడి ఆధారంగా నిర్మితమౌతుంది. ఉమ్మడి గత వైభవాలు కలిగి ఉండటం, ప్రస్తుత కాలంలో ఉమ్మడి సంకల్పం కలిగి ఉండడం, కలిసిమెలిసి గొప్ప కార్యాలు చేసి ఉండటం, మరింతగా కార్యక్రమాలు చేయాలనుకోవడం ఇవి అన్నీ ఒక దేశ ప్రజలకు తప్పనిసరిగా ఉండాల్సిన లక్షణాలు. కాబట్టి ఒక దేశం అనేది ఒక భారీ స్థాయి సంఘీభావం, దానిని ప్రజలు ప్రతిరోజు అనుభూతి చెందుతారు. ఒక ప్రాంతం అంటే దాని ప్రజలే. దాని గురించి సంప్రదించవలసినది అక్కడి ప్రజలనే. ఒక దేశం మరొక దేశం యొక్క అభీష్టానికి వ్యతిరేకంగా దానిని కలుపుకోవడం లేదా ఆధీనంలో ఉంచుకోవడానికి ఎన్నడూ ఆసక్తిని చూపదు. జాతుల మనుగడ మంచిది, అవసరం కూడా. వాటి మనుగడ స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. ప్రపంచమంతటికీ ఒకే చట్టం ఒకే పరిపాలకుడు ఉంటే దానిని కోల్పోతాము.

**క్రొత్త పదాలు**

ప్రజాభిప్రాయ సేకరణ. (ప్లెబిసైట్) : ఒక ప్రాంతంలోని ప్రజలు ఏదైనా ఒక ప్రతిపాదనను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి ప్రత్యక్షంగా ఓటు చేయడం.

**చర్చించండి**

రెనన్ అవగాహన ప్రకారం ఒక జాతి యొక్క లక్షణాలను సంగ్రహంగా తెలపండి. అతడి దృష్టిలో జాతులు ఎందుకు అంత ముఖ్యమైనవి?

## 1 The French Revolution and the Idea of the Nation

The first clear expression of nationalism came with the French Revolution in 1789. France, as you would remember, was a full-fledged territorial state in 1789 under the rule of an absolute monarch. The political and constitutional changes that came in the wake of the French Revolution led to the transfer of sovereignty from the monarchy to a body of French citizens. The revolution proclaimed that it was the people who would henceforth constitute the nation and shape its destiny.



***Fig. 2 — The cover of a German almanac designed by the journalist Andreas Rebmann in 1798.***
*The image of the French Bastille being stormed by the revolutionary crowd has been placed next to a similar fortress meant to represent the bastion of despotic rule in the German province of Kassel. Accompanying the illustration is the slogan: 'The people must seize their own freedom!' Rebmann lived in the city of Mainz and was a member of a German Jacobin group.*

From the very beginning, the French revolutionaries introduced various measures and practices that could create a sense of collective identity amongst the French people. The ideas of *la patrie* (the fatherland) and *le citoyen* (the citizen) emphasised the notion of a united community enjoying equal rights under a constitution. A new French flag, the tricolour, was chosen to replace the former royal standard. The Estates General was elected by the body of active citizens and renamed the National Assembly. New hymns were composed, oaths taken and martyrs commemorated, all in the name of the nation. A centralised administrative system was put in place and it formulated uniform laws for all citizens within its territory. Internal customs duties and dues were abolished and a uniform system of weights and measures was adopted. Regional dialects were discouraged and French, as it was spoken and written in Paris, became the common language of the nation.

The revolutionaries further declared that it was the mission and the destiny of the French nation to liberate the peoples of Europe from despotism, in other words to help other peoples of Europe to become nations.

When the news of the events in France reached the different cities of Europe, students and other members of educated middle classes began setting up Jacobin clubs. Their activities and campaigns prepared the way for the French armies which moved into Holland, Belgium, Switzerland and much of Italy in the 1790s. With the outbreak of the revolutionary wars, the French armies began to carry the idea of nationalism abroad.

# 1 ఫ్రెంచ్ విప్లవం, రాజ్య భావన

1789 నాటి ఫ్రెంచి విప్లవం ద్వారా మొదటిసారిగా స్పష్టమైన జాతీయ భావన వ్యక్తమయ్యింది. 1789 నాటికి ఫ్రాన్స్ ఒక నిరంకుశ చక్రవర్తి పాలనలో గల సంపూర్ణమైన ఒక ప్రాదేశిక రాజ్యంగా ఉన్న విషయం మీకు గుర్తుంది కదా. ఫ్రెంచి విప్లవం ద్వారా సంభవించిన రాజకీయ, రాజ్యాంగపరమైన మార్పులు చక్రవర్తి నుండి ఫ్రెంచి పౌర సమూహానికి సార్వ భౌమాధికారం బదిలీ అయ్యేందుకు దారి తీసాయి. జాతి అనగా ప్రజలే అని, వారే ఆ దేశ భవిష్యత్తును రూపుదిద్దుతారని విప్లవం ద్వారా ప్రకటితమైంది.



చిత్రం 2:
***1798లో ఆంద్రియాస్ రెబ్‌మాన్ అనే పాత్రికేయుడు రూపొందించిన జర్మనీ క్యాలెండర్ కవర్ పేజి***

*ఫ్రెంచి కోటపై విప్లవకారులు గుంపుగా దాడి చేసిన చిత్రం. అలాంటిదే మరొక చిత్రమైన జర్మనీ ప్రావిన్స్ అయిన కాసెల్ లోని నిరంకుశ పాలనతో కూడిన కోట బయట చిత్రం పక్కన ఉంచబడింది. 'ప్రజలు తమ స్వేచ్ఛను తామే సాధించుకోవాలి!' అనే నినాదం దానిపై ఉన్నది. రెబ్‌మాన్, మైంజ్ నగరంలో నివసించేవాడు. అతడు జర్మన్ జాకోబిన్ సమూహంలో ఒక సభ్యుడు.*

ఫ్రెంచి ప్రజల మధ్య సామూహిక గుర్తింపు భావనను కలిగించడం కొరకు ఫ్రెంచి విప్లవకారులు మొదటి నుంచే అనేక పద్ధతులను ఆచరించారు. 'లా పట్రీ'(పితృభూమి) మరియు 'లే సిటోయెన్' (పౌరులు) అనే భావనలు 'ఒక రాజ్యాంగం ద్వారా పొందిన సమానమైన హక్కులను అనుభవించే ఐక్య సమాజం' అనే భావనను బలపరిచాయి. పూర్వపు రాచరిక జెండా స్థానంతో నూతన మూడు రంగుల జెండాను ఎంపిక చేశారు. చైతన్యవంతులైన పౌరులచే ఎన్నుకోబడిన 'ఎస్టేట్స్ జనరల్' కు 'జాతీయ అసెంబ్లీ' గా పేరు మార్చారు. కొత్తగా జాతీయ గీతాలు వ్రాయడం, ప్రమాణాలు చేయడం, అమరవీరులను స్మరించడం లాంటి పనులన్నీ జాతి పేరుతోనే జరిగాయి. ఒక కేంద్రీకృత పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. ఆ రాజ్య భూభాగంలోని పౌరులందరికీ ఒకే రకమైన చట్టాలను రూపొందించారు. అంతర్గత కస్టమ్స్ సుంకాలు, బకాయిలు రద్దు చేయబడ్డాయి. తూనికలు కొలతలకు సంబంధించిన ఏకీకృతమైన వ్యవస్థను అమలు చేశారు. ప్రాంతీయ మాండలికాలను ప్రోత్సహించకుండా ప్యారిస్‌లో ప్రజలు మాట్లాడడానికి, వ్రాయడానికి వినియోగించే ఫ్రెంచి భాషను ప్రోత్సహించినందువలన అది దేశం యొక్క సాధారణ భాషగా మారింది.

ఫ్రెంచి రాజ్యం యొక్క లక్ష్యం మరియు దాని ముందున్న కార్యం, 'నిరంకుశత్వం నుంచి ఐరోపా ప్రజలను స్వేచ్ఛాయుతులను గావించడం'. అనగా 'ఇతర ఐరోపా ప్రజలు రాజ్యాలుగా ఏర్పడుటకు సహాయం చేయడం' అని విప్లవకారులు ప్రకటించారు.

ఫ్రాన్స్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించిన వార్తలు ఐరోపాలోని అనేక నగరాలకు చేరడంతో అక్కడి విద్యార్థులు మరియు విద్యావంతులైన మధ్య తరగతి వారు 'జాకోబిన్ క్లబ్' లను ఏర్పాటుచేయనారంభించారు. వారు చేపట్టిన ప్రచారకార్యక్రమాలు 1790 నాటికి ఫ్రెంచ్ సైన్యం హాలెండ్, బెల్జియం, స్విట్జర్లాండ్ మరియు ఇటలీలోని చాలా భాగాలకు వెళ్లడానికి మార్గం సుగమం చేశాయి. విప్లవ యుద్ధాలు పెల్లుబుకడంతో ఫ్రెంచ్ సైన్యాలు జాతీయ భావనలను కూడా ఇతర దేశాలకు తీసుకువెళ్లాయి.




*Fig. 3 — Europe after the Congress of Vienna, 1815.*

Within the wide swathe of territory that came under his control, Napoleon set about introducing many of the reforms that he had already introduced in France. Through a return to monarchy Napoleon had, no doubt, destroyed democracy in France, but in the administrative field he had incorporated revolutionary principles in order to make the whole system more rational and efficient. The Civil Code of 1804 – usually known as the Napoleonic Code – did away with all privileges based on birth, established equality before the law and secured the right to property. This Code was exported to the regions under French control. In the Dutch Republic, in Switzerland, in Italy and Germany, Napoleon simplified administrative divisions, abolished the feudal system and freed peasants from serfdom and manorial dues. In the towns too, guild restrictions were removed. Transport and communication systems were improved. Peasants, artisans, workers and new businessmen




*పటం.3 – **1815** నాటి వియన్నా కాంగ్రెస్ తర్వాత యూరప్.*

నెపోలియన్ తాను అప్పటికే ఫ్రాన్స్‌లో ప్రవేశపెట్టిన సంస్కరణలను చాలావరకు తన నియంత్రణలోకి వచ్చిన భూభాగాలలో అమలు చేయనారంభించాడు. తను మరలా నియంతగా మారడం ద్వారా నెపోలియన్ ఫ్రాన్స్‌లో ప్రజాస్వామ్యాన్ని నిస్సందేహంగా ధ్వంసం చేశాడు. కానీ, వ్యవస్థను అర్థవంతంగా, సమర్థవంతంగా తయారు చేయడం కోసం విప్లవ సిద్ధాంతాలను పరిపాలనా రంగంలో అమలుపరిచాడు. 1804 సివిల్ కోడ్‌గా పిలువబడే 'నెపోలియన్ కోడ్' ద్వారా వ్యక్తికి పుట్టుక ఆధారంగా వచ్చే అదనపు సౌకర్యాలు తొలగించబడ్డాయి. చట్టం ముందు అందరూ సమానంగా పరిగణించబడ్డారు. ఆస్తి హక్కుకి హామీ ఇవ్వబడింది. ఈ చట్టం ఫ్రెంచి నియంత్రణలోని ఇతర ప్రాంతాలకు కూడా వర్తింపజేశారు. నెపోలియన్ డచ్ రిపబ్లిక్, స్విట్జర్లాండ్, ఇటలీ మరియు జర్మనీలలో పరిపాలన విభాగాలను సరళతరం చేశాడు. భూస్వామ్య వ్యవస్థను రద్దు చేశాడు. బానిసత్వం నిర్మూలించి, రైతులను భూస్వాముల బకాయిల నుంచి విముక్తులను చేశాడు. పట్టణాలలో కూడా సంఘాలపై ఉన్న నియంత్రణలు తొలగించబడ్డాయి. రవాణా సమాచార వ్యవస్థలు మెరుగుపడ్డాయి. రైతులు, కళాకారులు, శ్రామికులు, కొత్త వ్యాపారులు



*Fig. 4 — The Planting of Tree of Liberty in Zweibrücken, Germany.*
*The subject of this colour print by the German painter Karl Kaspar Fritz is the occupation of the town of Zweibrücken by the French armies. French soldiers, recognisable by their blue, white and red uniforms, have been portrayed as oppressors as they seize a peasant's cart (left), harass some young women (centre foreground) and force a peasant down to his knees. The plaque being affixed to the Tree of Liberty carries a German inscription which in translation reads: 'Take freedom and equality from us, the model of humanity.' This is a sarcastic reference to the claim of the French as being liberators who opposed monarchy in the territories they entered.*

enjoyed a new-found freedom. Businessmen and small-scale producers of goods, in particular, began to realise that uniform laws, standardised weights and measures, and a common national currency would facilitate the movement and exchange of goods and capital from one region to another.

However, in the areas conquered, the reactions of the local populations to French rule were mixed. Initially, in many places such as Holland and Switzerland, as well as in certain cities like Brussels, Mainz, Milan and Warsaw, the French armies were welcomed as harbingers of liberty. But the initial enthusiasm soon turned to hostility, as it became clear that the new administrative arrangements did not go hand in hand with political freedom. Increased taxation, censorship, forced conscription into the French armies required to conquer the rest of Europe, all seemed to outweigh the advantages of the administrative changes.



***Fig. 5 — The courier of Rhineland loses all that he has on his way home from Leipzig.***
*Napoleon here is represented as a postman on his way back to France after he lost the battle of Leipzig in 1813. Each letter dropping out of his bag bears the names of the territories he lost.*



చిత్రం 4 – జర్మనీలోని జ్వైబ్రూకెన్‌లో స్వేచ్ఛా వృక్షం నాటుతున్న దృశ్యం.
జర్మన్ చిత్రకారుడు 'కార్ల్ కాస్పర్‌ఫ్రిట్జ్' గీసిన ఈ రంగుల చిత్రం ఫ్రెంచ్ సైన్యాలు జ్వైబ్రూకెన్ నగరాన్ని ఆక్రమించడం అనే విషయాన్ని చూపుతున్నది. ఈ చిత్రంలో నీలం, తెలుపు, ఎరుపు రంగుల సమదుస్తులు ధరించిన ఫ్రెంచ్ సైనికులు అణచివేతదారులుగా చూపించబడ్డారు. వారు ఒక రైతు నుండి బండిని బలవంతంగా లాక్కున్నారు. (ఎడమ వైపు) కొంతమంది యువతులను వేధించారు (ముందు వైపు మధ్యలో) మరొక రైతును మోకాళ్లపై నిలబెట్టారు. 'స్వేచ్ఛా వృక్షమునకు' బిగించి ఉన్న ఫలకంలో ఉన్న విషయాన్ని తర్జుమా చేయగా, 'మా నుంచి స్వాతంత్ర్యం, సమానత్వములను లాక్కోండి, మీరు మానవజాతికి ఆదర్శం' అని వ్రాసి ఉంది. ఫ్రెంచ్ వారు తాము ప్రవేశించిన ప్రాంతాలలో 'రాచరికాన్ని వ్యతిరేకించే స్వేచ్ఛా ప్రదాతలుగా చెప్పుకోవడానికి' ఇది ఒక వ్యంగ్యంతో కూడిన సూచిక.

తమకు కొత్తగా లభించిన స్వాతంత్ర్యాన్ని అనుభవించారు. ఉమ్మడి చట్టాలు, ప్రామాణీకరించబడిన తూనికలు, కొలతలు, జాతీయ ఉమ్మడి కరెన్సీ, సరుకులు, పెట్టుబడులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడానికీ, మార్పిడి చేయడానికి వీలు కల్పిస్తాయని వ్యాపారస్తులు, చిన్న తరహా ఉత్పత్తి దారులు తెలుసుకోవడం ప్రారంభించారు.

అయినప్పటికీ, ఫ్రెంచ్ వారికి వారి ఆక్రమిత ప్రాంతాలలో ప్రజల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. హాలండ్, స్విట్జర్లాండ్, బ్రసెల్స్, మెయింజ్, మిలాన్, వార్సా లాంటి నగరాలలో మొదట్లో ఫ్రెంచ్ సైన్యాలను స్వేచ్ఛా దూతలుగా స్వాగతించారు. నూతన పరిపాలనా ఏర్పాట్లు రాజకీయ స్వాతంత్ర్యానికి అనుగుణంగా లేవనే విషయం స్పష్టం కావడంతో ఈ మొదటి ఉత్సాహం క్రమంగా శత్రుత్వంగా మారింది. పరిపాలనాపరమైన మార్పులు రాజకీయ స్వేచ్ఛకు సమాంతరంగా సాగలేదు. పెరిగిన పన్నులు, సెన్సార్ విధానాలతో పాటు, మిగిలిన యూరప్‌ను జయించడానికి ఫ్రెంచి సైన్యంలోనికి బలవంతంగా చేర్చుకోవడం వంటివి పరిపాలనా మార్పులముందు నిలువలేకపోయాయి.



చిత్రం. 5 – రైన్‌లాండ్ కు చెందిన ఒక వార్తాహరుడు, లీప్‌జిగ్ నుంచి తన ఇంటికి వెళ్లే మార్గంలో అన్నీ పోగొట్టుకున్నాడు.
1813లో జరిగిన లీప్‌జిగ్ యుద్ధంలో ఓడిన తర్వాత ఫ్రాన్స్‌కు తిరిగి వెళుతున్న నెపోలియన్‌ను ఒక పోస్ట్‌మాన్‌గా చిత్రించారు. అతని సంచి నుంచి క్రింది పడిపోయే ప్రతి ఉత్తరం పైన అతను పోగొట్టుకున్న ప్రాంతాల పేర్లు ఉన్నాయి.

# 2 The Making of Nationalism in Europe

If you look at the map of mid-eighteenth-century Europe you will find that there were no 'nation-states' as we know them today.

What we know today as Germany, Italy and Switzerland were divided into kingdoms, duchies and cantons whose rulers had their autonomous territories. Eastern and Central Europe were under autocratic monarchies within the territories of which lived diverse peoples. They did not see themselves as sharing a collective identity or a common culture. Often, they even spoke different languages and belonged to different ethnic groups. The Habsburg Empire that ruled over Austria-Hungary, for example, was a patchwork of many different regions and peoples. It included the Alpine regions – the Tyrol, Austria and the Sudetenland – as well as Bohemia, where the aristocracy was predominantly German-speaking. It also included the Italian-speaking provinces of Lombardy and Venetia. In Hungary, half of the population spoke Magyar while the other half spoke a variety of dialects. In Galicia, the aristocracy spoke Polish. Besides these three dominant groups, there also lived within the boundaries of the empire, a mass of subject peasant peoples – Bohemians and Slovaks to the north, Slovenes in Carniola, Croats to the south, and Roumans to the east in Transylvania. Such differences did not easily promote a sense of political unity. The only tie binding these diverse groups together was a common allegiance to the emperor.

How did nationalism and the idea of the nation-state emerge?

**Some important dates**

1797
Napoleon invades Italy; Napoleonic wars begin.

1814-1815
Fall of Napoleon; the Vienna Peace Settlement.

1821
Greek struggle for independence begins.

1848
Revolutions in Europe; artisans, industrial workers and peasants revolt against economic hardships; middle classes demand constitutions and representative governments; Italians, Germans, Magyars, Poles, Czechs, etc. demand nation-states.

1859-1870
Unification of Italy.

1866-1871
Unification of Germany.

1905
Slav nationalism gathers force in the Habsburg and Ottoman Empires.

## 2.1 The Aristocracy and the New Middle Class

Socially and politically, a landed aristocracy was the dominant class on the continent. The members of this class were united by a common way of life that cut across regional divisions. They owned estates in the countryside and also town-houses. They spoke French for purposes of diplomacy and in high society. Their families were often connected by ties of marriage. This powerful aristocracy was, however, numerically a small group. The majority of the population was made up of the peasantry. To the west, the bulk of the land was farmed by tenants and small owners, while in Eastern and Central Europe the pattern of landholding was characterised by vast estates which were cultivated by serfs.

# 2 యూరప్‌లో జాతీయవాద నిర్మాణం

18వ శతాబ్దం మధ్యకాలం నాటి యూరప్ పటాన్ని పరిశీలిస్తే ప్రస్తుతం మనకు తెలిసిన జాతీయ రాజ్యాలు ఏవీ నాడు లేవనే విషయం మనకు తెలుస్తుంది. ప్రస్తుతం మనకు తెలిసిన జర్మనీ, ఇటలీ, స్విట్జర్లాండ్ దేశాలు అప్పట్లో చిన్న రాజ్యాలుగా చిన్న ప్రభువులచే పాలించబడే ప్రాంతాలుగా, స్వయంప్రతిపత్తి కలిగిన పరిపాలకుల అధీనంలో ఉండేవి. తూర్పు, మధ్య ఐరోపాలు నియంతృత్వ రాజరిక పాలనలో ఉండేవి. ఈ భూభాగాలలో వివిధ రకాల ప్రజలుండేవారు. వారు తమను సమాన గుర్తింపు లేదా సంస్కృతి కలవారుగా భావించుకునేవారు కాదు. వారు వేరువేరు భాషలు కూడా మాట్లాడేవారు, విభిన్న జాతుల సమూహాలకు చెంది ఉండేవారు. ఉదాహరణకు ఆస్ట్రియా – హంగరీలను పాలించిన హాబ్స్‌బర్గ్ రాజ్యము విభిన్న ప్రాంతాల మరియు ప్రజల కృత్రిమ కలయికతో ఏర్పడినది. దానిలో ఆల్పైన్ ప్రాంతాలైన టైరాల్, ఆస్ట్రియా మరియు సూదర్లాండ్‌తో పాటుగా పాలకవర్గంలో జర్మన్ భాష మాట్లాడేవారు అధికులుగా ఉండే బోహీమియా కూడా ఉండేవి. అంతేకాక దానిలో ఇటాలియన్ భాషా ప్రాంతాలైన లోంబార్డి, మరియు వెనీషియా కూడా ఉండేవి. హంగరీ జనాభాలో సగం మంది మాగ్యర్ మాట్లాడితే మిగిలిన సగం మంది వేర్వేరు రకాల స్థానిక భాషలు మాట్లాడేవారు. గలీసియాలో పాలకవర్గం వారు పోలిష్ భాషలో మాట్లాడేవారు. ఈ మూడు ప్రధాన సమూహాలే కాకుండా ఉత్తరం వైపున బోహీమియన్‌లు, స్లోవెక్‌లు, కార్నియోలాలో స్లోవెన్లు, దక్షిణం వైపున క్రోయేట్లు, ట్రాన్సిల్వేనియా లోని తూర్పు వైపున రూమన్లు మొదలైన సాధారణ రైతులు ఆ రాజ్య పరిధిలో నివసించేవారు. ఈ విధమైన విభేదాలు వారిలో రాజకీయ ఐక్యతా భావనను పెంపొందించలేకపోయాయి. చక్రవర్తి పట్ల వీరికి ఉన్న విధేయతే ఈ సమూహాలన్నింటిని కలిపి ఉంచింది.

జాతీయ వాదం, జాతీయ రాజ్యం అనే భావనలు ఎలా రూపుదిద్దుకున్నాయి?

కొన్ని ముఖ్యమైన తేదీలు:

1797 : నెపోలియన్ ఇటలీని ఆక్రమించుట. నెపోలియనిక్ యుద్ధాల ప్రారంభం

1814 – 1815 : నెపోలియన్ పతనం, వియన్నా శాంతి ఒడంబడిక.

1821 : గ్రీకు స్వాతంత్ర్య సమరం ప్రారంభం.

1848 : యూరప్ లో విప్లవాలు: తమ ఆర్థిక కష్టాలకు వ్యతిరేకంగా చేతివృత్తుల వారు, పారిశ్రామిక కార్మికులు, రైతులు తిరుగుబాటు చేశారు. మధ్యతరగతి వారి రాజ్యాంగాల, ప్రాతినిధ్య ప్రభుత్వాల డిమాండ్. ఇటాలియన్‌లు, జర్మన్‌లు మాగ్యార్లు, పోలెండ్ ప్రజలు, చెక్ దేశస్తులు మొదలగు వారి జాతీయ రాజ్యాల కొరకు డిమాండ్.

1859–1870 : ఇటలీ ఏకీకరణ.

1866–1871 జర్మనీ ఏకీకరణ.

1905 : హాబ్స్‌బర్గ్ మరియు ఒట్టోమాన్ సామ్రాజ్యాలలో స్లేవ్‌ల జాతీయ వాదం బలం పుంజుకోవడం.

## 2.1 పాలకవర్గము మరియు క్రొత్త మధ్య తరగతి

ఆ ఖండంలో సామాజికంగానూ, రాజకీయంగాను భూస్వాములైన పాలకవర్గం యొక్క ఆధిపత్యం ఉండేది. వేర్వేరు భూవిభాగాలకు చెందిన ఈ తరగతికి చెందిన సభ్యులందరినీ ఒకే రకమైన జీవన విధానాలు ఐకమత్యంగా ఉంచేవి. వారికి గ్రామీణ ప్రాంతాలలో ఎస్టేట్లు, పట్టణాలలో ఇండ్లు కూడా ఉండేవి. దౌత్య విషయాలలోనూ, ఉన్నత సమాజంతోను వారు ఫ్రెంచ్ భాషలో సంభాషించేవారు. వారి కుటుంబాలు వివాహ బంధాల ద్వారా కలిసి ఉండేవారు. కానీ ఈ శక్తివంతమైన పాలకవర్గం సంఖ్యాపరంగా చిన్న సమూహంగా ఉండేది. జనాభాలో ఎక్కువ భాగం రైతులు. పడమటి వైపున ఎక్కువ భాగం భూమిని కౌలుదారులు, చిన్న యజమానులు సాగు చేసేవారు. తూర్పు, మధ్య యూరప్‌లలో విశాలమైన ఎస్టేట్ లను బానిసలచే సాగు చేయించే భూ యాజమాన్య పద్ధతి ఉండేది.

In Western and parts of Central Europe the growth of industrial production and trade meant the growth of towns and the emergence of commercial classes whose existence was based on production for the market. Industrialisation began in England in the second half of the eighteenth century, but in France and parts of the German states it occurred only during the nineteenth century. In its wake, new social groups came into being: a working-class population, and middle classes made up of industrialists, businessmen, professionals. In Central and Eastern Europe these groups were smaller in number till late nineteenth century. It was among the educated, liberal middle classes that ideas of national unity following the abolition of aristocratic privileges gained popularity.

### 2.2 What did Liberal Nationalism Stand for?

Ideas of national unity in early-nineteenth-century Europe were closely allied to the ideology of liberalism. The term 'liberalism' derives from the Latin root *liber*, meaning free. For the new middle classes liberalism stood for freedom for the individual and equality of all before the law. Politically, it emphasised the concept of government by consent. Since the French Revolution, liberalism had stood for the end of autocracy and clerical privileges, a constitution and representative government through parliament. Nineteenth-century liberals also stressed the inviolability of private property.

Yet, equality before the law did not necessarily stand for universal **suffrage**. You will recall that in revolutionary France, which marked the first political experiment in liberal democracy, the right to vote and to get elected was granted exclusively to property-owning men. Men without property and all women were excluded from political rights. Only for a brief period under the Jacobins did all adult males enjoy suffrage. However, the Napoleonic Code went back to limited suffrage and reduced women to the status of a minor, subject to the authority of fathers and husbands. Throughout the nineteenth and early twentieth centuries women and non-propertied men organised opposition movements demanding equal political rights.

**New words**

Suffrage – The right to vote

In the economic sphere, liberalism stood for the freedom of markets and the abolition of state-imposed restrictions on the movement of goods and capital. During the nineteenth century this was a strong demand of the emerging middle classes. Let us take the example of the German-speaking regions in the first half of the nineteenth century. Napoleon's administrative measures had created out of

పశ్చిమ, మధ్య యూరప్ భాగాలలో జరిగిన పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదల, వాటి వ్యాపారం వలన పట్టణాలు వృద్ధి చెందాయి. 'మార్కెట్ కొరకు ఉత్పత్తి' ఆధారంగా మనుగడ సాగించే వర్తకుల తరగతి కూడా ఆవిర్భవించింది. ఇంగ్లాండులో పారిశ్రామికీకరణ 18వ శతాబ్దం ద్వితీయార్థంలో ప్రారంభమైనప్పటికీ ఫ్రాన్స్, జర్మన్ రాజ్య భాగాలలో మాత్రం 19వ శతాబ్దంలోనే అది జరిగింది. ఆ సందర్భంలో కొత్త సామాజిక సమూహాలు ఏర్పడ్డాయి. అవి : శ్రామిక వర్గ జనాభా మరియు పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, వృత్తి నిపుణులతో కూడిన మధ్యతరగతి వారు. మధ్య, తూర్పు యూరప్‌లో 19వ శతాబ్దం చివరి వరకు ఈ సమూహాలు తక్కువ సంఖ్యలో ఉండేవి. పాలకుల విశేషాధికారాలు రద్దు చేయడంతో విద్యావంతులైన, ఉదారవాద మధ్యతరగతికి చెందిన వారిలో జాతీయ సమైక్యత భావనలు ప్రాచుర్యం పొందాయి.

## 2.2 ఉదార జాతీయవాదం దేనికి సంకేతం?

19వ శతాబ్దం ఆరంభం నాటి యూరప్ లోని జాతీయ సమైక్యతా భావాలు ఉదారవాద భావజాలంతో బాగా ముడిపడి ఉన్నాయి. ఉదారవాదం (లిబరలిజం) అనే పదం లాటిన్ మూలానికి చెందిన 'స్వేచ్ఛ' అని అర్థాన్ని ఇచ్చే 'లిబర్' అనే పదం నుంచి తీసుకోబడింది. కొత్తగా ఏర్పడిన మధ్యతరగతి వారి దృష్టిలో ఉదారవాదం అనగా వ్యక్తి స్వేచ్ఛ మరియు 'చట్టం ముందు అందరూ సమానమే' అనే వాటికి సంకేతం. రాజకీయంగా 'ప్రజలు అంగీకరించిన ప్రభుత్వం' అనే భావనకు అది ప్రాధాన్యత ఇచ్చింది. ఫ్రెంచ్ విప్లవ కాలం నుంచి ఉదారవాదం నిరంకుశత్వం, మతపరమైన హక్కులను అంతం చేయడానికి మద్దతు ఇచ్చింది. ఒక రాజ్యాంగం మరియు పార్లమెంటు ద్వారా ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని బలపరిచింది. 19వ శతాబ్దపు ఉదారవాదులు ప్రైవేట్ ఆస్తుల సంరక్షణకు ప్రాధాన్యతను ఇచ్చారు.

కానీ 'చట్టపరమైన సమానత్వం' సార్వత్రిక ఓటు హక్కు విషయంలో తగినంత మద్దతు ఇవ్వలేదు. ఉదారవాద ప్రజాస్వామ్య తొలి రాజకీయ ప్రయోగానికి చిహ్నంగా భావించబడే విప్లవ భావాలతో కూడిన ఫ్రాన్స్‌లో కూడా ఓటు హక్కు, ఎన్నికయ్యే హక్కు కేవలం ఆస్తి హక్కు కలిగిన పురుషులకు మాత్రమే ఇవ్వబడిందని గుర్తుచేసుకోండి. ఆస్తి లేని పురుషులు మరియు మహిళలు అందరికీ రాజకీయ హక్కులు నిరాకరించబడ్డాయి. జాకోబిన్ పరిపాలనలో కొంతకాలం మాత్రమే వయోజనులైన పురుషులందరూ ఓటు హక్కును అనుభవించారు, కానీ నెపోలియనిక్ కోడ్ మరలా పరిమిత ఓటు హక్కును తెచ్చి మహిళలందరినీ మైనర్లుగా పరిగణిస్తూ తండ్రుల, భర్తల ఆధీనంలో ఉంచింది. 19వ శతాబ్దం అంతా మరియు 20వ శతాబ్దం మొదటి భాగంలో మహిళలు, ఆస్తులు లేని పురుషులు, సమాన రాజకీయ హక్కుల కొరకు డిమాండ్ చేస్తూ అనేక వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించారు.

ఆర్థిక రంగంలో, ఉదారవాదం మార్కెట్ల స్వేచ్ఛకూ, వస్తువులు, పెట్టుబడుల తరలింపుల విషయంలో రాజ్యం యొక్క నియంత్రణ రద్దు చేయడానికీ సంకేతంగా నిలిచింది. 19వ శతాబ్దంలో ఆవిర్భవిస్తున్న మధ్యతరగతి వారిలో ఇది బలమైన డిమాండ్‌గా ఉండేది. 19వ శతాబ్దపు ప్రథమార్థంలో జర్మన్ మాట్లాడే ప్రాంతాలను ఉదాహరణగా తీసుకుందాం. నెపోలియన్ పరిపాలన విధానాల

**క్రొత్త పదాలు**

ఓటు హక్కు – ఓటు వేసే హక్కు

countless small principalities a confederation of 39 states. Each of these possessed its own currency, and weights and measures. A merchant travelling in 1833 from Hamburg to Nuremberg to sell his goods would have had to pass through 11 customs barriers and pay a customs duty of about 5 per cent at each one of them. Duties were often levied according to the weight or measurement of the goods. As each region had its own system of weights and measures, this involved time-consuming calculation. The measure of cloth, for example, was the *elle* which in each region stood for a different length. An *elle* of textile material bought in Frankfurt would get you 54.7 cm of cloth, in Mainz 55.1 cm, in Nuremberg 65.6 cm, in Freiburg 53.5 cm.

Such conditions were viewed as obstacles to economic exchange and growth by the new commercial classes, who argued for the creation of a unified economic territory allowing the unhindered movement of goods, people and capital. In 1834, a customs union or *zollverein* was formed at the initiative of Prussia and joined by most of the German states. The union abolished tariff barriers and reduced the number of currencies from over thirty to two. The creation of a network of railways further stimulated mobility, harnessing economic interests to national unification. A wave of economic nationalism strengthened the wider nationalist sentiments growing at the time.

## 2.3 A New Conservatism after 1815

Following the defeat of Napoleon in 1815, European governments were driven by a spirit of **conservatism**. Conservatives believed that established, traditional institutions of state and society – like the monarchy, the Church, social hierarchies, property and the family – should be preserved. Most conservatives, however, did not propose a return to the society of pre-revolutionary days. Rather, they realised, from the changes initiated by Napoleon, that modernisation could in fact strengthen traditional institutions like the monarchy. It could make state power more effective and strong. A modern army, an efficient bureaucracy, a dynamic economy, the abolition of feudalism and serfdom could strengthen the autocratic monarchies of Europe.

In 1815, representatives of the European powers – Britain, Russia, Prussia and Austria – who had collectively defeated Napoleon, met at Vienna to draw up a settlement for Europe. The Congress was hosted by the Austrian Chancellor Duke Metternich. The delegates

***Source B***

Economists began to think in terms of the national economy. They talked of how the nation could develop and what economic measures could help forge this nation together.

Friedrich List, Professor of Economics at the University of Tübingen in Germany, wrote in 1834:

'The aim of the zollverein is to bind the Germans economically into a nation. It will strengthen the nation materially as much by protecting its interests externally as by stimulating its internal productivity. It ought to awaken and raise national sentiment through a fusion of individual and provincial interests. The German people have realised that a free economic system is the only means to engender national feeling.'

Source

### Discuss

Describe the political ends that List hopes to achieve through economic measures.

**New words**

Conservatism – A political philosophy that stressed the importance of tradition, established institutions and customs, and preferred gradual development to quick change

కారణంగా లెక్కలేనన్ని చిన్న రాష్ట్రాలు కలిసి ఒక 39 రాష్ట్రాల సమాఖ్యగా ఏర్పాటయింది. వీటిలోని ప్రతి రాష్ట్రానికి సొంత కరెన్సీ, తూనికలు కొలతలు ఉండేవి. 1833లో హంబర్గ్ నుండి న్యూరెంబర్గ్‌కు తన సరుకులు విక్రయించుకోవడానికి ప్రయాణం చేసే ఒక వర్తకుడు 11 కస్టమ్స్ అడ్డంకులను అధిగమించడానికి ఒక్కొక్కచోట ఐదు శాతం కస్టమ్స్ పన్ను చెల్లించాల్సి వచ్చేది. సరుకుల యొక్క తూకం, కొలతల ఆధారంగా కస్టమ్స్ పన్ను విధించబడేది. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రకమైన తూనికలు కొలతల పద్ధతి ఉండటం వలన పన్ను లెక్కించడానికి ఎక్కువ సమయం పట్టేది. ఉదాహరణకు గుడ్డలను కొలిచే ప్రమాణమైన 'ఎల్లే' ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పొడవుగా ఉండేది. ఒక ఎల్లే విలువ గుడ్డ కొలత ఫ్రాంక్ ఫర్ట్‌లో కొంటే 54.7 సెం.మీ., మెయింజ్‌లో 55.1 సెం.మీ., న్యూరెంబర్గ్‌లో 65.6 సెం.మీ., ఫ్రీబర్గ్‌లో53.5 సెం.మీ లుగా వచ్చేది.

ఇటువంటి పరిస్థితులు ఆర్థిక లావాదేవీలకు, వృద్ధికి అడ్డంకిగా ఉంటాయని నూతన వాణిజ్య వర్గాలు భావించాయి. వస్తువులు, ప్రజలు, మూలధన రవాణాను అవరోధాలు లేకుండా అనుమతించే 'ఏకీకృత ఆర్థిక భూభాగాన్ని' ఏర్పాటు చేయాలని వీరు వాదించారు. 1834లో ప్రష్యా చొరవతో ఒక కస్టమ్స్ యూనియన్ లేక 'జోల్వెరిన్' ఏర్పడింది. చాలా జర్మన్ రాష్ట్రాలు దానిలో చేరాయి. ఆ యూనియన్ పన్నుల అవరోధాలను రద్దుచేసింది. 30కి పైగా ఉన్న కరెన్సీల సంఖ్యను రెండుకు తగ్గించింది. రైల్వే వ్యవస్థ ఏర్పాటు చేసి రవాణాను మరింతగా పెంచి, ఆర్థిక ప్రయోజనాల ద్వారా జాతి ఐక్యతను సాధించే ప్రయత్నం చేసింది. ఆర్థిక జాతీయవాదం అనే ఈ ఊపు ఆ కాలంలో పెరుగుతున్న విస్తృతమైన జాతీయ వాద భావాలను బలోపేతం చేసింది.

**మూలం: B**

ఆర్థిక వేత్తలు జాతీయ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ఆలోచించనారంభించారు. దేశ అభివృద్ధి ఎలా జరుగుతుంది? దేశాన్ని సంఘటితంగా చేయడానికి ఎలాంటి ఆర్థిక చర్యలు తోడ్పడతాయి? అనే విషయాలను వారు చర్చించసాగారు.

1834లో జర్మనీలోని ట్యూబింగెన్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యుడిగా పనిచేసిన ఫ్రెడరిక్ లిస్ట్ ఇలా వ్రాశాడు: జర్మన్లను ఆర్థికంగా ఒక దేశంగా సంఘటితం చేయడం జోల్వెరిన్ లక్ష్యం. అది బయటి ప్రయోజనాలను కాపాడటం మరియు అంతర్గత ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దేశాన్ని భౌతికంగా బలోపేతం చేస్తుంది. ఇది వ్యక్తిగత మరియు ప్రాంతీయ ప్రయోజనాలను మిళితం చేయడం ద్వారా జాతీయ భావాలను మేల్కొలిపి పెంపొందింప చేస్తుంది. స్వేచ్ఛాయుతమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా మాత్రమే జాతీయ భావాలను పెంపొందించగలమని జర్మన్ ప్రజలు గ్రహించారు.

**చర్చించండి**

లిస్ట్ ఆశించినట్లుగా ఆర్థిక చర్యల ద్వారా సాధించగలిగే రాజకీయ ప్రయోజనాలను వివరించండి.

## 2.3 1815 తర్వాత క్రొత్త సాంప్రదాయ వాదం

1815లో నెపోలియన్ ఓటమి తర్వాత యూరోపియన్ ప్రభుత్వాలు సాంప్రదాయ భావనతో ప్రభావితమయ్యాయి. సంప్రదాయవాదులు రాజ్యం, సమాజానికి చెందిన వ్యవస్థీకృత సంప్రదాయ వ్యవస్థలైన రాజరికం, చర్చి, సామాజిక సోపాన క్రమాలు, ఆస్తి మరియు కుటుంబం వంటి వాటిని సంరక్షించుకోవాలని విశ్వసించారు. కానీ చాలామంది సాంప్రదాయవాదులు, విప్లవ పూర్వకాలం నాటి సమాజం వైపుకు తిరిగి వెళ్లాలని ప్రతిపాదించలేదు. నెపోలియన్‌చే ప్రారంభించబడిన మార్పుల వలన నిజానికి 'రాజరికం' వంటి సాంప్రదాయ వ్యవస్థలను ఆధునీకీకరణ బలపరుస్తుందని వారు గ్రహించారు. ఇది రాజ్యం యొక్క అధికారాన్ని మరింత ప్రభావవంతం, బలోపేతం చేయగలదు. ఆధునిక సైన్యం, సమర్థవంతమైన ఉద్యోగ వ్యవస్థ, చైతన్యవంతమైన ఆర్థిక వ్యవస్థ, భూస్వామ్య మరియు బానిస వ్యవస్థల రద్దు మొదలుగునవి ఐరోపాలోని నిరంకుశ రాజరికాలను బలపరిచాయి.

1815లో నెపోలియన్‌ను సమిష్టిగా ఓడించిన యూరోపియన్ రాజ్యాలైన బ్రిటన్, ప్రష్యా, రష్యా మరియు ఆస్ట్రియాల ప్రతినిధులు యూరప్‌కు ఒక పరిష్కారం రూపొందించడం కొరకు వియన్నాలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఆస్ట్రియా ఛాన్సలర్ అయిన డ్యూక్ మెటర్నిక్ ఆతిథ్యం ఇచ్చాడు. ఈ ప్రతినిధులు

**క్రొత్త పదాలు**

సాంప్రదాయవాదం – సాంప్రదాయం, వ్యవస్థీకృత సంస్థలు మరియు ఆచారాల ప్రాధాన్యతను బలపరిచే ఒక రాజకీయ తత్వము. ఇది సత్వర మార్పు కన్నా క్రమానుగత అభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చింది.

drew up the Treaty of Vienna of 1815 with the object of undoing most of the changes that had come about in Europe during the Napoleonic wars. The Bourbon dynasty, which had been deposed during the French Revolution, was restored to power, and France lost the territories it had annexed under Napoleon. A series of states were set up on the boundaries of France to prevent French expansion in future. Thus the kingdom of the Netherlands, which included Belgium, was set up in the north and Genoa was added to Piedmont in the south. Prussia was given important new territories on its western frontiers, while Austria was given control of northern Italy. But the German confederation of 39 states that had been set up by Napoleon was left untouched. In the east, Russia was given part of Poland while Prussia was given a portion of Saxony. The main intention was to restore the monarchies that had been overthrown by Napoleon, and create a new conservative order in Europe.

Conservative regimes set up in 1815 were autocratic. They did not tolerate criticism and dissent, and sought to curb activities that questioned the legitimacy of autocratic governments. Most of them imposed censorship laws to control what was said in newspapers, books, plays and songs and reflected the ideas of liberty and freedom

## Activity

Plot on a map of Europe the changes drawn up by the Vienna Congress.

## Discuss

What is the caricaturist trying to depict?




*Fig. 6 — The Club of Thinkers, anonymous caricature dating to c. 1820.*
*The plaque on the left bears the inscription: 'The most important question of today's meeting: How long will thinking be allowed to us?'*
*The board on the right lists the rules of the Club which include the following:*
*'1. Silence is the first commandment of this learned society.*
*2. To avoid the eventuality whereby a member of this club may succumb to the temptation of speech, muzzles will be distributed to members upon entering.'*

నెపోలియనిక్ యుద్ధాల సమయంలో ఐరోపాలో సంభవించిన మార్పులను రద్దు చేయాలనే లక్ష్యంతో 1815 వియన్నా ఒప్పందాన్ని రూపొందించారు. ఫ్రెంచ్ విప్లవ కాలంలో తొలగించబడిన బోర్బన్ రాజవంశం మరలా అధికారంలోకి వచ్చింది. నెపోలియన్ పాలనా కాలంలో స్వాధీనం చేసుకున్న భూభాగాలను ఫ్రాన్స్ కోల్పోయింది. భవిష్యత్తులో ఫ్రెంచ్ వారి విస్తరణను నిరోధించడానికి వీలుగా ఫ్రాన్స్ సరిహద్దులలో రాష్ట్రాల శ్రేణి ఏర్పాటు చేయబడింది. ఈ విధంగా ఉత్తర దిక్కున బెల్జియంతో కూడిన నెదర్లాండ్స్ రాజ్యం ఏర్పాటు చేయబడింది. దక్షిణాన పీడ్‌మాంట్‌కు జెనోవా కలపబడింది. ప్రష్యాకు దాని పశ్చిమ సరిహద్దులలో ముఖ్యమైన క్రొత్త భూభాగాలు ఇవ్వబడ్డాయి. ఉత్తర ఇటలీపై నియంత్రణ ఆస్ట్రియాకు ఇవ్వబడింది. కాని నెపోలియన్‌చే ఏర్పాటు చేయబడిన 39 రాష్ట్రాల జర్మన్ సమాఖ్య చెక్కుచెదరకుండా నిలిచింది. తూర్పున పోలెండ్‌లో కొంత భాగం రష్యాకు ఇవ్వబడింది. సాక్సని లో కొంత భాగం ప్రష్యాకు ఇవ్వబడింది. దీని ప్రధాన ఉద్దేశం నెపోలియన్ కాలంలో కూలదోయబడిన రాజరికాలను పునరుద్ధరించడం, ఒక క్రొత్త సంప్రదాయ వ్యవస్థను సృష్టించడం.

1815లో ఏర్పాటైన సాంప్రదాయవాద పాలనలు నిరంకుశంగా ఉండేవి. వారు విమర్శలను, అసమ్మతిని సహించలేదు. నిరంకుశ ప్రభుత్వాల చట్టబద్ధతను ప్రశ్నించే కార్యక్రమాలను అరికట్టాలని వారు ప్రయత్నించారు. వారిలో చాలామంది వార్తాపత్రికలు, పుస్తకాలు, నాటకాలు మరియు పాటలపై మరియు ఫ్రెంచ్ విప్లవంతో ముడిపడిన స్వేచ్ఛ స్వాతంత్ర్య భావనలను ప్రతిబింబించే

### కృత్యం

వియన్నా కాంగ్రెస్ ద్వారా జరిగిన మార్పులను యూరప్ పటంలో నమోదు చేయండి.

### చర్చించండి

వ్యంగ్య చిత్రకారుడు దేనిని చిత్రించడానికి ప్రయత్నిస్తున్నాడు?




చిత్రం.6 – ఆలోచనా పరుల క్లబ్ –1820 కి చెందిన ఒక అజ్ఞాత వ్యక్తి గీసిన వ్యంగ్య చిత్రం.
ఎడమవైపున ఉన్న ఫలకంపై ఈ విధమైన శాసనం రాయబడి ఉంది: 'ఈనాటి సమావేశంలో అత్యంత ముఖ్యమైన చర్చనీయాంశం 'మనం ఆలోచించుకోవడానికి మనకు ఎంత సమయం ఇవ్వబడింది' ?
కుడివైపున ఉన్న బోర్డుపై క్లబ్‌కు చెందిన ఈ క్రింది నియమాలు వ్రాసి ఉన్నాయి.
1. నిశ్శబ్దంగా ఉండడం అనేది ఈ మేధావుల సమావేశానికి మొదటి ఆదేశం.
2. ఈ క్లబ్‌కు చెందిన ఏ సభ్యుడైనా మాట్లాడాలనే ఆవేశానికి లోనైతే అలాంటి పరిస్థితులను నివారించడానికి, సభ్యులు లోపలికి ప్రవేశించగానే వారు నోరు తెరవడానికి వీలు లేకుండా వారికి కట్టుకునే గుడ్డలు పంపిణీ చేయబడతాయి.

associated with the French Revolution. The memory of the French Revolution nonetheless continued to inspire liberals. One of the major issues taken up by the liberal-nationalists, who criticised the new conservative order, was freedom of the press.

### 2.4 The Revolutionaries

During the years following 1815, the fear of repression drove many liberal-nationalists underground. Secret societies sprang up in many European states to train revolutionaries and spread their ideas. To be revolutionary at this time meant a commitment to oppose monarchical forms that had been established after the Vienna Congress, and to fight for liberty and freedom. Most of these revolutionaries also saw the creation of nation-states as a necessary part of this struggle for freedom.

One such individual was the Italian revolutionary Giuseppe Mazzini. Born in Genoa in 1807, he became a member of the secret society of the Carbonari. As a young man of 24, he was sent into exile in 1831 for attempting a revolution in Liguria. He subsequently founded two more underground societies, first, Young Italy in Marseilles, and then, Young Europe in Berne, whose members were like-minded young men from Poland, France, Italy and the German states. Mazzini believed that God had intended nations to be the natural units of mankind. So Italy could not continue to be a patchwork of small states and kingdoms. It had to be forged into a single unified republic within a wider alliance of nations. This unification alone could be the basis of Italian liberty. Following his model, secret societies were set up in Germany, France, Switzerland and Poland. Mazzini's relentless opposition to monarchy and his vision of democratic republics frightened the conservatives. Metternich described him as 'the most dangerous enemy of our social order'.



***Fig. 7 — Giuseppe Mazzini and the founding of Young Europe in Berne 1833.***
*Print by Giacomo Mantegazza.*

అన్నిటిపైనా సెన్సార్‌షిప్‌లను విధించారు. అయినప్పటికీ ఫ్రెంచ్ విప్లవ జ్ఞాపకాలు ఉదారవాదులను ప్రేరేపిస్తూనే ఉండేవి. క్రొత్త సాంప్రదాయ వాదాన్ని విమర్శించిన ఉదార జాతీయవాదులు చేపట్టిన ప్రధానమైన అంశాల్లో పత్రికా స్వేచ్ఛ ఒకటి.

## 2.4 విప్లవకారులు:

1815 తర్వాత సంవత్సరాలలో అణచివేత, భయం ఉదార జాతీయ వాదులను అజ్ఞాతంలోకి వెళ్లేలా చేసింది. విప్లవకారులకు శిక్షణ ఇవ్వడానికి మరియు వారి భావాలను వ్యాపింప చేయడానికి అనేక యూరోపియన్ దేశాలలో రహస్య సంఘాలు ఏర్పడ్డాయి. ఆ కాలంలో విప్లవాత్మకంగా ఉండటం అంటే వియన్నా కాంగ్రెస్ తర్వాత స్థాపించబడిన రాచరికపు వ్యవస్థలను వ్యతిరేకించేందుకు సిద్ధులై ఉండటం మరియు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కొరకు పోరాడడం అని అర్థం. వీరిలో చాలామంది విప్లవకారులు, జాతీయ రాజ్యాలు ఏర్పరచటాన్ని తమ స్వాతంత్ర్య పోరాటానికి అవసరమైన అంశంగా భావించారు.

అటువంటి వారిలో ఒకడు ఇటాలియన్ విప్లవకారుడైన గిసెప్పీ మ్యాజిని. 1807లో జెనోవాలో జన్మించిన అతడు కార్బోనరీ రహస్య సంఘంలో సభ్యుడు అయ్యాడు. లైగురియాలో 1831లో విప్లవానికి ప్రయత్నించినందుకు గాను 24 ఏళ్ల యువకుడైన అతనిని దేశం నుండి బహిష్కరించారు. తర్వాత కాలంలో అతడు మరో రెండు రహస్య సంఘాలను స్థాపించాడు. వాటిలో మొదటిది మార్సైల్స్ లోని 'యంగ్ ఇటలీ' మరొకటి బెర్న్‌లోని 'యంగ్ యూరోప్'. వీటిలో పోలాండ్, ఫ్రాన్స్, ఇటలీ మరియు జర్మన్ రాజ్యాలకు చెందిన భావ సారూప్యత గల యువకులు సభ్యులుగా ఉండేవారు. 'రాజ్యాలు అనేవి సహజసిద్ధమైన మానవ విభాగాలుగా ఉండాలనేది భగవంతుని ఉద్దేశం' అని మాజిని నమ్మాడు. కాబట్టి ఇటలీ చిన్న రాష్ట్రాలు మరియు రాజ్యాల అతుకుల కూర్పుగా కొనసాగలేకపోయింది. అది విస్తృతమైన రాజ్యాల కలయికతో ఒక ఏకీకృతమైన గణతంత్ర రాజ్యంగా రూపొందవలసి వచ్చింది. ఇటాలియన్ స్వేచ్ఛకు ఈ ఏకీకరణమే ఆధారమైంది. అతని నమూనాను అనుసరించి జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మరియు పోలండ్‌లలో రహస్య సంఘాలు ఏర్పాటు అయ్యాయి. రాజరికం పట్ల మాజినికి ఉన్న ఎడతెగని వ్యతిరేకత మరియు అతనికి ఉన్న ప్రజాస్వామ్య, గణతంత్ర దృష్టి సాంప్రదాయవాదులను భయపెట్టింది. మెటర్నిక్ అతనిని 'మన సామాజిక వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైన శత్రువు' అని అభివర్ణించాడు.



*చిత్రం 7* – గిసెప్పీ మాజిని చే **1833**లో బెర్న్‌లో యంగ్ యూరప్ స్థాపన. చిత్రకారుడు జాకోమా మాంటిగాజ్జ.

## 3 The Age of Revolutions: 1830–1848

As conservative regimes tried to consolidate their power, liberalism and nationalism came to be increasingly associated with revolution in many regions of Europe such as the Italian and German states, the provinces of the Ottoman Empire, Ireland and Poland. These revolutions were led by the liberal-nationalists belonging to the educated middle-class elite, among whom were professors, school-teachers, clerks and members of the commercial middle classes.

The first upheaval took place in France in July 1830. The Bourbon kings who had been restored to power during the conservative reaction after 1815, were now overthrown by liberal revolutionaries who installed a constitutional monarchy with Louis Philippe at its head. 'When France sneezes,' Metternich once remarked, 'the rest of Europe catches cold.' The July Revolution sparked an uprising in Brussels which led to Belgium breaking away from the United Kingdom of the Netherlands.

An event that mobilised nationalist feelings among the educated elite across Europe was the Greek war of independence. Greece had been part of the Ottoman Empire since the fifteenth century. The growth of revolutionary nationalism in Europe sparked off a struggle for independence amongst the Greeks which began in 1821. Nationalists in Greece got support from other Greeks living in exile and also from many West Europeans who had sympathies for ancient Greek culture. Poets and artists lauded Greece as the cradle of European civilisation and mobilised public opinion to support its struggle against a Muslim empire. The English poet Lord Byron organised funds and later went to fight in the war, where he died of fever in 1824. Finally, the Treaty of Constantinople of 1832 recognised Greece as an independent nation.

### 3.1 The Romantic Imagination and National Feeling

The development of nationalism did not come about only through wars and territorial expansion. Culture played an important role in creating the idea of the nation: art and poetry, stories and music helped express and shape nationalist feelings.

Let us look at Romanticism, a cultural movement which sought to develop a particular form of nationalist sentiment. Romantic artists and poets generally criticised the glorification of reason and science

# 3 విప్లవాల యుగం: 1830 – 1848

సాంప్రదాయ పాలనలు తమ అధికారాన్ని సంఘటితం చేయాలని ప్రయత్నించినప్పుడు ఇటాలియన్, జర్మన్ రాష్ట్రాలు, ఒట్టోమాన్ సామ్రాజ్యంలోని సంస్థానాలు, ఐర్లాండ్ మరియు పోలాండ్ లాంటి యూరోపియన్ ప్రాంతాల వారు ఉదారవాదం, జాతీయవాదం మరియు విప్లవంతో మరింతగా అనుసంధానమయ్యాయి. ఈ విప్లవాలకు విద్యావంతులైన, మధ్యతరగతికి చెందిన ఉదార జాతీయవాదులు నాయకత్వం వహించారు. వారిలో ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, గుమస్తాలు, మధ్య తరగతి వ్యక్తులు సభ్యులుగా ఉన్నారు.

మొదటి తిరుగుబాటు జూలై 1830లో ఫ్రాన్స్‌లో సంభవించింది. 1815 తర్వాత, సాంప్రదాయవాదుల ప్రతి చర్యల సమయంలో అధికారం చేపట్టిన బోర్బన్ రాజులను ఇప్పుడు ఉదార విప్లవకారులు తొలగించి, వారి స్థానంలో లూయి ఫిలిప్ నేతృత్వంలో రాజ్యాంగబద్ధమైన రాజరికాన్ని స్థాపించారు. 'ఫ్రాన్స్ తుమ్మినప్పుడు మిగిలిన ఐరోపాకు జలుబు చేస్తుందని' ఒకసారి మెటర్నిక్ వ్యాఖ్యానించాడు. జూలై విప్లవం బ్రసెల్స్‌లో తిరుగుబాటుకు దారితీసింది. అది యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ నెదర్లాండ్స్ నుండి బెల్జియం విడిపోవడానికి దారితీసింది.

గ్రీక్ స్వాతంత్ర్య సమరం ఐరోపాలోని విద్యావంతులైన ఉన్నత వర్గాలలో జాతీయవాద భావాలను పురిగొల్పింది. 15వ శతాబ్దం నుంచి గ్రీస్, ఒట్టోమాన్ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. ఐరోపాలోని విప్లవాత్మక జాతీయవాద పురోగతి 1821 ప్రాంతంలో గ్రీకులలో స్వాతంత్ర పోరాటాన్ని రగిలించింది. ప్రవాస గ్రీకుల నుండీ ప్రాచీన గ్రీకు సంస్కృతిని అభిమానించే చాలా మంది పశ్చిమ ఐరోపా వారి నుండీ గ్రీసులోని జాతీయ వాదులకు మద్దతు లభించింది. కవులు, కళాకారులు గ్రీస్‌ను 'యూరప్ నాగరికత యొక్క ఊయల' అని కొనియాడి ముస్లిం సామ్రాజ్యానికి వ్యతిరేక పోరాటం కొరకు ప్రజాభిప్రాయాన్ని కూడగట్టారు. లార్డ్ బైరన్ అనే ఇంగ్లీష్ కవి దీని కొరకు నిధులు సమీకరించి తరువాత యుద్ధం చేయడానికి వెళ్లి అక్కడే 1824లో జ్వరంతో మరణించాడు. చివరకు 1832లో జరిగిన కాన్‌స్టాంటినోపుల్ సంధి గ్రీస్‌ను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించింది.

### 3.1. కాల్పనికతతో కూడిన ఊహ మరియు జాతీయ భావం

జాతీయవాద వికాసం కేవలం యుద్ధాల ద్వారా, ప్రాంతీయ విస్తరణ ద్వారా మాత్రమే జరగలేదు. 'జాతి' అనే భావనను రూపొందించడంలో సంస్కృతి ముఖ్యమైన భూమికను పోషించింది. కళలు, కవిత్వం, కథలు, సంగీతం జాతీయవాద భావనలు రూపుదిద్దుకోవడానికీ మరియు వ్యక్తీకరణకూ, సహాయ పడ్డాయి.

ఒక నిర్దిష్ట జాతీయవాద భావనను వృద్ధి చేయడానికి ప్రయత్నించిన సాంస్కృతిక ఉద్యమమైన 'రొమాంటిసిజం' గురించి తెలుసుకుందాం. రొమాంటిక్ కళాకారులు, కవులు హేతుబద్ధతనీ మరియు విజ్ఞాన శాస్త్రాన్నీ కీర్తించడాన్ని విమర్శించి దానికి



*Fig. 8 — The Massacre at Chios, Eugene Delacroix, 1824.*
*The French painter Delacroix was one of the most important French Romantic painters. This huge painting (4.19m x 3.54m) depicts an incident in which 20,000 Greeks were said to have been killed by Turks on the island of Chios. By dramatising the incident, focusing on the suffering of women and children, and using vivid colours, Delacroix sought to appeal to the emotions of the spectators, and create sympathy for the Greeks.*

and focused instead on emotions, intuition and mystical feelings. Their effort was to create a sense of a shared collective heritage, a common cultural past, as the basis of a nation.

Other Romantics such as the German philosopher Johann Gottfried Herder (1744-1803) claimed that true German culture was to be discovered among the common people – *das volk*. It was through folk songs, folk poetry and folk dances that the true spirit of the nation (*volksgeist*) was popularised. So collecting and recording these forms of folk culture was essential to the project of nation-building.



*చిత్రం.8 – కియోస్ వద్ద జరిగిన ఊచకోత, యూజిన్ డెలక్రాయ్,* **1824.** డెలక్రాయ్ అనే చిత్రకారుడు ఫ్రెంచ్ రొమాంటిక్ చిత్రకారులలో అత్యంత ముఖ్యుడు. ఈ భారీ చిత్రంలో (4.19 మీ॥ X 3.5 4 మీ॥) కియోస్ ద్వీపంలో 20,000 మంది గ్రీకులను తురుష్కులు చంపివేసిన సంఘటన చిత్రీకరించబడింది. వివిధ రంగులను ఉపయోగించి మహిళలు, పిల్లల బాధలను ప్రస్తావిస్తూ ఆ సంఘటనను నాటకీయంగా చూపడం ద్వారా, ప్రేక్షకులలో భావోద్వేగాలను రగల్చడం ద్వారా డెలక్రాయ్ గ్రీకుల పట్ల సానుభూతిని కలిగించాడు.

బదులుగా భావోద్వేగాలు, అంతః ప్రబోధం మరియు అధ్యాత్మిక భావాలపై దృష్టి నిలిపారు. భాగస్వామ్య సామూహిక వారసత్వం, ఒక ఉమ్మడి సాంస్కృతిక గతం అను భావనలను దేశానికి పునాదులుగా సృష్టించాలనేది వారి ప్రయత్నం.

జర్మన్ తత్వవేత్త అయిన జోహాన్ గాట్ ఫ్రైడ్ హెర్డర్ (1744–1803) వంటి రొమాంటిక్‌లు అసలైన జర్మన్ సంస్కృతిని సామాన్య ప్రజలలో కనుగొనగలమని పేర్కొన్నారు. – దాస్‌ఓల్క్. జానపద గీతాలు, జానపద కవితలు, జానపద నృత్యాల ద్వారా దేశం యొక్క నిజమైన స్ఫూర్తి (వోక్స్ గైస్ట్) ప్రాచుర్యం పొందింది. కాబట్టి జానపద సంస్కృతి యొక్క ఈ రూపాలను సేకరించడం మరియు రికార్డు చేయడం జాతి నిర్మాణ పథకానికి చాలా అవసరం.

The emphasis on vernacular language and the collection of local folklore was not just to recover an ancient national spirit, but also to carry the modern nationalist message to large audiences who were mostly illiterate. This was especially so in the case of Poland, which had been partitioned at the end of the eighteenth century by the Great Powers – Russia, Prussia and Austria. Even though Poland no longer existed as an independent territory, national feelings were kept alive through music and language. Karol Kurpinski, for example, celebrated the national struggle through his operas and music, turning folk dances like the polonaise and mazurka into nationalist symbols.

Language too played an important role in developing nationalist sentiments. After Russian occupation, the Polish language was forced out of schools and the Russian language was imposed everywhere. In 1831, an armed rebellion against Russian rule took place which was ultimately crushed. Following this, many members of the clergy in Poland began to use language as a weapon of national resistance. Polish was used for Church gatherings and all religious instruction. As a result, a large number of priests and bishops were put in jail or sent to Siberia by the Russian authorities as punishment for their refusal to preach in Russian. The use of Polish came to be seen as a symbol of the struggle against Russian dominance.

### 3.2 Hunger, Hardship and Popular Revolt

The 1830s were years of great economic hardship in Europe. The first half of the nineteenth century saw an enormous increase in population all over Europe. In most countries there were more seekers of jobs than employment. Population from rural areas migrated to the cities to live in overcrowded slums. Small producers in towns were often faced with stiff competition from imports of cheap machine-made goods from England, where industrialisation was more advanced than on the continent. This was especially so in textile production, which was carried out mainly in homes or small workshops and was only partly mechanised. In those regions of Europe where the aristocracy still enjoyed power, peasants struggled under the burden of feudal dues and obligations. The rise of food prices or a year of bad harvest led to widespread pauperism in town and country.

The year 1848 was one such year. Food shortages and widespread unemployment brought the population of Paris out on the roads. Barricades were erected and Louis Philippe was forced to flee. A

*Box 1*

**The Grimm Brothers: Folktales and Nation-building**

*Grimms' Fairy Tales* is a familiar name. The brothers Jacob and Wilhelm Grimm were born in the German city of Hanau in 1785 and 1786 respectively. While both of them studied law, they soon developed an interest in collecting old folktales. They spent six years travelling from village to village, talking to people and writing down fairy tales, which were handed down through the generations. These were popular both among children and adults. In 1812, they published their first collection of tales. Subsequently, both the brothers became active in liberal politics, especially the movement for freedom of the press. In the meantime they also published a 33-volume dictionary of the German language.

The Grimm brothers also saw French domination as a threat to German culture, and believed that the folktales they had collected were expressions of a pure and authentic German spirit. They considered their projects of collecting folktales and developing the German language as part of the wider effort to oppose French domination and create a German national identity.

## Discuss

Discuss the importance of language and popular traditions in the creation of national identity.

ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇవ్వడం, స్థానిక జానపద కథల సేకరించడం అనేది కేవలం ప్రాచీన జాతీయ స్ఫూర్తిని పునరుద్ధరించడానికే కాక ఎక్కువగా నిరక్షరాస్యులైన ప్రజలకు ఆధునిక జాతీయవాద సందేశాన్ని అందించడానికి కూడా. 18వ శతాబ్దం చివరలో గొప్ప శక్తులైన రష్యా, ప్రష్యా మరియు ఆస్ట్రియాలచే విభజించబడిన పోలాండ్ విషయంలో ఇది ప్రత్యేకంగా జరిగింది. పోలాండ్ స్వతంత్ర దేశంగా లేనప్పటికీ సంగీతం మరియు భాష ద్వారా జాతీయ భావనలు సజీవంగా ఉంచబడ్డాయి. ఉదాహరణకు కరోల్ కార్పిన్స్కి తన సంగీత ప్రదర్శనలు మరియు సంగీతం ద్వారా, పోలోనైజ్ మరియు మజూర్కా వంటి జానపద నృత్యాలను జాతీయ చిహ్నాలుగా మార్చడం ద్వారా జాతీయ పోరాటాన్ని జరిపేవారు.

జాతీయవాద భావనలను పెంపొందించడంలో భాష కూడా ముఖ్యమైన పాత్రను పోషించింది. రష్యా ఆక్రమణ తర్వాత, పాఠశాలల నుంచి పోలిష్ భాష బలవంతంగా తొలగించబడింది, రష్యన్ భాష అన్నిచోట్ల రుద్దబడింది. 1831లో రష్యన్ పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు జరిగింది. కానీ చివరకు అది అణిచివేయబడింది. దీని తర్వాత, పోలాండ్‌లోని చాలామంది మతాధికారులు భాషను జాతీయ ప్రతిఘటనకు ఒక ఆయుధంగా ఉపయోగించడం ప్రారంభించారు. చర్చి సమావేశాలు మరియు అన్ని మత బోధనలలో పోలిష్‌భాష ఉపయోగించబడింది. దీని ఫలితంగా, రష్యన్ భాషలో బోధించడానికి నిరాకరించినందుకు శిక్షగా రష్యన్ అధికారులు చాలామంది మతాధికారులను, బిషప్‌లను జైలులో పెట్టారు లేదా సైబీరియాకు పంపారు. పోలిష్ భాషా వాడకం రష్యన్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి సంకేతంగా పరిగణించారు.

### 3.2 ఆకలి, కష్టాలు మరియు ప్రజా తిరుగుబాటు

1830ల నాటి కాలంలో ఐరోపా ఘోరమైన ఆర్థిక కష్టాలతో ఉండేది. 19వ శతాబ్దపు ప్రథమార్ధంలో ఐరోపా అంతటా జనాభా విపరీతంగా పెరిగింది. చాలా దేశాలలో ఉద్యోగాల కంటే ఉద్యోగార్థులు ఎక్కువగా ఉండేవారు. గ్రామీణ ప్రాంత జనాభా నగరాలలోని జనసమ్మర్దమైన మురికివాడలలో నివసించడానికి వలస వెళ్ళింది. పట్టణాలలోని చిన్న ఉత్పత్తిదారులు ఇంగ్లాండ్‌లో యంత్రాలతో తయారై దిగుమతి అయిన చౌక వస్తువుల నుండి గట్టి పోటీని ఎదుర్కొన్నారు. ఐరోపా ఖండంలో మిగిలిన దేశాలకంటే ఇంగ్లాండ్‌లో చాలా ముందుగా పారిశ్రామికీకరణ జరిగింది. గృహాలు లేక చిన్న వర్క్‌షాప్‌లలో నిర్వహించబడుతున్న పాక్షికంగా యాంత్రీకరించబడిన వస్త్ర ఉత్పత్తిలో ఇది ప్రధానంగా ఉండేది. పాలకవర్గం అధికారిన్ని అనుభవిస్తుండగా రైతులు మాత్రం భూస్వాములకు చెల్లించాల్సిన బకాయిలు, ఇతర బాధ్యతలతో సతమతమయ్యారు. ఆహార ధరల పెరుగుదల లేక ఒక ఏడాదిపాటు పంట దెబ్బతినడం పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో విస్తృతమైన పేదరికానికి దారితీసాయి.

1848 సంవత్సరం అలాంటి ఒక సంవత్సరం. ఆహార కొరత మరియు విస్తృతమైన నిరుద్యోగిత కారణంగా పారిస్ ప్రజలు రోడ్లపైకి వచ్చారు. బ్యారికేడ్లు (అవరోధాలు) ఏర్పాటు చేయబడ్డాయి. లూయీ ఫిలిప్ పారిపోవలసి వచ్చింది.

**బాక్స్-1**

*గ్రిమ్ సోదరులు: జానపద కథలు – జాతి నిర్మాణం*

*గ్రిమ్స్ జానపద కథలు అనేది ప్రాచుర్యం గల పేరు. జర్మన్ నగరమైన హానవులో 1785లో జాకబ్ గ్రిమ్ 1785లో, 1786లో విల్ హెల్మ్‌గ్రిమ్ అనే సోదరులు జన్మించారు. వారిద్దరూ న్యాయ శాస్త్రం చదివే సమయంలో ప్రాచీన జానపద కథలు సేకరించడంపై ఆసక్తి పెంచుకున్నారు. వారు గ్రామాలలో పర్యటించి, ప్రజలతో మాట్లాడి, తరతరాలుగా అందుతూ వచ్చిన అద్భుత కథలను వ్రాశారు. ఈ కథలు పిల్లలు, పెద్దలలో బాగా ప్రాచుర్యం పొందాయి. 1812లో వారు సేకరించిన కథల సంపుటిని ప్రచురించారు. తర్వాతి కాలంలో ఈ ఇద్దరు సోదరులూ ఉదారవాద రాజకీయాలలో ప్రవేశించి పత్రికా స్వేచ్ఛ కోసం జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అదే సమయంలో వారు 33 సంపుటాల జర్మన్ భాషా శబ్ద కోశములను ప్రచురించారు.*

*ఫ్రెంచి ఆధిపత్యం జర్మన్ సంస్కృతికి ముప్పు కలిగిస్తుందని గ్రిమ్ సోదరులు గమనించారు. వారు సేకరించిన జానపద కథలు జర్మన్ ఆత్మ యొక్క స్వచ్ఛమైన, ప్రామాణికమైన వ్యక్తీకరణలు అని వారు విశ్వసించారు. జానపద కథలను సేకరించడం, జర్మన్ భాషను అభివృద్ధి చేయడం అనే వారి కార్యక్రమాలు ఫ్రెంచ్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించడం, జర్మన్ జాతీయ గుర్తింపుని కలిగించడం అనే విస్తృతమైన ప్రయత్నాలలో భాగాలుగా వారు పరిగణించారు.*

### చర్చించండి

జాతీయ గుర్తింపును కల్పించడంలో భాష, ప్రజల సంప్రదాయాల ప్రాముఖ్యతను చర్చించండి.



*Fig. 9 — Peasants' uprising, 1848.*

National Assembly proclaimed a Republic, granted suffrage to all adult males above 21, and guaranteed the right to work. National workshops to provide employment were set up.

Earlier, in 1845, weavers in Silesia had led a revolt against contractors who supplied them raw material and gave them orders for finished textiles but drastically reduced their payments. The journalist Wilhelm Wolff described the events in a Silesian village as follows:

> In these villages (with 18,000 inhabitants) cotton weaving is the most widespread occupation … The misery of the workers is extreme. The desperate need for jobs has been taken advantage of by the contractors to reduce the prices of the goods they order …
>
> On 4 June at 2 p.m. a large crowd of weavers emerged from their homes and marched in pairs up to the mansion of their contractor demanding higher wages. They were treated with scorn and threats alternately. Following this, a group of them forced their way into the house, smashed its elegant window-panes, furniture, porcelain … another group broke into the storehouse and plundered it of supplies of cloth which they tore to shreds … The contractor fled with his family to a neighbouring village which, however, refused to shelter such a person. He returned 24 hours later having requisitioned the army. In the exchange that followed, eleven weavers were shot.

## Discuss

Describe the cause of the Silesian weavers' uprising. Comment on the viewpoint of the journalist.

## Activity

Imagine you are a weaver who saw the events as they unfolded. Write a report on what you saw.



చిత్రం-9 : **1848**లో జరిగిన రైతుల తిరుగుబాటు.

నేషనల్ అసెంబ్లీ ఫ్రాన్స్‌ను రిపబ్లిక్ గా ప్రకటించింది. 21 సంవత్సరాలు పైబడిన పురుషులు అందరికీ ఓటు హక్కు మంజూరు చేశారు. 'పని హక్కు'కు హామీ ఇచ్చారు. ఉద్యోగాల కల్పన కొరకు జాతీయ కార్యశాలలను (నేషనల్ వర్క్ షాప్స్) ఏర్పాటు చేశారు.

అంతకుమునుపు, 1845లో సిలేసియాలోని నేత కార్మికులు తమకు ముడి సరుకులు సరఫరా చేసి, పూర్తయిన వస్త్రాలకు ఆర్డర్లు ఇచ్చి, చెల్లింపులను మాత్రం విపరీతంగా తగ్గించేసిన కాంట్రాక్టర్లపై తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. విల్‌హెల్మ్ ఉల్ఫ్ అనే పాత్రికేయుడు ఒక సిలేసియా గ్రామంలో జరిగిన సంఘటనలను ఈ క్రింది విధంగా వర్ణించారు.

ఈ గ్రామాలలో (18 వేల మంది నివాసితులు ఉండే) నేత పని అనేది అత్యంత విస్తృతమైన వృత్తి. కార్మికుల కష్టాలు విపరీతంగా ఉన్నాయి. ఉద్యోగాల కోసం ఉండే తీవ్రమైన అవసరాన్ని కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా మార్చుకొని వారు ఆర్డర్ చేసిన వస్తువుల ధరలను తగ్గించేశారు.

జూన్ 4వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నేత కార్మికుల పెద్ద గుంపుగా తమ ఇళ్లలోంచి బయటకు వచ్చి ఎక్కువ వేతనాలు డిమాండ్ చేస్తూ తమ కాంట్రాక్టర్ భవనం వద్దకు జతలు జతలుగా కవాతు చేశారు. వారు అపహాస్యం చేయబడ్డారు, బెదిరించబడ్డారు. దీని తర్వాత వారిలో ఒక గుంపు బలవంతంగా ఇంటిలోకి ప్రవేశించి, అందమైన కిటికీ అద్దాలను, సామాగ్రిని, పింగాణి వస్తువులను ధ్వంసం చేసింది. మరొక గుంపు స్టోర్ హౌస్ లోకి చొరబడి అక్కడ ఉన్న వస్త్ర ఉత్పత్తులను దోచుకొని చిన్న ముక్కలుగా వాటిని చించేసింది. ఆ కాంట్రాక్టర్ తన కుటుంబంతో సహా పక్కనే ఉన్న ఒక గ్రామానికి పారిపోయాడు. కానీ ఆ గ్రామం అలాంటి వ్యక్తికి ఆశ్రయం ఇవ్వడానికి నిరాకరించింది. అతడు 24 గంటల తర్వాత సైన్యాన్ని బ్రతిమిలాడి తిరిగి వచ్చాడు. తర్వాత జరిగిన కొట్లాటలలో 11 మంది నేత కార్మికులు కాల్చివేయబడ్డారు.

## చర్చించండి

సెలీసియన్ నేతకారుల తిరుగుబాటుకు గల కారణాన్ని వివరించండి. పాత్రికేయుని అభిప్రాయం గురించి వ్యాఖ్యానించండి.

## కృత్యం

ఆ సంఘటనలు జరిగిన తీరుని చూచిన నేతకారుడిగా విషయాలను మీరు ఊహించుకోండి. మీరు చూసిన విషయాలపై ఒక నివేదిక వ్రాయండి.

### 3.3 1848: The Revolution of the Liberals

Parallel to the revolts of the poor, unemployed and starving peasants and workers in many European countries in the year 1848, a revolution led by the educated middle classes was under way. Events of February 1848 in France had brought about the abdication of the monarch and a republic based on universal male suffrage had been proclaimed. In other parts of Europe where independent nation-states did not yet exist – such as Germany, Italy, Poland, the Austro-Hungarian Empire – men and women of the liberal middle classes combined their demands for constitutionalism with national unification. They took advantage of the growing popular unrest to push their demands for the creation of a nation-state on parliamentary principles – a constitution, freedom of the press and freedom of association.

In the German regions a large number of political associations whose members were middle-class professionals, businessmen and prosperous artisans came together in the city of Frankfurt and decided to vote for an all-German National Assembly. On 18 May 1848, 831 elected representatives marched in a festive procession to take their places in the Frankfurt parliament convened in the Church of St Paul. They drafted a constitution for a German nation to be headed by a monarchy subject to a parliament. When the deputies offered the crown on these terms to Friedrich Wilhelm IV, King of Prussia, he rejected it and joined other monarchs to oppose the elected assembly. While the opposition of the aristocracy and military became stronger, the social basis of parliament eroded. The parliament was dominated by the middle classes who resisted the demands of workers and artisans and consequently lost their support. In the end troops were called in and the assembly was forced to disband.

The issue of extending political rights to women was a controversial one within the liberal movement, in which large numbers of women had participated actively over the years. Women had formed their own political associations, founded newspapers and taken part in political meetings and demonstrations. Despite this they were denied

**New words**

Feminist – Awareness of women's rights and interests based on the belief of the social, economic and political equality of the genders

***Source C***

**How were liberty and equality for women to be defined?**

The liberal politician Carl Welcker, an elected member of the Frankfurt Parliament, expressed the following views:

'Nature has created men and women to carry out different functions ... Man, the stronger, the bolder and freer of the two, has been designated as protector of the family, its provider, meant for public tasks in the domain of law, production, defence. Woman, the weaker, dependent and timid, requires the protection of man. Her sphere is the home, the care of the children, the nurturing of the family ... Do we require any further proof that given such differences, equality between the sexes would only endanger harmony and destroy the dignity of the family?'

Louise Otto-Peters (1819-95) was a political activist who founded a women's journal and subsequently a **feminist** political association. The first issue of her newspaper (21 April 1849) carried the following editorial:

'Let us ask how many men, possessed by thoughts of living and dying for the sake of Liberty, would be prepared to fight for the freedom of the entire people, of all human beings? When asked this question, they would all too easily respond with a "Yes!", though their untiring efforts are intended for the benefit of only one half of humanity – men. But Liberty is indivisible! Free men therefore must not tolerate to be surrounded by the unfree ...'

An anonymous reader of the same newspaper sent the following letter to the editor on 25 June 1850:

'It is indeed ridiculous and unreasonable to deny women political rights even though they enjoy the right to property which they make use of. They perform functions and assume responsibilities without however getting the benefits that accrue to men for the same ... Why this injustice? Is it not a disgrace that even the stupidest cattle-herder possesses the right to vote, simply because he is a man, whereas highly talented women owning considerable property are excluded from this right, even though they contribute so much to the maintenance of the state?'

Source

## 3.3 1848 : ఉదారవాదుల విప్లవం

1848లో అనేక ఐరోపా దేశాలలో పేదలు, నిరుద్యోగులు, ఆకలితో అలమటిస్తున్న రైతులు మరియు కార్మికుల విప్లవాలకు సమాంతరంగా విద్యావంతులైన మధ్యతరగతి వర్గాల నాయకత్వంలో విప్లవం జరిగింది. ఫ్రాన్స్‌లో 1848 ఫిబ్రవరిలో జరిగిన సంఘటనలు చక్రవర్తి పదవీ త్యాగానికి దారితీసాయి మరియు సార్వత్రిక పురుషుల ఓటు హక్కుతో కూడిన రిపబ్లిక్ ప్రకటించబడింది. ఇంకా స్వతంత్ర దేశాలు, రాష్ట్రాలుగా ఉనికిలో లేని ఐరోపా లోని ఇతర ప్రాంతాలైన జర్మనీ, ఇటలీ, పోలెండ్, ఆస్ట్రోహంగేరియన్ సామ్రాజ్యం లాంటి వాటిలో ఉదారవాద మధ్యతరగతికి చెందిన పురుషులు, స్త్రీలు జాతీయ ఏకీకరణతో కూడిన రాజ్యాంగ వాదం కొరకు సమైక్యంగా డిమాండ్ చేశారు. ప్రజల్లో పెరుగుతున్న అశాంతిని అవకాశంగా తీసుకొని వారు పార్లమెంటరీ సూత్రాలైన రాజ్యాంగం, పత్రికా స్వేచ్ఛ మరియు సంఘాలుగా ఏర్పడే స్వేచ్ఛతో కూడిన జాతీయ రాజ్యం ఏర్పాటు కోసం వారి డిమాండ్లను ముందుకు తెచ్చారు.

జర్మన్ ప్రాంతాలలో మధ్యతరగతి నిపుణులు, వ్యాపారవేత్తలు, సంపన్నులైన చేతివృత్తుల వారు సభ్యులుగాగల రాజకీయ సంఘాలు పెద్ద సంఖ్యలో ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో సమావేశమై సర్వసభ్య జర్మన్ జాతీయ అసెంబ్లీకి ఓటు వేయాలని నిర్ణయించారు. 1848 మే 18న, 831 మంది ఎన్నికైన ప్రతినిధులు సెయింట్ పాల్ చర్చిలో ఏర్పాటు చేయబడిన ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంట్‌లో తమ పదవులను చేపట్టడానికి వేడుకగా ఊరేగింపుగా తరలివెళ్ళారు. 'పార్లమెంటుకు లోబడి ఉండే రాజరికం నేతృత్వంలోని జర్మనీ దేశం' అనే భావనకు అనుకూలమైన రాజ్యాంగాన్ని వారు రచించారు. ఈ నిబంధనలతో కూడిన రాజరికాన్ని డిప్యూటీలు ప్రష్యా రాజైన ఫ్రెడరిక్ విల్ హెల్మ్–4 కి ఇవ్వజూపగా అతడు దానిని తిరస్కరించి ఎన్నికైన జాతీయ అసెంబ్లీని వ్యతిరేకించడానికి ఇతర చక్రవర్తులతో కలిశాడు. పాలకవర్గం, సైన్యం యొక్క వ్యతిరేకత బలపడటంతో పార్లమెంట్ యొక్క సామాజిక ప్రాతిపదిక క్షీణించింది. పార్లమెంటులో మధ్యతరగతి వారి ఆధిపత్యం ఉండేది. వీరు కార్మికుల, చేతివృత్తుల వారి డిమాండ్లను వ్యతిరేకించారు. తత్ఫలితంగా వారు (మధ్యతరగతి వారు) వీరి (కార్మికులు, చేతివృత్తుల వారి) మద్దతును కోల్పోయారు. చివరకు బలగాలను రప్పించి అసెంబ్లీని బలవంతంగా రద్దు చేసారు.

పెద్ద సంఖ్యలో చాలా సంవత్సరాల పాటు మహిళలు చురుకుగా పాల్గొన్నప్పటికీ ఉదారవాద ఉద్యమంలో మహిళలకు రాజకీయ హక్కులు కల్పించే అంశం వివాదాస్పదంగా ఉండేది. మహిళలు తమ సొంత రాజకీయ సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. వార్తాపత్రికలు స్థాపించారు. రాజకీయ సమావేశాలు మరియు ప్రదర్శనలలో పాల్గొన్నారు. అయినప్పటికీ వారికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు

**క్రొత్త పదాలు**

స్త్రీవాదం: సామాజిక, ఆర్థిక, రాజకీయపరమైన, లైంగిక సమానత్వం పై నమ్మకం ఆధారంగా మహిళల హక్కులు, ప్రయోజనాల గురించిన అవగాహన కలిగి ఉండటం.

**మూలం–C**

మహిళల స్వేచ్ఛ, సమానత్వం ఎలా నిర్వచించబడ్డాయి?

ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైన ఉదారవాద రాజకీయ వేత్త అయిన కార్ల్‌వెల్కర్ క్రింది అభిప్రాయాలను వ్యక్తపరిచాడు.

ప్రకృతి పురుషులను, స్త్రీలను వేర్వేరు విధులు నిర్వర్తించడానికి సృష్టించింది. వారిద్దరిలో ఎక్కువ బలమైన, ధైర్యం గల, స్వేచ్ఛగా మసలగలిగే పురుషుడు కుటుంబ రక్షకుడుగా, పోషకుడిగా నియమించబడ్డాడు. చట్టం, ఉత్పత్తి, రక్షణ రంగాలలోని ప్రజా పనుల కొరకు పురుషుడు నియమించబడ్డాడు. బలహీనమైన, ఆధారపడే లక్షణం గల, పిరికితనం గల స్త్రీకి పురుషుని రక్షణ అవసరం. ఇల్లు, పిల్లల సంరక్షణ, కుటుంబ పోషణ ఆమె పరిధిలోనివి. ఇన్ని లింగ భేదాలు ఉన్న వీరి మధ్య సమానత్వం అనేది కుటుంబంలో సామరస్యతను దెబ్బతీసి కుటుంబ గౌరవాన్ని నాశనం చేస్తుంది.

లూయిస్ ఓట్టో పీటర్స్ (1819 – 95) అనే రాజకీయ ఉద్యమకారిణి ఒక మహిళల పత్రికను స్థాపించింది. తర్వాత కాలంలో ఆమె ఒక స్త్రీవాద రాజకీయ సంఘాన్ని స్థాపించింది. ఆమె వార్తాపత్రిక తొలిసంచిక (ఏప్రిల్ 21, 1849) సంపాదకీయంలో ఇలా ఉంది:

స్వేచ్ఛ కోసం జీవించడానికి, మరణించడానికి సిద్ధంగా ఉన్నామనే ఆలోచన కలిగి ఉన్న పురుషులలో ఎందరు మానవాళి అంతటా ప్రజలందరి స్వాతంత్రం కొరకు పోరాడడానికి సిద్ధంగా ఉన్నారని వారిని ప్రశ్నిద్దాం? ఈ ప్రశ్నకు వారు చాలా తేలికగా 'అవును' అని సమాధానం ఇస్తారు. కానీ వారి అవిశ్రాంత ప్రయత్నాలు అన్నీ కేవలం మానవాళిలో సగభాగమైన పురుషులకు ప్రయోజనం చేకూర్చడానికే ఉద్దేశించబడ్డాయి. కానీ స్వేచ్ఛ అనేది విభజించడానికి వీలు లేనిది! కాబట్టి స్వేచ్ఛను పొందిన పురుషులు తమ చుట్టూ స్వేచ్ఛ లేనివారు ఉండడాన్ని సహించలేదు.

అదే వార్తాపత్రిక యొక్క ఒక అజ్ఞాత పాఠకుడు/పాఠకురాలు 25 జూన్ 1850న సంపాదకునికి క్రింది విధంగా లేఖ వ్రాశారు.

మహిళలు ఆస్తి హక్కును అనుభవిస్తున్నప్పటికీ వారికి రాజకీయ హక్కులను నిరాకరించడం అనేది హాస్యాస్పదం, అసమంజసమైనది. పురుషులకు లభించే ప్రయోజనాలను పొందలేకపోయినప్పటికీ వారు కూడా విధులు నిర్వహిస్తారు, బాధ్యతలు స్వీకరిస్తారు. ఎందుకు ఈ అన్యాయం? ఒక తెలివి తక్కువ వాడైన పశువుల కాపరికి పురుషుడు కాబట్టి ఓటు హక్కు ఉంది. కానీ బాగా ఆస్తులు కలిగి ఉండి, చాలా ప్రతిభ కలిగిన స్త్రీలకు మాత్రం వారు దేశ నిర్వహణలో ఎంతో సహకరించినప్పటికీ, వారికి ఓటు హక్కు ఇవ్వబడలేదు. ఇది అవమానకరమైనది కాదా?



*Fig. 10 — The Frankfurt parliament in the Church of St Paul.*
*Contemporary colour print. Notice the women in the upper left gallery.*

suffrage rights during the election of the Assembly. When the Frankfurt parliament convened in the Church of St Paul, women were admitted only as observers to stand in the visitors' gallery.

Though conservative forces were able to suppress liberal movements in 1848, they could not restore the old order. Monarchs were beginning to realise that the cycles of revolution and repression could only be ended by granting concessions to the liberal-nationalist revolutionaries. Hence, in the years after 1848, the autocratic monarchies of Central and Eastern Europe began to introduce the changes that had already taken place in Western Europe before 1815. Thus serfdom and bonded labour were abolished both in the Habsburg dominions and in Russia. The Habsburg rulers granted more autonomy to the Hungarians in 1867.

## Discuss

Compare the positions on the question of women's rights voiced by the three writers cited above. What do they reveal about liberal **ideology**?

**New words**

Ideology – System of ideas reflecting a particular social and political vision



చిత్రం-10 సెయింట్ పాల్ చర్చిలో ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంటు. సమకాలీన రంగుల చిత్రం. పైన ఎడమవైపున గ్యాలరీలో ఉన్న స్త్రీలను గమనించండి.

తిరస్కరించబడింది. ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంట్, సెయింట్ పాల్ చర్చిలో సమావేశమైనప్పుడు మహిళలను సందర్శకుల గ్యాలరీలో నిల్చొనే ప్రేక్షకులుగా మాత్రమే అనుమతించారు.

1848లో సంప్రదాయవాదులు, ఉదారవాద ఉద్యమాలను అణిచివేయగలిగినప్పటికీ, వారు పాత వ్యవస్థను పునరుద్ధరించలేకపోయారు. ఉదారవాద, జాతీయవాద విప్లవకారులకు రాయితీలు ఇవ్వడం ద్వారా మాత్రమే పదే పదే వస్తున్న విప్లవాలు, అణచివేతలను అంతం చేయవచ్చునని నాటి చక్రవర్తులు గ్రహించనారంభించారు. కాబట్టి, 1848 తర్వాత సంవత్సరాలలో మధ్య, తూర్పు ఐరోపాలోని నిరంకుశ రాజరికాలు 1815కి ముందు పశ్చిమ ఐరోపాలో జరిగిన మార్పులను ప్రవేశపెట్టనారంభించాయి. ఈ విధంగా హాబ్స్‌బర్గ్ అధిపత్య ప్రాంతాలు మరియు రష్యాలలో బానిసత్వాన్ని, వెట్టి చాకిరీని రద్దు చేశారు. హాబ్స్‌బర్గ్ పాలకులు 1867లో హంగేరియన్లకు మరింత స్వయం ప్రతిపత్తిని ఇచ్చారు.

## చర్చించండి

మహిళల హక్కుల విషయంలో పైన తెలిపిన ముగ్గురు రచయితలు వినిపించిన అభిప్రాయాలను పోల్చి చూడండి. వాటి వలన ఉదారవాద భావజాలం గురించి ఏమి తెలుస్తున్నది?

### క్రొత్త పదాలు

భావజాలం: ఒక నిర్దిష్టమైన సామాజిక, రాజకీయ దృష్టిని ప్రతిబింబించే ఆలోచనలతో కూడిన వ్యవస్థ.

# 4 The Making of Germany and Italy

## 4.1 Germany – Can the Army be the Architect of a Nation?

After 1848, nationalism in Europe moved away from its association with democracy and revolution. Nationalist sentiments were often mobilised by conservatives for promoting state power and achieving political domination over Europe.

This can be observed in the process by which Germany and Italy came to be unified as nation-states. As you have seen, nationalist feelings were widespread among middle-class Germans, who in 1848 tried to unite the different regions of the German confederation into a nation-state governed by an elected parliament. This liberal initiative to nation-building was, however, repressed by the combined forces of the monarchy and the military, supported by the large landowners (called Junkers) of Prussia. From then on, Prussia took on the leadership of the movement for national unification. Its chief minister, Otto von Bismarck, was the architect of this process carried out with the help of the Prussian army and bureaucracy. Three wars over seven years – with Austria, Denmark and France – ended in Prussian victory and completed the process of unification. In January 1871, the Prussian king, William I, was proclaimed German Emperor in aceremony held at Versailles.

On the bitterly cold morning of 18 January 1871, an assembly comprising the princes of the German states, representatives of the army, important Prussian ministers including the chief minister Otto von Bismarck gathered in the unheated Hall of Mirrors in the Palace of Versailles to proclaim the new German Empire headed by Kaiser William I of Prussia.

The nation-building process in Germany had demonstrated the dominance of Prussian state power. The new state placed a strong emphasis on modernising the currency, banking, legal and judicial systems in Germany. Prussian measures and practices often became a model for the rest of Germany.



*Fig. 11 — **The proclamation of the German empire in the Hall of Mirrors at Versailles, Anton von Werner.** At the centre stands the Kaiser and the chief commander of the Prussian army, General von Roon. Near them is Bismarck. This monumental work (2.7m x 2.7m) was completed and presented by the artist to Bismarck on the latter's 70th birthday in 1885.*

# 4 జర్మనీ, ఇటలీల నిర్మాణం

## 4.1. జర్మనీ: సైన్యం ఒక దేశానికి రూపశిల్పి కాగలదా?

1848 తర్వాత, ఐరోపాలోని జాతీయవాదం తనకి ప్రజాస్వామ్యంతోనూ, విప్లవంతోనూ దానికి గల అనుబంధం నుండి దూరమైంది. సంప్రదాయవాదులు రాజ్యాం యొక్క అధికారాన్ని ప్రోత్సహించడానికి ఐరోపాపై రాజకీయ అధిపత్యం సాధించడానికి తరచుగా జాతీయవాద భావాలను ప్రేరేపించారు.

జర్మనీ, ఇటలీలు జాతీయ రాజ్యాలుగా ఏకీకృతమయ్యే ప్రక్రియలో దీనిని మనం గమనించవచ్చును. మీరు గమనించినట్లుగా మధ్యతరగతి జర్మన్లలో జాతీయవాద భావాలు విస్తృతంగా వ్యాపించాయి. వీరు 1848లో జర్మన్ సమాఖ్యలోని వివిధ ప్రాంతాలను ఎన్నికైన పార్లమెంట్‌చే పాలించబడే జాతీయ రాజ్యంలో ఐక్యం చేయాలని ప్రయత్నించారు. అయితే, ఈ ఉదారవాద జాతీయ నిర్మాణ కార్యక్రమాన్ని రాచరిక సైన్యానికి చెందిన సంయుక్త బలగాలు అణచివేశాయి. వీరికి ప్రష్యాకు చెందిన పెద్ద భూస్వాముల మద్దతు ఉంది. అప్పటినుండి జాతీయ ఏకీకరణ ఉద్యమానికి ప్రష్యా నాయకత్వం వహించింది. దాని ముఖ్యమంత్రి అయిన ఒట్టోవాన్ బిస్మార్క్ ఈ ప్రక్రియకు రూపశిల్పి. అతడు దీనిని ప్రష్యా సైన్యం, ప్రభుత్వ ఉద్యోగుల సహాయంతో నిర్వహించాడు. ఆస్ట్రియా, డెన్మార్క్, ఫ్రాన్స్ లతో జరిగిన ఏడు యుద్ధాల తర్వాత అంతిమంగా ప్రష్యా విజయంతో ఏకీకరణ ప్రక్రియ పూర్తయింది. 1871 జనవరిలో ప్రష్యా రాజైన విలియం-1 ను వర్సైల్స్‌లో జరిగిన ఒక వేడుకలో జర్మనీకి చక్రవర్తిగా ప్రకటించారు.

1871 జనవరి 18న, తీవ్రమైన చలితో కూడిన ప్రాతఃకాలంలో జర్మన్ రాష్ట్రాల యువరాజులు, సైనిక ప్రతినిధులు, ముఖ్యమంత్రి ఒట్టోవాన్ బిస్మార్క్ తో కలిసి ముఖ్యమైన ప్రష్యా మంత్రులు వర్సైల్స్ రాజభవనంలోని ఉష్ణీకరించని అద్దాల హాల్లో సమావేశం అయ్యారు. వారు ప్రష్యాకు చెందిన కైజర్ విలియం నేతృత్వంలోని క్రొత్త జర్మన్ సామ్రాజ్యాన్ని ప్రకటించారు.

జర్మనీలో జరిగిన జాతి నిర్మాణ ప్రక్రియ ద్వారా ప్రష్యా రాజ్యాధికారం యొక్క అధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆ క్రొత్త రాజ్యం జర్మనీలో కరెన్సీ, బ్యాంకింగ్, చట్టాలు, న్యాయ వ్యవస్థలను ఆధునీకీకరించడానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. ప్రష్యా చర్యలు, పద్ధతులు తరచుగా జర్మనీలోని మిగిలిన ప్రాంతాలకు ఒక నమూనాగా మారేవి.



చిత్రం -11 : వర్సైల్స్ లోని అద్దాల హాలులో జర్మన్ సామ్రాజ్య ప్రకటన, ఏంటన్ వాన్ వెర్నర్. మధ్యలో నిలుచున్నవారు కైజర్, ప్రష్యా సైన్య ప్రధాన అధికారి జనరల్ వాన్ రూన్, వారికి దగ్గరలో బిస్మార్క్ ఉన్నాడు. ఈ స్మారక చిత్రాన్ని (2.7 మీటర్స్ X 2.7 మీటర్స్) 1885లో బిస్మార్క్ 70వ పుట్టిన రోజుకి చిత్రకారుడు పూర్తిచేసి బహుకరించాడు.




*Fig. 12 — Unification of Germany (1866-71).*

### 4.2 Italy Unified

Like Germany, Italy too had a long history of political fragmentation. Italians were scattered over several dynastic states as well as the multi-national Habsburg Empire. During the middle of the nineteenth century, Italy was divided into seven states, of which only one, Sardinia-Piedmont, was ruled by an Italian princely house. The north was under Austrian Habsburgs, the centre was ruled by the Pope and the southern regions were under the domination of the Bourbon kings of Spain. Even the Italian language had not acquired one common form and still had many regional and local variations.

During the 1830s, Giuseppe Mazzini had sought to put together a coherent programme for a unitary Italian Republic. He had also formed a secret society called Young Italy for the dissemination of his goals. The failure of revolutionary uprisings both in 1831 and 1848 meant that the mantle now fell on Sardinia-Piedmont under its ruler King Victor Emmanuel II to unify the Italian states through war. In the eyes of the ruling elites of this region, a unified Italy offered them the possibility of economic development and political dominance.



*Fig. 13 — Caricature of Otto von Bismarck in the German reichstag (parliament), from* Figaro, *Vienna, 5 March 1870.*

## Activity

Describe the caricature. How does it represent the relationship between Bismarck and the elected deputies of Parliament? What interpretation of democratic processes is the artist trying to convey?




*పటం **12** జర్మనీ ఏకీకరణ **(1866 – 71).***

### 4.2. ఇటలీ ఏకీకరణ

జర్మనీ వలె ఇటలీకి కూడా అనేక చిన్న చిన్న రాజకీయ విభాగాలు ఉన్న సుదీర్ఘ చరిత్ర ఉంది. ఇటాలియన్లు చాలా వరకు రాచరిక రాజ్యాలలో, బహుళ జాతీయ హాబ్స్‌బర్గ్ సామ్రాజ్యంలో చెల్లాచెదురుగా ఉండేవారు. 19వ శతాబ్దం మధ్యలో ఇటలీ 7 రాష్ట్రాలుగా విభజించబడి ఉండేది. వాటిలో సార్డీనియా–పీడ్మాంట్ అనే ఒక రాష్ట్రం మాత్రమే ఇటాలియన్ రాజవంశంచే పాలించబడేది. ఉత్తర ప్రాంతం ఆస్ట్రియన్ హాబ్స్‌బర్గ్‌చే పాలించబడేది. మధ్య ప్రాంతం పోప్‌చే పాలించబడేది. దక్షిణ ప్రాంతాలు స్పెయిన్‌కు చెందిన బోర్బన్ రాజుల అధిపత్యం కింద ఉండేవి. ఇటాలియన్ భాష కూడా ఒక ఉమ్మడి రూపమును పొందలేదు. ఇంకా ప్రాంతీయ, స్థానిక వైవిధ్యాలను కలిగి ఉండేది.

1830 లలో గెసిప్పి మాజినీ ఏకీకృతమైన ఇటాలియన్ రిపబ్లిక్ కొరకు ఒక సమన్వయంతో కూడిన కార్యక్రమాన్ని రూపొందించాలని కోరాడు. అతడు తన లక్ష్యాలను ప్రచారం చేయడానికి 'యంగ్ ఇటలీ' అనే రహస్య సంఘాన్ని స్థాపించాడు. 1831–1848లో వచ్చిన విప్లవాత్మక తిరుగుబాట్లు విఫలమవడంతో యుద్ధం ద్వారా ఇటలీ రాష్ట్రాలను ఏకీకరణ చేసే బాధ్యత సార్డీనియా–పీడ్మాంట్ పాలకుడైన కింగ్ విక్టర్ ఇమ్మాన్యుయేల్–2 పై పడింది. ఈ ప్రాంతంలోని పాలకవర్గాలకు ఏకీకృత ఇటలీ రూపంలో ఆర్థిక అభివృద్ధి, రాజకీయ అధిపత్యాలకు అవకాశం ఉన్నట్లుగా కనిపించింది.



*చిత్రం–13: జర్మన్ రీచ్‌స్టాగ్ (పార్లమెంటు) లోని ఓట్టోవాన్ బిస్మార్క్ వ్యంగ్య చిత్రం–1870 మార్చి 5 నాటి వియన్నాకు చెందిన ఫిగారో నుంచి.*

**కృత్యం**

వ్యంగ్య చిత్రాన్ని వివరించండి. బిస్మార్క్ మరియు పార్లమెంటుకు ఎన్నికైన డిప్యూటీల మధ్య గల సంబంధాన్ని ఈ చిత్రం ఎలా తెలియజేస్తున్నది? చిత్రకారుడు ప్రజాస్వామ్య ప్రక్రియ యొక్క ఎలాంటి వివరణను తెలియజేయాలని ప్రయత్నిస్తున్నాడు?

Chief Minister Cavour who led the movement to unify the regions of Italy was neither a revolutionary nor a democrat. Like many other wealthy and educated members of the Italian elite, he spoke French much better than he did Italian. Through a tactful diplomatic alliance with France engineered by Cavour, Sardinia-Piedmont succeeded in defeating the Austrian forces in 1859. Apart from regular troops, a large number of armed volunteers under the leadership of Giuseppe Garibaldi joined the fray. In 1860, they marched into South Italy and the Kingdom of the Two Sicilies and succeeded in winning the support of the local peasants in order to drive out the Spanish rulers. In 1861 Victor Emmanuel II was proclaimed king of united Italy. However, much of the Italian population, among whom rates of illiteracy were very high, remained blissfully unaware of liberal-nationalist ideology. The peasant masses who had supported Garibaldi in southern Italy had never heard of *Italia*, and believed that *'La Talia'* was Victor Emmanuel's wife!

## Activity

Look at Fig. 14(a). Do you think that the people living in any of these regions thought of themselves as Italians?

Examine Fig. 14(b). Which was the first region to become a part of unified Italy? Which was the last region to join? In which year did the largest number of states join?




*Fig. 14(a) — **Italian states before unification, 1858.***




*Fig. 14(b) — **Italy after unification.***
*The map shows the year in which different regions (seen in Fig 14(a) become part of a unified Italy.*

### 4.3 The Strange Case of Britain

The model of the nation or the nation-state, some scholars have argued, is Great Britain. In Britain the formation of the nation-state

ఇటలీ ప్రాంతాలను ఏకం చేసే ఉద్యమానికి నాయకత్వం వహించిన ముఖ్యమంత్రి కవూర్ విప్లవకారుడూ కాదు, ప్రజాస్వామ్యవాదీ కాదు. అతడు ఇతర ఉన్నత వర్గానికి చెందిన ధనికులు, విద్యావంతుల వలె ఇటాలియన్ కంటే ఫ్రెంచి భాషలో బాగా మాట్లాడేవాడు. కవూర్ చాకచక్యంగా వ్యూహరచన చేసి ఫ్రాన్స్‌తో ఏర్పరచిన దౌత్య కూటమి కారణంగా సార్డీనియా–పీడ్మాంట్ 1859లో ఆస్ట్రియన్ బలగాలను ఓడించడంలో సఫలీకృతమైంది. సాధారణ బలగాలే కాకుండా, గెసిప్పి గారిబాల్డి నాయకత్వంలో సాయుధ వాలంటీర్లు భారీ సంఖ్యలో యుద్ధంలో పాల్గొన్నారు. 1860లో వారు దక్షిణ ఇటలీ మరియు రెండు సిసిలీల రాజ్యంలోకి ప్రవేశించారు. స్పానిష్ పాలకులను పారద్రోలడానికి స్థానిక రైతుల మద్దతును వారు పొందగలిగారు. 1861లో విక్టర్ ఇమ్మానుయేల్–2 ఏకీకృతమైన ఇటలీకి రాజుగా ప్రకటించబడ్డాడు. అయినప్పటికీ నిరక్షరాస్యత శాతం చాలా ఎక్కువగా ఉన్న ఇటాలియన్ జనాభాలో చాలామందికి ఉదారవాద జాతీయవాద భావజాలం తెలియకుండా ప్రశాంతంగా ఉండేవారు. గారిబాల్డికి దక్షిణ ఇటలీలో మద్దతు ఇచ్చిన రైతులు 'ఇటాలియా' గురించి ఎన్నడూ విని ఉండలేదు. 'లా టాలియా' అంటే విక్టర్ ఇమ్మానుయేల్ భార్య పేరు అని నమ్మేవారు.

**కృత్యం**

14(a) చిత్రాన్ని చూడండి. వీటిలోని ఏ ప్రాంతాలలో నివసించే ప్రజలైనా తమని తాము ఇటాలియన్లుగా అనుకునేవారా?

14(b) చిత్రాన్ని పరిశీలించండి. ఏకీకృత ఇటలీలో మొదటగా చేరిన ప్రాంతం ఏది? చివరగా చేరిన ప్రాంతం ఏది? ఏ సంవత్సరంలో ఎక్కువ సంఖ్యలో రాష్ట్రాలు చేరాయి?




పటం 14(a) – 1858 ఏకీకరణకు ముందు ఇటాలియన్ రాష్ట్రాలు.




పటం 14 (b). ఏకీకరణ తర్వాత ఇటలీ.
(ఈ పటంలో చిత్రం 14 ఎలో చూపబడిన) వేరు వేరు ప్రాంతాలు ఏకీకృత ఇటలీలో అంతర్భాగమైన సంవత్సరాలను చూపిస్తుంది.

## 4.3 బ్రిటన్ విచిత్ర స్థితి

గ్రేట్ బ్రిటన్ కొంతమంది పండితులు వాదించినట్లుగా దేశము లేక జాతీయ రాజ్యమునకు ఒక నమూనా. బ్రిటన్ లో జాతీయ రాజ్య నిర్మాణం,

was not the result of a sudden upheaval or revolution. It was the result of a long-drawn-out process. There was no British nation prior to the eighteenth century. The primary identities of the people who inhabited the British Isles were **ethnic** ones – such as English, Welsh, Scot or Irish. All of these ethnic groups had their own cultural and political traditions. But as the English nation steadily grew in wealth, importance and power, it was able to extend its influence over the other nations of the islands. The English parliament, which had seized power from the monarchy in 1688 at the end of a protracted conflict, was the instrument through which a nation-state, with England at its centre, came to be forged. The Act of Union (1707) between England and Scotland that resulted in the formation of the 'United Kingdom of Great Britain' meant, in effect, that England was able to impose its influence on Scotland. The British parliament was henceforth dominated by its English members. The growth of a British identity meant that Scotland's distinctive culture and political institutions were systematically suppressed. The Catholic clans that inhabited the Scottish Highlands suffered terrible repression whenever they attempted to assert their independence. The Scottish Highlanders were forbidden to speak their Gaelic language or wear their national dress, and large numbers were forcibly driven out of their homeland.

Ireland suffered a similar fate. It was a country deeply divided between Catholics and Protestants. The English helped the Protestants of Ireland to establish their dominance over a largely Catholic country. Catholic revolts against British dominance were suppressed. After a failed revolt led by Wolfe Tone and his United Irishmen (1798), Ireland was forcibly incorporated into the United Kingdom in 1801. A new 'British nation' was forged through the propagation of a dominant English culture. The symbols of the new Britain – the British flag (Union Jack), the national anthem (God Save Our Noble King), the English language – were actively promoted and the older nations survived only as subordinate partners in this union.

## Activity

The artist has portrayed Garibaldi as holding on to the base of the boot, so that the King of Sardinia-Piedmont can enter it from the top. Look at the map of Italy once more. What statement is this caricature making?

*Box 2*

**Giuseppe Garibaldi** (1807-82) is perhaps the most celebrated of Italian freedom fighters. He came from a family engaged in coastal trade and was a sailor in the merchant navy. In 1833 he met Mazzini, joined the Young Italy movement and participated in a republican uprising in Piedmont in 1834. The uprising was suppressed and Garibaldi had to flee to South America, where he lived in exile till 1848. In 1854, he supported Victor Emmanuel II in his efforts to unify the Italian states. In 1860, Garibaldi led the famous Expedition of the Thousand to South Italy. Fresh volunteers kept joining through the course of the campaign, till their numbers grew to about 30,000. They were popularly known as Red Shirts.

In 1867, Garibaldi led an army of volunteers to Rome to fight the last obstacle to the unification of Italy, the Papal States where a French garrison was stationed. The Red Shirts proved to be no match for the combined French and Papal troops. It was only in 1870 when, during the war with Prussia, France withdrew its troops from Rome that the Papal States were finally joined to Italy.



*Fig. 15 – Garibaldi helping King Victor Emmanuel II of Sardinia-Piedmont to pull on the boot named 'Italy'. English caricature of 1859.*

**New words**

Ethnic – Relates to a common racial, tribal, or cultural origin or background that a community identifies with or claims

ఒక అకస్మిక తిరుగుబాటు లేదా విప్లవ ఫలితంగా జరగలేదు. అది సుదీర్ఘకాలం సాగిన ప్రక్రియల ఫలితం. 18వ శతాబ్దానికి ముందు బ్రిటిష్ జాతి లేదు. బ్రిటిష్ దీవులలో నివసిస్తూ ఉన్న ప్రజల ప్రాథమిక గుర్తింపులు ఇంగ్లీష్, వెల్ష్, స్కాట్ లేక ఐరిష్ జాతులుగా ఉండేవి. ఈ జాతుల సమూహాలన్నిటికీ వారి స్వంత సాంస్కృతిక, రాజకీయ సంప్రదాయాలు ఉండేవి. కానీ ఇంగ్లీష్ దేశం సంపద, ప్రాముఖ్యత, అధికారం నిలకడగా పెరగడంతో అది తన ప్రాబల్యాన్ని ఆ దీవులలోని ఇతర దేశాలలో విస్తరించగలిగింది. సుదీర్ఘ పోరాటం తర్వాత 1688లో రాజరికం నుండి అధికారాన్ని లాక్కున్న ఇంగ్లీష్ పార్లమెంట్ ఇంగ్లాండ్ కేంద్రంగా ఒక జాతీయ రాజ్యం ఏర్పడడానికి సాధనంగా మారింది. ఇంగ్లాండ్, స్కాట్‌లాండ్‌ల మధ్య కుదిరిన ఐక్యత చట్టం (1707) ఫలితంగా 'యునైటెడ్ కింగ్‌డమ్ అఫ్ గ్రేట్ బ్రిటన్' ఏర్పడింది. ఇంగ్లాండ్ తన ప్రాబల్యాన్ని స్కాట్‌లాండ్‌పై రుద్ద గలిగిందని దీని ద్వారా అర్థం అవుతున్నది. కాబట్టి బ్రిటిష్ పార్లమెంటు ఇంగ్లీష్ సభ్యుల అధిపత్యంలో ఉండేది. 'బ్రిటిష్' గుర్తింపు పెరుగుదల వలన స్కాట్లాండ్ యొక్క విలక్షణమైన సంస్కృతి, రాజకీయ సంస్థలు ఒక క్రమ పద్ధతిలో అణిచివేయబడ్డాయి. స్కాటిష్ హైలాండ్స్‌లో నివసించే క్యాథలిక్ వంశాలు స్వాతంత్ర్యం పొందడానికి ప్రయత్నించినప్పుడు దారుణమైన అణచివేతకు గురయ్యాయి. స్కాటిష్ హైలాండర్స్ ఎవరూ వారి యొక్క గైలిక్ భాష మాట్లాడటం, జాతీయ దుస్తులు ధరించడం చేయరాదని నిషేధించారు. చాలా పెద్ద సంఖ్యలో వారిని మాతృభూమి నుండి బలవంతంగా తరిమి వేశారు.

ఐర్లాండ్ కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. అది ప్రధానంగా కేథలిక్‌లు, ప్రొటెస్టెంట్స్‌గా విభజించబడింది. క్యాథలిక్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్న ఐర్లాండ్‌పై అధిపత్యం సంపాదించడానికి ఇంగ్లీష్ వారు ఐర్లాండ్‌లోని ప్రొటెస్టెంట్‌లకు సహాయం చేశారు. బ్రిటిష్ వారి అధిపత్యానికి వ్యతిరేకంగా క్యాథలిక్‌లు చేసిన తిరుగుబాటులను అణిచివేశారు. వుల్ఫ్ టోన్, అతని యునైటెడ్ ఐరిష్ మెన్‌ల నాయకత్వంలో జరిగిన తిరుగుబాటు (1798) విఫలమైన తర్వాత 1801లో ఐర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లో బలవంతంగా కలిపివేయబడింది. అధిపత్యంతో కూడిన ఇంగ్లీషు సంస్కృతిని ప్రచారం చేయడం ద్వారా కొత్త "బ్రిటిష్ దేశం" ఏర్పాటయింది. క్రొత్త బ్రిటిష్ చిహ్నాలు అయిన బ్రిటిష్ జెండా (యూనియన్ జాక్), జాతీయగీతం (గాడ్ సేవ్ అవర్ నేషనల్ కింగ్), ఇంగ్లీష్ భాషలను ప్రోత్సహించారు. పాత దేశాలు ఈ యూనియన్‌లో అధీన దేశాలుగా మాత్రమే మనుగడ సాగించాయి.

### బాక్స్-2

గిసెప్పి గారిబాల్డీ: (1807 - 82). ఇటాలియన్ స్వాతంత్ర్య సమరయోధులలో అత్యంత పేరు ప్రఖ్యాతలు గలవాడు. అతడు తీర ప్రాంతంలో వ్యాపారం చేసే కుటుంబం నుంచి వచ్చాడు. వాణిజ్య నౌకా విభాగంలో నావికుడిగా పనిచేశాడు. అతను 1833లో మాజినీని కలిసి యంగ్ ఇటలీ ఉద్యమంలో చేరాడు. 1834లో పీడ్‌మాంటులో జరిగిన రిపబ్లికన్ల తిరుగుబాటులో పాల్గొన్నాడు. ఆ తిరుగుబాటు అణిచివేయబడింది. గారీబాల్డి దక్షిణ అమెరికాకు పారిపోవలసి వచ్చింది. అతడు 1848 వరకు ప్రవాసంలో జీవించాడు. 1854లో విక్టర్ ఇమ్మాన్యుయేల్-2 చేసిన ఇటలీ ఏకీకరణ ప్రయత్నాలకు అతడు తన మద్దతును ఇచ్చాడు. 1860లో గారీబాల్డీ ప్రఖ్యాతిగాంచిన 1000 మందితో కూడిన దక్షిణ ఇటలీ యాత్రకు నాయకత్వం వహించాడు. వారి ప్రచారంలో ప్రచార యాత్ర దారి పొడవున వాలంటీర్లు చేరుతూనే ఉన్నారు. వారి సంఖ్య 30వేలకు చేరేవరకు ఇది జరిగింది. వీరందరూ 'రెడ్ షర్ట్స్' గా ప్రసిద్ధిగాంచారు.

1867లో గారీబాల్డీ తన వాలంటీర్ల సైన్యాన్ని ఇటలీ ఏకీకరణకు ఉన్న చివరి అవరోధంతో పోరాడటం కోసం రోమ్ పైకి, ఫ్రెంచ్ సైన్యం విడిది చేసిన పాపల్ రాజ్యముల పైకి నడిపాడు. ఫ్రెంచ్-పాపల్ రాజ్యాల సంయుక్త సైన్యముతో రెడ్ షర్ట్స్ సరితూగ లేకపోయారు. 1870లో మాత్రమే ప్రష్యాయుద్ధ సమయంలో ఫ్రాన్స్ రోమ్ నుంచి ఉపసంహరించుకోగా పాపల్ రాజ్యాలు అన్నీ ఇటలీలో కలిశాయి.



సార్డీనియా పీడ్ మాంట్ రాజు విక్టర్ ఇమ్మాన్యుయేల్-2 కు 'ఇటలీ' అనే పేరుగల బూటును ధరించడానికి గారీబాల్డీ సహాయం చేస్తున్నాడు. *1859* నాటి ఇంగ్లీష్ వ్యంగ్య చిత్రం.

### కృత్యం

గారీబాల్డి బూటు అడుగుభాగాన్ని పట్టుకుని సార్డీనియా - పీడ్‌మాంట్ రాజు తన కాలుని పైనుండి కిందికి చొప్పించడానికి వీలు కల్పిస్తున్నాడు అనే అర్థం వచ్చేలా చిత్రకారుడు చిత్రీకరించాడు. ఇటలీ పటాన్ని మరొక్కసారి చూడండి. ఈ వ్యంగ్య హాస్యం ఏమి తెలియజేస్తుంది.

### క్రొత్త పదాలు

జాతి: ఒక సమాజము గుర్తించిన లేక జాతికి, తెగలకు చెందిన ఉమ్మడి సాంస్కృతిక మూలం లేక నేపథ్యమునకు సంబంధించినది.

# 5 Visualising the Nation

While it is easy enough to represent a ruler through a portrait or a statue, how does one go about giving a face to a nation? Artists in the eighteenth and nineteenth centuries found a way out by personifying a nation. In other words they represented a country as if it were a person. Nations were then portrayed as female figures. The female form that was chosen to personify the nation did not stand for any particular woman in real life; rather it sought to give the abstract idea of the nation a concrete form. That is, the female figure became an **allegory** of the nation.




*Fig. 16 — Postage stamps of 1850 with the figure of Marianne representing the Republic of France.*

You will recall that during the French Revolution artists used the female allegory to portray ideas such as Liberty, Justice and the Republic. These ideals were represented through specific objects or symbols. As you would remember, the attributes of Liberty are the red cap, or the broken chain, while Justice is generally a blindfolded woman carrying a pair of weighing scales.

Similar female allegories were invented by artists in the nineteenth century to represent the nation. In France she was christened Marianne, a popular Christian name, which underlined the idea of a people's nation. Her characteristics were drawn from those of Liberty and the Republic – the red cap, the tricolour, the cockade. Statues of Marianne were erected in public squares to remind the public of the national symbol of unity and to persuade them to identify with it. Marianne images were marked on coins and stamps.

Similarly, Germania became the allegory of the German nation. In visual representations, Germania wears a crown of oak leaves, as the German oak stands for heroism.



*Fig. 17 — Germania, Philip Veit, 1848.*
*The artist prepared this painting of Germania on a cotton banner, as it was meant to hang from the ceiling of the Church of St Paul where the Frankfurt parliament was convened in March 1848.*

**New words**

Allegory – When an abstract idea (for instance, greed, envy, freedom, liberty) is expressed through a person or a thing. An allegorical story has two meanings, one literal and one symbolic

# 5 దేశానికి ఒక దృశ్యరూపం ఇవ్వడం

ఒక చిత్తరువు ద్వారా లేక విగ్రహం ద్వారా ఒక పాలకుడిని చూపించవచ్చును. అయితే దేశానికి ఒక రూపాన్ని ఎలా ఇవ్వగలరు? 18 మరియు 19 శతాబ్దాలకు చెందిన చిత్రకారులు దేశానికి ఒక మానవీయ రూపం కల్పించడం ద్వారా దీనికి పరిష్కారాన్ని కనుగొన్నారు. వివరంగా చెప్పాలంటే వారు దేశాన్ని ఒక వ్యక్తిగా చూపారు. అప్పట్లో దేశాలు స్త్రీ రూపంలో చిత్రించబడేవి. దేశాన్ని ప్రాతినిధ్యం చేసే స్త్రీ రూపం నిజజీవితంలో ఉన్న ఏ ప్రత్యేక మహిళ కాదు. బదులుగా అది ఒక నిరాకార భావమైన దేశము అనేదానికి నిర్దిష్టమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించింది. అంటే స్త్రీమూర్తి దేశానికి ఉపమానంగా మారింది.




*చిత్రం – **16** : **1854** నాటి 'రిపబ్లిక్ ఆఫ్ ఫ్రాన్స్' కు సంకేతమైన 'మేరీయాన్ 'చిత్రం గల పోస్టల్ స్టాంపు.*

ఫ్రెంచ్ విప్లవ కాలంలో చిత్రకారులు స్వేచ్ఛ, న్యాయం, రిపబ్లిక్ లాంటి భావాలను చిత్రించడానికి స్త్రీ ఉపమానాలను వాడే వారనే విషయం గుర్తుకు తెచ్చుకోండి. ఈ ఆదర్శాలను నిర్దిష్టమైన వస్తువుల ద్వారా లేక చిహ్నాల ద్వారా సూచించేవారు. మీకు గుర్తున్నట్లుగా ఎర్ర టోపీ లేక తెగిన సంకెళ్ళు స్వేచ్ఛకు గుర్తులు కాగా, కళ్ళకు గంతలు కట్టుకుని చేతిలో త్రాసును పట్టుకుని ఉండే మహిళ రూపం న్యాయానికి చిహ్నమయింది.

అదేవిధంగా, 19వ శతాబ్దంలో చిత్రకారులు దేశాన్ని సూచించడానికి స్త్రీ సంబంధ సంకేతరూపాలను కనిపెట్టారు. ఫ్రాన్స్ దేశంలో ఆ రూపానికి, స్థానికంగా ప్రాచుర్యం పొందిన 'మేరియాన్' అనే పేరు పెట్టారు. ఆ పేరు 'ప్రజారాజ్యం' అనే భావనను బలపరిచింది. ఆమెకు సంబంధించిన ఎర్ర టోపీ, మూడు రంగులు, రిబ్బన్ బాడ్జ్ మొదలగు చిహ్నాలు స్వేచ్ఛ, రిపబ్లిక్ లకు ఇచ్చిన రూపాలుగా గ్రహించబడ్డాయి. ప్రజలకు జాతీయ ఐక్యతా చిహ్నాన్ని గుర్తు చేయడానికి మరియు వారిని దానితో తన్మయత్వం చెందేలా ఉత్సాహపరచటానికి బహిరంగ కూడళ్ళలో 'మేరియాన్' విగ్రహాలను నెలకొల్పారు.

అలాగే 'జర్మనీయ' జర్మనీ దేశానికి ఉపమానం అయింది. జర్మనీయాకి దృశ్యరూపం ఇచ్చినప్పుడు ఆమె ఓక్ ఆకుల కిరీటాన్ని ధరించి ఉంటుంది. జర్మన్ ఓక్ అనేది వీరత్వానికి గుర్తు.



*చిత్రం–**17** : జర్మనీయా, **1848**లో ఫిలిప్‌వీట్ గీసిన చిత్రం ఈ జర్మనీయా చిత్రాన్ని చిత్రకారుడు ఒక కాటన్ బ్యానర్ పై చిత్రించాడు. దీనిని 1848 మార్చ్ లో ఫ్రాంక్ ఫర్ట్ పార్లమెంటు సమావేశమైనప్పుడు చర్చి పైకప్పుడు తగిలించడం కొరకు గీసారు.*

క్రొత్త పదాలు

ఉపమానం–రూపం లేని భావాలను (ఉదాహరణకు దురాశ, అసూయ, స్వాతంత్రం, స్వేచ్ఛ) వ్యక్తి లేక వస్తువు రూపంలో వ్యక్తీకరించడం. ఒక ఉపమాన కథకు రెండు అర్థాలు ఉంటాయి. ఒకటి అక్షర రూపం మరొకటి సంకేత రూపము.

*Box 3*

**Meanings of the symbols**

| Attribute | Significance |
|---|---|
| Broken chains | Being freed |
| Breastplate with eagle | Symbol of the German empire – strength |
| Crown of oak leaves | Heroism |
| Sword | Readiness to fight |
| Olive branch around the sword | Willingness to make peace |
| Black, red and gold tricolour | Flag of the liberal-nationalists in 1848, banned by the Dukes of the German states |
| Rays of the rising sun | Beginning of a new era |

## Activity

With the help of the chart in Box 3, identify the attributes of Veit's Germania and interpret the symbolic meaning of the painting. In an earlier allegorical rendering of 1836, Veit had portrayed the Kaiser's crown at the place where he has now located the broken chain. Explain the significance of this change.





*Fig. 18 — The fallen Germania, Julius Hübner, 1850.*

## Activity

Describe what you see in Fig. 18. What historical events could Hübner be referring to in this allegorical vision of the nation?

బాక్స్-*3*

## చిహ్నాల అర్థాలు

| చిహ్నం | సంకేత అర్థం |
|---|---|
| తెగిన గొలుసులు | స్వేచ్ఛను పొందుట |
| గద్ద చిహ్నం గల కవచం (బ్రెస్ట్ ప్లేట్) | జర్మన్ సామ్రాజ్య చిహ్నం-బలం |
| ఓక్ ఆకుల కిరీటం | వీరత్వం |
| ఖడ్గం | పోరాట సంసిద్ధత |
| ఖడ్గానికి చుట్టి యున్న ఆలివ్ కొమ్మ | సంధి కూర్చుకోడానికి ఆమోదం తెల్పడం. |
| నలుపు, ఎరుపు, బంగారు రంగుల మువ్వన్నెల జెండా | 1848 నాటి జాతీయ ఉదారవాదుల జెండా. దీనిని జర్మన్ రాష్ట్రాల పాలకులు నిషేధించారు |
| ఉదయ సూర్యుని కిరణాలు | నూతన శకానికి నాంది. |

### కృత్యం

మూడవ బాక్స్ సహాయంతో, వీట్స్ గీసిన 'జర్మనీయ' లక్షణాలను గుర్తించి ఆ చిత్రంలోని సంకేత అర్థాలను విశ్లేషించండి. అంతకు ముందు 1836లో వీట్ గీసిన ఉపమాన చిత్రంలో ప్రస్తుతం తెగిన గొలుసు స్థానంలో కైజర్ కిరీటాన్ని చిత్రించాడు. ఈ మార్పు ప్రాధాన్యతను వివరించండి.





చిత్రం *18* – *క్రింద పడిపోయిన జర్మనీయ, 1850, జూలియస్ హుబ్నర్.*

### కృత్యం

మీరు చిత్రం 18 లో చూచిన దానిని వివరించండి. ఈ ఉపమాన చిత్రం ద్వారా హుబ్నర్ దేశం యొక్క ఏ చారిత్రక సంఘటనలను సూచిస్తున్నాడు?



*Fig. 19 — Germania guarding the Rhine.*
*In 1860, the artist Lorenz Clasen was commissioned to paint this image. The inscription on Germania's sword reads: 'The German sword protects the German Rhine.'*

## Activity

Look once more at Fig. 10. Imagine you were a citizen of Frankfurt in March 1848 and were present during the proceedings of the parliament. How would you (a) as a man seated in the hall of deputies, and (b) as a woman observing from the galleries, relate to the banner of Germania hanging from the ceiling?



చిత్రం-**19** : రైన్ నదిని కాపలా కాస్తున్న జర్మనీయ
*1860లో ఈ చిత్రం గీయడానికి. లోరెంజ్ క్లాసెన్ అనే చిత్రకారుని నియమించబడ్డాడు. జర్మనీయ ఖడ్గం పై ఉన్న శాసనం ఇలా ఉంది 'జర్మన్ ఖడ్గం జర్మన్ రైన్ ను కాపాడుతుంది'.*

## కృత్యం

చిత్రం-10ని మరొకసారి చూడండి. మీరు 1848 మార్చి నాటి ఫ్రాంక్ ఫర్ట్ పౌరులుగా మిమ్ములను ఊహించుకోండి. పార్లమెంటు కార్యకలాపాల సమయంలో మీరు అక్కడే ఉన్నారనుకోండి. మీరు ఒక (ఎ) డిప్యూటీల హాల్లో కూర్చున్న పురుషుడిగా మరియు (బి) గ్యాలరీ నుంచి పరిశీలించే మహిళగా అక్కడ పైకప్పుకు తగిలించిన 'జర్మనీయ బ్యానర్‌ను' ఎలా అర్థం చేసుకుంటారు?

## 6 Nationalism and Imperialism

By the last quarter of the nineteenth century nationalism no longer retained its idealistic liberal-democratic sentiment of the first half of the century, but became a narrow creed with limited ends. During this period nationalist groups became increasingly intolerant of each other and ever ready to go to war. The major European powers, in turn, manipulated the nationalist aspirations of the subject peoples in Europe to further their own imperialist aims.

The most serious source of nationalist tension in Europe after 1871 was the area called the Balkans. The Balkans was a region of geographical and ethnic variation comprising modern-day Romania, Bulgaria, Albania, Greece, Macedonia, Croatia, Bosnia-Herzegovina, Slovenia, Serbia and Montenegro whose inhabitants were broadly known as the Slavs. A large part of the Balkans was under the control of the Ottoman Empire. The spread of the ideas of romantic nationalism in the Balkans together with the disintegration of the Ottoman Empire made this region very explosive. All through the nineteenth century the Ottoman Empire had sought to strengthen itself through modernisation and internal reforms but with very little success. One by one, its European subject nationalities broke away from its control and declared independence. The Balkan peoples based their claims for independence or political rights on nationality and used history to prove that they had once been independent but had subsequently been subjugated by foreign powers. Hence the rebellious nationalities in the Balkans thought of their struggles as attempts to win back their long-lost independence.

As the different Slavic nationalities struggled to define their identity and independence, the Balkan area became an area of intense conflict. The Balkan states were fiercely jealous of each other and each hoped to gain more territory at the expense of the others. Matters were further complicated because the Balkans also became the scene of big power rivalry. During this period, there was intense rivalry among the European powers over trade and colonies as well as naval and military might. These rivalries were very evident in the way the Balkan problem unfolded. Each power – Russia, Germany, England, Austro-Hungary – was keen on countering the hold of other powers over the Balkans, and extending its own control over the area. This led to a series of wars in the region and finally the First World War.

# 6 జాతీయవాదం మరియు సామ్రాజ్యవాదం

19వ శతాబ్దం మొదటి సగంలో ఉన్న ఆదర్శ ప్రజాస్వామ్య భావనలను, చివరి పాతికేళ్ళలో జాతీయవాద నిలుపుకొనలేకపోయింది. అది కొన్ని పరిమిత లక్ష్యాలతో కూడిన ఒక సంకుచిత విధానంగా తయారయింది. ఈ కాలంలో జాతీయ వాదుల సమూహాలు చాలా అసహనంతో రగిలిపోతూ యుద్ధానికి సిద్ధంగా ఉండేవి. తమ సామ్రాజ్యవాద లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు వీలుగా, ముఖ్యమైన ఐరోపా శక్తులు ప్రజల యొక్క జాతీయవాద ఆకాంక్షలను మార్చివేశాయి.

1871 తర్వాత ఐరోపాలోని జాతీయవాద ఉద్రిక్తతలకు కీలకమైన కేంద్రం బాల్కన్స్ అని పిలవబడే ప్రాంతం. బాల్కన్స్ అంటే భౌగోళికంగాను, జాతిపరమైన వైవిధ్యం గల స్లావ్స్ అని విస్తృతంగా పిలవబడే ప్రజలు ఆధునిక కాలంలో రొమేనియా, బల్గేరియా, అల్బేనియా, గ్రీస్, మేసిడోనియా, క్రోయేషియా, బోస్నియా – హెర్జిగోవినా, స్లోవేనియా, సెర్బియా, మాంటినీగ్రో అని పిలవబడే ప్రాంతాలలో నివసించారు. బాల్కన్స్‌లో ఎక్కువ భాగం ఓట్టోమాన్ సామ్రాజ్య నియంత్రణలో ఉండేది. బాల్కన్స్ లో విస్తరించిన కాల్పనిక జాతీయవాద భావనలు, దీనితో పాటు ఒట్టోమాన్ సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడం, ఈ ప్రాంతాన్ని చాలా ప్రమాదకమైన స్థితికి తెచ్చాయి. 19వ శతాబ్దం అంతా ఆధునీకరణ, అంతర్గత సంస్కరణల ద్వారా ఒట్టోమాన్ సామ్రాజ్యం తనకు తాను బలపరుచుకోవాలని ప్రయత్నించింది. కానీ అందులో అంతగా విజయం సాధించలేకపోయింది. ఐరోపా జాతుల ప్రజలు ఒకరి తర్వాత ఒకరు దాని నియంత్రణ నుండి విడిపోయి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. జాతీయత ఆధారంగా స్వాతంత్రం లేక రాజకీయ హక్కులు ఇవ్వాలని కోరారు. వారు తాము ఒకప్పుడు స్వతంత్రంగా ఉండేవారమని, కానీ తర్వాత కాలంలో విదేశీ శక్తులు తమను జయించాయని నిరూపించడానికి చరిత్రను ఉపయోగించారు. అందువలన బాల్కన్స్‌లో తిరుగుబాటు స్వభావం గల జాతీయులు తమ పోరాటాలను, చాలా కాలం క్రితం తాము పోగొట్టుకున్న స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందే ప్రయత్నాలుగా భావించారు.

వివిధ స్లావ్ జాతీయులు వారి గుర్తింపును, స్వాతంత్ర్యాన్ని చాటడానికి పోరాటాలు చేస్తుండడంతో బాల్కన్ ప్రాంతం తీవ్ర సంఘర్షణలతో కూడిన ప్రాంతంగా మారింది. బాల్కన్ రాజ్యాలు ఒకదాని పట్ల మరొకటి తీవ్ర అసూయ పెంచుకుని, ఇతరులను నష్టపరిచి తాము ఎక్కువ ప్రాంతాన్ని పొందాలని ప్రయత్నించాయి. బాల్కన్స్ ప్రాంతం పెద్ద శక్తుల మధ్య పోటీలకు వేదిక కావడంతో అక్కడి విషయాలు మరింత సమస్యాత్మకంగా తయారయ్యాయి. ఈ కాలంలో వాణిజ్యం, వలసలు, నౌకాబలం, సైనిక బలం విషయాలలో ఐరోపా శక్తుల మధ్య తీవ్రమైన పోటీ ఉండేది. బాల్కన్ సమస్య పెద్దదయ్యేకొద్దీ ఈ స్పర్థలు మరింతగా బహిర్గతమయ్యాయి. రష్యా, జర్మనీ, ఇంగ్లాండ్, ఆస్ట్రో–హంగరీలలో ప్రతి దేశం బాల్కన్స్ పై ఇతర శక్తుల పట్టును ఎదుర్కోవడానికి, ఆ ప్రాంతాలను తమ నియంత్రణలోకి తెచ్చుకోవడానికి ఆసక్తి చూపాయి. ఇవి ఈ ప్రాంతంలో వరుస యుద్ధాలకు, అంతిమంగా మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసాయి.




*Fig. 20 — A map celebrating the British Empire.*
*At the top, angels are shown carrying the banner of freedom. In the foreground, Britannia — the symbol of the British nation — is triumphantly sitting over the globe. The colonies are represented through images of tigers, elephants, forests and primitive people. The domination of the world is shown as the basis of Britain's national pride.*

Nationalism, aligned with imperialism, led Europe to disaster in 1914. But meanwhile, many countries in the world which had been colonised by the European powers in the nineteenth century began to oppose imperial domination. The anti-imperial movements that developed everywhere were nationalist, in the sense that they all struggled to form independent nation-states, and were inspired by a sense of collective national unity, forged in confrontation with imperialism. European ideas of nationalism were nowhere replicated, for people everywhere developed their own specific variety of nationalism. But the idea that societies should be organised into 'nation-states' came to be accepted as natural and universal.




చిత్రం **20** – బ్రిటిష్ సామ్రాజ్య వైభవాన్ని చూపే పటం: పై భాగంలో దేవతలు 'స్వేచ్ఛ' అనే బ్యానర్ ని పట్టుకొని ఉన్నారు. ముందు భాగంలో బ్రిటిష్ దేశ చిహ్నమైన 'బ్రిటానియా' విజయ గర్వంతో గ్లోబ్ పై కూర్చొని ఉంది. వలస ప్రాంతాలు పులులు, ఏనుగులు, అడవులు, ఆదిమ జాతి ప్రజల చిత్రాలతో చూపబడ్డాయి. ప్రపంచ ఆధిపత్యం బ్రిటిష్ జాతీయ దర్పానికి ప్రాతిపదికగా చూపబడింది.

సామ్రాజ్యవాదంతో కూడిన జాతీయవాదం 1914లో ఐరోపా వినాశనానికి దారితీసింది. కానీ అదే సమయంలో19వ శతాబ్దంలో ఐరోపా శక్తులకు వలస రాజ్యాలుగా ఉన్న ప్రపంచంలోని అనేక దేశాలు సామ్రాజ్యవాద అధిపత్యాన్ని వ్యతిరేకించనారంభించాయి. ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు ప్రతిచోటా జాతీయవాదంతో ప్రేరణ పొందాయి. అవి అన్నీ స్వతంత్ర జాతీయ రాజ్యాలుగా ఏర్పడడానికి పోరాడాయి. సామ్రాజ్యవాదంతో పోరాడటానికి సామూహిక జాతీయ ఐక్యత భావనతో ప్రేరణ పొందాయి. ఇవి ఐరోపా వారి జాతీయవాద భావనలను నమూనాగా తీసుకోలేదు. ఎందువలనంటే ప్రతిచోట ప్రజలు తమ సొంత ప్రత్యేకతలు కలిగిన జాతీయవాదాన్ని పెంపొందించుకున్నారు. కానీ సమాజాలు జాతీయ రాజ్యాలుగా ఏర్పడాలనే భావన సహజమైనది, సార్వత్రికమైనదిగా అంగీకరించబడింది.

## Write in brief

1. Write a note on:
   a) Guiseppe Mazzini
   b) Count Camillo de Cavour
   c) The Greek war of independence
   d) Frankfurt parliament
   e) The role of women in nationalist struggles
2. What steps did the French revolutionaries take to create a sense of collective identity among the French people?
3. Who were Marianne and Germania? What was the importance of the way in which they were portrayed?
4. Briefly trace the process of German unification.
5. What changes did Napoleon introduce to make the administrative system more efficient in the territories ruled by him?

Write in brief

## Discuss

1. Explain what is meant by the 1848 revolution of the liberals. What were the political, social and economic ideas supported by the liberals?
2. Choose three examples to show the contribution of culture to the growth of nationalism in Europe.
3. Through a focus on any two countries, explain how nations developed over the nineteenth century.
4. How was the history of nationalism in Britain unlike the rest of Europe?
5. Why did nationalist tensions emerge in the Balkans?

Discuss

## Project

Project

Find out more about nationalist symbols in countries outside Europe. For one or two countries, collect examples of pictures, posters or music that are symbols of nationalism. How are these different from European examples?

## క్లుప్తంగా వ్రాయండి

1. ఒక సంక్షిప్త వివరణ రాయండి.
   (ఎ) జెసిప్పి మాజీని.
   (బి) కౌంట్ కామెల్లో డికావూర్.
   (సి) గ్రీకు స్వాతంత్ర సమరం.
   (డి) ఫ్రాంక్ ఫర్ట్ పార్లమెంట్.
   (ఇ) జాతీయ వాద పోరాటాలలో స్త్రీల పాత్ర.
2. ఫ్రెంచ్ ప్రజల మధ్య ఒక సామూహిక ఐక్యతా భావం కలిగించేందుకు ఫ్రెంచ్ విప్లవకారులు ఏ చర్యలు తీసుకున్నారు?
3. మేరియానే, జర్మనీయులు ఎవరు? వాటి చిత్రీకరించబడిన విధానం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
4. జర్మనీ ఏకీకరణ ప్రక్రియను క్లుప్తంగా వివరించుము.
5. నెపోలియన్ తన పాలనలో ఉన్న ప్రాంతాలలో పరిపాలనా వ్యవస్థను మరింత సమర్ధవంతంగా చేయడానికి ఎలాంటి మార్పులను ప్రవేశపెట్టాడు?

క్లుప్తంగా వ్రాయండి

## చర్చించండి

1. 1848 నాటి ఉదారవాదుల విప్లవం అంటే ఏమిటో వివరించుము? ఉదారవాదులు సమర్ధించిన రాజకీయ, సామాజిక, అర్థిక అలోచనలు ఏవి?
2. 'ఐరోపాలో జాతీయవాదం ఎదగడానికి సంస్కృతి దోహద పడింది' అనడానికి మూడు ఉదాహరణలు తెలపండి.
3. ఏదైనా రెండు దేశాలపై దృష్టి సారించి, ఆ దేశాలు 19వ శతాబ్దంలో ఎలా అభివృద్ధి చెందాయో వివరించండి.
4. బ్రిటన్‌లో జాతీయవాద చరిత్ర మిగిలిన ఐరోపాకు ఎలా భిన్నంగా ఉంది?
5. బాల్కన్స్‌లో జాతీయవాద ఉద్రిక్తతలు ఎలా వ్యక్తం అయ్యాయి?

చర్చించండి

## ప్రాజెక్టు

ప్రాజెక్టు

ఐరోపాకు వెలుపల ఉన్న దేశాలలో జాతీయ చిహ్నాలను గురించిన వివరాలు మరింత తెలుసుకోండి. ఒకటి, రెండు దేశాలకు చెందిన జాతీయ చిహ్నాలైన చిత్రాలు, పోస్టర్లు లేక సంగీతానికి సంబంధించిన ఉదాహరణలను సేకరించండి. ఇవి యూరోపియన్ ఉదాహరణలకు ఏ విధంగా విభిన్నంగా ఉన్నాయి?

# Nationalism in India

As you have seen, modern nationalism in Europe came to be associated with the formation of nation-states. It also meant a change in people's understanding of who they were, and what defined their identity and sense of belonging. New symbols and icons, new songs and ideas forged new links and redefined the boundaries of communities. In most countries the making of this new national identity was a long process. How did this consciousness emerge in India?

In India and as in many other colonies, the growth of modern nationalism is intimately connected to the anti-colonial movement. People began discovering their unity in the process of their struggle with colonialism. The sense of being oppressed under colonialism provided a shared bond that tied many different groups together. But each class and group felt the effects of colonialism differently, their experiences were varied, and their notions of freedom were not always the same. The Congress under Mahatma Gandhi tried to forge these groups together within one movement. But the unity did not emerge without conflict.

In an earlier textbook you have read about the growth of nationalism in India up to the first decade of the twentieth century. In this chapter we will pick up the story from the 1920s and study the Non-Cooperation and Civil Disobedience Movements. We will explore how the Congress sought to develop the national movement, how different social groups participated in the movement, and how nationalism captured the imagination of people.



*Fig. 1 – 6 April 1919. Mass processions on the streets became a common feature during the national movement.*

# భారతదేశంలో జాతీయవాదం

యూరప్‌లో ఆధునిక జాతీయవాదం జాతీయ రాజ్యాల ఆవిర్భావంతో ముడిపడి ఉన్న విషయాన్ని మీరు చూశారు. అది తామెవరు, తామెక్కడివారు, తమకు గుర్తింపు తెచ్చినది ఏమిటి అనే అంశాలపట్ల ప్రజల అవగాహనలో మార్పును తీసుకువచ్చింది. కొత్త చిహ్నాలు, కొత్త సంకేతాలు, కొత్త పాటలు, ఆలోచనలు, కొత్త సంబంధాలను ఏర్పరచడంతో పాటు జాతుల మధ్య సరిహద్దులను పునర్నిర్వచించింది. చాలా దేశాలలో జాతీయ ఐక్యత సాధించటమనేది ఒక సుదీర్ఘమైన ప్రక్రియ. భారతదేశంలో ఈ చైతన్యం ఎలా ప్రారంభమైంది?

అనేక ఇతర వలస రాజ్యాలలో వలే భారతదేశంలో కూడా ఆధునిక జాతీయవాద పురోగతి  వలసవాద వ్యతిరేక ఉద్యమంతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. వలసవాదంతో జరుగుతున్న పోరాట క్రమంలో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవడం ప్రారంభించారు. వలస వాదంలో తాము అణచి వేయబడుతున్నాము అనే భావన విభిన్న వర్గాల వారిని ఒకే తాటి మీదకి తెచ్చింది. వలస పాలన ప్రభావం వివిధ వర్గాల ప్రజలపై వేర్వేరుగా ఉండేది. వారి అనుభవాలు విభిన్నంగా ఉండేవి, స్వాతంత్ర్యంపై వారి భావనలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండేవి కావు. మహాత్మాగాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ ఈ వర్గాలన్నింటినీ కలిపి ఒకే ఉద్యమంగా చేయడానికి ప్రయత్నించింది. అయితే ఈ ఐక్యత ఘర్షణ లేకుండా వచ్చింది కాదు.

ఇంతకు ముందు పాఠ్యపుస్తకంలో మీరు ఇరవయ్యవ శతాబ్దపు మొదటి దశాబ్దం వరకు భారతదేశంలో జాతీయవాద పురోగతి గురించి చదివారు. ఈ అధ్యాయంలో మనం 1920ల నాటి సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేద్దాం ! కాంగ్రెస్ జాతీయ ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలనుకుంది, వివిధ సామాజిక వర్గాలు ఈ ఉద్యమంలో ఎలా పాల్గొన్నాయి, జాతీయోద్యమం ప్రజల దృష్టిని ఎలా ఆకర్షించింది అనే విషయాలను తెలుసుకుందాం.



చిత్రం**-1-6** ఏప్రిల్ ***1919.*** జాతీయోద్యమంలో వీధులలో పెద్ద ఎత్తున ఊరేగింపులు జరగటం సర్వసాధారణమైంది.

# 1 The First World War, Khilafat and Non-Cooperation

In the years after 1919, we see the national movement spreading to new areas, incorporating new social groups, and developing new modes of struggle. How do we understand these developments? What implications did they have?

First of all, the war created a new economic and political situation. It led to a huge increase in defence expenditure which was financed by war loans and increasing taxes: customs duties were raised and income tax introduced. Through the war years prices increased – doubling between 1913 and 1918 – leading to extreme hardship for the common people. Villages were called upon to supply soldiers, and the **forced recruitment** in rural areas caused widespread anger. Then in 1918-19 and 1920-21, crops failed in many parts of India, resulting in acute shortages of food. This was accompanied by an influenza epidemic. According to the census of 1921, 12 to 13 million people perished as a result of famines and the epidemic.

**New words**

Forced recruitment – A process by which the colonial state forced people to join the army

People hoped that their hardships would end after the war was over. But that did not happen.

At this stage a new leader appeared and suggested a new mode of struggle.

## 1.1 The Idea of Satyagraha

Mahatma Gandhi returned to India in January 1915. As you know, he had come from South Africa where he had successfully fought



***Fig. 2 – Indian workers in South Africa march through Volksrust, 6 November 1913.***
*Mahatma Gandhi was leading the workers from Newcastle to Transvaal. When the marchers were stopped and Gandhiji arrested, thousands of more workers joined the* satyagraha *against racist laws that denied rights to non-whites.*

# 1 మొదటి ప్రపంచ యుద్ధం, ఖిలాఫత్, సహాయ నిరాకరణ

1919 తర్వాత సంవత్సరాలలో, జాతీయోద్యమం కొత్త సామాజిక వర్గాలను కలుపుకొని, కొత్త పోరాట పద్ధతులను అభివృద్ధి చేసుకుంటూ, కొత్త ప్రాంతాలకు వ్యాపించటం మనం చూశాం. ఈ పరిణామాలను మనం ఎలా అర్థం చేసుకోవచ్చు? దాని ప్రభావాలు ఏమిటి ?

అన్నిటి కంటే ముందుగా, మొదటి ప్రపంచయుద్ధం కొత్త ఆర్థిక, రాజకీయ పరిస్థితులను సృష్టించింది. రక్షణ వ్యయం భారీగా పెరిగింది. యుద్ధ రుణాల సేకరణ, పన్నులు పెంచడం, కస్టమ్స్ సుంకాలు పెంచటం, ఆదాయపు పన్ను ప్రవేశపెట్టడం వంటి వాటి ద్వారా ఈ వ్యయాలను భర్తీ చేశారు. యుద్ధం జరుగుతున్న సంవత్సరాలలో ధరలు పెరిగాయి. 1913–1918 సంవత్సరాలలో ధరలు రెట్టింపయ్యాయి. ఇది సామాన్య ప్రజలను తీవ్రమైన కష్టాలకు గురిచేసింది. గ్రామాల నుండి సైనికులను పంపాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుండి బలవంతంగా సైన్యంలోకి నియమించటం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. 1918–19, 1920–21 సంవత్సరాలలో పంటలు సరిగా పండలేదు. ఇది తీవ్రమైన ఆహార కొరతకు దారి తీసింది. దీనికి ఇన్‌ఫ్లుయంజా మహమ్మారి కూడా తోడైంది. 1921 జనాభా లెక్కల ప్రకారం 12 నుండి 13 మిలియన్ల ప్రజలు కరువులు, అంటువ్యాధుల కారణంగా మరణించారు.

యుద్ధం ముగిసిన తరువాత తమ కష్టాలు తీరతాయని ప్రజలు భావించారు. కానీ అలా జరగలేదు.

ఈ దశలో ఒక కొత్త నాయకుడు వచ్చి కొత్త పోరాట విధానాన్ని సూచించారు.

**కొత్త పదాలు**

బలవంతపు నియామకం : వలస రాజ్య ప్రజలను సైన్యంలో చేరమని బలవంతం చేసే ప్రక్రియ.

## 1.1 సత్యాగ్రహం అనే భావన

1915 జనవరిలో మహాత్మాగాంధీ భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆయన దక్షిణాఫ్రికాలోని జాత్యాహంకార పాలనపై, తాను సత్యాగ్రహం అనే పేరుతో ఒక



చిత్రం 2 : నవంబర్ 6, 1913న దక్షిణాఫ్రికా లోని భారతీయ కార్మికులు వోక్స్‌రస్ట్ వీధుగా కవాతు చేశారు.
మహాత్మాగాంధీ న్యూకాజిల్ నుండి ట్రాన్స్‌వాల్ వరకు కార్మికులను నడిపించారు. కవాతులను నిలిపివేసి గాంధీజీని అరెస్టు చేసినపుడు శ్వేత జాతీయేతరులకు హక్కులను నిరాకరించే జాత్యహంకార చట్టాలకు వ్యతిరేకంగా వేలాది మంది కార్మికులు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

the racist regime with a novel method of mass agitation, which he called satyagraha. The idea of satyagraha emphasised the power of truth and the need to search for truth. It suggested that if the cause was true, if the struggle was against injustice, then physical force was not necessary to fight the oppressor. Without seeking vengeance or being aggressive, a satyagrahi could win the battle through non-violence. This could be done by appealing to the conscience of the oppressor. People – including the oppressors – had to be persuaded to see the truth, instead of being forced to accept truth through the use of violence. By this struggle, truth was bound to ultimately triumph. Mahatma Gandhi believed that this *dharma* of non-violence could unite all Indians.

After arriving in India, Mahatma Gandhi successfully organised satyagraha movements in various places. In 1917 he travelled to Champaran in Bihar to inspire the peasants to struggle against the oppressive plantation system. Then in 1917, he organised a satyagraha to support the peasants of the Kheda district of Gujarat. Affected by crop failure and a plague epidemic, the peasants of Kheda could not pay the revenue, and were demanding that revenue collection be relaxed. In 1918, Mahatma Gandhi went to Ahmedabad to organise a satyagraha movement amongst cotton mill workers.

### 1.2 The Rowlatt Act

Emboldened with this success, Gandhiji in 1919 decided to launch a nationwide satyagraha against the proposed Rowlatt Act (1919). This Act had been hurriedly passed through the Imperial Legislative Council despite the united opposition of the Indian members. It gave the government enormous powers to repress political activities, and allowed detention of political prisoners without trial for two years. Mahatma Gandhi wanted non-violent civil disobedience against such unjust laws, which would start with a *hartal* on 6 April.

Rallies were organised in various cities, workers went on strike in railway workshops, and shops closed down. Alarmed by the popular upsurge, and scared that lines of communication such as the railways and telegraph would be disrupted, the British administration decided to clamp down on nationalists. Local leaders were picked up from Amritsar, and Mahatma Gandhi was barred from entering Delhi. On 10 April, the police in Amritsar fired upon a peaceful procession, provoking widespread attacks on banks, post offices and railway stations. Martial law was imposed and General Dyer took command.

***Source A***

**Mahatma Gandhi on *Satyagraha***

'It is said of "passive resistance" that it is the weapon of the weak, but the power which is the subject of this article can be used only by the strong. This power is not passive resistance; indeed it calls for intense activity. The movement in South Africa was not passive but active ...

' Satyagraha is not physical force. A *satyagrahi* does not inflict pain on the adversary; he does not seek his destruction ... In the use of *satyagraha*, there is no ill-will whatever.

' Satyagraha is pure soul-force. Truth is the very substance of the soul. That is why this force is called satyagraha. The soul is informed with knowledge. In it burns the flame of love. ... Non-violence is the supreme *dharma* ...

'It is certain that India cannot rival Britain or Europe in force of arms. The British worship the war-god and they can all of them become, as they are becoming, bearers of arms. The hundreds of millions in India can never carry arms. They have made the religion of non-violence their own ...'

Source

## Activity

Read the text carefully. What did Mahatma Gandhi mean when he said *satyagraha* is active resistance?

వినూత్నమైన పద్ధతిలో పెద్ద ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించి భారతదేశానికి తిరిగి వచ్చినట్లు మీకు తెలుసు. సత్యాగ్రహం అనే భావన సత్యానికి ఉన్న శక్తిని, సత్యం కొరకు అన్వేషణను నొక్కి చెప్పింది. కారణం సహేతుకమైతే, పోరాటం అన్యాయానికి వ్యతిరేకంగా ఉంటే అణచివేతదారులతో పోరాడటానికి శారీరక బలం అవసరం లేదని సత్యాగ్రహం సూచిస్తుంది. ప్రతీకారం కోరకుండా, దూకుడుగా వ్యవహరించకుండా, ఒక సత్యాగ్రహి అహింస ద్వారా యుద్ధంలో విజయం సాధించవచ్చు. అణచివేతదారుని మనస్సాక్షికి విజ్ఞప్తి చేయటం ద్వారా దీనిని చేయవచ్చు. హింస ద్వారా సత్యాన్ని అంగీకరించాలని బలవంతం చేయకుండా, సత్యాన్ని గ్రహింపచేసి ఒప్పించాలని అణచివేతదారులైన వ్యక్తులకు మనవి చేశారు. ఈ పోరాటంలో సత్యం అంతిమంగా విజయం సాధించి తీరుతుంది. ఈ అహింసా ధర్మం భారతీయులందరిని ఏకం చేయగలదని మహాత్మాగాంధీ విశ్వసించారు.

మహాత్మాగాంధీ భారతదేశానికి వచ్చిన తరువాత దేశంలోని అనేక ప్రాంతాలలో సత్యాగ్రహ ఉద్యమాలను విజయవంతంగా నిర్వహించారు. 1917 సంవత్సరంలో బీహార్‌లోని చంపారన్ చేరుకొని అక్కడి అన్యాయమైన తోటల పెంపక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడమని రైతులను ఉత్తేజపరచారు. ఆ తరువాత 1917లోనే గుజరాత్‌లోని ఖేడా జిల్లా రైతులకు మద్దతుగా సత్యాగ్రహం నిర్వహించారు. పంటల వైఫల్యం, ప్లేగు మహమ్మారితో శిస్తులను చెల్లించలేక పోయిన ఖేడా రైతులు శిస్తు చెల్లింపును సడలించాలని కోరారు. 1918లో నూలు మిల్లు కార్మికుల సత్యాగ్రహ ఉద్యమ నిర్వహణ కోసం మహాత్మగాంధీ అహ్మదాబాద్ వెళ్ళారు.

## 1.2 రౌలట్ చట్టం

ఈ విజయంతో ధైర్యాన్ని తెచ్చుకున్న గాంధీజీ 1919లో ప్రతిపాదిత రౌలట్ చట్టానికి (1919) వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సత్యాగ్రహం చేయాలని నిర్ణయించుకున్నాడు. భారతీయ సభ్యులందరూ చట్టాన్ని వ్యతిరేకించినప్పటికీ ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ద్వారా ఈ చట్టం హడావిడిగా ఆమోదించబడింది. ఈ చట్టం ప్రభుత్వానికి రాజకీయ కార్యకలాపాలను అణచివేయడానికి, రాజకీయ ఖైదీలను ఎటువంటి విచారణ లేకుండా రెండు సంవత్సరాలపాటు నిర్బంధించడానికి విస్తృత అధికారాలను ఇచ్చింది. మహాత్మాగాంధీ అటువంటి అన్యాయమైన చట్టాలకు వ్యతిరేకంగా అహింసాయుతమైన శాసనోల్లంఘనను ఏప్రిల్ 6న హర్తాళ్‌తో ప్రారంభించాలని భావించారు.

వివిధ నగరాలలో ర్యాలీలు నిర్వహించారు. రైల్వే వర్క్‌షాప్‌లలో కార్మికులు సమ్మె చేశారు. దుకాణాలు మూతపడ్డాయి. ప్రజాదరణ పొందిన ఈ ఉద్యమంతో ఆందోళన చెంది, రైల్వేలు, టెలిగ్రాఫ్ వంటి సమాచార వ్యవస్థలకు అంతరాయం కలుగుతుందని భయపడిన బ్రిటిష్ ప్రభుత్వం జాతీయవాదులను కట్టడిచేయాలని నిర్ణయించుకుంది. అమృత్‌సర్‌లో స్థానిక నాయకులను అదుపులోకి తీసుకొని మహాత్మాగాంధీని ఢిల్లీలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. ఏప్రిల్ 10న అమృత్‌సర్‌లో శాంతియుతంగా జరుగుతున్న ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరిపారు. దీనితో కోపోద్రిక్తులైన ప్రజలు బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్‌లపై దాడులు చేశారు. మార్షల్ లా విధించి జనరల్ డయ్యర్ అమృత్‌సర్‌ను తన నియంత్రణలోకి తీసుకున్నాడు.

*మూలం A*

### సత్యాగ్రహంపై మహాత్మాగాంధీ

నిష్క్రియాత్మక ప్రతిఘటన అనేది బలహీనుల ఆయుధంగా చెప్పబడింది. ఇది శక్తివంతుల ఆయుధం అని తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం. ఈ శక్తి నిష్క్రియాత్మక ప్రతిఘటన కాదు. వాస్తవంగా ఇది తీవ్రమైన చర్యను ప్రేరేపిస్తుంది. దక్షిణాఫ్రికాలోని ఉద్యమం నిష్క్రియాత్మకం కాదు. చైతన్యవంతమైనది.

సత్యాగ్రహం అనేది శారీరకబలం కాదు. సత్యాగ్రహి ప్రత్యర్థికి ఎలాంటి హాని కలిగించడు. అతని నాశనాన్ని కోరుకోడు. ఏదిఏమైనా సత్యాగ్రహం చేయడంలో ఎలాంటి చెడు సంకల్పం ఉండదు.

సత్యాగ్రహం స్వచ్ఛమైన ఆత్మబలం. సత్యమనేది ఆత్మ యొక్క ప్రధాన రూపం. అందువల్ల ఈ శక్తిని సత్యాగ్రహం అన్నారు. ఆత్మజ్ఞానంతో ఇది తెలియజేయబడుతుంది. అది ప్రేమ అనే జ్వాలను రగిలిస్తుంది. అహింస సర్వోన్నతమైన ధర్మం.

భారతదేశం ఆయుధశక్తిలో బ్రిటన్, యూరప్‌లతో కచ్చితంగా పోటీ పడలేదు. బ్రిటిష్‌వారు యుద్ధదేవతను ఆరాధిస్తారు. వారందరూ ఆయుధాలను చేపట్టగలరు. చేపడుతున్నారు. వందల మిలియన్ల భారతీయులు ఆయుధాలు చేపట్టలేరు. వారు అహింస అనే మతాన్ని తమదిగా చేసుకున్నారు......

**కృత్యం:**

విషయాన్ని జాగ్రత్తగా చదవండి. సత్యాగ్రహం బలమైన ప్రతిఘటన అనడంలో మహాత్మాగాంధీ భావం ఏమిటి ?

On 13 April the infamous Jallianwalla Bagh incident took place. On that day a large crowd gathered in the enclosed ground of Jallianwalla Bagh. Some came to protest against the government's new repressive measures. Others had come to attend the annual Baisakhi fair. Being from outside the city, many villagers were unaware of the martial law that had been imposed. Dyer entered the area, blocked the exit points, and opened fire on the crowd, killing hundreds. His object, as he declared later, was to 'produce a moral effect', to create in the minds of satyagrahis a feeling of terror and awe.

As the news of Jallianwalla Bagh spread, crowds took to the streets in many north Indian towns. There were strikes, clashes with the police and attacks on government buildings. The government responded with brutal repression, seeking to humiliate and terrorise people: satyagrahis were forced to rub their noses on the ground, crawl on the streets, and do *salaam* (salute) to all sahibs; people were flogged and villages (around Gujranwala in Punjab, now in Pakistan) were bombed. Seeing violence spread, Mahatma Gandhi called off the movement.



*Fig. 3 – General Dyer's 'crawling orders' being administered by British soldiers, Amritsar, Punjab, 1919.*

While the Rowlatt satyagraha had been a widespread movement, it was still limited mostly to cities and towns. Mahatma Gandhi now felt the need to launch a more broad-based movement in India. But he was certain that no such movement could be organised without bringing the Hindus and Muslims closer together. One way of doing this, he felt, was to take up the Khilafat issue. The First World War had ended with the defeat of Ottoman Turkey. And there were rumours that a harsh peace treaty was going to be imposed on the Ottoman emperor – the spiritual head of the Islamic world (the Khalifa). To defend the Khalifa's temporal powers, a Khilafat Committee was formed in Bombay in March 1919. A young generation of Muslim leaders like the brothers Muhammad Ali and Shaukat Ali, began discussing with Mahatma Gandhi about the possibility of a united mass action on the issue. Gandhiji saw this as an opportunity to bring Muslims under the umbrella of a unified national movement. At the Calcutta session of the Congress in September 1920, he convinced other leaders of the need to start a non-cooperation movement in support of Khilafat as well as for swaraj.

### 1.3 Why Non-cooperation?

In his famous book *Hind Swaraj* (1909) Mahatma Gandhi declared that British rule was established in India with the cooperation of

ఏప్రిల్ 13న ఘోరమైన జలియన్‌వాలా బాగ్ సంఘటన జరిగింది. ఆ రోజు జలియన్‌వాలా బాగ్‌లోని, చుట్టూ మూసివేయబడ్డ మైదానంలో పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ప్రభుత్వ కొత్త అణచివేత చర్యలపై నిరసన తెలియచేయటానికి కొందరు వచ్చారు. మిగతావారు బైసాఖి వార్షిక ఉత్సవానికి హాజరయ్యేందుకు వచ్చారు. బయటనుండి నగరానికి వచ్చినందున, చాలా మంది గ్రామస్థులకు నగరంలో మార్షల్ లా అమలులో ఉన్నట్లు తెలియదు. డయ్యర్ ఆ ప్రాంతంలోకి ప్రవేశించి, వెలుపలకి వెళ్ళే దారులను మూసివేసి ప్రజలపై కాల్పులు జరిపి వందలమందిని దారుణంగా చంపాడు. సత్యాగ్రహుల మనస్సులో భయాన్ని నింపి దూరంగా ఉంచాలని, గుణపాఠం నేర్పాలనే ఉద్దేశ్యంతో తను ఆ పని చేశానని తరువాత అతను చెప్పాడు.

జలియన్‌వాలా బాగ్ వార్త తెలియగానే ఉత్తర భారతదేశంలోని అనేక పట్టణాలలో ప్రజలు గుంపులుగా వీధుల్లోకి వచ్చారు. సమ్మెలు, పోలీసులతో ఘర్షణలు ప్రభుత్వ భవనాలపై దాడులు జరిగాయి. ప్రజలను అణచివేయడానికి, అవమానపరచడానికి ప్రభుత్వం క్రూరమైన చర్యలతో ప్రతిస్పందించింది. సత్యాగ్రహుల ముక్కులను నేలపై రుద్దించటం, వీధుల్లో ప్రాకించటం, దొరలకు సలాం (నమస్కారం) చేయాలని బలవంతం చేయటం చేశారు. ప్రజలను కొరడాలతో కొట్టి, గ్రామాలపై (ప్రస్తుత పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్‌లోని గుజ్రాన్‌వాలా చుట్టూ ఉన్న) బాంబులు వేశారు. హింసాకాండ పెరగడం చూసి మహాత్మాగాంధీ ఉద్యమాన్ని నిలిపివేశారు.



చిత్రం:3 జనరల్ డయ్యర్ యొక్క 'పాకుతూ వెళ్ళాలి' అను ఆజ్ఞను అమలు చేస్తున్న బ్రిటిష్ సైనికులు, అమృత్‌సర్, పంజాబ్, 1919

రౌలట్ సత్యాగ్రహం విస్తృతంగా వ్యాపిస్తున్నప్పటికీ అది ఎక్కువగా పట్టణాలకు, నగరాలకే పరిమితమైంది. ఈ సమయంలో మహాత్మాగాంధీ దీనికంటే పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని భావించారు. హిందూ–ముస్లింలను ఒక తాటి మీదకు తీసుకు రాకపోతే ఇలాంటి ఉద్యమం సాధ్యం కాదని నిశ్చయించుకున్నారు. ఖిలాఫత్ అంశాన్ని చేపట్టడం దీనికి ఒక మార్గం అని అభిప్రాయ పడ్డారు. ఒట్టోమన్ టర్కీ ఓటమితో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసింది. ఇస్లామిక్ ప్రపంచానికి ఆధ్యాత్మిక అధిపతియైన ఒట్టోమన్ చక్రవర్తి (ఖలీఫా) పై కఠినమైన శాంతి ఒప్పందం విధించబడుతుందని పుకార్లు వ్యాపించాయి. ఖలీఫా మతపరమైన అధికారాలను రక్షించడానికి 1919 మార్చిలో బొంబాయిలో ఖిలాఫత్ కమిటీ ఏర్పడింది. ఈ సంఘటనపై ఉమ్మడిగా ఏదైనా చర్య తీసుకోవడానికి అవకాశం ఉందేమోనని చర్చించడానికి మహ్మద్ అలీ, షౌకత్ అలీ సోదరులు వంటి యువతరం ముస్లిం నాయకులు మహాత్మాగాంధీతో చర్చించటం ప్రారంభించారు. గాంధీజీ ముస్లింలను ఉమ్మడి జాతీయోద్యమం గొడుగు క్రిందకు తీసుకురావడానికి దీనిని ఒక అవకాశంగా భావించారు. ఖిలాఫత్ మరియు స్వరాజ్య ఉద్యమాలకు మద్దతుగా సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని 1920 సెప్టెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ ఇతర నాయకులను ఒప్పించారు.

### 1.3 సహాయ నిరాకరణే ఎందుకు?

భారతీయుల సహకారం వల్లనే భారతదేశంలో బ్రిటీష్ పాలన స్థాపించబడినదని, వారి సహకారంతోనే అది మనుగడ సాగించగలిగిందని మహాత్మాగాంధీ తన ప్రసిద్ధ పుస్తకం "హింద్ స్వరాజ్" (1909)లో పేర్కొన్నారు.

Indians, and had survived only because of this cooperation. If Indians refused to cooperate, British rule in India would collapse within a year, and swaraj would come.

How could non-cooperation become a movement? Gandhiji proposed that the movement should unfold in stages. It should begin with the surrender of titles that the government awarded, and a **boycott** of civil services, army, police, courts and legislative councils, schools, and foreign goods. Then, in case the government used repression, a full civil disobedience campaign would be launched. Through the summer of 1920 Mahatma Gandhi and Shaukat Ali toured extensively, mobilising popular support for the movement.

**New words**

Boycott – The refusal to deal and associate with people, or participate in activities, or buy and use things; usually a form of protest

Many within the Congress were, however, concerned about the proposals. They were reluctant to boycott the council elections scheduled for November 1920, and they feared that the movement might lead to popular violence. In the months between September and December there was an intense tussle within the Congress. For a while there seemed no meeting point between the supporters and the opponents of the movement. Finally, at the Congress session at Nagpur in December 1920, a compromise was worked out and the Non-Cooperation programme was adopted.

How did the movement unfold? Who participated in it? How did different social groups conceive of the idea of Non-Cooperation?



***Fig. 4 – The boycott of foreign cloth, July 1922.***
*Foreign cloth was seen as the symbol of Western economic and cultural domination.*

భారతీయులు వారితో సహకరించడానికి నిరాకరించినట్లయితే భారతదేశంలో బ్రిటీష్ పాలన ఒక సంవత్సరంలోనే కూలిపోయి స్వరాజ్యం వస్తుందని భావించారు.

సహాయ నిరాకరణ అనేది ఉద్యమంగా ఎలా మారింది? ఉద్యమం దశలవారీగా విస్తరించాలని గాంధీజీ ప్రతిపాదించారు. ప్రభుత్వం ప్రదానం చేసిన బిరుదులను తిరిగి ఇచ్చివేయటం, సివిల్ సర్వీసెస్, ఆర్మీ, పోలీస్, కోర్టులు, శాసన సభలు, పాఠశాలలతో పాటు, విదేశీ వస్తువులను బహిష్కరించడంతో ఇది ప్రారంభం కావాలి. అప్పుడు ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడితే శాసనోల్లంఘన ఉద్యమాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించాలి. 1920 వేసవికాలంలో మహాత్మాగాంధీ, షౌకత్అలీ ఈ ఉద్యమానికి ప్రజల మద్దతును సమీకరించుకుంటూ విస్తృతంగా పర్యటించారు.

క్రొత్త పదాలు :

బహిష్కరణ(**Boycott**) : వ్యక్తులతో వ్యవహరించడానికి, సహవాసం చేయటానికి కార్యకలాపాలలో పాల్గొనడానికి, లేదా వస్తువులను కొనుగోలు చేయటానికి, ఉపయోగించ డానికి నిరాకరించటం, సాధారణంగా నిరసనలాంటిది.

అయితే, కాంగ్రెస్‌లోని అనేక మంది ఈ ప్రతిపాదనలపై ఆందోళన చెందారు. నవంబర్ 1920లో జరిగే కౌన్సిల్ ఎన్నికలను బహిష్కరించడానికి వారు ఇష్టపడలేదు. ఈ ఉద్యమం పెద్ద ఎత్తున హింసకు దారి తీస్తుందని వారు భయపడ్డారు. సెప్టెంబరు – డిసెంబరు మధ్యకాలంలో కాంగ్రెస్‌లో తీవ్రమైన ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఉద్యమానికి మద్దతిచ్చే వారికీ, వ్యతిరేకించే వారికీ మధ్య ఏలాంటి సమావేశాలు జరగలేదు. చివరిగా డిసెంబరు 1920లో నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో వారి మధ్య రాజీ కుదిరి సహాయనిరాకరణ కార్యక్రమాన్ని ఆమోదించారు.

ఉద్యమం ఎలా కొనసాగింది ? అందులో ఎవరు పాల్గొన్నారు ? వివిధ సామాజిక వర్గాలు, సహాయ నిరాకరణ భావనను ఎలా పరిగణనలోకి తీసుకున్నాయి ?



*చిత్రం : 4 – విదేశీ వస్త్రాల బహిష్కరణ, జూలై* ***1922.***
*విదేశీ వస్త్రాన్ని పాశ్చాత్య ఆర్థిక-సాంస్కృతిక ఆధిపత్యానికి చిహ్నంగా భావించారు.*

# 2 Differing Strands within the Movement

The Non-Cooperation-Khilafat Movement began in January 1921. Various social groups participated in this movement, each with its own specific aspiration. All of them responded to the call of Swaraj, but the term meant different things to different people.

## 2.1 The Movement in the Towns

The movement started with middle-class participation in the cities. Thousands of students left government-controlled schools and colleges, headmasters and teachers resigned, and lawyers gave up their legal practices. The council elections were boycotted in most provinces except Madras, where the Justice Party, the party of the non-Brahmans, felt that entering the council was one way of gaining some power – something that usually only Brahmans had access to.

The effects of non-cooperation on the economic front were more dramatic. Foreign goods were boycotted, liquor shops **picketed**, and foreign cloth burnt in huge bonfires. The import of foreign cloth halved between 1921 and 1922, its value dropping from Rs 102 crore to Rs 57 crore. In many places merchants and traders refused to trade in foreign goods or finance foreign trade. As the boycott movement spread, and people began discarding imported clothes and wearing only Indian ones, production of Indian textile mills and handlooms went up.

**New words**

Picket – A form of demonstration or protest by which people block the entrance to a shop, factory or office

But this movement in the cities gradually slowed down for a variety of reasons. *Khadi* cloth was often more expensive than mass-produced mill cloth and poor people could not afford to buy it. How then could they boycott mill cloth for too long? Similarly the boycott of British institutions posed a problem. For the movement to be successful, alternative Indian institutions had to be set up so that they could be used in place of the British ones. These were slow to come up. So students and teachers began trickling back to government schools and lawyers joined back work in government courts.

**Activity**

The year is 1921. You are a student in a government-controlled school. Design a poster urging school students to answer Gandhiji's call to join the Non-Cooperation Movement.

## 2.2 Rebellion in the Countryside

From the cities, the Non-Cooperation Movement spread to the countryside. It drew into its fold the struggles of peasants and tribals

# 2 ఉద్యమంలో విభిన్న వాదనలు

1921 జనవరిలో సహాయ నిరాకరణ – ఖిలాఫత్ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమంలో వివిధ సామాజిక వర్గాలు తమ సొంత నిర్దిష్ట అకాంక్షలతో పాల్గొన్నాయి. స్వరాజ్యం అనే పిలుపుకి వీరు అందరూ స్పందించారు. కానీ దీనిని అనేకమంది అనేక రకాలుగా అర్థం చేసుకున్నారు.

## 2.1 పట్టణాలలో ఉద్యమం

నగరాల్లో మధ్యతరగతి ప్రజలు పాల్గొనడంతో ఉద్యమం ప్రారంభమైంది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని వేలాదిమంది విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజీనామా చేశారు. న్యాయవాదులు తమ న్యాయవాద వృత్తిని వదిలేశారు. మద్రాస్ మినహా మిగతా చాలా ప్రావిన్స్‌లలో కౌన్సిల్ ఎన్నికలను బహిష్కరించారు. సాధారణంగా బ్రాహ్మణులే అధికారం చెలాయించే మద్రాస్ కౌన్సిల్‌లో తాము ప్రవేశించాలనీ, కొంత అధికారాన్ని సంపాదించడానికి ఇది ఒక మార్గమనీ బ్రాహ్మణేతర పార్టీ అయిన జస్టిస్ పార్టీ భావించింది.

సహాయ నిరాకరణ ప్రభావం ఆర్థిక రంగంపై గణనీయంగా కనిపించింది. విదేశీ వస్తువులను బహిష్కరించారు. మద్యం దుకాణాలను దిగ్బంధించారు. విదేశీ వస్త్రాలను భోగి మంటలలో పెద్ద ఎత్తున తగుల బెట్టారు. 1921 – 1922 మధ్యకాలంలో విదేశీ వస్త్ర దిగుమతి సగానికి తగ్గింది. దాని విలువ 102 కోట్ల నుండి 57 కోట్ల రూపాయలకు పడిపోయింది. అనేక ప్రాంతాలలో వర్తక వ్యాపారులు విదేశీ వస్తువులతో వ్యాపారం చేయడానికి లేదా విదేశీ వ్యాపారంపై పెట్టుబడి పెట్టడానికి నిరాకరించారు. బహిష్కరణ ఉద్యమం ఊపందుకున్న తరువాత ప్రజలు విదేశీ వస్త్రాలను వదిలివేసి భారతీయ వస్త్రాలను మాత్రమే ధరించటం వలన భారతీయ మిల్లు వస్త్రాలు, చేనేత వస్త్ర ఉత్పత్తులు పెరిగాయి.

అయితే ఈ ఉద్యమం నగరాలలో వివిధ కారణాల వలన క్రమేణా బలహీనపడింది. పెద్ద ఎత్తున మిల్లులలో తయారయ్యే వస్త్రం కంటే ఖాదీ వస్త్రం ధర ఎక్కువగా ఉండటం వలన పేద ప్రజలు దానిని కొనలేకపోయారు. అలాంటప్పుడు మిల్లు వస్త్రాలను ఎక్కువ కాలం వీరు ఎలా బహిష్కరించగలరు? అదే విధంగా బ్రిటీష్ సంస్థలను బహిష్కరించటం సమస్యలను తీసుకువచ్చింది. బ్రిటీష్ సంస్థలకు ప్రత్యామ్నాయంగా భారతీయ సంస్థలను స్థాపించినప్పుడు మాత్రమే ఈ ఉద్యమం విజయవంతమవుతుంది. ఎందుకంటే బ్రిటీష్ సంస్థల స్థానంలో వీటిని వినియోగించవచ్చు. ఇవి నిదానంగా ఏర్పడతాయి. అందువల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి వెళ్ళారు. న్యాయవాదులు ప్రభుత్వ కోర్టులలో విధులలో తిరిగి చేరారు.

## 2.2 గ్రామీణ ప్రాంతాలలో తిరుగుబాటు

సహాయ నిరాకరణోద్యమం పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించింది. యుద్ధానంతర సంవత్సరాలలో భారతదేశంలో ఉద్యమం

క్రొత్త పదాలు :

**దిగ్బంధనం :** ఒక దుకాణం, కర్మాగారం, కార్యాలయ ప్రవేశాన్ని అడ్డుకొనే ప్రదర్శన లేదా నిరసన రూపం

**కృత్యం:**

అది **1921** వ సంవత్సరం. మీరు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పాఠశాల విద్యార్థి. సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరమన్న గాంధీ పిలుపుకు స్పందించి సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొనమని కోరుతూ మీరు పాఠశాల విద్యార్థులను ఒక గోడ పత్రికను రూపొందించండి.

which were developing in different parts of India in the years after the war.

In Awadh, peasants were led by Baba Ramchandra – a *sanyasi* who had earlier been to Fiji as an indentured labourer. The movement here was against *talukdars* and landlords who demanded from peasants exorbitantly high rents and a variety of other cesses. Peasants had to do ***begar*** and work at landlords' farms without any payment. As tenants they had no security of tenure, being regularly evicted so that they could acquire no right over the leased land. The peasant movement demanded reduction of revenue, abolition of *begar*, and social boycott of oppressive landlords. In many places *nai – dhobi bandhs* were organised by panchayats to deprive landlords of the services of even barbers and washermen. In June 1920, Jawaharlal Nehru began going around the villages in Awadh, talking to the villagers, and trying to understand their grievances. By October, the Oudh Kisan Sabha was set up headed by Jawaharlal Nehru, Baba Ramchandra and a few others. Within a month, over 300 branches had been set up in the villages around the region. So when the Non-Cooperation Movement began the following year, the effort of the Congress was to integrate the Awadh peasant struggle into the wider struggle. The peasant movement, however, developed in forms that the Congress leadership was unhappy with. As the movement spread in 1921, the houses of *talukdars* and merchants were attacked, bazaars were looted, and grain hoards were taken over. In many places local leaders told peasants that Gandhiji had declared that no taxes were to be paid and land was to be redistributed among the poor. The name of the Mahatma was being invoked to sanction all action and aspirations.

**New words**

*Begar* – Labour that villagers were forced to contribute without any payment

## Activity

If you were a peasant in Uttar Pradesh in 1920, how would you have responded to Gandhiji's call for Swaraj? Give reasons for your response.

In 1928, Vallabhbhai Patel led the peasant movement in Bardoli, a taluka in Gujarat, against enhancement of land revenue. Known as the Bardoli Satyagraha, this movement was a success under the able leadership of Vallabhbhai Patel. The struggle was widely publicised and generated immense sympathy in many parts of India.

***Source B***

On 6 January 1921, the police in United Provinces fired at peasants near Rae Bareli. Jawaharlal Nehru wanted to go to the place of firing, but was stopped by the police. Agitated and angry, Nehru addressed the peasants who gathered around him. This is how he later described the meeting:

'They behaved as brave men, calm and unruffled in the face of danger. I do not know how they felt but I know what my feelings were. For a moment my blood was up, non-violence was almost forgotten – but for a moment only. The thought of the great leader, who by God's goodness has been sent to lead us to victory, came to me, and I saw the *kisans* seated and standing near me, less excited, more peaceful than I was – and the moment of weakness passed, I spoke to them in all humility on non-violence – I needed the lesson more than they – and they heeded me and peacefully dispersed.'

Quoted in Sarvapalli Gopal, *Jawaharlal Nehru: A Biography*, Vol. I.

Source

అభివృద్ధి చెందుతూ వివిధ ప్రాంతాలలో రైతుల, ఆదివాసుల పోరాటాలను తనలో కలుపుకుంది.

అవధ్‌లోని రైతులకు, గతంలో ఫిజీకి ఒప్పంద కార్మికుడుగా వెళ్ళి వచ్చిన సన్యాసి బాబా రామచంద్ర నాయకత్వం వహించాడు. ఇక్కడ ఉద్యమం అత్యధిక కౌళ్ళు, వివిధ రకాల పన్నులు వసూలు చేసే తాలుకాదార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగింది. భూస్వాముల పొలాలలో ఎటువంటి చెల్లింపులు లేకుండా వెట్టిచాకిరి చేయవలసి వచ్చింది. కౌలుదారులుగా వారికి కౌలుకు తీసుకున్న కాలంపై ఎటువంటి భద్రత ఉండేదికాదు. కౌలుకు తీసుకున్న భూమిపై ఎటువంటి హక్కులు సంక్రమించకుండా తరచుగా వారిని తొలగించేవారు. కౌలు తగ్గించమని, వెట్టి చాకిరిని రద్దు చేయమని, నిరంకుశ భూస్వాములను సామాజిక బహిష్కరణ చేయాలని రైతు ఉద్యమం డిమాండ్ చేసింది. చాలా ప్రదేశాలలో భూస్వాములకు చాకలి – మంగలి సేవలు కూడా అందకుండా పంచాయితీలు నాయి – దోబీ బంద్ నిర్వహించాయి. 1920 జూన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ అవధ్ చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలలో పర్యటిస్తూ గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. అక్టోబరు నాటికి జవహర్‌లాల్ నెహ్రూ, బాబా రామచంద్ర మరికొంతమంది ఇతరుల నాయకత్వంలో అవధ్ కిసాన్ సభను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతానికి చుట్టుప్రక్కల గ్రామాలలో ఒక నెలలో 300 శాఖలు ఏర్పాటయ్యాయి. తరువాత సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైనప్పుడు అవధ్ రైతుల ఉద్యమాన్ని సహాయ నిరాకరణోద్యమంతో అనుసంధానించి ఉద్యమాన్ని విస్తృతం చేయాలని కాంగ్రెస్ ప్రయత్నించింది. అయితే ఈ రైతు ఉద్యమం వేరే విధంగా విస్తరించటంతో కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తి చెందింది. 1921లో ఉద్యమం విస్తరించి తాలుకాదార్లు మరియు వ్యాపారస్తుల ఇళ్ళపై దాడి చేశారు. దుకాణాలను దోచుకున్నారు. ధాన్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. చాలా ప్రదేశాలలో స్థానిక నాయకులు రైతులతో ఎలాంటి పన్నులు చెల్లించనక్కరలేదని భూములు పేదలకు పునః పంపిణీ చేయబడతాయని గాంధీజీ ప్రకటించారని చెప్పారు. వారి చర్యలకు, ఆకాంక్షలకు మహాత్ముని పేరును వాడుకున్నారు.

**క్రొత్త పదాలు :**

బెగర్ : ఎలాంటి చెల్లింపులు చేయకుండా గ్రామస్థులచే బలవంతంగా పని చేయించటం.

**కృత్యం:**

నీవు 1920లో ఉత్తరప్రదేశ్‌లో ఒక రైతు అయి ఉంటే స్వరాజ్యం కోసం గాంధీజీ పిలుపుకు నీవు ఎలా స్పందిస్తావు. స్పందనకు కారణాలు తెలియజేయండి.

1928లో వల్లభభాయి పటేల్ భూమిపై శిస్తు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ గుజరాత్‌లోని బార్డోలీ తాలూకాలో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాడు. బార్డోలీ సత్యాగ్రహంగా పేరొందిన ఈ ఉద్యమం వల్లభభాయి పటేల్ నాయకత్వాన విజయవంతమైంది. ఈ ఉద్యమం భారతదేశంలో విస్తృతంగా ప్రచారం చేయబడి అపారమైన సానుభూతిని పొందింది.

*మూలం* ***B***

1921 జనవరి 6న యునైటెడ్ ప్రావిన్సెస్ పోలీసులు రాయ్‌బరేలి సమీపాన రైతులపై కాల్పులు జరిపారు. జవహర్‌లాల్ నెహ్రూ కాల్పులు జరిగిన ప్రదేశానికి వెళ్ళాలని అనుకున్నారు. కానీ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఆందోళన చెందిన నెహ్రూ, ఆవేశానికి గురై తన చుట్టూ గుమిగూడిన రైతులనుద్దేశించి ప్రసంగించారు. తరువాత ఆ సమావేశాన్ని అతను ఇలా వివరించారు.

ఆపదలు ఎదురైనప్పుడు వారు ధైర్యవంతులుగా, ప్రశాంతంగా, నిశ్చింతగా ఉన్నారు. వారు ఎలా భావించారో నాకు తెలియదుగానీ నేను ఎలా భావించానో నాకు తెలుసు. ఒక క్షణం పాటు నా రక్తం మరిగిపోయింది. దాదాపుగా అహింసను మర్చిపోయాను. కానీ అది ఒక క్షణం మాత్రమే. దేవుని దయతో మనల్ని విజయం వైపు నడిపించగల గొప్ప నాయకుడి ఆలోచన గుర్తుకు వచ్చింది. నాకు దగ్గరగా నుంచొని, కూర్చోని తక్కువ ఉద్రేకంతో నాకన్నా ఎక్కువ ప్రశాంతంగా ఉన్న రైతులను చూచి – ఆ బలహీన క్షణాన్ని వదలి అహింసపై నమ్రతగా మాట్లాడాను. వారి కంటే నేనే ఎక్కువ గుణపాఠం నేర్చుకోవాలి. వారు నేను చెప్పింది విని ప్రశాంతంగా వెళ్ళారు.

– సర్వేపల్లి గోపాల్ వ్రాసిన, జవహర్‌లాల్ నెహ్రూ బయోగ్రఫీ Vol - I నుంచి తీసుకోబడింది.

Source

Tribal peasants interpreted the message of Mahatma Gandhi and the idea of *swaraj* in yet another way. In the Gudem Hills of Andhra Pradesh, for instance, a militant guerrilla movement spread in the early 1920s – not a form of struggle that the Congress could approve. Here, as in other forest regions, the colonial government had closed large forest areas, preventing people from entering the forests to graze their cattle, or to collect fuelwood and fruits. This enraged the hill people. Not only were their livelihoods affected but they felt that their traditional rights were being denied. When the government began forcing them to contribute *begar* for road building, the hill people revolted. The person who came to lead them was an interesting figure. Alluri Sitaram Raju claimed that he had a variety of special powers: he could make correct astrological predictions and heal people, and he could survive even bullet shots. Captivated by Raju, the rebels proclaimed that he was an incarnation of God. Raju talked of the greatness of Mahatma Gandhi, said he was inspired by the Non-Cooperation Movement, and persuaded people to wear *khadi* and give up drinking. But at the same time he asserted that India could be liberated only by the use of force, not non-violence. The Gudem rebels attacked police stations, attempted to kill British officials and carried on guerrilla warfare for achieving swaraj. Raju was captured and executed in 1924, and over time became a folk hero.

### 2.3 Swaraj in the Plantations

Workers too had their own understanding of Mahatma Gandhi and the notion of swaraj. For plantation workers in Assam, freedom meant the right to move freely in and out of the confined space in which they were enclosed, and it meant retaining a link with the village from which they had come. Under the Inland Emigration Act of 1859, plantation workers were not permitted to leave the tea gardens without permission, and in fact they were rarely given such permission. When they heard of the Non-Cooperation Movement, thousands of workers defied the authorities, left the plantations and headed home. They believed that Gandhi Raj was coming and everyone would be given land in their own villages. They, however, never reached their destination. Stranded on the way by a railway and steamer strike, they were caught by the police and brutally beaten up.

**Activity**

Find out about other participants in the National Movement who were captured and put to death by the British. Can you think of a similar example from the national movement in Indo-China (Chapter 2)?

గిరిజన రైతులు మహాత్మాగాంధీ సందేశాన్ని, స్వరాజ్య ఉద్యమాన్ని మరో విధంగా అన్వయించుకున్నారు. ఉదాహరణకు 1920 ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్‌లోని గూడెం కొండలలో ఒక మిలిటెంట్ గెరిల్లా ఉద్యమం వ్యాపించింది. ఇది కాంగ్రెస్ ఆమోదించలేని ఉద్యమ రూపం. ఇతర అటవీ ప్రాంతాలలో వలే వలస ప్రభుత్వం వంట చెరకుకు, పండ్ల సేకరణకు, పశువులను మేపడానికి అడవులలోనికి వెళ్ళకుండా ప్రజలను అడ్డుకుంది. ఇది కొండ ప్రాంత ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పించింది. వారి జీవనోపాధి దెబ్బతినడమే కాకుండా వారి సంప్రదాయ హక్కులు హరించబడు తున్నాయని భావించారు. కొండ ప్రాంతాలలో రోడ్లు నిర్మించడానికి వీరిని వెట్టిచాకిరీ చేయమని బలవంతం చేసినప్పుడు కొండ ప్రాంత ప్రజలు తిరుగుబాటు చేశారు. వీరికి నాయకత్వం వహించడానికి ఒక స్ఫూర్తినిచ్చే వ్యక్తి వచ్చారు. అల్లూరి సీతారామరాజు తనకు అనేక రకాల ప్రత్యేక శక్తులు ఉన్నాయని పేర్కొన్నారు. తాను భవిష్యత్తులో జరగబోయే వాటిని ముందుగానే చెప్పగలనని, ప్రజలకు వ్యాధులను నయం చేయగలనని, బుల్లెట్ దెబ్బలు కూడా తనని ఏమీ చేయలేవని అతను పేర్కొన్నారు. రాజుకు ఆకర్షితులైన ఉద్యమకారులు అతనిని దేవుని అవతారంగా భావించారు. మహాత్మాగాంధీ గొప్పతనాన్ని చెప్పి, సహాయ నిరాకరణోద్యమం తనకు స్ఫూర్తిని ఇచ్చిందని, ప్రజలు ఖాదీని ధరించాలని, మద్యపానం మానివేయాలని రాజు ప్రజలను ఒప్పించారు. అయితే అదే సమయంలో అహింస ద్వారా కాకుండా పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి విముక్తి కలిగించగలమని నొక్కి చెప్పారు. గూడెం తిరుగుబాటుదారులు పోలీస్ స్టేషన్లపై దాడి చేశారు. బ్రిటీష్ అధికారులను చంపడానికి ప్రయత్నించారు. స్వరాజ్యాన్ని సాధించడానికి గెరిల్లా యుద్ధపద్ధతి కొనసాగించారు. 1924లో రాజు బంధించబడి ఉరితీయబడ్డాడు. అతను కాలక్రమేణా జానపద హీరో అయ్యాడు.

## 2.3 తోటలలో స్వరాజ్యం

మహాత్మాగాంధీపై ఆయన స్వరాజ్య భావనపై కార్మికులకు కూడా తమదైన అవగాహన ఉంది. అస్సాంలోని తోటలలో పనిచేసే కార్మికులకు స్వేచ్ఛ అంటే నిర్దేశిత స్థలంలోనూ, బయట స్వేచ్ఛగా సంచరించడం. అంటే వారు ఉండే ప్రదేశం నుండి వారి స్వగ్రామాలకు రాకపోకలు జరపగలగటం. 1859 నాటి ఇన్‌ల్యాండ్ ఎమిగ్రేషన్ చట్టం ప్రకారం అనుమతి లేకుండా తోటల కార్మికులు తేయాకు తోటలను విడిచి పెట్టి బయటకు వెళ్ళరాదు. వాస్తవానికి అలాంటి అనుమతులు చాలా అరుదుగా ఇచ్చేవారు. సహాయ నిరాకరణోద్యమం గురించి విని, వేలాది మంది కార్మికులు అధికారులను ధిక్కరించి, తోటలను విడిచిపెట్టి ఇంటి బాట పట్టారు. గాంధీ రాజ్యం వస్తుందని, ప్రతి ఒక్కరికి వారి సొంత గ్రామాలలో భూమి ఇస్తారని నమ్మారు. అయితే వారు గమ్యాన్ని ఎప్పటికీ చేరుకోలేకపోయారు. రైల్వే, స్టీమర్‌ల సమ్మె కారణంగా దారిలో చిక్కుకుపోయి, పోలీసులకు పట్టుబడి వారిచే దారుణంగా దెబ్బలు తిన్నారు.

**కృత్యం:**

జాతీయ ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారికి పట్టుబడి మరణశిక్ష విధించబడిన మరికొందరి గురించి తెలుసుకోండి. ఇండో - చైనా జాతీయ ఉద్యమం నుండి ఇలాంటి వాటి గురించి ఉదహరించగలరా? (చాప్టరు-2)

The visions of these movements were not defined by the Congress programme. They interpreted the term swaraj in their own ways, imagining it to be a time when all suffering and all troubles would be over. Yet, when the tribals chanted Gandhiji's name and raised slogans demanding '*Swatantra Bharat*', they were also emotionally relating to an all-India agitation. When they acted in the name of Mahatma Gandhi, or linked their movement to that of the Congress, they were identifying with a movement which went beyond the limits of their immediate locality.



***Fig. 5 – Chauri Chaura, 1922.***
*At Chauri Chaura in Gorakhpur, a peaceful demonstration in a bazaar turned into a violent clash with the police. Hearing of the incident, Mahatma Gandhi called a halt to the Non-Cooperation Movement.*

ఈ ఉద్యమాలు సాగిన తీరు కాంగ్రెస్ తీసుకున్న కార్యక్రమాలకి అనుగుణంగా లేదు. అవి స్వరాజ్యం అనే పదాన్ని తమదైన పద్ధతులలో అన్వయించుకుని, తమ కష్టాలు, ఇబ్బందులు తీరే సమయం వచ్చిందని ఊహించుకున్నాయి. అయినప్పటికీ ఆదివాసీలు గాంధీజీ పేరును ఉచ్చరిస్తూ, 'స్వతంత్ర భారత్'ను కాంక్షిస్తూ, నినాదాలు చేసినప్పుడు, వారు కూడా అఖిలభారత ఉద్యమంలో మానసికంగా అనుసంధానమయ్యారు. వారు మహాత్మాగాంధీ పేరుతో ఉద్యమించినప్పుడు లేదా కాంగ్రెస్‌తో ఆ ఉద్యమాన్ని అనుసంధానించినపుడు, వారు స్థానిక ఉద్యమానికి మించిన ఉద్యమంతో అనుసంధానించబడినట్లు భావించారు.



*చిత్రం : **5 చౌరీ, చౌరా, 1922.***
*గోరఖ్‌పూర్‌లోని చౌరీ చౌరా వద్ద ఒక వీధిలో శాంతియుతంగా జరుగుతున్న ప్రదర్శన పోలీసులతో హింసాత్మక ఘర్షణగా మారింది. ఈ సంఘటనను విన్న మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని విరమించారు.*

# 3 Towards Civil Disobedience

In February 1922, Mahatma Gandhi decided to withdraw the Non-Cooperation Movement. He felt the movement was turning violent in many places and satyagrahis needed to be properly trained before they would be ready for mass struggles. Within the Congress, some leaders were by now tired of mass struggles and wanted to participate in elections to the provincial councils that had been set up by the Government of India Act of 1919. They felt that it was important to oppose British policies within the councils, argue for reform and also demonstrate that these councils were not truly democratic. C. R. Das and Motilal Nehru formed the Swaraj Party within the Congress to argue for a return to council politics. But younger leaders like Jawaharlal Nehru and Subhas Chandra Bose pressed for more radical mass agitation and for full independence.

Lala Lajpat Rai was assaulted by the British police during a peaceful demonstration against the Simon Commission. He succumbed to injuries that were inflicted on him during the demonstration.

In such a situation of internal debate and dissension two factors again shaped Indian politics towards the late 1920s. The first was the effect of the worldwide economic depression. Agricultural prices began to fall from 1926 and collapsed after 1930. As the demand for agricultural goods fell and exports declined, peasants found it difficult to sell their harvests and pay their revenue. By 1930, the countryside was in turmoil.

Against this background the new Tory government in Britain constituted a Statutory Commission under Sir John Simon. Set up in response to the nationalist movement, the commission was to look into the functioning of the constitutional system in India and suggest changes. The problem was that the commission did not have a single Indian member. They were all British.



*Fig. 6 – Meeting of Congress leaders at Allahabad, 1931.*
*Apart from Mahatma Gandhi, you can see Sardar Vallabhbhai Patel (extreme left), Jawaharlal Nehru (extreme right) and Subhas Chandra Bose (fifth from right).*

When the Simon Commission arrived in India in 1928, it was greeted with the slogan 'Go back Simon'. All parties, including the Congress and the Muslim League, participated in the demonstrations. In an effort to win them over, the viceroy, Lord Irwin, announced in October 1929, a vague offer of 'dominion status' for India in an unspecified future, and a Round Table Conference to discuss a future constitution. This did not satisfy the Congress leaders. The radicals within the Congress, led by

# 3 శాసనోల్లంఘన దిశగా

1922 ఫిబ్రవరిలో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు. చాలాచోట్ల ఉద్యమం హింసాత్మకంగా మారుతోందని, పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమయ్యే ముందు సత్యాగ్రహులకు సరైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్‌లో కొంతమంది నాయకులు సామూహిక పోరాటాలతో విసిగిపోయి, 1919 భారతప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పడిన ప్రావిన్స్‌లలోని కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొనాలని అనుకున్నారు. కౌన్సిల్‌లో బ్రిటిష్ విధానాలను వ్యతిరేకించవచ్చనీ, సంస్కరణల కోసం కౌన్సిల్‌లో వాదించవచ్చని కౌన్సిల్‌లు నిజంగా ప్రజా స్వామ్యయుతంగా లేవని కూడా నిరూపించవచ్చని భావించారు. సి.ఆర్. దాస్, మోతీలాల్ నెహ్రూ కౌన్సిల్ రాజకీయాలకు తిరిగి రావాలని వాదించటానికి కాంగ్రెస్‌లోనే స్వరాజ్య పార్టీని స్థాపించారు. జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ వంటి యువ నాయకులు పూర్తి స్వతంత్ర్యం కోసం మరింత పెద్ద ఎత్తున తీవ్రమైన ఆందోళనలు చేయాలని పట్టుబట్టారు.

సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా జరిగిన ప్రదర్శనలో లాలా లజపతిరాయ్‌పై బ్రిటిష్ పోలీసులు దాడి చేశారు. ప్రదర్శన సమయంలో ఆయన తగిలిన గాయాలవల్ల మరణించాడు.

ఇలాంటి అంతర్గత చర్చలు, సంఘర్షణలతో కూడిన పరిస్థితుల్లో భారత రాజకీయాలు 1920ల చివరి దశలో ఎలా ఉన్నాయి అనే దానిని ప్రధానంగా రెండు అంశాలు ప్రభావితం చేశాయి. మొదటిది ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రభావం. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు 1926 నుండి తగ్గడం మొదలయ్యి, 1930 తర్వాత పూర్తిగా పతన మయ్యాయి. వ్యవసాయ వస్తువులకు డిమాండ్ తగ్గి, ఎగుమతులు క్షీణించటంతో రైతులకు తమ పంటలను విక్రయించటం సాధ్యంకాలేదు. శిస్తులను చెల్లించటం వారికి కష్టమైంది. 1930 నాటికి గ్రామీణ ప్రాంతాలు సంక్షోభానికి గురయ్యాయి.

ఈ నేపథ్యంలో బ్రిటన్‌లోని కొత్త టోరి ప్రభుత్వం, సర్ జాన్ సైమన్ అధ్వర్యంలో ఒక చట్టబద్ధమైన కమీషన్‌ను ఏర్పాటు చేసింది. జాతీయవాద ఉద్యమానికి ప్రతిస్పందనగా ఏర్పాటైన ఈ కమీషన్ భారతదేశంలోని రాజ్యాంగ వ్యవస్థ పనితీరును పరిశీలించి మార్పులను సూచించాలి. ఇందులో సమస్య ఏమిటంటే ఈ కమీషన్‌లో ఒక్కరు కూడా భారతీయ సభ్యులు లేరు. అందరూ బ్రిటిష్‌వారే.

1928లో సైమన్ కమీషన్ భారతదేశానికి వచ్చినప్పుడు "గో బ్యాక్ సైమన్" అనే నినాదంతో స్వాగతించారు. కాంగ్రెస్, ముస్లిం లీగ్‌తో సహా అన్ని పార్టీలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించడానికి వైశ్రాయి ఇర్విన్ ప్రభువు 1929 అక్టోబరులో, నిర్దిష్ట సమయాన్ని పేర్కొనకుండా భారతదేశానికి ఒక అస్పష్టమైన "స్వయం ప్రతిపత్తి" ఇస్తామనీ, భవిష్యత్ రాజ్యాంగాన్ని చర్చించడానికి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామనీ ప్రకటించాడు. ఇది కాంగ్రెస్ నేతలకు సంతృప్తిని ఇవ్వలేదు. కాంగ్రెస్‌లోని రాడికల్స్



*చిత్రం : **6 – 1931**లో అలహాబాద్‌లో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు . మహాత్మాగాంధీతో పాటు సర్దార్ వల్లభభాయి పటేల్ (ఎడమవైపు చివర) జవహర్‌లాల్ నెహ్రూ (కుడివైపు చివర) సుభాష్ చంద్రబోస్ (కుడి వైపు నుండి ఐదవ వ్యక్తి) లను మీరు చూడవచ్చు.*

Jawaharlal Nehru and Subhas Chandra Bose, became more assertive. The liberals and moderates, who were proposing a constitutional system within the framework of British dominion, gradually lost their influence. In December 1929, under the presidency of Jawaharlal Nehru, the Lahore Congress formalised the demand of 'Purna Swaraj' or full independence for India. It was declared that 26 January 1930, would be celebrated as the Independence Day when people were to take a pledge to struggle for complete independence. But the celebrations attracted very little attention. So Mahatma Gandhi had to find a way to relate this abstract idea of freedom to more concrete issues of everyday life.

### 3.1 The Salt March and the Civil Disobedience Movement

Mahatma Gandhi found in salt a powerful symbol that could unite the nation. On 31 January 1930, he sent a letter to Viceroy Irwin stating eleven demands. Some of these were of general interest; others were specific demands of different classes, from industrialists to peasants. The idea was to make the demands wide-ranging, so that all classes within Indian society could identify with them and everyone could be brought together in a united campaign. The most stirring of all was the demand to abolish the salt tax. Salt was something consumed by the rich and the poor alike, and it was one of the most essential items of food. The tax on salt and the government monopoly over its production, Mahatma Gandhi declared, revealed the most oppressive face of British rule.

Mahatma Gandhi's letter was, in a way, an ultimatum. If the demands were not fulfilled by 11 March, the letter stated, the Congress would launch a civil disobedience campaign. Irwin was unwilling to negotiate. So Mahatma Gandhi started his famous salt march accompanied by 78 of his trusted volunteers. The march was over 240 miles, from Gandhiji's ashram in Sabarmati to the Gujarati coastal town of Dandi. The volunteers walked for 24 days, about 10 miles a day. Thousands came to hear Mahatma Gandhi wherever he stopped, and he told them what he meant by swaraj and urged them to peacefully defy the British. On 6 April he reached Dandi, and ceremonially violated the law, manufacturing salt by boiling sea water.

This marked the beginning of the Civil Disobedience Movement. How was this movement different from the Non-Cooperation Movement? People were now asked not only to refuse cooperation

*Source C*

**The Independence Day Pledge, 26 January 1930**

'We believe that it is the inalienable right of the Indian people, as of any other people, to have freedom and to enjoy the fruits of their toil and have the necessities of life, so that they may have full opportunities of growth. We believe also that if any government deprives a people of these rights and oppresses them, the people have a further right to alter it or to abolish it. The British Government in India has not only deprived the Indian people of their freedom but has based itself on the exploitation of the masses, and has ruined India economically, politically, culturally, and spiritually. We believe, therefore, that India must sever the British connection and attain Purna Swaraj or Complete Independence.'

Source

జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ నాయకత్వాన మరింత శక్తివంతంగా తయారయ్యారు. బ్రిటిష్ అధిపత్య చట్రంలో రాజ్యాంగ వ్యవస్థను ప్రతిపాదిస్తున్న ఉదారవాదులు, మితవాదులు క్రమంగా తమ ప్రభావాన్ని కోల్పోయారు. 1929 డిసెంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్‌లో భారతదేశానికి "పూర్ణ స్వరాజ్" లేదా "పూర్తి స్వాతంత్ర్యం" అధికారికంగా డిమాండ్ చేశారు. 1930 జనవరి 26ని స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుందామని, అప్పుడు ప్రజలు సంపూర్ణ స్వరాజ్యం కోసం పోరాడతామని ప్రతిజ్ఞ చేయాలని ప్రకటించారు. కానీ ఈ వేడుకలు చాలా తక్కువమంది దృష్టిని ఆకర్షించాయి. అందువలన రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎంచుకొని, వాటిని స్వాతంత్ర్యం అనే అమూర్త భావనతో జోడించడం అనే మార్గాన్ని మహాత్మాగాంధీ కనుగొనాల్సి వచ్చింది.

## 3.1 ఉప్పు యాత్ర, శాసనోల్లంఘన ఉద్యమం

దేశాన్ని ఏకం చేయగల శక్తి ఉప్పుకు వుందని మహాత్మాగాంధీ గ్రహించారు. 1930 జనవరి 31న ఆయన 11 డిమాండ్లతో వైశ్రాయ్ ఇర్విన్‌కు ఒక లేఖ పంపారు. వీటిలో కొన్ని సాధారణ ప్రయోజనాలు. మిగిలినవి పారిశ్రామికవేత్తల నుండి రైతాంగం వరకు వివిధ వర్గాలకు చెందిన నిర్దిష్టమైన డిమాండ్లు. ఈ డిమాండ్లకు విస్తృత ప్రచారం కల్పించి భారతీయ సమాజంలో అన్ని వర్గాల వారు ఆ సమస్యలను వారికి అన్వయించుకుని, సమాజంలోని అందరూ ఏకమైతే ఉమ్మడి పోరాటంగా మారుతుందని ఆయన ఆలోచన. వీటిలో ఉప్పుపై పన్నును రద్దు చేయాలనే డిమాండ్ అందరినీ ఆకట్టుకుంది. ఉప్పు అనేది ధనవంతుల నుండి పేదవారి వరకు తేడా లేకుండా ఒకే విధంగా వినియోగించేది. ఆహారంలో ఇది అత్యంత ముఖ్యమైన పదార్థం. ఉప్పుపై పన్ను, దాని తయారీపై ప్రభుత్వ గుత్తాధిపత్యం బ్రిటిష్ పాలన యొక్క నిరంకుశ వైఖరిని వెల్లడిస్తుందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు.

ఒక విధంగా మహాత్మాగాంధీ లేఖ ఒక హెచ్చరిక. మార్చి 11లోగా తమ డిమాండ్లను పరిష్కరించకపోతే కాంగ్రెస్ శాసనోల్లంఘన ఉద్యమం చేపడుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇర్విన్ చర్చలకు ఆసక్తి చూపలేదు. అందువల్ల మహాత్మాగాంధీ తనకు విధేయంగా ఉండే స్వచ్ఛంద సేవకులు 78 మందితో కలిసి తన ప్రసిద్ధ ఉప్పు యాత్రను ప్రారంభించారు. సబర్మతిలోని గాంధీజీ ఆశ్రమం నుండి గుజరాత్ తీర పట్టణం దండి వరకు 240 మైళ్లకు పైగా పాదయాత్ర చేశారు. స్వచ్ఛంద సేవకులు రోజుకు 10 మైళ్ల చొప్పున 24 రోజులు నడిచారు. మహాత్మాగాంధీ ఎక్కడ ఆగినా ఆయన ప్రసంగాలు వినడానికి వేలాదిమంది వచ్చేవారు. ఆయన వారికి స్వరాజ్యం అంటే ఏమిటో తెలియచెప్పి, బ్రిటీష్ వారిని శాంతియుతంగా ఎదుర్కోవాలని కోరారు. ఏప్రిల్ 6న ఆయన దండి చేరుకొని సముద్రపు నీటిని మరిగించడం ద్వారా ఉప్పును తయారు చేస్తూ, అధికారికంగా చట్టాన్ని ఉల్లంఘించారు.

ఇది శాసనోల్లంఘన ఉద్యమానికి నాంది పలికింది. ఈ ఉద్యమం సహాయ నిరాకరణోద్యమానికి ఏ విధంగా భిన్నమైంది ? 1921–22లో చేసినట్లుగా బ్రిటీష్ వారికి సహకారాన్ని నిరాకరించటమే కాకుండా

### మూలం

**1930 జనవరి 26, స్వాతంత్ర్యదినోత్సవ ప్రతిజ్ఞ**

అందరి ప్రజలలాగానే భారతీయులు స్వేచ్ఛను కలిగి ఉండటం, తమ శ్రమకుతగ్గ ప్రతిఫలం పొందటం, తమ జీవితావసరాలను సమకూర్చుకోవడం మా నుండి విడదీయలేని హక్కని, వీటివలన వారి అభివృద్ధికి పూర్తి అవకాశాలు ఉంటాయని మేము నమ్ముతున్నాము. ఏ ప్రభుత్వమైనా ఈ హక్కులను హరించి అణచి వేస్తే ఆ ప్రభుత్వాన్ని మార్చటానికి లేదా రద్దు చేయటానికి ప్రజలకు మరింత హక్కు ఉందని నమ్ముతున్నాము. భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రజల స్వేచ్ఛను హరించడమే కాకుండా, ప్రజలను దోపిడి చేయటంపై ఆధారపడి, భారతదేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా నాశనం చేసింది. అందువల్ల భారతదేశం బ్రిటీష్ బంధనాలను తెంచుకొని పూర్ణ స్వరాజ్యం లేదా సంపూర్ణ స్వాతంత్ర్యం పొందాలని మేము నమ్ముతున్నాము.

Source

భారతదేశంలో జాతీయవాదం



*Fig. 7 – The Dandi march.*
*During the salt march Mahatma Gandhi was accompanied by 78 volunteers. On the way they were joined by thousands.*

with the British, as they had done in 1921-22, but also to break colonial laws. Thousands in different parts of the country broke the salt law, manufactured salt and demonstrated in front of government salt factories. As the movement spread, foreign cloth was boycotted, and liquor shops were picketed. Peasants refused to pay revenue and *chaukidari* taxes, village officials resigned, and in many places forest people violated forest laws – going into Reserved Forests to collect wood and graze cattle.

Worried by the developments, the colonial government began arresting the Congress leaders one by one. This led to violent clashes in many palaces. When Abdul Ghaffar Khan, a devout disciple of Mahatma Gandhi, was arrested in April 1930, angry crowds demonstrated in the streets of Peshawar, facing armoured cars and police firing. Many were killed. A month later, when Mahatma Gandhi himself was arrested, industrial workers in Sholapur attacked police posts, municipal buildings, lawcourts and railway stations – all structures that symbolised British rule. A frightened government responded with a policy of brutal repression. Peaceful satyagrahis were attacked, women and children were beaten, and about 100,000 people were arrested.



*Fig. 8 – Police cracked down on satyagrahis, 1930.*

In such a situation, Mahatma Gandhi once again decided to call off the movement and entered into a pact with Irwin on 5 March 1931. By this Gandhi-Irwin Pact, Gandhiji consented to participate in a Round Table Conference (the Congress had boycotted the first



చిత్రం : 7 దండియాత్ర
ఉప్పు యాత్రలో మహాత్మాగాంధీ వెంట 78 మంది స్వచ్ఛంద సేవకులు ఉన్నారు. మార్గ మధ్యంలో వారితో వేలాదిమంది కలిశారు.

వలస చట్టాలను కూడా ధిక్కరించాలని ప్రజలను ఇప్పుడు కోరారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వేలాది మంది ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించి, ఉప్పును తయారుచేసి, ప్రభుత్వ ఉప్పు కర్మాగారాల ముందు ప్రదర్శనలు చేశారు. ఉద్యమం విస్తరించి విదేశీ వస్త్రాలను బహిష్కరించారు. మద్యం దుకాణాలను దిగ్బంధించారు. రైతులు శిస్తును, చౌకీదారీ పన్నులను చెల్లించడానికి నిరాకరించారు. గ్రామాధికారులు రాజీనామా చేశారు. చాలా చోట్ల అడవులలో నివసించే ప్రజలు, కలపను సేకరించడానికి, పశువులను మేపడానికి రిజర్వు ఫారెస్ట్‌లలోకి వెళ్ళటం ద్వారా అటవీ చట్టాలను ఉల్లంఘించారు.

ఈ పరిణామాలతో ఆందోళన చెందిన వలస ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను ఒక్కొక్కరిగా అరెస్టు చేయటం ప్రారంభించింది. ఇది పలు ప్రాంతాలలో హింసాత్మక ఘర్షణలకు దారితీసింది. మహాత్మాగాంధీ పట్ల అత్యంత శ్రద్ధాభక్తులు కల్గిన శిష్యుడు అబ్దుల్ గఫార్ ఖాన్‌ను 1930 ఏప్రిల్‌లో అరెస్టు చేసినప్పుడు ఆగ్రహించిన ప్రజలు పెషావర్ వీధుల్లో సాయుధ వాహనాలను, పోలీసు కాల్పులను ఎదుర్కొంటూ ప్రదర్శనలు చేశారు. చాలామంది చనిపోయారు. ఒక నెల తరువాత మహాత్మాగాంధీని అరెస్టు చేసినప్పుడు షోలాపూర్‌లోని పారిశ్రామిక కార్మికులు బ్రిటిష్ పాలనకు ప్రతీకలుగా ఉన్న నిర్మాణాలైన పోలీసు పోస్టులు, మునిసిపల్ భవనాలు, న్యాయస్థానాలు, రైల్వేస్టేషన్‌లపై దాడి చేశారు. దీంతో భయపడిన ప్రభుత్వం తీవ్రమైన అణచివేత చర్యలతో ప్రతిస్పందించింది. శాంతియుత సత్యాగ్రహులపై దాడి చేశారు. మహిళలను, పిల్లలను కొట్టారు. సుమారు లక్ష మంది ప్రజలను అరెస్టు చేశారు.



చిత్రం : 8 1930లో సత్యాగ్రహులపై పోలీసుల అణచివేత చర్య.

అటువంటి పరిస్థితులలో మహాత్మాగాంధీ మరోసారి ఉద్యమాన్ని విరమించుకోవాలని నిర్ణయించుకొని 1931 మార్చి 5న ఇర్విన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. గాంధీ – ఇర్విన్ ఒప్పందం ద్వారా గాంధీజీ లండన్‌లో జరిగే రెండో రౌండ్‌టేబుల్ సమావేశంలో (కాంగ్రెస్ మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని బహిష్కరించింది)

Round Table Conference) in London and the government agreed to release the political prisoners. In December 1931, Gandhiji went to London for the conference, but the negotiations broke down and he returned disappointed. Back in India, he discovered that the government had begun a new cycle of repression. Ghaffar Khan and Jawaharlal Nehru were both in jail, the Congress had been declared illegal, and a series of measures had been imposed to prevent meetings, demonstrations and boycotts. With great apprehension, Mahatma Gandhi relaunched the Civil Disobedience Movement. For over a year, the movement continued, but by 1934 it lost its momentum.

### 3.2 How Participants saw the Movement

Let us now look at the different social groups that participated in the Civil Disobedience Movement. Why did they join the movement? What were their ideals? What did swaraj mean to them?

In the countryside, rich peasant communities – like the Patidars of Gujarat and the Jats of Uttar Pradesh – were active in the movement. Being producers of commercial crops, they were very hard hit by the trade depression and falling prices. As their cash income disappeared, they found it impossible to pay the government's revenue demand. And the refusal of the government to reduce the revenue demand led to widespread resentment. These rich peasants became enthusiastic supporters of the Civil Disobedience Movement, organising their communities, and at times forcing reluctant members, to participate in the boycott programmes. For them the fight for swaraj was a struggle against high revenues. But they were deeply disappointed when the movement was called off in 1931 without the revenue rates being revised. So when the movement was restarted in 1932, many of them refused to participate.

The poorer peasantry were not just interested in the lowering of the revenue demand. Many of them were small tenants cultivating land they had rented from landlords. As the Depression continued and cash incomes dwindled, the small tenants found it difficult to pay their rent. They wanted the unpaid rent to the landlord to be remitted. They joined a variety of radical movements, often led by Socialists and Communists. Apprehensive of raising issues that might upset the rich peasants and landlords, the Congress was unwilling to support 'no rent' campaigns in most places. So the relationship between the poor peasants and the Congress remained uncertain.

*Box 1*

**'To the altar of this revolution we have brought our youth as incense'**

Many nationalists thought that the struggle against the British could not be won through non-violence. In 1928, the Hindustan Socialist Republican Army (HSRA) was founded at a meeting in Ferozeshah Kotla ground in Delhi. Amongst its leaders were Bhagat Singh, Jatin Das and Ajoy Ghosh. In a series of dramatic actions in different parts of India, the HSRA targeted some of the symbols of British power. In April 1929, Bhagat Singh and Batukeswar Dutta threw a bomb in the Legislative Assembly. In the same year there was an attempt to blow up the train that Lord Irwin was travelling in. Bhagat Singh was 23 when he was tried and executed by the colonial government. During his trial, Bhagat Singh stated that he did not wish to glorify 'the cult of the bomb and pistol' but wanted a revolution in society:

'Revolution is the inalienable right of mankind. Freedom is the imprescriptible birthright of all. The labourer is the real sustainer of society ... To the altar of this revolution we have brought our youth as incense, for no sacrifice is too great for so magnificent a cause. We are content. We await the advent of revolution. *Inquilab Zindabad!*'

పాల్గొనడానికి సమ్మతించారు. ప్రభుత్వం రాజకీయ ఖైదీలను విడుదల చేయటానికి అంగీకరించింది. 1931 డిసెంబర్‌లో గాంధీజీ సమావేశం కోసం లండన్ వెళ్ళారు. అయితే చర్చలు విఫలమై నిరాశతో తిరిగి వచ్చారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత ప్రభుత్వం కొత్త అణచివేత చర్యలను ప్రారంభించిందని గమనించారు. గఫార్‌ఖాన్, జవహర్‌లాల్ నెహ్రూలు ఇద్దరినీ ప్రభుత్వం జైలులో ఉంచింది. కాంగ్రెస్‌ను చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించింది. సమావేశాలు, ప్రదర్శనలు, బహిష్కరణలను నిరోధిస్తూ అనేక ఆంక్షలను విధించింది. తీవ్ర ఆందోళన చెందిన మహాత్మాగాంధీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని పునఃప్రారంభించారు. ఒక సంవత్సరానికి పైగా ఈ ఉద్యమం కొనసాగింది. కానీ 1934 నాటికి తన ఉత్తేజాన్ని కోల్పోయింది.

## 3.2 ఉద్యమకారులు ఉద్యమాన్ని ఎలా చూశారు?

శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్న వివిధ సామాజిక వర్గాల వారిని ఇప్పుడు పరిశీలిద్దాం. వారు ఉద్యమంలో ఎందుకు పాల్గొన్నారు ? వారి లక్ష్యాలు ఏమిటి ? వారి దృష్టిలో స్వరాజ్యం అంటే ఏమిటి ?

గుజరాత్‌లోని పాటిదార్‌లు, ఉత్తరప్రదేశ్‌లోని జాట్‌ల వంటి గ్రామీణ ప్రాంతాలలోని ధనిక రైతు సంఘాలు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాయి. వీరు వాణిజ్య పంటల ఉత్పత్తిదారులైనందున ఆర్థిక మాంద్యం, ధరల తగ్గుదల వలన తీవ్రంగా దెబ్బతిన్నారు. వారికి నగదు రూపేణా వచ్చే ఆదాయం తగ్గిపోవటంతో ప్రభుత్వం విధించినంత పన్నులను చెల్లించటం అసాధ్యమైంది. పన్నులను తగ్గించటానికి ప్రభుత్వం అంగీకరించకపోవటం తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ ధనిక రైతులు తమ సంఘాలను సమీకరించుకుంటూ, విముఖత వ్యక్తం చేసిన సభ్యులను బహిష్కరణ కార్యక్రమంలో పాల్గొనమని ఒత్తిడి చేస్తూ శాసనోల్లంఘన ఉద్యమానికి ఔత్సాహిక మద్దతుదారులుగా మారారు. వారికి స్వరాజ్యం కోసం పోరాడటమంటే అధిక ప్రభుత్వ పన్నులకు వ్యతిరేకంగా పోరాడటం. కానీ ప్రభుత్వం పన్నులను సవరించకముందే 1931లో ఉద్యమం విరమించినప్పుడు వారు తీవ్ర నిరాశకు గురయ్యారు. అందువల్ల 1932లో ఉద్యమం పునః ప్రారంభమైనప్పుడు వారిలో చాలా మంది పాల్గొనడానికి నిరాకరించారు.

పేద రైతాంగం కేవలం పన్నులను తగ్గించే డిమాండ్ పైనే ఆసక్తి చూపలేదు. వారిలో చాలామంది భూస్వాముల నుంచి భూములను కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్న చిన్న కౌలుదారులు. మాంద్యం కొనసాగడం వలన ఆదాయ వనరులు తగ్గిపోవటంతో చిన్న కౌలుదారులకు కౌలు చెల్లించడం కష్టమైంది. భూస్వాములకు చెల్లించలేకపోయిన కౌలును చెల్లించినట్లుగా భావించమన్నారు. వారు తీవ్రవాద ఉద్యమాలైన సామ్యవాద, కమ్యూనిస్టులు నేతృత్వం వహించే రాడికల్ ఉద్యమాలలో చేరారు. ధనిక రైతులు, భూస్వాములకి నిరాశ కలిగించే దిశగా తలెత్తుతున్న అనేక సమస్యలని దృష్టిలో ఉంచుకొని, కౌలు లేదు అనే నినాదానికి మద్దతు తెలపడానికి చాలా చోట్ల కాంగ్రెస్ నిరాకరించింది. అందువలన పేదరైతులు, కాంగ్రెస్ మధ్య సంబంధం అనిశ్చితంగా ఉండిపోయింది.

### బాక్సు 1

ఈ విప్లవ బలిపీఠానికి వేము మా యవ్వనాన్ని ఆహుతిచ్చాము.

చాలా మంది జాతీయవాదులు బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అహింస ద్వారా విజయం సాధించలేమని భావించారు. 1928లో ఢిల్లీలోని ఫిరోజ్‌షా కోట్ల మైదానంలో జరిగిన ఒక సమావేశంలో హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ (HSRA) స్థాపించబడింది. దాని నాయకులలో భగత్‌సింగ్, జతిన్‌దాస్, అజయ్‌ఘోష్ ఉన్నారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నాటకీయ పరిణామాలలో HSRA బ్రిటిష్ అధికారానికి ప్రతీకలైన వాటిని లక్ష్యంగా చేసుకొంది. 1929 ఏప్రిల్‌లో భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్తా శాసనసభపై బాంబులు విసిరారు. అదే సంవత్సరం ఇర్విన్ ప్రభువు ప్రయాణిస్తున్న రైలును పేల్చివేసేందుకు ప్రయత్నం చేశారు. వలస ప్రభుత్వం భగత్‌సింగ్‌ను విచారించి ఉరితీసినప్పుడు అతని వయసు 23 ఏళ్ళు. అతని విచారణ సమయంలో భగత్‌సింగ్ తాను "బాంబు, తుపాకి సంస్కృతిని" ఆరాధించటానికి ఇష్టపడట్లేదనీ కానీ సమాజంలో విప్లవం రావాలని కోరుకుంటున్నాననీ పేర్కొన్నారు.

"విప్లవం" మానవాళి నుండి విడదీయలేని హక్కు. స్వాతంత్ర్యం అనేది అందరికి సహజమైన జన్మహక్కు శ్రామికుడు సమాజానికి నిజమైన సంరక్షకుడు. ఈ విప్లవ బలిపీఠానికి మా యవ్వనాన్ని సమర్పించాం. ఇలాంటి ఒక మహత్తరమైన కార్యం కోసం చేసే ఎలాంటి త్యాగమైనా కూడా ఏమంత గొప్పది కాదు. మేము ఉల్లాసంగా ఉన్నాం. విప్లవం రాకకై నిరీక్షిస్తున్నాం.

ఇంక్విలాబ్ జిందాబాద్

What about the business classes? How did they relate to the Civil Disobedience Movement? During the First World War, Indian merchants and industrialists had made huge profits and become powerful (see Chapter 5). Keen on expanding their business, they now reacted against colonial policies that restricted business activities. They wanted protection against imports of foreign goods, and a rupee-sterling foreign exchange ratio that would discourage imports. To organise business interests, they formed the Indian Industrial and Commercial Congress in 1920 and the Federation of the Indian Chamber of Commerce and Industries (FICCI) in 1927. Led by prominent industrialists like Purshottamdas Thakurdas and G. D. Birla, the industrialists attacked colonial control over the Indian economy, and supported the Civil Disobedience Movement when it was first launched. They gave financial assistance and refused to buy or sell imported goods. Most businessmen came to see swaraj as a time when colonial restrictions on business would no longer exist and trade and industry would flourish without constraints. But after the failure of the Round Table Conference, business groups were no longer uniformly enthusiastic. They were apprehensive of the spread of militant activities, and worried about prolonged disruption of business, as well as of the growing influence of socialism amongst the younger members of the Congress.

The industrial working classes did not participate in the Civil Disobedience Movement in large numbers, except in the Nagpur region. As the industrialists came closer to the Congress, workers stayed aloof. But in spite of that, some workers did participate in the Civil Disobedience Movement, selectively adopting some of the ideas of the Gandhian programme, like boycott of foreign goods, as part of their own movements against low wages and poor working conditions. There were strikes by railway workers in 1930 and dockworkers in 1932. In 1930 thousands of workers in Chotanagpur tin mines wore Gandhi caps and participated in protest rallies and boycott campaigns. But the Congress was reluctant to include workers' demands as part of its programme of struggle. It felt that this would alienate industrialists and divide the anti-imperial forces.

Another important feature of the Civil Disobedience Movement was the large-scale participation of women. During Gandhiji's salt march, thousands of women came out of their homes to listen to him. They participated in protest marches, manufactured salt, and

Some important dates

1918-19

Distressed UP peasants organised by Baba Ramchandra.

April 1919

Gandhian *hartal* against Rowlatt Act; Jallianwala Bagh massacre.

January 1921

Non-Cooperation and Khilafat movement launched.

February 1922

Chauri Chaura; Gandhiji withdraws Non-Cooperation movement.

May 1924

Alluri Sitarama Raju arrested ending a two-year armed tribal struggle.

December 1929

Lahore Congress; Congress adopts the demand for 'Purna Swaraj'.

1930

Ambedkar establishes Depressed Classes Association.

March 1930

Gandhiji begins Civil Disobedience Movement by breaking salt law at Dandi.

March 1931

Gandhiji ends Civil Disobedience Movement.

December 1931

Second Round Table Conference.

1932

Civil Disobedience re-launched.

వ్యాపార వర్గాల పరిస్థితి ఏమిటి ? శాసనోల్లంఘన ఉద్యమంతో వారు ఎలాంటి సంబంధం కలిగి ఉన్నారు ? మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున లాభాలను గడించి శక్తివంతమయ్యారు. (అధ్యాయం 5 చూడండి) తమ వ్యాపారాన్ని విస్తరించుకోవాలనే కోరికతో, ప్రస్తుతం తమ వ్యాపార కార్యకలాపాలను నియంత్రించే వలస విధానాలను వారు వ్యతిరేకించారు. విదేశీ వస్తువుల దిగుమతుల నుండి పరిరక్షించాలనీ, దిగుమతులను నిరుత్సాహపరిచే విధంగా రూపాయి – స్టెర్లింగ్ విదేశీ మారకపు నిష్పత్తి ఉండాలనీ కోరారు. వ్యాపార ప్రయోజనాలను వ్యవస్థీకరించడానికి వారు 1920లో ది ఇండియన్ ఇండస్ట్రియల్ & కమర్షియల్ కాంగ్రెస్ మరియు 1927లో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీస్ (FICCI) లను స్థాపించారు. పురుషోత్తమదాస్ ఠాకూర్‌దాస్, G.D. బిర్లా వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తల నాయకత్వంలో పారిశ్రామికవేత్తలు భారత ఆర్థిక వ్యవస్థపై వలసరాజ్య నియంత్రణను వ్యతిరేకించి, శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించిన తొలినాళ్ళలో దానికి మద్దతు తెలిపారు, ఆర్థిక సహాయం చేశారు. విదేశీ వస్తువుల అమ్మకాలను, కొనుగోళ్ళను తిరస్కరించారు. చాలామంది వ్యాపారవేత్తలకు స్వరాజ్యమంటే వ్యాపారంపై వలస ప్రభుత్వ ఆంక్షలు ఉండని, వాణిజ్యం, పరిశ్రమలు ఎలాంటి అడ్డంకులు లేకుండా అభివృద్ధి చెందే కాలంగా భావించారు. కానీ రౌండ్‌టేబుల్ సమావేశం విఫలమైన తరువాత వ్యాపార వర్గాలు అన్నీ ఒకే రకమైన ఆసక్తి చూపలేదు. తీవ్రవాద కార్యకలాపాలు వ్యాప్తి చెందటం, వ్యాపారానికి దీర్ఘకాలం అంతరాయం ఏర్పడటం, అలానే కాంగ్రెస్‌లోని యువతపై సామ్యవాద ప్రభావం పెరగడం చూసి వారు ఆందోళన చెందారు.

నాగపూర్ ప్రాంతంలో తప్ప మిగతా ఏ ప్రదేశంలోనూ పారిశ్రామిక కార్మిక వర్గాలు శాసనోల్లంఘన ఉద్యమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనలేదు. పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్‌కు దగ్గరవడంతో కార్మికులు దూరమయ్యారు. అయినప్పటికీ, కొంతమంది కార్మికులు విదేశీ వస్త్ర బహిష్కరణ వంటి గాంధేయవాద కార్యక్రమాలలోని కొన్ని ఆలోచనలను ఆమోదించి, తక్కువ వేతనాలు, పనిచేసే ప్రదేశాలలో సరియైన వసతులు లేకపోవటం వంటి వాటికి వ్యతిరేకంగా తాము చేస్తున్న ఉద్యమాలలో భాగంగా శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. 1930లో రైల్వే కార్మికులు, 1932లో నౌకాశ్రయ కార్మికులు సమ్మె చేశారు. 1930లో ఛోటానాగపూర్ తగరపు గనులలో (Tin mines) పనిచేసే వేలాదిమంది కార్మికులు గాంధీ టోపీలు ధరించి, నిరసన ర్యాలీలు, బహిష్కరణ ప్రచారాలలో పాల్గొన్నారు. కానీ కాంగ్రెస్ తమ పోరాట అంశాల జాబితాలో కార్మికుల కోర్కెలను భాగంగా చేర్చడానికి ఇష్టపడలేదు. ఇది పారిశ్రామిక వేత్తలను దూరం చేస్తుందని, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల్లలో విభజన వస్తుందని భావించింది.

మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనటం, శాసనోల్లంఘన ఉద్యమం యొక్క మరొక ముఖ్యమైన ప్రత్యేకత. గాంధీజీ ఉప్పుయాత్ర సమయంలో వేలాదిమంది మహిళలు ఆయన ప్రసంగాలు వినడానికి ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. వారు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉప్పు తయారు చేశారు. విదేశీ వస్త్ర, మద్యం దుకాణాల

**కొన్ని ముఖ్యమైన తేదీలు**

**1918-19**
ఉత్తరప్రదేశ్‌లో ఇబ్బందులుపడుతున్న రైతులకు బాబా రామచంద్ర నాయకత్వం

**ఏప్రిల్ 1919**
రౌలట్ చట్టం, జలియన్‌వాలాబాగ్ మారణకాండకు వ్యతిరేకంగా గాంధీ మార్గంలో హర్తాళ్

**జనవరి 1921**
సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమ ప్రారంభం

**ఫిబ్రవరి 1922**
చౌరీ–చౌరా: గాంధీ సహాయ నిరాకరణోద్యమం విరమణ

**మే 1924**
అల్లూరి సీతారామరాజు అరెస్టుతో ముగిసిన రెండు సంవత్సరాలు సాయుధ గిరిజన పోరాటం.

**డిసెంబరు 1929**
లాహోర్ సమావేశం : "పూర్ణ స్వరాజ్యం" డిమాండ్‌ను కాంగ్రెస్ ఆమోదించింది.

**1930**
అంబేద్కర్ అణగారిన వర్గాల సమాఖ్యను స్థాపించారు.

**మార్చి 1930**
దండి వద్ద ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడం ద్వారా గాంధీజీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు.

**మార్చి 1931**
గాంధీజీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ముగించారు.

**డిసెంబర్ 1931**
రెండవ రౌండ్‌టేబుల్ సమావేశం

**1932**
శాసనోల్లంఘన ఉద్యమం తిరిగి ప్రారంభం



*Fig. 9 – **Women join nationalist processions.***
*During the national movement, many women, for the first time in their lives, moved out of their homes on to a public arena. Amongst the marchers you can see many old women, and mothers with children in their arms.*

picketed foreign cloth and liquor shops. Many went to jail. In urban areas these women were from high-caste families; in rural areas they came from rich peasant households. Moved by Gandhiji's call, they began to see service to the nation as a sacred duty of women. Yet, this increased public role did not necessarily mean any radical change in the way the position of women was visualised. Gandhiji was convinced that it was the duty of women to look after home and hearth, be good mothers and good wives. And for a long time the Congress was reluctant to allow women to hold any position of authority within the organisation. It was keen only on their symbolic presence.

## Discuss

Why did various classes and groups of Indians participate in the Civil Disobedience Movement?

### 3.3 The Limits of Civil Disobedience

Not all social groups were moved by the abstract concept of swaraj. One such group was the nation's 'untouchables', who from around the 1930s had begun to call themselves dalit or oppressed. For long the Congress had ignored the dalits, for fear of offending the *sanatanis*, the conservative high-caste Hindus. But Mahatma Gandhi declared that swaraj would not come for a hundred years if untouchability was not eliminated. He called the 'untouchables' harijan,



చిత్రం *9* : జాతీయవాద ఊరేగింపులో మహిళలు పాల్గొనటం.
జాతీయోద్యమ సమయంలో చాలామంది మహిళలు వారి జీవితంలో మొదటిసారి తమ ఇళ్లను వదలి ప్రజాక్షేత్రంలోకి వెళ్ళారు. ఊరేగింపులో వయసు పైబడిన మహిళలను, చేతులలో పసిబిడ్డలను ఎత్తుకున్న చాలామంది స్త్రీలను చూడవచ్చు.

దిగ్బంధనంలో పాల్గొన్నారు. చాలామంది జైలుకు వెళ్ళారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్నత వర్గాల కుటుంబాలకు చెందిన మహిళలు, గ్రామీణ ప్రాంతాలలో ధనిక రైతు కుటుంబాలలోని మహిళలు ఉన్నారు. గాంధీజీ పిలుపుకు స్పందించి దేశానికి సేవ చేయటం తమ పవిత్ర కర్తవ్యంగా భావించారు. అయితే, పెరిగిన ఈ మహిళల ప్రాతినిధ్యాన్ని బట్టి వారిని చూసే విధానంలో పెద్దఎత్తున మార్పును తెచ్చిందని అనుకోలేము. ఇంటిని, వంటను చూసుకోవటం, మంచి తల్లులుగా, భార్యలుగా ఉండటం మహిళల కర్తవ్యమని గాంధీజీ నమ్మారు. చాలాకాలంపాటు మహిళలు ఈ సంస్థలో ఎటువంటి అధికారిక పదవులు చేపట్టడాన్ని కాంగ్రెస్ ఇష్టపడలేదు. వారి నామమాత్రపు హాజరుపై మాత్రమే ఆసక్తి చూపింది.

## చర్చించండి

వివిధ వర్గాల, తెగల భారతీయులు శాసనోల్లంఘన ఉద్యమంలో ఎందుకు పాల్గొన్నారు ?

## 3.3 శాసనోల్లంఘన ఉద్యమ పరిమితులు

స్వరాజ్యం అనే అమూర్త భావన అన్ని సామాజిక వర్గాలనూ కదిలించలేదు. వారిలో, 1930ల నుండి తమను తాము దళితులు లేదా అణగారిన వర్గాలుగా పిలుచుకుంటున్న "అంటరానివారు" ఉన్నారు. సనాతన సంప్రదాయవాద ఉన్నత కులాలకు చెందిన హిందువులను మనస్తాపానికి గురిచేయవలసి వస్తుందన్న భయంతో చాలాకాలం పాటు దళితులను కాంగ్రెస్ పట్టించుకోలేదు. అంటరానితనాన్ని నిర్మూలించకపోతే వంద సంవత్సరాలు గడిచినా స్వరాజ్యం రాదని మహాత్మాగాంధీ ప్రకటించారు. ఆయన అంటరానివారిని హరిజనులు లేదా దేవుని సంతతిగా పిలిచారు.

or the children of God, organised satyagraha to secure them entry into temples, and access to public wells, tanks, roads and schools. He himself cleaned toilets to dignify the work of the bhangi (the sweepers), and persuaded upper castes to change their heart and give up 'the sin of untouchability'. But many dalit leaders were keen on a different political solution to the problems of the community. They began organising themselves, demanding reserved seats in educational institutions, and a separate electorate that would choose dalit members for legislative councils. Political empowerment, they believed, would resolve the problems of their social disabilities. Dalit participation in the Civil Disobedience Movement was therefore limited, particularly in the Maharashtra and Nagpur region where their organisation was quite strong.

Dr B.R. Ambedkar, who organised the dalits into the Depressed Classes Association in 1930, clashed with Mahatma Gandhi at the second Round Table Conference by demanding separate electorates for dalits. When the British government conceded Ambedkar's demand, Gandhiji began a fast unto death. He believed that separate electorates for dalits would slow down the process of their integration into society. Ambedkar ultimately accepted Gandhiji's position and the result was the Poona Pact of September 1932. It gave the Depressed Classes (later to be known as the Schedule Castes) reserved seats in provincial and central legislative councils, but they were to be voted in by the general electorate. The dalit movement, however, continued to be apprehensive of the Congress-led national movement.



*Fig. 10 – Mahatma Gandhi, Jawaharlal Nehru and Maulana Azad at Sevagram Ashram, Wardha, 1935.*

Some of the Muslim political organisations in India were also lukewarm in their response to the Civil Disobedience Movement. After the decline of the Non-Cooperation-Khilafat movement, a large section of Muslims felt alienated from the Congress. From the mid-1920s the Congress came to be more visibly associated with openly Hindu religious nationalist groups like the Hindu Mahasabha. As relations between Hindus and Muslims worsened, each community organised religious processions with militant fervour, provoking Hindu-Muslim communal clashes and riots in various cities. Every riot deepened the distance between the two communities.

The Congress and the Muslim League made efforts to renegotiate an alliance, and in 1927 it appeared that such a unity could be forged. The important differences were over the question of representation in the future assemblies that were to be elected. Muhammad Ali

దేవాలయాలలో వీరి ప్రవేశానికీ, బావులు, చెరువులు, రహదారులు, పాఠశాలలలోనికి ప్రవేశం కల్పించడానికీ సత్యాగ్రహం చేశారు. భంగి (స్వీపర్లు) పనికి గౌరవం కల్పించటం కోసం తానే స్వయంగా మరుగుదొడ్లను శుభ్రపరిచారు. అంటరానితనం పాపమనీ, అగ్రవర్ణాల వారు దానిని వదిలివేయాలనీ, తమ మనసును మార్చుకోవాలనీ నచ్చచెప్పారు. కానీ చాలామంది దళిత నాయకులు సంఘ సమస్యలకు మరోవిధమైన రాజకీయ పరిష్కారం ఆశించారు. విద్యా సంస్థలలో ప్రత్యేక సీట్ల కేటాయించాలనీ, శాసన మండలిలో దళిత సభ్యుల ఎన్నిక కోసం ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని డిమాండ్ చేస్తూ తమను తాము సంఘటితం చేసుకోవడం ప్రారంభించారు. రాజకీయ సాధికారత సామాజిక రుగ్మతలను పరిష్కరిస్తుందని వారు నమ్మారు. అందువల్ల శాసనోల్లంఘన ఉద్యమంలో దళితుల భాగస్వామ్యం ప్రధానంగా వారు సంస్థాగతంగా చాలా బలంగా ఉన్న మహారాష్ట్ర, నాగపూర్ ప్రాంతాలకు పరిమితమైంది.

1930లో దళితులను అణగారిన తరగతుల సంఘంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్, రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు కావాలని గాంధీతో ఘర్షణ పడ్డారు. అంబేద్కర్ డిమాండ్‌ను బ్రిటీష్ ప్రభుత్వం అంగీకరించడంతో గాంధీజీ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయిస్తే వారు సమాజంలో కలిసిపోయే ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుందని ఆయన విశ్వసించారు. చివరకు గాంధీజీ అభిప్రాయాన్ని అంబేద్కర్ అంగీకరించారు. దాని ఫలితమే 1932 సెప్టెంబరు నాటి పూనా ఒడంబడిక. ఇది అణగారిన వర్గాలకు (తరువాత షెడ్యూల్డ్ కులాలుగా పరిగణింపబడింది) ప్రావిన్సులలోనూ, కేంద్ర శాసనసభలలోను ప్రత్యేక సీట్లు కేటాయించింది. కానీ వారికి సాధారణ ఓటర్లు ఓటు వేయాలి. ఏది ఏమైనప్పటికి దళిత ఉద్యమం కాంగ్రెస్ నేతృత్వంలోని జాతీయోద్యమం పట్ల ఆందోళన చెందుతూనే ఉంది.

శాసనోల్లంఘన ఉద్యమం పట్ల భారతదేశంలోని కొన్ని ముస్లిం రాజకీయ సంస్థల స్పందన అంతంత మాత్రంగానే ఉంది. సహాయ నిరాకరణ – ఖిలాఫత్ ఉద్యమం ముగిసిన తరువాత ముస్లింలలోని ఎక్కువ భాగం తాము కాంగ్రెస్‌కు దూరమైనట్లుగా భావించారు. 1920 మధ్యకాలం నుంచి హిందూ మహాసభ వంటి హిందూ మత జాతీయవాద సంస్థలతో కాంగ్రెస్ అనుబంధం కలిగి ఉన్నట్లు బహిరంగంగానే కనిపించింది. హిందూ – ముస్లింల మధ్య సంబంధాలు క్షీణించాయి. ప్రతి వర్గం వారు తీవ్రవాద ధోరణిలో పలు నగరాలలో ఊరేగింపులు జరిపారు. ఇది అనేక నగరాలలో మత ఘర్షణలకు, అల్లర్లకు కారణమైంది. రెండు వర్గాల మధ్య జరిగిన ప్రతి ఘర్షణా వారి మధ్య దూరాన్ని పెంచింది.

కాంగ్రెస్, ముస్లిం లీగ్ ఒకటిగా అయ్యేందుకు, తిరిగి చర్చలు జరిపేందుకు ప్రయత్నం చేశాయి. 1927లో అలాంటి ఐక్యత ఏర్పడేలా కనిపించింది. ముఖ్యంగా భవిష్యత్తులో ఎన్నుకోబోయే అసెంబ్లీలకు ఎవరు ప్రాతినిధ్యం వహించాలనే ప్రశ్నపై ముఖ్యమైన విభేదాలు వచ్చాయి. సెంట్రల్ అసెంబ్లీలో



*చిత్రం **10 : 1935**లో వార్ధాలోని సేవాగ్రాం ఆశ్రమంలో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్.*

Jinnah, one of the leaders of the Muslim League, was willing to give up the demand for separate electorates, if Muslims were assured reserved seats in the Central Assembly and representation in proportion to population in the Muslim-dominated provinces (Bengal and Punjab). Negotiations over the question of representation continued but all hope of resolving the issue at the All Parties Conference in 1928 disappeared when M.R. Jayakar of the Hindu Mahasabha strongly opposed efforts at compromise.

When the Civil Disobedience Movement started there was thus an atmosphere of suspicion and distrust between communities. Alienated from the Congress, large sections of Muslims could not respond to the call for a united struggle. Many Muslim leaders and intellectuals expressed their concern about the status of Muslims as a minority within India. They feared that the culture and identity of minorities would be submerged under the domination of a Hindu majority.

***Source D***

In 1930, Sir Muhammad Iqbal, as president of the Muslim League, reiterated the importance of separate electorates for the Muslims as an important safeguard for their minority political interests. His statement is supposed to have provided the intellectual justification for the Pakistan demand that came up in subsequent years. This is what he said:

'I have no hesitation in declaring that if the principle that the Indian Muslim is entitled to full and free development on the lines of his own culture and tradition in his own Indian home-lands is recognised as the basis of a permanent communal settlement, he will be ready to stake his all for the freedom of India. The principle that each group is entitled to free development on its own lines is not inspired by any feeling of narrow communalism ... A community which is inspired by feelings of ill-will towards other communities is low and ignoble. I entertain the highest respect for the customs, laws, religions and social institutions of other communities. Nay, it is my duty according to the teachings of the Quran, even to defend their places of worship, if need be. Yet I love the communal group which is the source of life and behaviour and which has formed me what I am by giving me its religion, its literature, its thought, its culture and thereby its whole past as a living operative factor in my present consciousness ...

'Communalism in its higher aspect, then, is indispensable to the formation of a harmonious whole in a country like India. The units of Indian society are not territorial as in European countries ... The principle of European democracy cannot be applied to India without recognising the fact of communal groups. The Muslim demand for the creation of a Muslim India within India is, therefore, perfectly justified...

'The Hindu thinks that separate electorates are contrary to the spirit of true nationalism, because he understands the word "nation" to mean a kind of universal amalgamation in which no communal entity ought to retain its private individuality. Such a state of things, however, does not exist. India is a land of racial and religious variety. Add to this the general economic inferiority of the Muslims, their enormous debt, especially in the Punjab, and their insufficient majorities in some of the provinces, as at present constituted and you will begin to see clearly the meaning of our anxiety to retain separate electorates.'

Source

## Discuss

Read the Source D carefully. Do you agree with Iqbal's idea of communalism? Can you define communalism in a different way?

ముస్లింలకు కొన్ని సీట్లు కేటాయిస్తామని హామీ ఇవ్వటంతో పాటు, ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రావిన్స్‌లలో (బెంగాల్ మరియు పంజాబ్) జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పిస్తే తమ ప్రత్యేక నియోజక వర్గాల డిమాండ్‌ను ఉపసంహరించుకుంటామని ముస్లింలీగ్ నాయకులలో ఒకరైన మహ్మదాలీ జిన్నా అన్నారు. ప్రాతినిధ్య సమస్యపై 1928లో అఖిలపక్ష సమావేశంలో చర్చలు జరుగుతున్న సమయంలో హిందూ మహాసభకు చెందిన M.R. జయకర్ రాజీ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించటంతో ఈ సమస్య పరిష్కారంపై ఆశలు క్షీణించాయి.

శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఈ విధంగా విభిన్న వర్గాల మధ్య అనుమానం, అపనమ్మక వాతావరణం ఏర్పడింది. కాంగ్రెస్‌కు దూరమైన ఎక్కువమంది ముస్లింలు ఉమ్మడి పోరాటానికి పిలుపు నిచ్చినా స్పందించలేదు. చాలామంది ముస్లిం నాయకులు, మేధావులు భారతదేశంలో అల్పసంఖ్యాకంగా ఉన్న ముస్లింల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. హిందువుల ఆధిపత్యం ఎక్కువగా ఉండటం వలన అల్పసంఖ్యాకుల సంస్కృతి, ఉనికి పతనమవుతాయని వారు భయపడ్డారు.

## మూలం D

1930లో ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఉన్న సర్ మొహమ్మద్ ఇక్బాల్ ప్రధానంగా అల్పసంఖ్యాక వర్గాల రాజకీయ ప్రయోజనాలను కాపాడటానికి ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. పాకిస్తాన్ ఏర్పాటుకు తరువాత సంవత్సరాలలో వచ్చిన డిమాండ్‌కు అతని ప్రకటన మేధోపరమైన సమర్థనను అందించిందని చెప్పవచ్చు. ఆయన ఇలా అన్నారు :

"ఒక భారతీయ ముస్లిం పూర్తి స్వేచ్ఛతో తన సంస్కృతి, ఆచారాల అభివృద్ధికి తన స్వంత భారతగడ్డపై స్వతహాగా అధికారం కలిగి ఉండి, దీనిని శాశ్వత మత ఒడంబడికకు ఆధారంగా అంగీకరిస్తే, భారత స్వాతంత్ర్యానికి అతడు పూర్తి మద్దతు ఇస్తాడని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. దీనికి ముఖ్యంగా ప్రతివర్గం తన మార్గంలో అభివృద్ధి చెందడానికి అధికారం కలిగి ఉండడాన్ని సంకుచిత మత తత్వ భావనతో ప్రేరేపించబడడంగా చూడకూడదు. ప్రేరేపించబడిన ఏదైనా ఒక వర్గం, ఇతర వర్గాలపై ద్వేషాన్ని కలిగి ఉండటం అవమానకరం, హేయమైనది. ఇతర మతాల వారి ఆచారాలు, చట్టాలు, విశ్వాసాలు, సామాజిక సంస్థల పట్ల నేను అత్యున్నత గౌరవాన్ని కలిగి ఉంటాను. నిజానికి ఖురాన్ ప్రబోధానుసారం అవసరమైతే వారి ప్రార్థనా స్థలాలను కూడా కాపాడటం నా కర్తవ్యం. అయినప్పటికి నా జీవనానికీ, నడవడికకూ మూలమైన మతాన్ని, దాని సాహిత్యాన్ని, దాని భావనలను, దాని సంస్కృతిని నాకు ఇచ్చి, నా మొత్తం గతానికి సజీవ తార్కాణంగా నిలిచి, ప్రస్తుత స్థితికి నన్ను నేను రూపొందుకునేలా చేసిన మతాన్ని నేను ప్రేమిస్తున్నాను" .

భారతదేశం వంటి దేశం ఒక సామరస్య పూర్వక విభాగంగా ఉండాలంటే ఉన్నత స్థాయి మత భావనకు అవకాశం కలిగి ఉండటం తప్పని సరి– భారతీయ సమాజంలోని విభాగాలు యూరోపియన్ దేశాలలో లాగా ఒకే ప్రదేశంగా లేవు. వివిధ మత సమూహాలు వున్నాయనే వాస్తవాన్ని గుర్తించకుండా యూరోపియన్ దేశాల తరహా ప్రజాస్వామ్య విధానాలను భారతదేశానికి అన్వయించలేము. అందువల్ల భారతదేశంలో ముస్లిం భారతదేశాన్ని ఏర్పాటు చెయ్యాలనే ముస్లింల కోరిక పూర్తిగా సమర్థనీయం.

'ప్రత్యేక నియోజక వర్గాలు నిజమైన జాతీయవాద స్ఫూర్తికి విరుద్ధమని హిందువు భావిస్తాడు. ఎందుకంటే అతడు జాతి అనే పదాన్ని ఒక విధమైన సార్వత్రిక సమ్మేళనంగా, అర్థం చేసుకుంటాడు. దానిలో ఏ సమూహం కూడా తన ఉనికిని ప్రత్యేకంగా ఉంచుకోరాదని భావిస్తాడు. ఏమైనప్పటికి అలాంటి పరిస్థితులు ప్రస్తుతం లేవు. జాతి, మతాల పరంగా భారతదేశం వైవిధ్యమైన దేశం. దీనికి తోడు ముస్లింలు సాధారణంగా ఆర్థికంగా వెనుకపడటం, మితిమీరిన అప్పులు ఉండడం (ముఖ్యంగా పంజాబ్‌లో), ప్రస్తుతానికి ఏర్పాటు చేసిన కొన్ని ప్రావిన్స్‌లలో సరియైన సంఖ్యలో ముస్లింల ప్రాతినిధ్యం లేకపోవటం అనే నేటి పరిస్థితులలో ప్రత్యేక నియోజక వర్గాలు కావాలనే మా ఆవేదనకు వెనుక గల అర్థాన్ని మీరు స్పష్టంగా గ్రహించడం ప్రారంభిస్తారు' .

### చర్చించండి

మూలం 'డి' ని శ్రద్ధగా చదవండి. మతంపై ఇక్బాల్ ఆలోచనను నీవు సమర్థిస్తావా? మతాన్ని నువ్వు వేరే విధంగా నిర్వచించగలవా?

# 4 The Sense of Collective Belonging



*Fig. 11 – Bal Gangadhar Tilak, an early-twentieth-century print.*
*Notice how Tilak is surrounded by symbols of unity. The sacred institutions of different faiths (temple, church, masjid) frame the central figure.*

Nationalism spreads when people begin to believe that they are all part of the same nation, when they discover some unity that binds them together. But how did the nation become a reality in the minds of people? How did people belonging to different communities, regions or language groups develop a sense of collective belonging?

This sense of collective belonging came partly through the experience of united struggles. But there were also a variety of cultural processes through which nationalism captured people's imagination. History and fiction, folklore and songs, popular prints and symbols, all played a part in the making of nationalism.

# 4 సమిష్టి భావన



చిత్రం 11 : 20వ శతాబ్దం ప్రారంభంలో గీసిన బాలగంగాధర్ తిలక్ చిత్రం ఐక్యతను చాటుతూ తిలక్ చుట్టూ ఉన్న చిహ్నాలను గమనించండి. మధ్యలో తిలక్‌ను ఉంచి చుట్టూ వివిధ మతాల ప్రార్థనా స్థలాలు (గుడి, చర్చి, మసీదు) ఇవ్వబడ్డాయి.

ప్రజలు తామంతా ఒకే దేశంలో భాగమని ఎప్పుడు నమ్ముతారో, తామందరినీ ఒకటిగా కట్టి పడేసే ఐక్యతను ఎప్పుడు కనుగొంటారో అప్పుడు జాతీయవాదం వ్యాపిస్తుంది. అయితే, ప్రజల మనసులలో యథార్థంగా జాతీయత ఎలా రూపొందింది? వివిధ వర్గాలకు, ప్రాంతాలకు, భాషలకు చెందిన ప్రజలలో తామంతా ఒకటే అనే ఉమ్మడి భావన ఎలా రూపొందింది?

ఉమ్మడి పోరాటాలలో పాల్గొనటం ద్వారా సమిష్టి భావన కొంతవరకు వచ్చింది. అంతేకాకుండా అనేక రకాల సాంస్కృతిక విధానాల ద్వారా జాతీయవాదం ప్రజల దృష్టిని ఆకర్షించింది. జాతీయవాదం రూపొందడంలో చరిత్ర, కాల్పనిక సాహిత్యం, జానపద కథలు, పాటలు, ప్రసిద్ధ ప్రచురణలు, చిహ్నాలు అన్నీ భాగమయ్యాయి.

The identity of the nation, as you know (see Chapter 1), is most often symbolised in a figure or image. This helps create an image with which people can identify the nation. It was in the twentieth century, with the growth of nationalism, that the identity of India came to be visually associated with the image of Bharat Mata. The image was first created by Bankim Chandra Chattopadhyay. In the 1870s he wrote 'Vande Mataram' as a hymn to the motherland. Later it was included in his novel *Anandamath* and widely sung during the Swadeshi movement in Bengal. Moved by the Swadeshi movement, Abanindranath Tagore painted his famous image of Bharat Mata (see Fig. 12). In this painting Bharat Mata is portrayed as an ascetic figure; she is calm, composed, divine and spiritual. In subsequent years, the image of Bharat Mata acquired many different forms, as it circulated in popular prints, and was painted by different artists (see Fig. 14). Devotion to this mother figure came to be seen as evidence of one's nationalism.

Ideas of nationalism also developed through a movement to revive Indian folklore. In late-nineteenth-century India, nationalists began recording folk tales sung by bards and they toured villages to gather folk songs and legends. These tales, they believed, gave a true picture of traditional culture that had been corrupted and damaged by outside forces. It was essential to preserve this folk tradition in order to discover one's national identity and restore a sense of pride in one's past. In Bengal, Rabindranath Tagore himself began collecting ballads, nursery rhymes and myths, and led the movement for folk



***Fig. 12 – Bharat Mata, Abanindranath Tagore, 1905.***
*Notice that the mother figure here is shown as dispensing learning, food and clothing. The* mala *in one hand emphasises her ascetic quality. Abanindranath Tagore, like Ravi Varma before him, tried to develop a style of painting that could be seen as truly Indian.*



***Fig. 13 – Jawaharlal Nehru, a popular print.***
*Nehru is here shown holding the image of Bharat Mata and the map of India close to his heart. In a lot of popular prints, nationalist leaders are shown offering their heads to Bharat Mata. The idea of sacrifice for the mother was powerful within popular imagination.*

సాధారణంగా మీకు తెలిసినట్లుగా దేశం యొక్క గుర్తింపు చాలా తరచుగా ఒక చిత్రం లేదా ఒక బొమ్మ ద్వారా సూచించబడుతుంది (చాప్టరు 1 చూడండి). ప్రజలు దేశాన్ని గుర్తించడానికి ఈ చిత్రం సహాయపడుతుంది. 20వ శతాబ్దంలో జాతీయవాదం వృద్ధి చెందడంతో భారతదేశం యొక్క గుర్తింపు దృశ్యరూపంలో భరతమాత చిత్రంతో అనుసంధానించబడింది. మొదట ఈ చిత్రాన్ని బంకించంద్ర చటోపాధ్యాయ రూపొందించారు. 1870లలో మాతృదేశాన్ని కీర్తిస్తూ వందేమాతర గేయాన్ని రాశారు. తరువాత దానిని తన "ఆనందమఠ్" నవలలో చేర్చారు. స్వదేశీ ఉద్యమంలో బెంగాల్ అంతటా విస్తృతంగా దీనిని ఆలపించారు. స్వదేశీ ఉద్యమం ద్వారా ప్రేరణ పొందిన అబనీంద్రనాథ్ ఠాగూర్ ప్రసిద్ధి చెందిన భరతమాత చిత్రాన్ని చిత్రించారు. (చిత్రం 12 చూడండి) ఈ చిత్రంలో భరతమాత యోగినిగా, ప్రశాంతంగా, నిర్మలంగా, ఆధ్యాత్మికంగా, దైవికంగా చిత్రీకరించబడింది. తరువాత సంవత్సరాలలో భరతమాత చిత్రం వివిధ రూపాలను సంతరించుకుని, ప్రముఖ ప్రచురణలతో ప్రచారం పొంది, వివిధ చిత్రకారులతో చిత్రించబడింది. (చిత్రం 14 చూడండి). ఈ మాతృమూర్తిపట్ల చూపే ఆరాధన వారికి గల జాతీయవాదానికి నిదర్శనంగా కనిపించసాగింది.

భారతదేశ జానపద సాహిత్యాన్ని పునరుద్ధరించాలనే ఉద్యమం ద్వారా కూడా జాతీయవాద భావనలు అభివృద్ధి చెందాయి. 19వ శతాబ్దం చివరిలో జాతీయవాదులు కవులచే జానపద పాటలను వ్రాయించి పాడించారు. జానపదగేయాలను, ఇతిహాసాలను సేకరించడానికి గ్రామాలలో పర్యటించారు. ఎందుకంటే పరాయి శక్తులచే ధ్వంసం చేయబడి, క్షీణించిన సంస్కృతి, సాంప్రదాయాలకు ఈ కథలు నిజమైన రూపాన్ని ఇస్తాయని వారు నమ్మారు. ఒకరి జాతీయ గుర్తింపును కనుగొని, వారి గత వైభవాన్ని పునరుద్ధరించడానికి జానపద సాంప్రదాయాలను భద్రపరచటం చాలా అవసరం. బెంగాల్‌లో జానపద పునరుద్ధరణకోసం రవీంద్రనాథ్ ఠాగూర్ స్వయంగా



చిత్రం **12** : భారతమాత, అబనీంద్రనాథ్ ఠాగూర్ **1905**
ఇక్కడ భారతమాత చిత్రం విద్య, ఆహారం, దుస్తులు ఇస్తున్నట్లు చూపబడింది. ఒక చేతిలో దండ ఆమె నిరాడంబరతను నొక్కి చెబుతుంది. అబనీంద్రనాథ్ ఠాగూర్, తనకంటే ముందరివాడైన రవివర్మలాగానే నిజంగా భారతీయమైనదిగా కనిపించే చిత్రకళాశైలిని అభివృద్ధి చేసే ప్రయత్నం చేశారు.



చిత్రం **13** : జవహర్‌లాల్ నెహ్రూ, ఒక ప్రముఖ చిత్రం
నెహ్రూ ఇక్కడ భరతమాత చిత్రాన్ని భారతదేశ పటాన్ని తన హృదయానికి దగ్గరగా పట్టుకొన్నట్లు చూపించారు. ఎక్కువ ప్రజాదరణ పొందిన చిత్రాలలో జాతీయ నాయకులు భరతమాతకు శిరస్సు వంచి నమస్కరిస్తూ కనిపిస్తారు. మాతృమూర్తి కోసం త్యాగం చేయడం ఉదాత్తమైన పని అనే ఆలోచన ప్రజల మనస్సుల్లో బలంగా ఉంది.

revival. In Madras, Natesa Sastri published a massive four-volume collection of Tamil folk tales, *The Folklore of Southern India*. He believed that folklore was national literature; it was 'the most trustworthy manifestation of people's real thoughts and characteristics'.

As the national movement developed, nationalist leaders became more and more aware of such icons and symbols in unifying people and inspiring in them a feeling of nationalism. During the Swadeshi movement in Bengal, a tricolour flag (red, green and yellow) was designed. It had eight lotuses representing eight provinces of British India, and a crescent moon, representing Hindus and Muslims. By 1921, Gandhiji had designed the Swaraj flag. It was again a tricolour (red, green and white) and had a spinning wheel in the centre, representing the Gandhian ideal of self-help. Carrying the flag, holding it aloft, during marches became a symbol of defiance.



*Fig. 14a – Bharat Mata.*
*This figure of Bharat Mata is a contrast to the one painted by Abanindranath Tagore. Here she is shown with a* trishul, *standing beside a lion and an elephant – both symbols of power and authority.*

Another means of creating a feeling of nationalism was through reinterpretation of history. By the end of the nineteenth century many Indians began feeling that to instill a sense of pride in the nation, Indian history had to be thought about differently. The British saw Indians as backward and primitive, incapable of governing themselves. In response, Indians began looking into the past to discover India's great achievements. They wrote about the glorious developments in ancient times when art and architecture, science and mathematics, religion and culture, law and philosophy, crafts and trade had flourished. This glorious time, in their view, was followed by a history of decline, when India was colonised. These nationalist histories urged the readers to take pride in India's great achievements in the past and struggle to change the miserable conditions of life under British rule.

These efforts to unify people were not without problems. When the past being glorified was Hindu, when the images celebrated were drawn from Hindu iconography, then people of other communities felt left out.

## Activity

Look at Figs. 12 and 14. Do you think these images will appeal to all castes and communities? Explain your views briefly.

**Source E**

'In earlier times, foreign travellers in India marvelled at the courage, truthfulness and modesty of the people of the *Arya vamsa*; now they remark mainly on the absence of those qualities. In those days Hindus would set out on conquest and hoist their flags in Tartar, China and other countries; now a few soldiers from a tiny island far away are lording it over the land of India.'

Tarinicharan Chattopadhyay, *Bharatbarsher Itihas (The History of Bharatbarsh)*, vol. 1, 1858.

Source

యక్షగానాలను, బాలల గేయాలను, పురాణాలను సేకరించటం ప్రారంభించారు. మద్రాస్‌లో నటేశ శాస్త్రి తమిళ జానపద కథలను సేకరించి "దక్షిణ భారత జానపద సాహిత్యం" అనే నాలుగు ప్రముఖ సంపుటాలను ప్రచురించారు. అతను జానపద సాహిత్యం జాతీయ సాహిత్యమనీ, ప్రజల వాస్తవ భావనలను, లక్షణాలను అత్యంత నిజాయితీగా వ్యక్తీకరిస్తుందని విశ్వసించారు.

జాతీయోద్యమం అభివృద్ధి చెందినప్పుడు జాతీయనాయకులు ప్రజలను ఏకం చేయటానికి, జాతీయ భావాన్ని రేకెత్తించటానికి ఇలాంటి బొమ్మలు, చిహ్నాల పట్ల మరింత ఎక్కువగా శ్రద్ధ తీసుకున్నారు. బెంగాల్‌లో స్వదేశీ ఉద్యమ సమయంలో త్రివర్ణ పతాకం (ఎరుపు, ఆకుపచ్చ, పసుపు) రూపొందించబడింది. ఇది బ్రిటీష్ ఇండియాలోని ఎనిమిది ప్రావిన్స్‌లను సూచిస్తూ ఎనిమిది కలువపూలు, హిందువులు, ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తూ అర్ధచంద్రాకారపు చంద్రుణ్ణి (నెలవంక) కలిగి ఉంది. 1921 నాటికి గాంధీజీ స్వరాజ్య పతాకాన్ని రూపొందించారు. ఇది మళ్లీ త్రివర్ణం (ఎరుపు, ఆకుపచ్చ, తెలుపు). ఇందులో గాంధేయవాద ఆదర్శమైన స్వయం సహాయాన్ని సూచిస్తూ మధ్యలో నూలు వడికే రాట్నాన్ని కలిగి ఉంది. ఉద్యమ సమయంలో జెండాను మోయడం, పైకి ఎత్తి పట్టుకోవటం ధిక్కరణకు చిహ్నంగా మారింది.



చిత్రం 14(ఎ) – భారతమాత
ఈ భారతమాత చిత్రం అబనీంద్రనాథ్ టాగూర్ చిత్రించిన దానికి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ భారతమాత త్రిశూలంతో, సింహం, ఏనుగు ప్రక్కన నిలబడినట్లుగా చూపించారు. ఈ రెండూ శక్తి, అధికారాలకు చిహ్నాలు.

చరిత్రకు కొత్తగా భాష్యం చెప్పుకోవడం అనేది జాతీయవాద భావాన్ని కలుగచేయటానికి మరొక మార్గం. 19 శతాబ్దం చివరినాటికి దేశం పట్ల గౌరవాన్ని కలిగించాలంటే భారతదేశ చరిత్రను మరొక విధంగా బోధించాలని చాలామంది భారతీయులు భావించటం ప్రారంభించారు. బ్రిటీష్ వారు భారతీయులను వెనుకబడిన వారిగా, ఆదిమవాసులుగా, తమని తాము పరిపాలించుకోలేని వారిగా చూశారు. దీనికి ప్రతిగా భారతదేశ ఘన విజయాలను తెలుసుకోవడానికి భారతీయులు గతాన్ని తెలుసుకోవడం ప్రారంభించారు. వారు ప్రాచీనకాలంలో 'కళలు – వాస్తు శిల్పం, విజ్ఞానశాస్త్రం – గణితం, దైవభక్తి – సంస్కృతి, న్యాయం – తత్త్వశాస్త్రం, చేతి వృత్తులు – వ్యాపారం వెల్లివిరిసిన కాలంలోని అద్భుతమైన ఆవిష్కరణలపై రచనలు చేశారు. వారి దృష్టిలో ఇది అద్భుతమైన కాలం. భారతదేశం వలస రాజ్యమైన తరువాత చారిత్రకంగా పతనమైంది. ఈ జాతీయవాదుల చరిత్రను పాఠకులు ప్రేరణగా చేసుకొని, గతంలో భారతదేశ విజయాలకు, ఔన్నత్యానికి గర్వపడాలనీ బ్రిటీష్ పాలనలోని దయనీయమైన పరిస్థితులను మార్చటానికి పోరాడాలనీ కోరారు.

### కృత్యం

12 మరియు 14 చిత్రాలు చూడండి.
ఈ చిత్రాలు అన్ని కులాల మతాల వారికి వర్తిస్తాయా? మీ అభిప్రాయాలు క్లుప్తంగా వివరించండి.

ప్రజలను ఏకం చేయడానికి చేసిన ఈ ప్రయత్నాలలో సమస్యలు లేకపోలేదు. గతంలో కీర్తిని పొందినవారు హిందువులే కావటం, అభినందనలు పొందిన చిత్రాలు హిందువులు గీసిన చిత్రమాలికల నుండి తీసుకున్నవి కావటం వలన, ఇతర వర్గాల ప్రజలు తాము ఉద్యమాలకు దూరమయ్యామని భావించారు.

*మూలం E*

పూర్వకాలంలో, భారతదేశానికి వచ్చిన విదేశీ యాత్రికులు ఆర్యవంశ ప్రజల ధైర్యం, నిజాయితీ, వినయాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. ప్రస్తుతం ఈ లక్షణాలు లేకపోవడాన్ని ప్రధానంగా వారు ప్రస్తావించారు. ఆ రోజులలో హిందువులు టార్టారీ, చైనా మరియు ఇతర దేశాలను జయించి తమ జెండాలను ఎగుర వేశారు. ఇప్పుడు చాలా దూరంలో ఉన్న ఒక చిన్న ద్వీపం నుండి కొద్దిమంది సైనికులు భారతగడ్డపై అధిపత్యం చెలాయిస్తున్నారు.

తరిణి చరణ్ చటోపాధ్యాయ, భరత్‌బర్షర్ ఇతిహాస్ (భరత్‌బర్ష్ చరిత్ర) సంపుటి 1,1858.

## Conclusion

A growing anger against the colonial government was thus bringing together various groups and classes of Indians into a common struggle for freedom in the first half of the twentieth century. The Congress under the leadership of Mahatma Gandhi tried to channel people's grievances into organised movements for independence. Through such movements the nationalists tried to forge a national unity. But as we have seen, diverse groups and classes participated in these movements with varied aspirations and expectations. As their grievances were wide-ranging, freedom from colonial rule also meant different things to different people. The Congress continuously attempted to resolve differences, and ensure that the demands of one group did not alienate another. This is precisely why the unity within the movement often broke down. The high points of Congress activity and nationalist unity were followed by phases of disunity and inner conflict between groups.

In other words, what was emerging was a nation with many voices wanting freedom from colonial rule.



*Fig. 14b*
*Women's procession in Bombay during the Quit India Movement*

**Quit India Movement**

The failure of the Cripps Mission and the effects of World War II created widespread discontentment in India. This led Gandhiji to launch a movement calling for complete withdrawal of the British from India. The Congress Working Committee, in its meeting in Wardha on 14 July 1942, passed the historic 'Quit India' resolution demanding the immediate transfer of power to Indians and quit India. On 8 August 1942 in Bombay, the All India Congress Committee endorsed the resolution which called for a non-violent mass struggle on the widest possible scale throughout the country. It was on this occasion that Gandhiji delivered the famous 'Do or Die' speech. The call for 'Quit India' almost brought the state machinery to a standstill in large parts of the country as people voluntarily threw themselves into the thick of the movement. People observed *hartals*, and demonstrations and processions were accompanied by national songs and slogans. The movement was truly a mass movement which brought into its ambit thousands of ordinary people, namely students, workers and peasants. It also saw the active participation of leaders, namely, Jayprakash Narayan, Aruna Asaf Ali and Ram Manohar Lohia and many women such as Matangini Hazra in Bengal, Kanaklata Barua in Assam and Rama Devi in Odisha. The British responded with much force, yet it took more than a year to suppress the movement.

## ముగింపు

20వ శతాబ్దం మొదటి అర్ధ భాగంలో వలస ప్రభుత్వంపై పెరుగుతున్న ఆగ్రహం, స్వాతంత్ర్యం కోసం వివిధ వర్గాల, తరగతుల భారతీయులను ఒకతాటిపైకి చేర్చి ఉమ్మడి పోరాటంలోనికి తీసుకువచ్చింది. మహాత్మాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజల కష్టాలను పరిగణలోనికి తీసుకొని స్వాతంత్ర్యం కోసం సంఘటిత ఉద్యమాలుగా మార్చటానికి ప్రయత్నించింది. ఇలాంటి ఉద్యమాల ద్వారా జాతీయవాదులు జాతీయ ఐక్యతను చాటి చెప్పటానికి ప్రయత్నించారు. కానీ మనం చూసినట్లుగా విభిన్న వర్గాల, తరగతుల వారు విభిన్న ఆకాంక్షలతో, అంచనాలతో ఈ ఉద్యమాలలో పాల్గొన్నారు. వారి సమస్యలు విస్తృతంగా ఉన్నందున, "వలస పాలన నుండి స్వాతంత్ర్యం" అనేది వేరు వేరు వ్యక్తులకు వేరు వేరు విధాలుగా అర్థమైంది. ఒక వర్గం వారి డిమాండ్లు మరో వర్గం వారిని దూరం చేయవని హామీఇస్తూ విభేదాలను పరిష్కరించటానికి కాంగ్రెస్ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. సరిగా ఇందు వల్లనే ఉద్యమంలోని ఐక్యత తరచూ విఫలమయ్యేది. కాంగ్రెస్ నాయకత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన ప్రతిసారి వివిధ వర్గాల మధ్య అనైక్యత, అంతర్గత కలహాలు దానిని అనుసరిస్తూ వచ్చేవి.



చిత్రం : **14బి** క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో బొంబాయిలో మహిళల ఊరేగింపు.

మరొకమాటలో చెప్పాలంటే దేశంలో అసంఖ్యాకమైన గొంతుకలు వలసపాలన నుండి స్వేచ్ఛను కోరుకుంటునట్లు స్పష్టమౌతుంది.

### క్విట్ ఇండియా ఉద్యమం

క్రిప్స్ మిషన్ వైఫల్యం, రెండవ ప్రపంచయుద్ధ ప్రభావాలు భారతదేశంలో తీవ్రమైన అసంతృప్తిని కలిగించాయి. ఇది భారతదేశం నుండి బ్రిటిష్‌వారు పూర్తిగా వెళ్ళిపోవాలని కోరుతూ గాంధీజీ ఉద్యమాన్ని ప్రారంభించడానికి దారి తీసింది. 1942 జూలై 14న వార్ధా సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భారతీయులకు తక్షణమే అధికారాన్ని బదలాయించి భారతదేశాన్ని విడిచి వెళ్ళాలని డిమాండ్ చేస్తూ చారిత్రాత్మకమైన "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించింది. దేశమంతటా సాధ్యమైనంత విస్తృత స్థాయిలో అహింసాయుతంగా ప్రజా పోరాటానికి పిలుపునిస్తూ చేసిన తీర్మానాన్ని 1942 ఆగస్టు 8న బొంబాయిలో సమావేశమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదించింది. ఈ సందర్భంలో గాంధీజీ తన ప్రసిద్ధ "చేయండి లేదా చావండి" ప్రసంగాన్ని చేశారు. క్విట్ ఇండియా పిలుపుకు ప్రజలు తమంతట తాము స్వచ్ఛందంగా తీవ్రమైన ఈ ఉద్యమంలో చేరటంతో దేశంలో అనేక ప్రాంతాలలో పాలనా యంత్రాంగం దాదాపు స్తంభించింది. జాతీయగీతాలు, నినాదాలతో బంద్‌లు, ప్రదర్శనలు, ఊరేగింపులు చేశారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు వంటి వేలాదిమంది సామాన్య ప్రజలను తన పరిధిలోనికి తీసుకువచ్చిన ఒక గొప్ప ప్రజా ఉద్యమం ఇది. ఈ ఉద్యమంలో జయప్రకాశ్ నారాయణ్, అరుణా అసఫ్ అలీ, రామ మనోహర్ లోహియా వంటి నాయకులు మరియు బెంగాల్‌లో మాతంగిని హజ్రా, అస్సాంలో కనకలత బారువా, ఒడిసాలో రమాదేవి వంటి అనేకమంది మహిళలు చురుకుగా పాల్గొన్నారు. బ్రిటిష్‌వారు మరింత బలాన్ని ఉపయోగించినప్పటికీ, ఉద్యమాన్ని అణచివేయడానికి ఒక సంవత్సరం కన్నా ఎక్కువ సమయం పట్టింది.

## Write in brief

1. Explain:
   a) Why growth of nationalism in the colonies is linked to an anti-colonial movement.
   b) How the First World War helped in the growth of the National Movement in India.
   c) Why Indians were outraged by the Rowlatt Act.
   d) Why Gandhiji decided to withdraw the Non-Cooperation Movement.
2. What is meant by the idea of satyagraha?
3. Write a newspaper report on:
   a) The Jallianwala Bagh massacre
   b) The Simon Commission
4. Compare the images of Bharat Mata in this chapter with the image of Germania in Chapter 1.

Write in brief

## Discuss

1. List all the different social groups which joined the Non-Cooperation Movement of 1921. Then choose any three and write about their hopes and struggles to show why they joined the movement.
2. Discuss the Salt March to make clear why it was an effective symbol of resistance against colonialism.
3. Imagine you are a woman participating in the Civil Disobedience Movement. Explain what the experience meant to your life.
4. Why did political leaders differ sharply over the question of separate electorates?

Discuss

## Project

Find out about the anti-colonial movement in Indo-China. Compare and contrast India's national movement with the ways in which Indo-China became independent.

Project

## క్లుప్తంగా రాయండి

1. వివరించండి.

   ఎ) వలస ప్రాంతాలలో జాతీయవాదం పెరుగుదల వలసవాద వ్యతిరేక ఉద్యమంతో ఎందుకు ముడిపెట్టబడి ఉంది ?

   బి) భారతదేశంలో జాతీయోద్యమం పెరగడానికి మొదటి ప్రపంచయుద్ధం ఎలా దోహద పడింది ?

   సి) రౌలట్ చట్టంపై భారతీయులు ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు?

   డి) గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఎందుకు ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు ?

2. సత్యాగ్రహ భావన అంటే ఏమిటి ?

3. వీటిపై వార్తా పత్రిక నివేదికను వ్రాయండి.

   ఎ) జలియన్ వాలాబాగ్ మారణకాండ

   బి) సైమన్ కమీషన్

4. ఈ అధ్యాయంలోని భరతమాత చిత్రాలను అధ్యాయం 1లోని జర్మేనియా చిత్రంతో పోల్చండి.

సంక్షిప్తంగా రాయండి

## చర్చించండి

1. 1921 నాటి సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న వివిధ సామాజిక వర్గాల జాబితా తయారుచేయండి. తర్వాత ఏవైనా మూడింటిని ఎంచుకొని, వారు ఉద్యమంలో ఎందుకు చేరారో చెపుతూ వారి అకాంక్షలు, పోరాటాల గురించి రాయండి.

2. ఉప్పు యాత్ర వలసవాదాన్ని ప్రతిఘటించటానికి ప్రభావవంతమైన సంకేతంగా ఎందుకు ఉందో చర్చించండి.

3. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్న మహిళగా మిమ్మల్ని ఊహించుకోండి. మీ జీవితానికి ఎలాంటి అనుభూతిని ఇచ్చిందో వివరించండి.

4. ప్రత్యేక నియోజక వర్గాల ఏర్పాటును రాజకీయ నేతలు ఎందుకు తీవ్రంగా వ్యతిరేకించారు?

చర్చించండి

## ప్రాజెక్టు

ఇండో-చైనా వలసవాద వ్యతిరేక ఉద్యమం గురించి తెలుసుకోండి. భారత జాతీయోద్యమాన్ని మరియు ఇండో – చైనా స్వాతంత్ర్యం సాధించిన విధానంలోని పోలికలు, భేదాలు తెల్పండి.

ప్రాజెక్టు

# The Making of a Global World

## 1 The Pre-modern World

When we talk of 'globalisation' we often refer to an economic system that has emerged since the last 50 years or so. But as you will see in this chapter, the making of the global world has a long history – of trade, of migration, of people in search of work, the movement of capital, and much else. As we think about the dramatic and visible signs of global interconnectedness in our lives today, we need to understand the phases through which this world in which we live has emerged.

All through history, human societies have become steadily more interlinked. From ancient times, travellers, traders, priests and pilgrims travelled vast distances for knowledge, opportunity and spiritual fulfilment, or to escape persecution. They carried goods, money, values, skills, ideas, inventions, and even germs and diseases. As early as 3000 BCE an active coastal trade linked the Indus valley civilisations with present-day West Asia. For more than a millennia, *cowries* (the Hindi *cowdi* or seashells, used as a form of currency) from the Maldives found their way to China and East Africa. The long-distance spread of disease-carrying germs may be traced as far back as the seventh century. By the thirteenth century it had become an unmistakable link.



***Fig. 1 – Image of a ship on a memorial stone, Goa Museum, tenth century CE.***
*From the ninth century, images of ships appear regularly in memorial stones found in the western coast, indicating the significance of oceanic trade.*

# విశ్వవ్యాప్త ప్రపంచం రూపుదిద్దుకోవడం

EZJ6F6

## 1 పూర్వ ఆధునిక ప్రపంచం

మనం ప్రపంచీకరణ గురించి మాట్లాడేటప్పుడు గత 50 సంవత్సరాలలో ఆర్థికవ్యవస్థ ఎలా ఆవిర్భవించిందో తరచూ గుర్తుచేసుకుంటూ ఉంటాం. విశ్వవాప్త ప్రపంచ నిర్మాణం అనేది వాణిజ్యం, వలసలు, పనుల కొరకు ప్రజల అన్వేషణ, మూలధన ప్రవాహం వంటి అనేక విషయాలకు సంబంధించిన సుదీర్ఘమైన చరిత్రను కలిగి ఉన్నదని ఈ అధ్యాయం ద్వారా తెలుసుకుంటాం. ప్రపంచ అనుసంధానాన్ని తెలియజేసే నాటకీయ మరియు కనిపించే సంకేతాల గురించి ఆలోచించినట్లయితే, మనం నివసించే ప్రపంచం ఆవిర్భవించడానికి దాటుకుంటూ వచ్చిన దశలను అర్థం చేసుకోవలసిన అవసరమున్నది.

మానవ సమాజాలన్నీ క్రమంగా అనుసంధానించబడినాయనే విషయము చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీనకాలం నుంచి ప్రయాణీకులు, వ్యాపారస్తులు, మతబోధకులు, తీర్థయాత్రికులు విశాలమైన దూరాలను జ్ఞానం కొరకు, అవకాశాల కొరకు, ఆధ్యాత్మిక సాధన కొరకు లేదా హింస నుంచి తప్పించుకోవడానికి చాలా దూరం ప్రయాణించారు. వారు వారియొక్క వస్తువులు, ధనము, విలువలు, నైపుణ్యాలు, ఆలోచనలు, ఆవిష్కరణలతో పాటు సూక్ష్మ క్రిములను, వ్యాధులను కూడా తమతో పాటు తీసుకొని వెళ్లారు. క్రీస్తుపూర్వం మూడువేల సంవత్సరాల కాలంలోనే చురుకుగా సాగిన సముద్ర వ్యాపారం సింధూలోయ నాగరికతను ప్రస్తుత పశ్చిమ ఆసియా దేశాలతో కలిపింది. వేల సంవత్సరాలకు ముందే కౌరీలు (హిందీలో కౌది లేక సముద్ర గవ్వలను కరెన్సీ రూపంలో వాడేవారు) మాల్దీవుల నుండి చైనా మరియు తూర్పు ఆఫ్రికాలోకి ప్రవేశించాయి. వ్యాధులను సంక్రమింపజేసే క్రిములు దూరప్రాంతాలకు వ్యాపించడం చాలా కాలం క్రితం అంటే 7వ శతాబ్దం నాటికే ఉన్నదని కనుగొన్నారు. పదమూడవ శతాబ్దం నాటికి అది ఒక తప్పనిసరి అనుసంధానంగా మారింది.



చిత్రం 1 – గోవా వస్తు ప్రదర్శనశాలలో ఒక స్మారక రాతిపైన ముద్రించబడిన పదవ శతాబ్దం నాటి ఓడ రూపం.
తొమ్మిదో శతాబ్దం నుంచి పశ్చిమతీరంలో సముద్ర వ్యాపార ప్రాముఖ్యతను తెలియజేసే ఓడల బొమ్మలు స్మారక రాళ్ళపై క్రమం తప్పకుండా కనిపిస్తున్న దృశ్యం.

### 1.1 Silk Routes Link the World

The silk routes are a good example of vibrant pre-modern trade and cultural links between distant parts of the world. The name 'silk routes' points to the importance of West-bound Chinese silk cargoes along this route. Historians have identified several silk routes, over land and by sea, knitting together vast regions of Asia, and linking Asia with Europe and northern Africa. They are known to have existed since before the Christian Era and thrived almost till the fifteenth century. But Chinese pottery also travelled the same route, as did textiles and spices from India and Southeast Asia. In return, precious metals – gold and silver – flowed from Europe to Asia.



*Fig. 2 – Silk route trade as depicted in a Chinese cave painting, eighth century, Cave 217, Mogao Grottoes, Gansu, China.*

Trade and cultural exchange always went hand in hand. Early Christian missionaries almost certainly travelled this route to Asia, as did early Muslim preachers a few centuries later. Much before all this, Buddhism emerged from eastern India and spread in several directions through intersecting points on the silk routes.

### 1.2 Food Travels: Spaghetti and Potato

Food offers many examples of long-distance cultural exchange. Traders and travellers introduced new crops to the lands they travelled. Even 'ready' foodstuff in distant parts of the world might share common origins. Take spaghetti and noodles. It is believed that noodles travelled west from China to become spaghetti. Or, perhaps Arab traders took pasta to fifth-century Sicily, an island now in Italy. Similar foods were also known in India and Japan, so the truth about their origins may never be known. Yet such guesswork suggests the possibilities of long-distance cultural contact even in the pre-modern world.

Many of our common foods such as potatoes, soya, groundnuts, maize, tomatoes, chillies, sweet potatoes, and so on were not known to our ancestors until about five centuries ago. These foods were only introduced in Europe and Asia after Christopher Columbus accidentally discovered the vast continent that would later become known as the Americas.



*Fig. 3 – Merchants from Venice and the Orient exchanging goods, from Marco Polo,* Book of Marvels, *fifteenth century.*

## 1.1. ప్రపంచానికి వారధిగా సిల్క్ మార్గాలు

సిల్క్ మార్గాలు పూర్వ అధునిక యుగంలో చురుకైన వాణిజ్యానికీ, ప్రపంచంలో సుదూర ప్రాంతాల మధ్య సాంస్కృతిక అనుసంధానానికీ మంచి ఉదాహరణ. 'సిల్క్ మార్గాలు' అనే పేరు చైనా నుండి పడమటి దేశాలకు వెళ్ళే పట్టు సరకుల ప్రాధాన్యతను తెలియజేస్తుంది. చరిత్రకారులు అనేక సిల్క్ మార్గాలను గుర్తించారు. ఇవి భూ, సముద్రమార్గాల ద్వారా ఆసియా ఖండంలోని విశాల భాగాలను సన్నిహితం చేయడమే కాక, ఆసియా ఖండాన్ని ఐరోపా, ఉత్తర ఆఫ్రికాలతో కలిపాయి. అలాంటివన్నీ క్రీస్తుపూర్వమే మనుగడలో ఉండి క్రీ.శ 15వ శతాబ్దం వరకు వర్ధిల్లాయని చెప్పొచ్చు. చైనా నుండి కుండలు, భారతదేశం, ఆగ్నేయాసియా నుండి వస్త్రాలు మరియు సుగంధద్రవ్యాలు కూడా అవే మార్గాలలో ప్రయాణించేవి. అందుకు బదులుగా బంగారం, వెండి వంటి విలువైన లోహాలు ఐరోపా నుండి ఆసియాకు వచ్చేవి.



చిత్రం 2 – చైనాలో ఒక గుహలో చెక్కబడిన 8వ శతాబ్దం నాటి సిల్క్ వ్యాపార మార్గం. (217వ గుహ, మొగావో గ్రోటోస్, గన్సు, చైనా)

వ్యాపారం మరియు సాంస్కృతిక మార్పిడులు ఒక దానితో ఒకటి కలిసి సాగిపోయేవి. ప్రారంభంలో క్రైస్తవ మిషనరీలు, కొన్ని వందల సంవత్సరాల తర్వాత మహమ్మదీయ మత బోధకులు ఇదే మార్గములో ఆసియాకు ప్రయాణించారు. వీటన్నింటి కంటే చాలా ముందు బౌద్ధమతం తూర్పు భారతదేశంలో ఆవిర్భవించి సిల్క్ మార్గాల కూడళ్ళను దాటుకుంటూ పలు దిశలలో విస్తరించింది.

## 1.2. ఆహార ప్రయాణాలు – స్పఘెట్టి, బంగాళదుంప

సుదూర ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడికి ఆహారాన్ని ఒక మంచి ఉదాహరణగా చెప్పవచ్చు. వ్యాపారస్తులు, ప్రయాణీకులు వారు ప్రయాణించిన ప్రాంతాలలో క్రొత్త పంటలను ప్రవేశపెట్టారు. ప్రపంచంలోని వేరువేరు సుదూర ప్రాంతాలలో కలిపించే 'తక్షణం తినడానికి సిద్ధంగా ఉన్న ఆహారం' అనే దానికి ఒకే ప్రాంతం మూలం అయ్యివుండొచ్చు. స్పఘెట్టి మరియు నూడుల్స్ విషయం పరిశీలిద్దాం. నూడుల్స్ చైనా నుండి పడమటి దేశాలకు ప్రయాణించి స్పఘెట్టిగా మారాయని భావిస్తారు. అయిదో శతాబ్దంలో అరబ్బు వ్యాపారులు 'పాస్తా'ను ఇటలీలోని ఒక దీవి అయిన సిసిలీకి తీసుకువెళ్ళి ఉండవచ్చు. అలాంటి ఆహార పదార్థాలు భారతదేశం, జపాన్‌లలో కూడా తెలుసు. కానీ అవి ఎక్కడ నుండి వచ్చాయనే విషయం ఎప్పటికీ తెలియకపోవచ్చు. అయినప్పటికీ సుదూర ప్రాంతాల మధ్య సాంస్కృతిక సంబంధాలు పూర్వ అధునిక ప్రపంచంలోనూ ఉండే అవకాశాలను తెలియజేస్తుంది.

మన సాధారణ ఆహారపదార్థాలైన బంగాళదుంప, సోయా, వేరుశనగ, మొక్కజొన్న, టమాటా, మిరపకాయ, చిలగడదుంపలు వంటివి మన పూర్వీకులకు 5 శతాబ్దాల క్రితం వరకు తెలియదు. క్రిస్టోఫర్ కొలంబస్ అనుకోకుండా అత్యంత విశాలమైన అమెరికా ఖండాన్ని కనుగొన్న తరువాత ఈ ఆహార పదార్థాలన్నీ ఐరోపా, ఆసియాలలో ప్రవేశపెట్టబడ్డాయి.



చిత్రం 3 – వెనిస్, తూర్పు దేశాల వర్తకులు వస్తువులను మార్పిడి చేసుకుంటున్న దృశ్యం. 15వ శతాబ్దంలో మార్కోపోలో వ్రాసిన "బుక్ ఆఫ్ మార్వెల్స్" నుంచి.

(Here we will use 'America' to describe North America, South America and the Caribbean.) In fact, many of our common foods came from America's original inhabitants – the American Indians.

Sometimes the new crops could make the difference between life and death. Europe's poor began to eat better and live longer with the introduction of the humble potato. Ireland's poorest peasants became so dependent on potatoes that when disease destroyed the potato crop in the mid-1840s, hundreds of thousands died of starvation.



*Fig. 4 – The Irish Potato Famine,* Illustrated London News, *1849.*
*Hungry children digging for potatoes in a field that has already been harvested, hoping to discover some leftovers. During the Great Irish Potato Famine (1845 to 1849), around 1,000,000 people died of starvation in Ireland, and double the number emigrated in search of work.*

### 1.3 Conquest, Disease and Trade

The pre-modern world shrank greatly in the sixteenth century after European sailors found a sea route to Asia and also successfully crossed the western ocean to America. For centuries before, the Indian Ocean had known a bustling trade, with goods, people, knowledge, customs, etc. criss-crossing its waters. The Indian subcontinent was central to these flows and a crucial point in their networks. The entry of the Europeans helped expand or redirect some of these flows towards Europe.

Before its 'discovery', America had been cut off from regular contact with the rest of the world for millions of years. But from the sixteenth century, its vast lands and abundant crops and minerals began to transform trade and lives everywhere.

Precious metals, particularly silver, from mines located in present-day Peru and Mexico also enhanced Europe's wealth and financed its trade with Asia. Legends spread in seventeenth-century Europe about South America's fabled wealth. Many expeditions set off in search of El Dorado, the fabled city of gold.

The Portuguese and Spanish conquest and colonisation of America was decisively under way by the mid-sixteenth century. European conquest was not just a result of superior firepower. In fact, the most powerful weapon of the Spanish conquerors was not a conventional military weapon at all. It was the germs such as those of smallpox that they carried on their person. Because of their long isolation, America's original inhabitants had no immunity against these diseases that came from Europe. Smallpox in particular proved a deadly killer. Once introduced, it spread deep into the continent, ahead even of any Europeans reaching there. It killed and decimated whole communities, paving the way for conquest.

**Box 1**

**'Biological' warfare?**

John Winthorp, the first governor of the Massachusetts Bay colony in New England, wrote in May 1634 that smallpox signalled God's blessing for the colonists: '... the natives ... were neere (near) all dead of small Poxe (pox), so as the Lord hathe (had) cleared our title to what we possess'.

Alfred Crosby, *Ecological Imperialism.*

(ఇక్కడ ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా మరియు కరేబియన్ దీవులను కలిపి అమెరికాగా అభివర్ణిస్తారు). వాస్తవంగా మన సాధారణ ఆహార పదార్థాలన్నీ అమెరికాలోని ఆదివాసుల వారైన అమెరికన్ ఇండియన్ల నుంచి వచ్చినవే.

కొన్ని సార్లు కొత్త పంటలు జీవన్మరణాల మధ్య వ్యత్యాసాన్ని కలిగిస్తాయి. మేలురకపు బంగాళదుంప పరిచయం కావడం వలన ఐరోపాలోని పేదవారు మెరుగైన ఆహారాన్ని తినడంతో పాటు తమ జీవిత కాలాన్ని పెంచుకోగలిగారు. ఐర్లాండ్‌లో అత్యంత పేద రైతులు బంగాళదుంప మీద ఎంతగా ఆధారపడ్డారంటే 1840ల మధ్యకాలంలో బంగాళదుంప పంటకు వచ్చిన తెగులు కారణంగా తినడానికి తిండి లేక లక్షలాది మంది మరణించారు.



చిత్రం 4 – ఐర్లండ్ లో బంగాళదుంపల కరవు, **1849** నాటి ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్.
*ఐర్లాండ్‌లో సంభవించిన తీవ్రమైన బంగాళదుంప కరవు (1845 –1849) వలన ఆకలితో ఉన్న చిన్న పిల్లలు అప్పటికే పంటలు తీసేసిన పొలంలో బంగాళదుంపలు ఇంకా దొరుకుతాయనే ఆశతో పొలాలను తవ్వుతున్నారు. ఈ కరవు వల్ల సుమారు పది లక్షల మంది ఆకలితో చనిపోయారు. రెట్టింపు సంఖ్యలో ప్రజలు పనులు వెతుక్కుంటూ వలస వెళ్ళారు.*

## 1.3. ఆక్రమణ, వ్యాధి మరియు వ్యాపారం

ఐరోపా నావికులు ఆసియాకు సముద్రమార్గాన్ని కనుగొని అట్లాంటిక్ మహాసముద్రాన్ని దాటి అమెరికాను విజయవంతంగా చేరుకోవడంతో 16వ శతాబ్దంలో పూర్వ ఆధునిక ప్రపంచం మరింతగా కుంచించుకుపోయింది. కొన్ని శతాబ్దాల క్రితం హిందూ మహాసముద్రం విస్తృతమైన వ్యాపారం, వస్తువులు, ప్రజలు, జ్ఞానము, ఆచారాలు అటూ ఇటూ మారుతూ సందడిగా ఉండటానికి పేరుగాంచింది. భారత ఉపఖండం ఈ వ్యవహారాల కేంద్రంగా ఉంటూ వ్యవస్థలకు కీలక బిందువుగా ఉండేది. ఐరోపా వారి ప్రవేశం వీటిలో కొన్ని వ్యవస్థలు విస్తరించడానికి లేదా ఐరోపా దారి పట్టడానికి దోహదపడింది.

అమెరికా కనుగొనబడటానికి ముందు కొన్ని మిలియన్ సంవత్సరాల పాటు అది మిగిలిన ప్రపంచంతో సాధారణ సంబంధాలు లేకుండా ఉండేది. కానీ 16వ శతాబ్దం నుంచి ఆ దేశపు విశాలమైన భూములు, సమృద్ధిగా పండే పంటలు మరియు ఖనిజాలు ప్రతిచోట వ్యాపారాన్ని, ప్రజల జీవితాన్ని మార్చేశాయి.

పెరూ మరియు మెక్సికో దేశాలలో వెండి వంటి విలువైన లోహాల గనులు ఉండటం వలన ఐరోపావారు తమ సంపదను పెంచుకోగలిగినారు. ఇదే వారికి ఆసియాతో వ్యాపారానికి కావలసిన నిధులు సమకూర్చుకొనేలా చేసింది. దక్షిణ అమెరికాలో ఊహాజనితమైన సంపద గురించి యూరప్‌లో 17వ శతాబ్దంలో అనేక కల్పిత కథలు ప్రచారంలో ఉండేవి. బంగారానికి ప్రసిద్ధమైన ఎల్ దోరాడో నగరాన్ని అన్వేషించడానికి సాహస యాత్రలు ప్రారంభమయ్యాయి.

16వ శతాబ్దపు మధ్యకాలం నాటికి అమెరికాలో పోర్చుగీసు మరియు స్పెయిన్ వారి ఆక్రమణ మరియు వలసవాదం నిర్ణయాత్మకంగా ప్రారంభమయ్యింది. కేవలం గొప్ప మందుగుండు సామాగ్రి ఉండుట వలన మాత్రమే ఐరోపా వారు విజయాలు సాధించలేదు. స్పానిష్ విజేతల యొక్క అత్యంత శక్తివంతమైన ఆయుధం వారి సాంప్రదాయ సైనిక ఆయుధం కాదు. ఐరోపా వారి శరీరాలలో ఉన్న మశూచి వ్యాధికారక క్రిములు కూడా వారితోపాటు అమెరికాలో ప్రవేశించాయి. దీర్ఘకాలం ఒంటరిగా ఉండటం వలన అమెరికాలోని ఆదివాసుల వారికి ఐరోపా నుంచి వచ్చిన ఈ వ్యాధి బారి నుంచి తమను తాము కాపాడుకొనే వ్యాధి నిరోధకశక్తి లేదు. మశూచి ప్రత్యేకంగా ఒక ప్రాణాంతకమైన వ్యాధిగా నిరూపించబడింది. ఒకసారి అమెరికా ఖండంలో ప్రవేశించిన తర్వాత ఐరోపావాసుల కంటే ముందుగా ఇది ఖండంలోని మారుమూల ప్రాంతాలకు వ్యాపించింది. అదే అక్కడి అన్ని తెగల ప్రజలను చంపి, నాశనం చేసి ఐరోపావారి ఆక్రమణకు మార్గాన్ని సుగమం చేసింది.

*బాక్స్ 1*

జీవ సంబంధమైన యుద్ధమా ?

మే1634లో న్యూ ఇంగ్లాండ్‌లో మసాచూసెట్స్ బేకాలనీ మొదటి గవర్నరు జాన్ విన్ థ్రోర్ప్ ఈ విధంగా రాశాడు. 'వలస రాజ్యస్థాపకులకు మశూచి దేవుని ఆశీర్వాదానికి సంకేతం. స్థానికులు ఈ మశూచి వలన దాదాపుగా అంతరించిపోయారు. మన ఆధీనంలోని భూమిని భగవంతుడు మనకు సంపూర్ణంగా అప్పగించాడు.'[1]
(ఆల్‌ఫ్రెడ్ క్రాస్‌బీ, ఎకలాజికల్ ఇంపీరియలిజం)

Guns could be bought or captured and turned against the invaders. But not diseases such as smallpox to which the conquerors were mostly immune.

Until the nineteenth century, poverty and hunger were common in Europe. Cities were crowded and deadly diseases were widespread. Religious conflicts were common, and religious **dissenters** were persecuted. Thousands therefore fled Europe for America. Here, by the eighteenth century, plantations worked by slaves captured in Africa were growing cotton and sugar for European markets.

Until well into the eighteenth century, China and India were among the world's richest countries. They were also pre-eminent in Asian trade. However, from the fifteenth century, China is said to have restricted overseas contacts and retreated into isolation. China's reduced role and the rising importance of the Americas gradually moved the centre of world trade westwards. Europe now emerged as the centre of world trade.

**New words**

Dissenter – One who refuses to accept established beliefs and practices

## Discuss

Explain what we mean when we say that the world 'shrank' in the 1500s.




*Fig. 5 – Slaves for sale, New Orleans,* Illustrated London News, *1851.*
*A prospective buyer carefully inspecting slaves lined up before the auction. You can see two children along with four women and seven men in top hats and suit waiting to be sold. To attract buyers, slaves were often dressed in their best clothes.*

తుపాకులు కొని లేదా బలవంతంగా లాక్కొని దండయాత్ర చేసేవారికి వ్యతిరేకంగా తిరగబడవచ్చు. అధిక రోగనిరోధక శక్తి కలిగిన విజేతలలాగా స్థానికులు మశూచి వంటి వ్యాధుల నుంచి తమను కాపాడుకోలేక పోయారు.

19వ శతాబ్దం వరకు ఐరోపాలో పేదరికం, ఆకలి సాధారణం. నగరాలన్నీ ప్రజలతో క్రిక్కిరిసిపోయాయి. ప్రాణాంతకవ్యాధులు బాగా వ్యాపించాయి. మత పరమైన ఘర్షణలు సాధారణమయ్యాయి. మతపరమైన అసమ్మతివాదులు(ఆచారాలను అంగీకరించని వారు) శిక్షించబడేవారు. కాబట్టి ఐరోపా నుంచి అమెరికాకు వేలమంది తరలి వెళ్లారు. 18వ శతాబ్దం నాటికి ఆఫ్రికా నుంచి నిర్బంధించి తీసుకొని వచ్చిన బానిసలతో తోటలలో పనిచేయించి ఐరోపా వారి మార్కెట్‌కు కావలసిన ప్రత్తి, చెరకును పండించేవారు.

18వ శతాబ్దం వచ్చే వరకు చైనా మరియు భారతదేశాలు ప్రపంచంలో అత్యంత ధనిక దేశాలుగా ఉండేవి. ఆసియా వ్యాపారంలో చైనా మరియు భారతదేశాలు ముందున్నాయి. 15వ శతాబ్దం నుండి చైనా మాత్రం అంతర్జాతీయ వ్యాపార సంబంధాలను బాగా తగ్గించుకొని ఏకాంతంలోకి వెళ్ళిపోయిందంటారు. చైనా పాత్ర తగ్గటం, అమెరికా ప్రాముఖ్యత పెరగడం వలన ప్రపంచ వ్యాపార కేంద్రం క్రమంగా పశ్చిమ దేశాల వైపు మారింది. ఐరోపా ప్రపంచ వ్యాపారానికి కేంద్రంగా ఆవిర్భవించింది.

**క్రొత్త పదాలు :-**

అసమ్మతి వాది – బాగా ప్రాచుర్యంలో ఉన్న నమ్మకాలను, ఆచారాలను అంగీకరించడానికి తిరస్కరించేవాడు.

## చర్చించండి

1500ల కాలంలో "ప్రపంచం కుంచించుకుపోయింది" అంటే ఏమిటో వివరించుము.




**చిత్రం 5 – న్యూ ఓర్లీన్స్ లో అమ్మకానికి బానిసలు, 1851 నాటి ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్.**
*వేలానికి ముందు బారులు తీరిన బానిసలను జాగ్రత్తగా పరిశీలిస్తున్న ఒక ఔత్సాహిక కొనుగోలుదారుడు. తలపాగా ధరించి సూటు వేసుకొని అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఏడుగురు మగవారు, నలుగురు ఆడవారు మరియు ఇద్దరు పిల్లలను చూడవచ్చు. కొనేవారిని ఆకర్షించడానికి బానిసలకు తరచుగా మంచి వస్త్రాలను ధరింపజేసేవారు.*

## 2 The Nineteenth Century (1815–1914)

The world changed profoundly in the nineteenth century. Economic, political, social, cultural and technological factors interacted in complex ways to transform societies and reshape external relations.

Economists identify three types of movement or 'flows' within international economic exchanges. The first is the flow of trade which in the nineteenth century referred largely to trade in goods (e.g., cloth or wheat). The second is the flow of labour – the migration of people in search of employment. The third is the movement of capital for short-term or long-term investments over long distances.

All three flows were closely interwoven and affected peoples' lives more deeply now than ever before. The interconnections could sometimes be broken – for example, labour migration was often more restricted than goods or capital flows. Yet it helps us understand the nineteenth-century world economy better if we look at the three flows together.

### 2.1 A World Economy Takes Shape

A good place to start is the changing pattern of food production and consumption in industrial Europe. Traditionally, countries liked to be self-sufficient in food. But in nineteenth-century Britain, self-sufficiency in food meant lower living standards and social conflict. Why was this so?

Population growth from the late eighteenth century had increased the demand for food grains in Britain. As urban centres expanded and industry grew, the demand for agricultural products went up, pushing up food grain prices. Under pressure from landed groups, the government also restricted the import of corn. The laws allowing the government to do this were commonly known as the 'Corn Laws'. Unhappy with high food prices, industrialists and urban dwellers forced the abolition of the Corn Laws.

After the Corn Laws were scrapped, food could be imported into Britain more cheaply than it could be produced within the country. British agriculture was unable to compete with imports. Vast areas of land were now left uncultivated, and thousands of men and women were thrown out of work. They flocked to the cities or migrated overseas.

# 2 పందొమ్మిదవ శతాబ్దం (1815-1914)

పందొమ్మిదవ శతాబ్దంలో ప్రపంచం చాలా వేగంగా మారింది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక మరియు సాంకేతిక కారకాలు సంక్లిష్ట మార్గాలలో అనుసంధానించబడి సమాజాల పరివర్తనకు, బాహ్య సంబంధాల పున:రూపకల్పనకు దారితీశాయి.

అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీలలో ఆర్థిక శాస్త్రవేత్తలు మూడు రకాలైన ప్రవాహాలను గుర్తించారు. మొదటి ప్రవాహం - 19వ శతాబ్దంలో వస్త్రాలు లేదా గోధుమల వంటి వస్తువుల వ్యాపారానికి సంబంధించినవి. రెండవ ప్రవాహం - ఉద్యోగాల అన్వేషణ కొరకు ప్రజలు తరలి వెళ్ళడం. మూడవది - స్వల్పకాలిక లేక దీర్ఘకాలిక పెట్టుబడుల నిమిత్తం మూలధనం దూరప్రాంతాలకు తరలివెళ్ళడం.

ఈ మూడు ప్రవాహాలు ఒకదానికొకటి బాగా ముడిపడి ఉన్నాయి. ఇవి ప్రజల జీవితాలను అంతకు ముందు ఎన్నడూ లేని విధంగా చాలా తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఈ విధంగా పరస్పరం ముడిపడి ఉన్న అనుసంధానాలు కొన్నిసార్లు దెబ్బతినేవి. ఉదాహరణకు చాలా తరచుగా వస్తువులు మరియు మూలధన ప్రవాహాలతో పోలిస్తే శ్రామికుల వలసకు పరిమితులు ఉండేవి. ఈ మూడు ప్రవాహాలను కలిపి చూస్తే 19వ శతాబ్దపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడంలో బాగా సహాయపడుతుంది.

### 2.1. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకొనుట

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఐరోపాలో ఆహార ఉత్పత్తి మరియు వినియోగాలలో వచ్చిన మార్పుల శైలిని పరిశీలించడంతో ప్రారంభిద్దాం. సాంప్రదాయకంగా దేశాలు ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఇష్టపడతాయి. అయితే 19వ శతాబ్దపు బ్రిటన్‌లో ఆహారంలో స్వయం సమృద్ధి అంటే తక్కువ జీవన ప్రమాణాలు మరియు సామాజిక సంఘర్షణ. ఎందుకు అలా ఉంది?

బ్రిటన్‌లో 18వ శతాబ్దపు చివరలో జనాభా పెరుగుదల వలన ఆహారధాన్యాలకు డిమాండ్ పెరిగింది. పట్టణ కేంద్రాలు విస్తరించబడి పరిశ్రమలు పెరగడంతో వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ఆహారధాన్యాల ధరలు బాగా పెరిగాయి. భూస్వామ్య వర్గాల నుంచి ఒత్తిడి వలన ప్రభుత్వం మొక్కజొన్న దిగుమతిని పరిమితం చేసింది. ప్రభుత్వం ఈ విధంగా చేయడానికి అనుమతించిన చట్టాలను మొక్కజొన్న చట్టాలుగా పిలుస్తారు. అధిక ధరల వలన సంతోషంగా లేని పారిశ్రామిక వేత్తలు, పట్టణవాసులు మొక్కజొన్న చట్టాలను రద్దు చేయాలని ఒత్తిడి చేశారు.

మొక్కజొన్న చట్టాలు రద్దయిన తర్వాత బ్రిటన్‌లో ఉత్పత్తి అయ్యే మొక్కజొన్న కంటే చౌకగా ఆహారం దిగుమతి చేయబడేది. బ్రిటీష్ వ్యవసాయం దిగుమతులతో పోటీ పడలేకపోయింది. విశాలమైన ప్రాంతాలు గల భూమి సాగు చేయకుండా వదలి వేయబడింది. వేల సంఖ్యలో పురుషులు మరియు మహిళలు పనికి దూరంగా నెట్టివేయబడ్డారు. వారు గుంపులుగా నగరాలకు లేదా ఇతర దేశాలకు వలస వెళ్లారు.

As food prices fell, consumption in Britain rose. From the mid-nineteenth century, faster industrial growth in Britain also led to higher incomes, and therefore more food imports. Around the world – in Eastern Europe, Russia, America and Australia – lands were cleared and food production expanded to meet the British demand.

It was not enough merely to clear lands for agriculture. Railways were needed to link the agricultural regions to the ports. New harbours had to be built and old ones expanded to ship the new cargoes. People had to settle on the lands to bring them under cultivation. This meant building homes and settlements. All these activities in turn required capital and labour. Capital flowed from financial centres such as London. The demand for labour in places where labour was in short supply – as in America and Australia – led to more migration.

Nearly 50 million people emigrated from Europe to America and Australia in the nineteenth century. All over the world some 150 million are estimated to have left their homes, crossed oceans and vast distances over land in search of a better future.



*Fig. 6 – Emigrant ship leaving for the US, by M.W. Ridley, 1869.*



*Fig. 7 – Irish emigrants waiting to board the ship, by Michael Fitzgerald, 1874.*

ఆహార ధరలు తగ్గటం వలన బ్రిటన్‌లో వినియోగం పెరిగింది. 19వ శతాబ్దం మధ్య కాలం నుండి బ్రిటన్‌లో శీఘ్ర పారిశ్రామిక వృద్ధి ప్రజల ఆదాయాలు పెరగడానికి దారితీసింది. ఇది అధిక ఆహార దిగుమతులకు దోహదపడింది. ప్రపంచ వ్యాప్తంగా బ్రిటన్‌లో ఆహారానికి పెరిగిన డిమాండ్‌కు తగినట్లుగా ఆహార ఉత్పత్తి చేయడానికి తూర్పు ఐరోపా, రష్యా, అమెరికా, ఆస్ట్రేలియాలలో భూములు సాగుకు సిద్ధం చేయబడ్డాయి.

భూములను సిద్ధం చేయటం మాత్రమే వ్యవసాయానికి సరిపోదు. వ్యవసాయ ప్రాంతాలను ఓడరేవులతో అనుసంధానించడానికి రైలు మార్గాలు అవసరమయ్యాయి. కొత్తగా నౌకాశ్రయాలు నిర్మించి పాత వాటిని సరుకుల రవాణాకు అనుకూలంగా ఉండేటట్లు విస్తరించాల్సి వచ్చింది. ప్రజలు భూములను సాగు కిందకు తీసుకురావడానికి వారి భూములలోనే స్థిరపడవలసి వచ్చింది. అనగా క్రొత్తగా ఇళ్లు, జనావాసాలు నిర్మించాల్సి వచ్చింది. ఈ కార్యకలాపాలు అన్నింటికీ మూలధనం, శ్రమ అవసరమయ్యాయి. లండన్ లాంటి ఆర్థిక కేంద్రాల నుంచి మూలధనం లభించింది. ఆస్ట్రేలియా, అమెరికా లాంటి దేశాలలో శ్రామికులకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందువల్ల ఆ ప్రాంతాలకు శ్రామికుల వలసలు ఎక్కువ అయ్యాయి.

19వ శతాబ్దంలో సుమారుగా 50 మిలియన్ల ప్రజలు ఐరోపా నుండి అమెరికాకు, ఆస్ట్రేలియాకు వలస పోయారు. ప్రపంచం మొత్తం మీద 150 మిలియన్ల మంది మెరుగైన భవిష్యత్తు కోసం తమ స్వస్థలాలను వదలి, సముద్రాలను దాటి భూమి మీద సుదూర ప్రాంతాలకు వెళ్ళి ఉంటారని అంచనా.



చిత్రం *6* – అమెరికాకు వెళుతున్న వలసదారుల నౌక. ***1869*** లో ఎం.డబ్ల్యు.రిడ్జ్ వేసిన చిత్రం.



చిత్రం *7* – ఐర్లాండ్ వలసదారులు నౌకలో ఎక్కడానికి సిద్ధంగా ఉన్న దృశ్యం. ***1874***లో మైఖేల్ ఫిజ్ గెరాల్డ్ వేసిన చిత్రం.

Thus by 1890, a global agricultural economy had taken shape, accompanied by complex changes in labour movement patterns, capital flows, ecologies and technology. Food no longer came from a nearby village or town, but from thousands of miles away. It was not grown by a peasant tilling his own land, but by an agricultural worker, perhaps recently arrived, who was now working on a large farm that only a generation ago had most likely been a forest. It was transported by railway, built for that very purpose, and by ships which were increasingly manned in these decades by low-paid workers from southern Europe, Asia, Africa and the Caribbean.

## Activity

Imagine that you are an agricultural worker who has arrived in America from Ireland. Write a paragraph on why you chose to come and how you are earning your living.

Some of this dramatic change, though on a smaller scale, occurred closer home in west Punjab. Here the British Indian government built a network of irrigation canals to transform semi-desert wastes into fertile agricultural lands that could grow wheat and cotton for export. The Canal Colonies, as the areas irrigated by the new canals were called, were settled by peasants from other parts of Punjab.

Of course, food is merely an example. A similar story can be told for cotton, the cultivation of which expanded worldwide to feed British textile mills. Or rubber. Indeed, so rapidly did regional specialisation in the production of commodities develop, that between 1820 and 1914 world trade is estimated to have multiplied 25 to 40 times. Nearly 60 per cent of this trade comprised 'primary products' – that is, agricultural products such as wheat and cotton, and minerals such as coal.

### 2.2 Role of Technology

What was the role of technology in all this? The railways, steamships, the telegraph, for example, were important inventions without which we cannot imagine the transformed nineteenth-century world. But technological advances were often the result of larger social, political and economic factors. For example, colonisation stimulated new investments and improvements in transport: faster railways, lighter wagons and larger ships helped move food more cheaply and quickly from faraway farms to final markets.

## Activity

Prepare a flow chart to show how Britain's decision to import food led to increased migration to America and Australia.

ఈ విధంగా అంతర్జాతీయ స్థాయి శ్రామికుల కదలికల విధానాలు, మూలధన ప్రవాహాలు, పర్యావరణ మరియు సాంకేతికతలలో సంక్లిష్ట మార్పులతో 1890 నాటికి ప్రపంచ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఆహారం సమీప గ్రామాల నుంచి లేదా నగరాల నుంచి కాకుండా వేల మైళ్ళ దూరం నుంచి వచ్చింది. ఒక రైతు తమ స్వంత భూమిని సాగుచేసి పంటను పండించడం లేదు. కొంత కాలం క్రితమే అక్కడకు వచ్చిన ఒక వ్యవసాయ కార్మికుడు ఒక తరం క్రితం అడవిగా ఉన్న ప్రాంతాన్ని పెద్ద వ్యవసాయ భూమిగా మార్చి పంటను సాగు చేసినట్లు అనిపిస్తుంది. పంట ఉత్పత్తులు దాని కోసమే నిర్మించబడిన రైల్వేలు, ఓడల ద్వారా రవాణా చేయబడుతుండేవి. ఈ దశాబ్దాలలో దక్షిణ ఐరోపా, ఆసియా, ఆఫ్రికా మరియు కరేబియన్ దీవుల నుంచి వచ్చి తక్కువ వేతనాలకు పనిచేసే మనుషులే ఈ పని చేసేవారు.

### కృత్యం

**ఐర్లాండ్ నుంచి అమెరికాకు వచ్చిన వ్యవసాయ కార్మికుడిగా నిన్ను నీవు ఊహించుకో. నీవు అలా ఎందుకు వచ్చావు? నీవు ఎలా సంపాదించి జీవిస్తున్నావు? అనే విషయం గురించి ఒక పేరా రాయండి.**

మన దేశంలో పశ్చిమ పంజాబ్‌లో తక్కువ స్థాయిలోనైనా ఇలాంటి నాటకీయ మార్పు జరిగింది.ఇక్కడ బ్రిటీష్ ప్రభుత్వం అనేక సాగు కాలువలను నిర్మించి దాదాపుగా సగం ఎడారి బీడు భూములను సారవంతమైన వ్యవసాయ క్షేత్రాలుగా మార్చింది. గోధుమ, ప్రత్తి పండించి ఎగుమతి చేశారు. ఈ క్రొత్త కాలువలచే సాగు చేయబడిన ప్రాంతాలను "కాలువ కాలనీలు" అని పిలిచేవారు. పంజాబ్‌లోని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన రైతులు ఇక్కడ స్థిరపడ్డారు.

ఆహారం అనేది ఒక ఉదాహరణ మాత్రమే కావచ్చు. ప్రత్తి విషయములో కూడా ఇదే కథ పునరావృతమైంది. బ్రిటీష్ వారి నూలు మిల్లులకు అవసరమైన ప్రత్తిని అందించడం కొరకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్తి సాగును విస్తరించారు. రబ్బరు విషయంలో కూడా ఇదే జరిగింది. వస్తువుల ఉత్పత్తిలో ప్రాంతీయ నైపుణ్యాలు చాలా వేగంగా వృద్ధి చెందాయి. దీని వలన ప్రపంచ వ్యాపారం 1820 మరియు 1914ల మధ్య 25 నుంచి 40 రెట్లు వృద్ధి చెందిందని అంచనా. 'ప్రాథమిక ఉత్పత్తులు' అంటే వ్యవసాయ ఉత్పత్తులైన గోధుమ, ప్రత్తి మరియు బొగ్గులాంటి ఖనిజాలే ఈ వ్యాపారంలో 60 శాతం వరకు ఉండేవి.

## 2.2. సాంకేతికత పాత్ర

దీనిలో సాంకేతికత పాత్ర ఎంత? రైల్వేలు, ఆవిరితో నడిచే ఓడలు, టెలిగ్రాఫ్ వంటి ముఖ్యమైన ఆవిష్కరణలు లేకుండా 19వ శతాబ్దం నాటికి పరివర్తన చెందిన ప్రపంచాన్ని ఊహించలేం. అయితే సాంకేతిక రంగంలో పురోగతి విస్తృతమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక కారకాల నుంచి ఉద్భవించిందే. ఉదాహరణకు వలసవాదం కొత్త పెట్టుబడులను ఆకర్షించింది. మెరుగైన రవాణాను ప్రోత్సహించింది. వేగవంతమైన రైల్వేలు, తక్కువ బరువు గల బోగీలు ఓడరేవులకు దూరంగా ఉండే వ్యవసాయ క్షేత్రాల నుండి తుది మార్కెట్ల వరకు ఆహారాన్ని చౌకగా, వేగంగా చేర్చటానికి సహాయపడ్డాయి.

### కృత్యం

ఆహారాన్ని దిగుమతి చేసుకోవాలనే బ్రిటన్ నిర్ణయం అమెరికా మరియు ఆస్ట్రేలియాకు వలసలు వెళ్ళడానికి ఎలా కారణం అయినదో తెలియజేసే ఫ్లో చార్టును తయారు చేయండి.



*Fig. 8 — The Smithfield Club Cattle Show,* Illustrated London News, *1851.*
*Cattle were traded at fairs, brought by farmers for sale. One of the oldest livestock markets in London was at Smithfield. In the mid-nineteenth century a huge poultry and meat market was established near the railway line connecting Smithfield to all the meat-supplying centres of the country.*

The trade in meat offers a good example of this connected process. Till the 1870s, animals were shipped live from America to Europe and then slaughtered when they arrived there. But live animals took up a lot of ship space. Many also died in voyage, fell ill, lost weight, or became unfit to eat. Meat was hence an expensive luxury beyond the reach of the European poor. High prices in turn kept demand and production down until the development of a new technology, namely, refrigerated ships, which enabled the transport of perishable foods over long distances.



*Fig. 9 – Meat being loaded on to the ship,* Alexandra, Illustrated London News, *1878.*
*Export of meat was possible only after ships were refrigerated.*

Now animals were slaughtered for food at the starting point – in America, Australia or New Zealand – and then transported to Europe as frozen meat. This reduced shipping costs and lowered meat prices in Europe. The poor in Europe could now consume a more varied diet. To the earlier monotony of bread and potatoes many, though not all, could now add meat (and butter and eggs) to their diet. Better living conditions promoted social peace within the country and support for imperialism abroad.

## 2.3 Late nineteenth-century Colonialism

Trade flourished and markets expanded in the late nineteenth century. But this was not only a period of expanding trade and increased prosperity. It is important to realise that there was a darker side to this process. In many parts of the world, the expansion of trade and a closer relationship with the world economy also meant a loss of freedoms and livelihoods. Late-nineteenth-century European conquests produced many painful economic, social and ecological changes through which the colonised societies were brought into the world economy.



చిత్రం 8 – స్మిత్‌ఫీల్డ్ క్లబ్ వారి పశువుల ప్రదర్శన, ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, **1851** .
రైతులు అమ్మకానికి తెచ్చిన పశువులతో సంతల వద్ద వ్యాపారం చేసేవారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన పశువుల సంత లండన్‌లో స్మిత్ ఫీల్డ్ వద్ద ఉంది. 19వ శతాబ్దం మధ్యలో ఒక అతిపెద్ద కోళ్ళ పెంపక కేంద్రం, మాంసం మార్కెట్ రైల్వే మార్గం దగ్గరలో ఏర్పాటు చేసారు. ఈ రైల్వే మార్గం స్మిత్ ఫీల్డ్‌ను ప్రపంచంలోని మాంసం సంప్లరా కేంద్రాలతో కలిపింది.

ఈ అనుసంధాన ప్రక్రియకు మాంసం వ్యాపారం ఒక మంచి ఉదాహరణ. 1870ల వరకు జంతువులను సజీవంగా అమెరికా నుంచి ఐరోపాకు ఓడల ద్వారా తరలించేవారు.అవి అక్కడికి చేరిన వెంటనే వధించేవారు.అయితే జంతువులు ఓడలో ఎక్కువ స్థలాన్ని ఆక్రమించేవి. నౌకాయానంలో చాలా జంతువులు వ్యాధుల బారినపడి, బరువును కోల్పోయి చనిపోయేవి. వాటి మాంసం తినడానికి యోగ్యంగా ఉండేది కాదు. ఐరోపాలో మాంసం ఎంతో ఖర్చుతో కూడిన విలాసవంతమైన ఆహారంగా ఉండి పేదవారికి అందుబాటులో ఉండేది కాదు. నూతన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి వలన వచ్చిన శీతలీకరణ గల ఓడల ద్వారా త్వరగా పాడయ్యే ఆహారాలను సుదూర ప్రాంతాలకు రవాణా చేయడం సాధ్యమయ్యేంతవరకు అధిక ధరల వలన మాంసానికి డిమాండ్, ఉత్పత్తి తగ్గింది.



చిత్రం **9** – అలెగ్జాండ్రియాలో మాంసం ఓడలలోకి ఎక్కిస్తున్న దృశ్యం. ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, *1878.*
ఓడలు శీతలీకరించబడిన తర్వాతే మాంసం ఎగుమతి సాధ్యమైనది.

ప్రస్తుతం జంతువులు బాగా లభ్యమయ్యే అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలోనే ఆహారం కొరకు వాటిని వధించి ఘనీభవించిన మాంసాన్ని ఐరోపాకు రవాణా చేస్తున్నారు. ఇది ఓడ రవాణా ఖర్చులను తగ్గించింది. ఐరోపాలో మాంసపు ధరలు తగ్గాయి. ఐరోపాలో పేదవాడు అనేక రకాల ఆహారాన్ని తీసుకోగలుగుతున్నాడు. ఇంతకు ముందు కొద్దిమంది మినహా చాలామంది ఆహారంలో రొట్టె మరియు బంగాళదుంపతో విసిగిపోయారు. ఇప్పుడు వారు మాంసాన్ని (మజ్జిగ మరియు గుడ్లు) తమ ఆహారంలో చేర్చుకున్నారు. దేశంలో జీవన ప్రమాణాలు పెరిగినందున సామాజిక శాంతి మెరుగుపడింది. విదేశాలలో సామ్రాజ్యవ్యాప్తికి ఇది దన్నుగా నిలవగలిగింది.

## 2.3. 19వ శతాబ్దపు చివరిలో వలసవాదం

19వ శతాబ్దపు చివరిలో వ్యాపారం విరాజిల్లింది. మార్కెట్లు విస్తరించాయి. అయితే ఇవి కేవలం వ్యాపార విస్తరణ, సంపద పెరిగిన కాలమే కాదు. దీనికి అవతలి వైపున ఉన్న చీకటి కోణాన్ని గ్రహించడం చాలా ముఖ్యం. ప్రపంచంలోని చాలా భాగాల్లో వ్యాపార విస్తరణ జరగడం మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండడం వలన ప్రజలు స్వేచ్ఛ, జీవనోపాధి కోల్పోవడం జరిగింది.19వ శతాబ్దపు చివరిలో ఐరోపా దండయాత్రల వలన బాధాకరమైన ఆర్థిక, సాంఘిక, పర్యావరణ మార్పులు సంభవించాయి. వీటి ద్వారా వలస ప్రాంత సమాజాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యాయి.

Look at a map of Africa (Fig. 10). You will see some countries' borders run straight, as if they were drawn using a ruler. Well, in fact this was almost how rival European powers in Africa drew up the borders demarcating their respective territories. In 1885 the big European powers met in Berlin to complete the carving up of Africa between them.

Britain and France made vast additions to their overseas territories in the late nineteenth century. Belgium and Germany became new colonial powers. The US also became a colonial power in the late 1890s by taking over some colonies earlier held by Spain.

Let us look at one example of the destructive impact of colonialism on the economy and livelihoods of colonised people.




*Fig. 10 – Map of colonial Africa at the end of the nineteenth century.*

*Box 2*

**Sir Henry Morton Stanley in Central Africa**

Stanley was a journalist and explorer sent by the *New York Herald* to find Livingston, a missionary and explorer who had been in Africa for several years. Like other European and American explorers of the time, Stanley went with arms, mobilised local hunters, warriors and labourers to help him, fought with local tribes, investigated African terrains, and mapped different regions. These explorations helped the conquest of Africa. Geographical explorations were not driven by an innocent search for scientific information. They were directly linked to imperial projects.



*Fig. 11 – Sir Henry Morton Stanley and his retinue in Central Africa,* Illustrated London News, *1871.*

చిత్రం – 10 లోని ఆఫ్రికా పటాన్ని పరిశీలించండి. ఒక రూలరు కర్ర ఉపయోగించి గీసిన గుర్తులులాగా కొన్ని దేశాల సరిహద్దులు నేరుగా ఉన్నాయని మీరు గమనిస్తారు. వాస్తవంగా ఈ గుర్తులు ఐరోపా శక్తులు వారి వారి వలసల భూభాగాలను వేరుచేస్తూ గీసిన సరిహద్దురేఖలు. 1885లో పెద్ద ఐరోపా శక్తులు ఆఫ్రికాను తమ మధ్య పంచుకోవడానికి బెర్లిన్‌లో సమావేశమయ్యాయి.

19వ శతాబ్దపు చివరిలో బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లు ఆక్రమణల ద్వారా విశాలమైన ప్రాంతాలను తమ భూభాగాలలో కలుపుకున్నాయి. బెల్జియం మరియు జర్మనీలు కొత్త వలసవాద శక్తులుగా మారాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు కూడా 1890లలో అంతకుముందు స్పెయిన్ వారి అధీనంలోని వలసలను స్వాధీనం చేసుకొనుట ద్వారా వలసవాద దేశమైంది.

వలసలలోని ప్రజల జీవితాలు మరియు ఆర్థిక వ్యవస్థపై వలసవాదం ఎలాంటి చెడు ప్రభావం చూపించిందో ఒక ఉదాహరణను పరిశీలిద్దాం.




చిత్రం *10* – *19*వ శతాబ్దము చివరి నాటికి వలసవాద ఆఫ్రికా ఖండము.

*బాక్స్ 2*

మధ్య ఆఫ్రికాలో సర్ హెన్రీ మోర్టన్ స్టాన్లీ

లివింగ్‌స్టన్ ఒక క్రైస్తవ మత ప్రచారకుడు, అన్వేషకుడు. అతడు చాలా సంవత్సరాలు ఆఫ్రికాలో అన్వేషకుని వలె ఉండిపోయాడు. అతనిని వెదకడానికి న్యూయార్క్ హెరాల్డ్ పత్రిక వారు పాత్రికేయుడు మరియు అన్వేషకుడైన స్టాన్లీని ఆఫ్రికాకు పంపించారు. సమకాలీన ఐరోపా మరియు ఆఫ్రికా అన్వేషకుల వలె స్టాన్లీ ఆయుధాలతో వెళ్ళి స్థానిక యుద్ధ వీరులను, కార్మికులను సమీకరించి స్థానిక తెగల ప్రజలతో పోరాడి ఆఫ్రికా గడ్డిభూములను అన్వేషించాడు. వేర్వేరు ప్రాంతాల పటాలను తయారుచేశాడు. ఈ అన్వేషణలు ఆఫ్రికాను జయించుటలో సహాయపడ్డాయి. భౌగోళిక అన్వేషణలన్నీ ఎలాంటి శాస్త్రీయ సమాచారం కోసం చేసిన నిజమైన అన్వేషణలు కావు. అవి అన్నీ కూడా వలసవాద విస్తరణ ప్రణాళికతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నవే.



చిత్రం *11* – మధ్య ఆఫ్రికాలో సర్ హెన్రీ మోర్టన్ స్టాన్లీ, అతని సహచరులు.
ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, **1871.**

## 2.4 Rinderpest, or the Cattle Plague

In Africa, in the 1890s, a fast-spreading disease of cattle plague or rinderpest had a terrifying impact on people's livelihoods and the local economy. This is a good example of the widespread European imperial impact on colonised societies. It shows how in this era of conquest even a disease affecting cattle reshaped the lives and fortunes of thousands of people and their relations with the rest of the world.



*Fig. 12 – Transport to the Transvaal gold mines,* The Graphic, *1887.*
*Crossing the Wilge river was the quickest method of transport to the gold fields of Transvaal. After the discovery of gold in Witwatersrand, Europeans rushed to the region despite their fear of disease and death, and the difficulties of the journey. By the 1890s, South Africa contributed over 20 per cent of the world gold production.*

Historically, Africa had abundant land and a relatively small population. For centuries, land and livestock sustained African livelihoods and people rarely worked for a wage. In late-nineteenth-century Africa there were few consumer goods that wages could buy. If you had been an African possessing land and livestock – and there was plenty of both – you too would have seen little reason to work for a wage.

In the late nineteenth century, Europeans were attracted to Africa due to its vast resources of land and minerals. Europeans came to Africa hoping to establish plantations and mines to produce crops and minerals for export to Europe. But there was an unexpected problem – a shortage of labour willing to work for wages.

Employers used many methods to recruit and retain labour. Heavy taxes were imposed which could be paid only by working for wages on plantations and mines. Inheritance laws were changed so that



*Fig. 13 — Diggers at work in the Transvaal gold fields in South Africa,* The Graphic, *1875.*

## 2.4. రిండర్ పెస్ట్ లేదా పశువుల ప్లేగు



చిత్రం 12 – ట్రాన్స్ వాల్ బంగారు గనులకు రవాణా, ది గ్రాఫిక్, 1887. ట్రాన్స్ వాల్ బంగారు క్షేత్రాలను చిల్లే నదిని దాటడం ద్వారా అత్యంత వేగంగా చేరవచ్చు. ఐరోపా వారు విట్ వాటర్స్ రాండ్ ప్రాంతంలో బంగారం కనుగొన్న తర్వాత వ్యాధి, దాడి భయం వంటి అనేక కష్టాలు ఉన్నప్పటికీ వారు చాలా వేగంగా అక్కడికి చేరారు. 1890 నాటికి ప్రపంచంలో మొత్తం బంగారం ఉత్పత్తిలో 20 శాతం పైగా దక్షిణాఫ్రికాలో జరిగేది.

1890లో ఆఫ్రికాలో చాలా వేగంగా వ్యాపించే పశువుల ప్లేగు మహమ్మారి ప్రజల జీవనోపాధులు, స్థానిక ఆర్థిక వ్యవస్థలపై భయంకరమైన ప్రభావం చూపింది. వలస సమాజాలపై ఐరోపా వారి విస్తృతమైన సామ్రాజ్యవాద ప్రభావానికి ఇది ఒక మంచి ఉదాహరణ. ఆక్రమణల యుగంలో పశువులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిన ఈ వ్యాధి వేలాదిమంది జీవితాలను అదృష్టాలనూ మిగిలిన ప్రపంచంతో వారికి ఉన్న వారి సంబంధాలనూ ఎలా పునర్ నిర్మించిందో తెలియజేస్తుంది.

చారిత్రకంగా ఆఫ్రికా భూమి సమృద్ధిగా ఉండి సాపేక్షంగా తక్కువ జనాభా గల ఖండం. ఆఫ్రికా ప్రజలకు భూమి మరియు పశుసంపద శతాబ్దాల పాటు జీవనాధారంగా ఉండేది. ఆఫ్రికాలో వేతనాల కొరకు పనిచేసే ప్రజలు చాలా అరుదు. 19వ శతాబ్దపు చివరి కాలం నాటి ఆఫ్రికాలో వేతనాలతో కొనుగోలు చేయగల వినియోగ వస్తువులు లేవు. నీవు సమృద్ధిగా భూమి, పశుసంపద కల ఆఫ్రికా వాసివి అయితే వేతనానికి పనిచేయవలసిన అవసరం ఉండదు.

19వ శతాబ్దం చివరి కాలంలో ఐరోపా వారు ఆఫ్రికాలో విస్తారంగా లభించే వనరులైన భూమి మరియు ఖనిజాలకు ఆకర్షితులైనారు. ఐరోపా వారు ఆఫ్రికాలో తోటలను, గనులను ఏర్పాటు చేసుకొని పంటల ఉత్పత్తిని, ఖనిజాలను తమ తమ దేశాలకు ఎగుమతి చేసుకోవాలని అనుకున్నారు. వేతనాలకు పనిచేయడానికి సుముఖంగా ఉన్న శ్రామికుల సంఖ్య తక్కువగా ఉండటం వారికి ఒక ఊహించని సమస్య.

యజమానులు కార్మికులను నియమించుకోవడానికి మరియు ఉన్న వారిని నిలుపుకోవడానికి అనేక పద్ధతులను ఉపయోగించారు. తోటలు, గనులలో పనిచేస్తే మాత్రమే కట్టగలిగేటంతగా అధిక పన్నులను విధించారు. రైతులు తమ భూములను



చిత్రం 13 – దక్షిణాఫ్రికాలోని ట్రాన్స్ వాల్ బంగారు క్షేత్రాలను తవ్వుతున్న వ్యక్తులు. ది గ్రాఫిక్, 1875.

peasants were displaced from land: only one member of a family was allowed to inherit land, as a result of which the others were pushed into the labour market. Mineworkers were also confined in compounds and not allowed to move about freely.

Then came rinderpest, a devastating cattle disease.

Rinderpest arrived in Africa in the late 1880s. It was carried by infected cattle imported from British Asia to feed the Italian soldiers invading Eritrea in East Africa. Entering Africa in the east, rinderpest moved west 'like forest fire', reaching Africa's Atlantic coast in 1892. It reached the Cape (Africa's southernmost tip) five years later. Along the way rinderpest killed 90 per cent of the cattle.

The loss of cattle destroyed African livelihoods. Planters, mine owners and colonial governments now successfully monopolised what scarce cattle resources remained, to strengthen their power and to force Africans into the labour market. Control over the scarce resource of cattle enabled European colonisers to conquer and subdue Africa.

Similar stories can be told about the impact of Western conquest on other parts of the nineteenth-century world.

### 2.4 Indentured Labour Migration from India

The example of **indentured labour** migration from India also illustrates the two-sided nature of the nineteenth-century world. It was a world of faster economic growth as well as great misery, higher incomes for some and poverty for others, technological advances in some areas and new forms of coercion in others.

In the nineteenth century, hundreds of thousands of Indian and Chinese labourers went to work on plantations, in mines, and in road and railway construction projects around the world. In India, indentured labourers were hired under contracts which promised return travel to India after they had worked five years on their employer's plantation.

Most Indian indentured workers came from the present-day regions of eastern Uttar Pradesh, Bihar, central India and the dry districts of Tamil Nadu. In the mid-nineteenth century these regions experienced many changes – cottage industries declined, land rents rose, lands were cleared for mines and plantations. All this affected the lives of the poor: they failed to pay their rents, became deeply indebted and were forced to migrate in search of work.

**New words**

Indentured labour – A bonded labourer under contract to work for an employer for a specific amount of time, to pay off his passage to a new country or home

కోల్పోయేలా వారసత్వ చట్టాలను మార్చారు. దీని ప్రకారం ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే భూమిని వారసత్వంగా పొందుటకు అనుమతించేవారు. దాని ఫలితంగా మిగిలిన వారు కార్మిక మార్కెట్ లోకి బలవంతంగా నెట్టబడ్డారు. గని కార్మికులు కేవలం నిర్ణీత సరిహద్దులకే పరిమితం చేయబడేవారు. స్వేచ్ఛగా తిరగడానికి అనుమతి లేదు.

అప్పుడు భారీ నష్టాన్ని కలిగించే రిండర్ పెస్ట్ అనే ఒక పశువుల వ్యాధి వచ్చింది.

1880ల చివరిలో రిండర్ పెస్ట్ ఆఫ్రికాలో ప్రవేశించింది. తూర్పు ఆఫ్రికాలోని ఎరిత్రియా ప్రాంతానికి దండయాత్రకు వచ్చిన ఇటలీ సైనికులకు ఆహారం కొరకు బ్రిటీష్ ఆసియా నుండి దిగుమతి చేసుకొన్న వ్యాధి సోకిన పశువుల ద్వారా ఈ వ్యాధి సంక్రమించింది. ఆఫ్రికాలో తూర్పు వైపున ప్రవేశించిన రిండర్ పెస్ట్ ఒక పెద్ద కార్చిచ్చు వలె పడమర వైపుకు వ్యాపించి, 1892లో ఆఫ్రికాలోని అట్లాంటిక్ తీరానికి చేరింది. అది ఐదు సంవత్సరాల తర్వాత ఆఫ్రికాలోని దక్షిణపు చిట్టచివరి ప్రాంతమైన కేప్‌కు చేరింది. రిండర్ పెస్ట్ వ్యాపించిన ప్రదేశాలలో 90 శాతం పశువులు మరణించాయి.

పశువులను కోల్పోవుట వలన ఆఫ్రికాలో స్థానికంగా ఉండేవారి జీవనోపాధి నాశనమైంది. తోటల పెంపకందార్లు,గనుల యజమానులు మరియు వలస ప్రభుత్వాలు చాలా తక్కువ సంఖ్యలో మిగిలి ఉన్న పశువులపై విజయవంతంగా తమ గుత్తాధిపత్యాన్ని నెలకొల్పారు. ఇది వారి అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి, ఆఫ్రికన్లను మార్కెట్లో శ్రామికులుగా మార్చడానికి ఉపయోగపడింది. కొరతగా ఉన్న పశువుల వనరులపై ఐరోపా వలస పాలకుల నియంత్రణే ఆఫ్రికాను జయించి వారిని లొంగదీసుకొనేలా చేసింది.

19వ శతాబ్దంలో ప్రపంచంలోని మిగిలిన భాగాలలోనూ పశ్చిమ దేశాల విజయాల గురించి ఇదే విధమైన కథలు చెప్పవచ్చు.

## 2.4. భారతదేశం నుండి ఒప్పంద కార్మికుల వలస

భారతదేశం నుండి ఒప్పంద కార్మికుల వలస 19వ శతాబ్ద ప్రపంచపు రెండు పార్శ్వాల స్వభావాన్ని తెలియజేస్తుంది. నాటి ప్రపంచం వేగవంతమైన ఆర్థిక వృద్ధితో కూడినదిగానూ, అదే సమయంలో గొప్ప కష్టాలతో కూడినదిగానూ ఉండేది. అది కొందరికి అధిక ఆదాయాలు, ఇతరులకు పేదరికాన్ని ఇచ్చేదిగానూ ఉండేది. కొన్ని ప్రాంతాలలో ఇది సాంకేతిక పరమైన పురోభివృద్ధికి దారి తీయగా, ఇతర ప్రాంతాలలో కొత్త రకాలైన ఒత్తిడులకు దారితీసింది.

19వ శతాబ్దంలో లక్షలాది భారతీయ, చైనా కార్మికులు ప్రపంచపు నలుమూలలా తోటలలో, గనులలో, రోడ్డు మరియు రైల్వే నిర్మాణ ప్రాజెక్టులలో పని చేయుటకై వెళ్లారు. ఒప్పంద కార్మికులు యజమానుల తోటలలో ఐదు సంవత్సరాలు పని చేసిన తర్వాత తిరిగి భారతదేశానికి పంపుతామనే ఒప్పందంపై ఒప్పంద కార్మికులను నియమించుకున్నారు.

ఒప్పంద కార్మికులలో అత్యధికులు నేటి భారతదేశంలోని తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య భారతదేశం మరియు తమిళనాడులోని కరువు జిల్లాలకు చెందినవారు. 19వ శతాబ్దపు మధ్య భాగంలో ఈ ప్రాంతాలలో చాలా మార్పులు సంభవించాయి. కుటీర పరిశ్రమలు క్షీణించాయి, భూముల కౌలు పెరిగాయి. గనులు, తోటల పెంపకం కొరకు భూమిని సిద్ధం చేశారు. ఇవి అన్నీ పేదవారి జీవితాలను ప్రభావితం చేశాయి. వారు కౌలును చెల్లించలేక మరింత అప్పుల ఊబిలో కూరుకొని పని వెతుక్కుంటూ బలవంతంగా వలస వెళ్లాల్సి వచ్చింది.

**క్రొత్త పదాలు**

ఒప్పంద కార్మికుడు:- యజమాని కోసం నిర్ణీత కాలానికి ఒప్పందం ప్రకారం పనిచేసే ఒక కట్టుబానిస. ఇతడు క్రొత్త దేశానికి వెళ్ళడానికి లేదా తిరిగి రావడానికి అయ్యే ఖర్చును ముందే చెల్లిస్తారు.

The main destinations of Indian indentured migrants were the Caribbean islands (mainly Trinidad, Guyana and Surinam), Mauritius and Fiji. Closer home, Tamil migrants went to Ceylon and Malaya. Indentured workers were also recruited for tea plantations in Assam.

Recruitment was done by agents engaged by employers and paid a small commission. Many migrants agreed to take up work hoping to escape poverty or oppression in their home villages. Agents also tempted the prospective migrants by providing false information about final destinations, modes of travel, the nature of the work, and living and working conditions. Often migrants were not even told that they were to embark on a long sea voyage. Sometimes agents even forcibly abducted less willing migrants.



*Fig. 14 — Indian indentured labourers in a cocoa plantation in Trinidad, early nineteenth century.*

Nineteenth-century indenture has been described as a 'new system of slavery'. On arrival at the plantations, labourers found conditions to be different from what they had imagined. Living and working conditions were harsh, and there were few legal rights.

## Discuss

Discuss the importance of language and popular traditions in the creation of national identity.

But workers discovered their own ways of surviving. Many of them escaped into the wilds, though if caught they faced severe punishment. Others developed new forms of individual and collective self-expression, blending different cultural forms, old and new. In Trinidad the annual Muharram procession was transformed into a riotous carnival called 'Hosay' (for Imam Hussain) in which workers of all races and religions joined. Similarly, the protest religion of Rastafarianism (made famous by the Jamaican reggae star Bob Marley) is also said to reflect social and cultural links with Indian migrants to the Caribbean. 'Chutney music', popular in Trinidad and Guyana, is another creative contemporary expression of the post-indenture experience. These forms of cultural fusion are part of the making of the global world, where things from different places get mixed, lose their original characteristics and become something entirely new.



***Fig. 15 — Indentured laboureres photographed for identification.***
*For the employers, the numbers and not the names mattered.*

Most indentured workers stayed on after their contracts ended, or returned to their new homes after a short spell in India. Consequently, there are large communities of people of Indian descent in these countries. Have you heard of the Nobel Prize-winning writer

కరేబియా దీవులు (ముఖ్యంగా ట్రినిడాడ్, గయానా మరియు సూరినామ్), మారిషస్ మరియు ఫిజీలు భారతదేశం నుండి వెళ్ళిన ఒప్పంద కార్మికుల ప్రధాన గమ్యస్థానాలు. స్వదేశానికి దగ్గరలో సిలోన్ మరియు మలయా ప్రాంతాలకు తమిళులు వలస వెళ్లారు. అస్సాంలో ఒప్పంద కార్మికులను తేయాకు తోటలలో నియమించుకోవడం జరిగింది.



చిత్రం 14 –19వ శతాబ్దపు ప్రారంభంలో ట్రినిడాడ్‌లో కోకో తోటలో పనిచేస్తున్న భారతీయ ఒప్పంద కార్మికులు.

ఈ నియామకం జరపడానికి యజమానులు కొద్ది కమిషన్‌తో ఏజెంట్లను పెట్టుకొనేవారు. తమ స్వంత గ్రామాలలో పేదరికం, అణచివేత నుండి బయటపడడానికి ఎక్కువ మంది వలసదారులు ఈ పనికి ఒప్పుకొన్నారు. చేరవలసిన ప్రదేశాలు, ప్రయాణ విధానాలు, పని స్వభావం మరియు పనిచేసే పరిస్థితులు, జీవన స్థితిగతులు మొదలైన వాటి గురించి ఏజెంట్లు తప్పుడు సమాచారం ఇచ్చి వలసపోవాలనే ఆశతో ఉన్న వారిని ప్రలోభపెట్టేవారు. సుదీర్ఘ సముద్రయానానికి బయలుదేరాల్సి ఉందనే విషయాన్ని కూడా వలసదారులకు తరచుగా చెప్పేవారు కాదు. కొన్ని సార్లు పెద్దగా ఆసక్తి చూపని వలసదారులను ఏజెంట్లు బలవంతంగా అపహరించుకు పోయేవారు.

19వ శతాబ్దపు ఒప్పందాలన్నీ 'బానిసత్వపు క్రొత్త విధానం'గా వర్ణించబడ్డాయి. తోటల వద్దకు చేరుకున్న తర్వాత పరిస్థితులు తాము ఊహించినదానికి భిన్నంగా ఉండడం కార్మికులు గుర్తించారు. జీవించే మరియు పనిచేసే పరిస్థితులు కఠినంగా ఉన్నాయి. వారికి ఎలాంటి న్యాయ పరమైన హక్కులు లేవు.

## చర్చించండి

జాతీయ గుర్తింపును సృష్టించుటలో భాష మరియు ప్రాచుర్యములో ఉన్న సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించండి.

అయితే కార్మికులు తాము మనుగడ సాగించగలిగే మార్గాలను తామే కనుగొన్నారు. వారిలో చాలామంది దట్టమైన అడవులలోకి పారిపోయారు. అయితే వారు పట్టుబడితే కఠినమైన శిక్షలు అనుభవించవలసి వచ్చేది. ఇతరులు విభిన్న పాత, క్రొత్త సాంస్కృతిక రూపాలను మిళితం చేస్తూ క్రొత్త వ్యక్తిగత, సామూహిక స్వీయ వ్యక్తీకరణ రూపాలను అభివృద్ధి చేశారు. ట్రినిడాడ్‌లో అన్ని జాతులు, మతాల కార్మికులు కలిసి జరుపుకొనే వార్షిక మొహర్రం పండుగ 'హొసే'గా రూపాంతరం చెందింది. అదే విధంగా నిరసన మతమైన రాస్తాఫారియనిజం (జమైకాకు చెందిన రెగెస్టార్ 'బాబ్ మార్లే'చే ప్రాచుర్యంలోకి తేబడింది) భారతీయ వలసదారులకు, కరేబియన్ దీవులకు మధ్య గల సాంఘిక, సాంస్కృతిక సంబంధాలను ప్రతిబింబిస్తుందని చెబుతారు. ట్రినిడాడ్ మరియు గయానాలో ప్రసిద్ధి చెందిన "చట్నీ సంగీతం" ఒప్పంద కార్మికుల తదనంతర అనుభవం నుంచి ఉద్భవించిన ఒక సృజనాత్మక సమకాలీన వ్యక్తీకరణ. ఈ విధమైన సాంస్కృతిక కలబోత సార్వత్రిక ప్రపంచాన్ని ఆవిష్కరించుటలో భాగమే. ఇక్కడ వేర్వేరు ప్రాంతీయ సంస్కృతులు మిళితమై తమ అసలు లక్షణాలను కోల్పోయి పూర్తి క్రొత్త రూపాన్ని సంతరించుకున్నాయి.



చిత్రం 15 – గుర్తింపు కోసం ఫోటో తీయబడిన ఒప్పంద కార్మికులు. కార్మికులకు ఇచ్చిన అంకెలనే యజమానులు 'పిలిచేవారు' కానీ వారి పేర్లను పట్టించుకొనేవారు కాదు.

ఒప్పంద కార్మికులలో అత్యధికులు వారి ఒప్పంద కాలం ముగిసినప్పటికీ అక్కడే ఉండేవారు లేదా భారతదేశంలో కొద్ది కాలం ఉండి తిరిగి వారి నూతన స్థలాలకు వచ్చేవారు. ఫలితంగా ఈ దేశాలలో భారత సంతతికి చెందిన పెద్ద సమూహాలు ఉండేవి. నోబెల్ బహుమతి పొందిన రచయిత వి. యస్. నైపాల్ గురించి

V.S. Naipaul? Some of you may have followed the exploits of West Indies cricketers Shivnarine Chanderpaul and Ramnaresh Sarwan. If you have wondered why their names sound vaguely Indian, the answer is that they are descended from indentured labour migrants from India.

From the 1900s India's nationalist leaders began opposing the system of indentured labour migration as abusive and cruel. It was abolished in 1921. Yet for a number of decades afterwards, descendants of Indian indentured workers, often thought of as 'coolies', remained an uneasy minority in the Caribbean islands. Some of Naipaul's early novels capture their sense of loss and alienation.



*Fig. 16 — A contract form of an indentured labourer.*

### 2.5 Indian Entrepreneurs Abroad

Growing food and other crops for the world market required capital. Large plantations could borrow it from banks and markets. But what about the humble peasant?

Enter the Indian banker. Do you know of the Shikaripuri shroffs and Nattukottai Chettiars? They were amongst the many groups of bankers and traders who financed export agriculture in Central and Southeast Asia, using either their own funds or those borrowed from European banks. They had a sophisticated system to transfer money over large distances, and even developed indigenous forms of corporate organisation.

Indian traders and moneylenders also followed European colonisers into Africa. Hyderabadi Sindhi traders, however, ventured beyond European colonies. From the 1860s they established flourishing emporia at busy ports worldwide, selling local and imported curios to tourists whose numbers were beginning to swell, thanks to the development of safe and comfortable passenger vessels.

*Source A*

**The testimony of an indentured labourer**

Extract from the testimony of Ram Narain Tewary, an indentured labourer who spent ten years on Demerara in the early twentieth century.

'... in spite of my best efforts, I could not properly do the works that were allotted to me ... In a few days I got my hands bruised all over and I could not go to work for a week for which I was prosecuted and sent to jail for 14 days. ... new emigrants find the tasks allotted to them extremely heavy and cannot complete them in a day. ... Deductions are also made from wages if the work is considered to have been done unsatisfactorily. Many people cannot therefore earn their full wages and are punished in various ways. In fact, the labourers have to spend their period of indenture in great trouble ...'

Source: Department of Commerce and Industry, Emigration Branch. 1916

### 2.6 Indian Trade, Colonialism and the Global System

Historically, fine cottons produced in India were exported to Europe. With industrialisation, British cotton manufacture began to expand, and industrialists pressurised the government to restrict cotton imports and protect local industries. Tariffs were imposed on cloth imports into Britain. Consequently, the inflow of fine Indian cotton began to decline.

From the early nineteenth century, British manufacturers also began to seek overseas markets for their cloth. Excluded from the British

విన్నారా? మీలో కొందరు వెస్ట్ ఇండీస్ క్రికెట్ ఆటగాళ్లైన శివ నారాయణ చందర్ పాల్, రామ్ నరేష్ శర్వాన్‌ల ఘనతను గమనించి ఉండవచ్చు. వారి పేర్లు ఎందుకు అస్పష్టంగా భారతీయుల వలె ఉన్నాయో నీకు ఆశ్చర్యం కలగవచ్చును. వారు భారతదేశం నుండి వలస వెళ్ళిన ఒప్పంద కార్మికులకు వారసులే అని సమాధానం వస్తుంది.



చిత్రం **16** – ఒక ఒప్పంద కార్మికుని యొక్క ఒప్పంద పత్రం

1900ల సంవత్సరాల నుండి భారత జాతీయ నాయకులు ఒప్పంద కార్మికుల వలస విధానాన్ని దుర్మార్గంతో కూడుకొన్నదని, క్రూరమైనదని భావించి వ్యతిరేకించడం ప్రారంభించారు. 1921లో ఈ విధానాన్ని రద్దు చేసారు. అయినప్పటికీ చాలా దశాబ్దాల తర్వాత కూడా భారతీయ ఒప్పంద కార్మికుల వారసులు తరచుగా కూలీలుగానే భావించుకొని కరేబియన్ దీవులలో ఒక అశాంతితో కూడిన అల్పసంఖ్యాక వర్గంగానే ఉన్నారు. నైపాల్ యొక్క తొలి నవలలు వారి నష్టాలను, పరాయీకరణ భావనను చక్కగా వర్ణించాయి.

## 2.5. విదేశాలలో భారతీయ వ్యవస్థాపకులు

ఆహారం, ఇతర పంటలను పండించడానికి ప్రపంచ మార్కెట్‌కు మూలధనం అవసరమైంది. పెద్ద తోటలకు అవసరమైన పెట్టుబడిని బ్యాంకులు, మార్కెట్ల నుంచి అప్పులు తెచ్చుకోవచ్చు. అయితే సాధారణ రైతు పరిస్థితి ఏమిటి?

భారతీయ బ్యాంకర్ అక్కడ ప్రవేశించాడు. మీకు షికారిపురి ష్రాఫ్స్, నాట్టుకోట్టై చెట్టియార్ల గురించి తెలుసా? మధ్య మరియు ఆగ్నేయాసియాలో ఎగుమతి వ్యవసాయానికి తమ స్వంత నిధుల నుండి లేదా ఐరోపా బ్యాంకుల నుండి అప్పు తెచ్చి డబ్బును సమకూర్చిన చాలా మంది బ్యాంకర్లు, వ్యాపారం చేసే సమూహాలలో భారతీయ బ్యాంకర్లు కూడా ఉన్నారు. వారు సుదూర ప్రాంతాలకు డబ్బును బదిలీ చేయడానికి అధునాతన వ్యవస్థను కలిగి ఉన్నారు. వారు కార్పొరేట్ వ్యవస్థ యొక్క స్వదేశీ రూపాలను అభివృద్ధి చేశారు.

భారతీయ వ్యాపారులు, వడ్డీవ్యాపారస్తులు, ఐరోపా వలసదారులను అనుసరించి ఆఫ్రికాకు వెళ్ళారు. హైదరాబాద్‌లోని సింధ్ వ్యాపారులు ఐరోపా వలసలను దాటి వెళ్ళడానికి సాహసించారు. 1860ల నుండి వారు ప్రపంచవ్యాప్తంగా రద్దీగా ఉన్న ఓడరేవుల వద్ద వృద్ధి చెందుతున్న అమ్మక కేంద్రాలను ఏర్పాటు చేశారు. వారు తమ స్థానిక మరియు దిగుమతి చేసుకొన్న అరుదైన వస్తువులను యాత్రికులకు అమ్మేవారు. బాగా అభివృద్ధి చెందిన సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణీకుల ఓడల వలన ఈ యాత్రికుల సంఖ్య క్రమంగా పెరగసాగింది.

మూలం ఎ

ఒక ఒప్పంద కార్మికుని యొక్క వాంగ్మూలం

20వ శతాబ్ది ప్రారంభంలో దీమెరారాలో ఒక ఒప్పంద కార్మికునిగా పది సంవత్సరాలు గడిపినటువంటి రామ్ నారాయణ్ తివారి యొక్క వాంగ్మూలం నుండి సంగ్రహించబడింది." నేను ఎంత బాగా ప్రయత్నించినప్పటికీ నాకు అప్పగించిన పనులు సరిగ్గా నిర్వర్తించలేక పోయాను – కొద్ది రోజులలోనే నా చేతులకు గాయాలు కావడం వలన ఒక వారం రోజులపాటు పని చేయలేకపోయాను. అందుకుగాను నన్ను విచారించి 14 రోజులు జైలుకు పంపారు. క్రొత్తగా వలస వెళ్ళినవారు కేటాయించిన పనులను చాలా భారంగా భావించేవారు. ఒక్క రోజులో పని పూర్తి చేయగలిగేవారు కాదు. పని సంతృప్తికరంగా చేయలేదని భావిస్తే వేతనాలలో కోతలు విధించేవారు. చాలామంది వారి పూర్తి వేతనాలను పొందగలిగేవారు కాదు. అనేక విధాలుగా శిక్షించబడేవారు. వాస్తవంగా కార్మికులు అందరూ తమ ఒప్పంద కాలాన్ని అతిభారంగా గడపాల్సి వచ్చింది.

మూలం :– పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వలస విభాగం, 1916

## 2.6. భారతీయ వ్యాపారం, వలసవాదం మరియు ప్రపంచ వ్యవస్థ

చారిత్రకంగా భారతదేశంలో పండించిన నాణ్యమైన పత్తి ఐరోపాకు ఎగుమతి చేయబడేది. పారిశ్రామికీకరణ వలన బ్రిటీష్ వారి పత్తి ఉత్పత్తి విస్తరించడం ప్రారంభమైంది. పారిశ్రామిక వేత్తలు పత్తి దిగుమతులపై అంక్షలు విధించి స్థానిక ఉత్పత్తులను కాపాడాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. బ్రిటన్‌లోకి దిగుమతి చేసుకునే వస్త్రాలపై సుంకాలు విధించారు. ఫలితంగా భారతదేశం నుంచి వచ్చే నాణ్యమైన పత్తి బ్రిటన్‌లో తగ్గటం ప్రారంభమైంది.

19వ శతాబ్దం ప్రారంభం నుంచి బ్రిటీష్ ఉత్పత్తిదారులు తమ వస్త్ర ఉత్పత్తులకు ఇతర దేశాల మార్కెట్లను వెదకడం ప్రారంభించారు. అధిక సుంకాల అవరోధాల



*Fig. 17 – East India Company House, London.*
*This was the nerve centre of the worldwide operations of the East India Company.*

market by tariff barriers, Indian textiles now faced stiff competition in other international markets. If we look at the figures of exports from India, we see a steady decline of the share of cotton textiles: from some 30 per cent around 1800 to 15 per cent by 1815. By the 1870s this proportion had dropped to below 3 per cent.

What, then, did India export? The figures again tell a dramatic story. While exports of manufactures declined rapidly, export of raw materials increased equally fast. Between 1812 and 1871, the share of raw cotton exports rose from 5 per cent to 35 per cent. Indigo used for dyeing cloth was another important export for



***Fig. 18 – A distant view of Surat and its river.***
*All through the seventeenth and early eighteenth centuries, Surat remained the main centre of overseas trade in the western Indian Ocean.*



చిత్రం **17** – ఈస్ట్ ఇండియా కంపెనీ భవనం, లండన్.
ప్రపంచవ్యాప్తంగా ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారకలాపాలకు ఇది ప్రధాన కేంద్రం.

వలన బ్రిటీష్ మార్కెట్ నుండి బయటకు నెట్టబడిన భారతీయ వస్త్రాలు ఇతర అంతర్జాతీయ మార్కెట్లలో తీవ్ర పోటీని ఎదుర్కొన్నాయి. భారతదేశం నుంచి ఎగుమతులను ఒకసారి పరిశీలిస్తే 1800 లో 30 శాతం నుండి 1815 లో 15 శాతానికి వస్త్ర పరిశ్రమ వాటా క్రమంగా తగ్గడాన్ని చూడవచ్చు. 1870ల నాటికి ఈ నిష్పత్తి 3 శాతం కంటే కిందకి పడిపోయింది.

అప్పుడు భారతదేశం వేటిని ఎగుమతి చేసేది? ఈ అంకెలు ఒక నాటకీయకథను తెలియజేస్తాయి. ఉత్పత్తులు శరవేగంగా క్షీణిస్తున్న తరుణంలో ముడి పదార్థాల ఎగుమతి అంతే వేగంగా పెరిగింది. 1812 మరియు 1871 మధ్య ముడి పత్తి ఎగుమతుల వాటా 5 శాతం నుండి 35 శాతానికి పెరిగింది. వస్త్రానికి అద్దే నీలిరంగు చాలా దశాబ్దాల పాటు మరొక ముఖ్యమైన ఎగుమతి అయ్యింది.



చిత్రం **18.** సూరత్, అక్తపీ నది యొక్క సుదూర దృశ్యం.

17వ శతాబ్దమంతా, 18వ శతాబ్దం ప్రారంభంలో పశ్చిమ హిందూ మహాసముద్రంలో సూరత్ విదేశీ సముద్ర వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా కొనసాగింది.

many decades. And, as you have read last year, opium shipments to China grew rapidly from the 1820s to become for a while India's single largest export. Britain grew opium in India and exported it to China and, with the money earned through this sale, it financed its tea and other imports from China.

Over the nineteenth century, British manufactures flooded the Indian market. Food grain and raw material exports from India to Britain and the rest of the world increased. But the value of British exports to India was much higher than the value of British imports from India. Thus Britain had a 'trade surplus' with India. Britain used this surplus to balance its trade deficits with other countries – that is, with countries from which Britain was importing more than it was selling to. This is how a multilateral settlement system works – it allows one country's deficit with another country to be settled by its surplus with a third country. By helping Britain balance its deficits, India played a crucial role in the late-nineteenth-century world economy.

Britain's trade surplus in India also helped pay the so-called 'home charges' that included private remittances home by British officials and traders, interest payments on India's external debt, and pensions of British officials in India.




*Fig. 19 – The trade routes that linked India to the world at the end of the seventeenth century.*

నీవు గత సంవత్సరం చదివిన ప్రకారం 1820ల నుంచి చైనాకు నల్లమందు ఎగుమతులు శరవేగంగా పెరిగాయి. ఇది కొద్దికాలం పాటు భారతదేశం నుంచి ఏకైక అతిపెద్ద ఎగుమతిగా ఉండేది. బ్రిటీష్ వారు నల్లమందును భారతదేశంలో పండించి చైనాకు ఎగుమతి చేసేవారు. బ్రిటీష్ వారికి ఆ విధంగా అమ్మగా వచ్చిన సొమ్ము చైనా నుంచి తేయాకు మరియు ఇతర దిగుమతులకు కావలసిన నిధులను సమకూర్చేది.

19వ శతాబ్దమంతా బ్రిటీష్ ఉత్పత్తులు భారతీయ మార్కెట్లను ముంచెత్తాయి. భారతదేశం నుంచి బ్రిటన్‌కు, మిగిలిన ప్రపంచానికి ఆహారధాన్యాలు, ముడిపదార్థాల ఎగుమతులు పెరిగాయి. భారతదేశానికి బ్రిటీష్ వారు చేసే ఎగుమతుల విలువ, భారతదేశం నుంచి బ్రిటీష్ వారు చేసుకొనే దిగుమతుల విలువ కన్నా చాలా ఎక్కువగా ఉండేది. ఆ విధంగా బ్రిటన్‌కు భారత్‌తో వ్యాపార మిగులు ఉండేది. ఇతర దేశాలతో ఉండే వ్యాపార లోటును సరిచేసుకోవడానికి బ్రిటన్ ఈ మిగులును ఉపయోగించుకొనేది. అంటే తాను ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా చేసుకునే దేశాలకు ఈ మిగులును చెల్లించేది. బహుముఖ పరిష్కార వ్యవస్థ ఈవిధంగా పని చేస్తుంది – ఇది ఒక దేశం యొక్క లోటును మరొక దేశంతో, దాని మిగులును మూడవ దేశంతో భర్తీ చేయడానికి అనుమతినిస్తుంది. బ్రిటన్ తన లోటును సమతుల్యం చేసుకోవడంలో సహాయం చేయడం ద్వారా 19వ శతాబ్దపు చివరి నాటి ఆర్థిక వ్యవస్థలో భారతదేశం కీలక పాత్ర పోషించింది.

భారతదేశంలో బ్రిటీష్ వారి వ్యాపార మిగులును స్వదేశంలో బ్రిటీష్ అధికారులకు, వ్యాపారులకు వ్యక్తిగత చెల్లింపులు, భారతదేశ విదేశీ అప్పుపై వడ్డీలు మరియు భారతదేశంలో బ్రిటీష్ అధికారుల పింఛన్లు వంటి హోమ్ చార్జీలను చెల్లించేందుకు ఉపయోగించేవారు.




చిత్రం 19 – 17వ శతాబ్దపు చివరి నాటికి భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానించిన వ్యాపార మార్గాలు.

# 3 The Inter-war Economy

The First World War (1914-18) was mainly fought in Europe. But its impact was felt around the world. Notably for our concerns in this chapter, it plunged the first half of the twentieth century into a crisis that took over three decades to overcome. During this period the world experienced widespread economic and political instability, and another catastrophic war.

## 3.1 Wartime Transformations

The First World War, as you know, was fought between two power blocs. On the one side were the Allies – Britain, France and Russia (later joined by the US); and on the opposite side were the Central Powers – Germany, Austria-Hungary and Ottoman Turkey. When the war began in August 1914, many governments thought it would be over by Christmas. It lasted more than four years.

The First World War was a war like no other before. The fighting involved the world's leading industrial nations which now harnessed the vast powers of modern industry to inflict the greatest possible destruction on their enemies.

This war was thus the first modern industrial war. It saw the use of machine guns, tanks, aircraft, chemical weapons, etc. on a massive scale. These were all increasingly products of modern large-scale industry. To fight the war, millions of soldiers had to be recruited from around the world and moved to the frontlines on large ships and trains. The scale of death and destruction – 9 million dead and 20 million injured – was unthinkable before the industrial age, without the use of industrial arms.

Most of the killed and maimed were men of working age. These deaths and injuries reduced the able-bodied workforce in Europe. With fewer numbers within the family, household incomes declined after the war.

During the war, industries were restructured to produce war-related goods. Entire societies were also reorganised for war – as men went to battle, women stepped in to undertake jobs that earlier only men were expected to do.



*Fig. 20 – Workers in a munition factory during the First World War.*
*Production of armaments increased rapidly to meet war demands.*

# 3 యుద్ధాల మధ్య ఆర్థిక వ్యవస్థ

మొదటి ప్రపంచయుద్ధం (1914-18) ప్రధానంగా ఐరోపాలో జరిగింది. కాని దాని యొక్క ప్రభావం ప్రపంచమంతటా కనబడింది. ఈ అధ్యాయంలో ప్రధానంగా మనం రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచ అర్థిక వ్యవస్థను స్పృశిస్తాం. ప్రపంచయుద్ధం 20వ శతాబ్దపు తొలి అర్ధభాగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. దీనిని అధిగమించడానికి మూడు దశాబ్దాల సమయం పట్టింది. ఈ కాలంలో ప్రపంచం మరో పెద్ద రాజకీయ, అర్థిక అస్థిరత్వాన్ని మరియు ఇంకొక వినాశకరమైన యుద్ధాన్ని చవిచూసింది.

## 3.1 యుద్ధకాల పరివర్తనలు

మొదటి ప్రపంచయుద్ధం రెండు అధికారిక కూటముల మధ్య జరిగిందనే విషయం మీకు తెలుసు కదా! ఒక వైపున మిత్ర రాజ్యాలైన బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా (అమెరికా సంయుక్త రాష్ట్రాలు తర్వాత చేరింది). వ్యతిరేకపక్షాన కేంద్రరాజ్యాలైన జర్మనీ, ఆస్ట్రియా - హంగేరి, ఒట్టోమాన్ టర్కీ ఉన్నాయి. 1914 అగష్టులో యుద్ధం ప్రారంభమైనప్పుడు క్రిస్మస్ సమయానికి యుద్ధం ముగిసిపోతుందని చాలా ప్రభుత్వాలు భావించాయి. కానీ యుద్ధం నాలుగు సంవత్సరాల పాటు కొనసాగింది.

మొదటి ప్రపంచయుద్ధం లాంటిది అంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. ప్రపంచంలో పారిశ్రామికంగా బాగా ముందంజలో ఉన్న దేశాలు ఈ యుద్ధంలో పాల్గొన్నాయి. వారి శత్రువులకు సాధ్యమైనంత ఎక్కువ విధ్వంసం కలిగించడానికి ఈ దేశాలు తమ యొక్క విస్తారమైన ఆధునిక పారిశ్రామిక శక్తులను ఉపయోగించుకున్నాయి.

ఈ విధంగా యుద్ధం మొదటి పారిశ్రామిక యుద్ధం అయింది. ఈ యుద్ధంలో పెద్ద ఎత్తున మిషన్ గన్‌లు, ట్యాంక్‌లు, విమానాలు, రసాయనిక ఆయుధాలు ఉపయోగించారు. ఆధునిక భారీ పరిశ్రమలు వీటిని ఎక్కువగా ఉత్పత్తి చేసాయి. యుద్ధం చేయడానికి మిలియన్ల కొద్దీ సైనికులు ప్రపంచపు నలుమూలలా నియమించబడ్డారు. వారిని ఓడలలో, రైళ్ళలో యుద్ధభూమికి తరలించారు. 9 మిలియన్ల మంది మరణించడం మరియు 20 మిలియన్ల మంది గాయపడడం జరిగింది. యుద్ధం వల్ల ఈ స్థాయిలో వినాశనం, మరణాలు ఉండొచ్చనేది మర ఆయుధాలు లేని పారిశ్రామిక యుగంలో ఊహకి కూడా అందనిది.



చిత్రం 20 – మొదటి ప్రపంచయుద్ధ సమయంలో ఆయుధాల కర్మాగారంలో కార్మికులు. యుద్ధ అవసరాలకు అనుగుణంగా ఆయుధాల ఉత్పత్తిని పెంచారు.

పనిచేసే వయసు గల పురుషులు ఎక్కువగా మరణించారు లేదా అంగవైకల్యం చెందారు. ఈ మరణాలు, గాయాల వలన మంచి దేహదారుఢ్యం గల శ్రామికశక్తి ఐరోపాలో తగ్గింది. యుద్ధం తర్వాత కుటుంబంలో కొద్దిమంది మాత్రమే ఉండడం వలన కుటుంబ ఆదాయాలు క్షీణించినవి.

యుద్ధ సమయంలో యుద్ధ సంబంధ వస్తువులను ఉత్పత్తి చేసే విధంగా పరిశ్రమల పునర్నిర్మాణం జరిగాయి. అన్ని సమాజాలు యుద్ధం కోసం పునర్వ్యవస్థీకరించబడ్డాయి. పురుషులందరూ యుద్ధానికి వెళ్లగా అంతకుముందు పురుషులు మాత్రమే చేయగలరనే పనులను స్త్రీలు చేయడానికి సిద్ధపడ్డారు.

The war led to the snapping of economic links between some of the world's largest economic powers which were now fighting each other to pay for them. So Britain borrowed large sums of money from US banks as well as the US public. Thus the war transformed the US from being an international debtor to an international creditor. In other words, at the war's end, the US and its citizens owned more overseas assets than foreign governments and citizens owned in the US.

### 3.2 Post-war Recovery

Post-war economic recovery proved difficult. Britain, which was the world's leading economy in the pre-war period, in particular faced a prolonged crisis. While Britain was preoccupied with war, industries had developed in India and Japan. After the war Britain found it difficult to recapture its earlier position of dominance in the Indian market, and to compete with Japan internationally. Moreover, to finance war expenditures Britain had borrowed liberally from the US. This meant that at the end of the war Britain was burdened with huge external debts.

The war had led to an economic boom, that is, to a large increase in demand, production and employment. When the war boom ended, production contracted and unemployment increased. At the same time the government reduced bloated war expenditures to bring them into line with peacetime revenues. These developments led to huge job losses – in 1921 one in every five British workers was out of work. Indeed, anxiety and uncertainty about work became an enduring part of the post-war scenario.

Many agricultural economies were also in crisis. Consider the case of wheat producers. Before the war, eastern Europe was a major supplier of wheat in the world market. When this supply was disrupted during the war, wheat production in Canada, America and Australia expanded dramatically. But once the war was over, production in eastern Europe revived and created a glut in wheat output. Grain prices fell, rural incomes declined, and farmers fell deeper into debt.

### 3.3 Rise of Mass Production and Consumption

In the US, recovery was quicker. We have already seen how the war helped boost the US economy. After a short period of economic

ఈ ప్రపంచయుద్ధం ప్రపంచంలో కొన్ని అతిపెద్ద ఆర్థికశక్తుల మధ్య ఆర్థిక సంబంధాలను విచ్ఛిన్నం చేసింది. ఇప్పుడు రాబడిని పెంచుకోడానికి ఇవి ఒకదానితో ఒకటి పోట్లాడుకుంటున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల బ్యాంకుల నుంచి అలాగే అమెరికా ప్రజల నుంచి బ్రిటన్ పెద్ద మొత్తాలలో డబ్బును అప్పు తెచ్చుకొంది. ఈ విధంగా యుద్ధం అమెరికాను అంతర్జాతీయ ఋణగ్రహీత నుండి ఋణదాతగా రూపాంతరం చెందేలా చేసింది. మరో విధంగా చెప్పాలంటే యుద్ధం చివరి నాటికి ఇతర దేశాలు మరియు ప్రజలు అమెరికాలో కలిగి ఉన్న ఆస్తుల కంటే అమెరికా, అక్కడి పౌరులే ఎక్కువ విదేశీ ఆస్తులను కలిగి ఉన్నారు.

## 3.2. యుద్ధం తర్వాత కోలుకోవడం

యుద్ధం తర్వాత ఆర్థికంగా కోలుకోవడం కష్టంగా మారింది. యుద్ధానికి ముందు ప్రపంచంలో గొప్ప ఆర్థిక వ్యవస్థ అయిన బ్రిటన్ ప్రత్యేకంగా దీర్ఘకాల సంక్షోభం ఎదుర్కొంది. బ్రిటన్ యుద్ధంలో మునిగి తేలగా జపాన్, భారతదేశాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. బ్రిటన్‌కు భారతీయ మార్కెట్లో తిరిగి ఆధిపత్యం సాధించడం కష్టమవడంతో పాటు, అంతర్జాతీయంగా జపాన్ తో పోటీ ఎదుర్కోవలసి వచ్చింది. దానితో పాటు యుద్ధ ఖర్చులకు నిధులు సమకూర్చుకోడానికి అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి ఉదారంగా అప్పు తీసుకుంది. యుద్ధం ముగిసే నాటికి బ్రిటన్ పెద్ద మొత్తంలో విదేశీ రుణాల భారాన్ని మోయవలసి వచ్చింది.

యుద్ధం గొప్ప ఆర్థికాభివృద్ధికి దారితీసింది. అనగా యుద్ధకాలంలో డిమాండ్, ఉత్పత్తి, ఉద్యోగాలు భారీగా పెరిగాయి. ఈ ఆర్థిక విజృంభణ ముగిసే నాటికి ఉత్పత్తి తగ్గింది, నిరుద్యోగం పెరిగింది. అదే సమయంలో ప్రభుత్వం యుద్ధం వలన పెరిగిన ఖర్చులను తగ్గించి, ఆ ఖర్చుని శాంతి సమయంలో వచ్చే ఆదాయాలతో సమంగా ఉండేలా చూసింది. ఈ మార్పులు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోడానికి దారితీశాయి. 1921లో ప్రతి ఐదు మంది బ్రిటీష్ కార్మికులలో ఒకరు పని లేకుండా ఉన్నారు. వాస్తవంగా పని గురించి ఆందోళన మరియు అనిశ్చితి యుద్ధానంతర పరిస్థితిలో ఒక తప్పనిసరి భాగమయ్యాయి.

చాలా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలో ఉన్నాయి. గోధుమ ఉత్పత్తిదారులను పరిశీలించండి. యుద్ధానికి ముందు తూర్పు ఐరోపా ప్రపంచ మార్కెట్లో అతిపెద్ద గోధుమ సరఫరాదారుగా ఉండేది. యుద్ధ సమయంలో సరఫరాకు ఆటంకం కలగడం వలన కెనడా, అమెరికా, ఆస్ట్రేలియాలో గణనీయంగా గోధుమ ఉత్పత్తి పెరిగింది. అయితే యుద్ధం ఒకసారి ముగిసిన తర్వాత తూర్పు ఐరోపాలో ఉత్పత్తి తిరిగి పుంజుకొని గోధుమ ఉత్పత్తి ఒక అపరిమిత స్థాయికి చేరింది. గోధుమ ధరలు తగ్గాయి. గ్రామీణ ఆదాయాలు క్షీణించాయి. రైతులు తీవ్ర అప్పుల పాలయ్యారు.

## 3.3 ఉత్పత్తి మరియు వినియోగంలో భారీ పెరుగుదల

అమెరికా సంయుక్త రాష్ట్రాలు వేగంగా కోలుకుంది. యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను త్వరితగతిన అభివృద్ధి చేయడంలో ఎలా సహాయపడిందో మనం ఇప్పటికే చూశాం.

trouble in the years after the war, the US economy resumed its strong growth in the early 1920s.



*Fig. 21 – T-Model automobiles lined up outside the factory.*

One important feature of the US economy of the 1920s was mass production. The move towards mass production had begun in the late nineteenth century, but in the 1920s it became a characteristic feature of industrial production in the US. A well-known pioneer of mass production was the car manufacturer Henry Ford. He adapted the assembly line of a Chicago slaughterhouse (in which slaughtered animals were picked apart by butchers as they came down a conveyor belt) to his new car plant in Detroit. He realised that the 'assembly line' method would allow a faster and cheaper way of producing vehicles. The assembly line forced workers to repeat a single task mechanically and continuously – such as fitting a particular part to the car – at a pace dictated by the conveyor belt. This was a way of increasing the output per worker by speeding up the pace of work. Standing in front of a conveyor belt no worker could afford to delay the motions, take a break, or even have a friendly word with a workmate. As a result, Henry Ford's cars came off the assembly line at three-minute intervals, a speed much faster than that achieved by previous methods. The T-Model Ford was the world's first mass-produced car.

At first workers at the Ford factory were unable to cope with the stress of working on assembly lines in which they could not control the pace of work. So they quit in large numbers. In desperation Ford doubled the daily wage to $5 in January 1914. At the same time he banned trade unions from operating in his plants.

Henry Ford recovered the high wage by repeatedly speeding up the production line and forcing workers to work ever harder. So much so, he would soon describe his decision to double the daily wage as the 'best cost-cutting decision' he had ever made.

Fordist industrial practices soon spread in the US. They were also widely copied in Europe in the 1920s. Mass production lowered costs and prices of engineered goods. Thanks to higher wages, more workers could now afford to purchase durable consumer goods such as cars. Car production in the US rose from 2 million in 1919 to more than 5 million in 1929. Similarly, there was a spurt in the purchase of refrigerators, washing machines, radios, gramophone players, all through a system of 'hire purchase' (i.e., on

యుద్ధం తర్వాత కొద్ది సంవత్సరాల స్వల్పకాలపు ఆర్థిక కష్టాల తర్వాత 1920వ దశకం ప్రారంభంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ తిరిగి బలంగా పుంజుకుంది.



చిత్రం 21 – కర్మాగారం బయట వరుసలో 'T' మోడల్ వాహనాలు

1920లో భారీ ఉత్పత్తి అనేది అమెరికా ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్య లక్షణం. 19వ శతాబ్దపు చివరి కాలంలో భారీ ఉత్పత్తి వైపు అడుగులు పడ్డాయి. అయితే 1920లలో అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో ఇది ఒక ప్రధాన లక్షణంగా పరిణమించింది. హెన్రీ ఫోర్డ్ అనే కారు ఉత్పత్తిదారుడు భారీ ఉత్పత్తికి పేరుగాంచిన మార్గదర్శకుడు. అతడు చికాగోలోని ఒక జంతు వధశాలలో ఉపయోగించే అసెంబ్లీ లైను పద్ధతిని (వధించిన జంతువులు ఒక కన్వేయర్ బెల్ట్ మీద నుండి క్రిందకు రాగానే కసాయి వాళ్లు వాటిని వేరు చేస్తారు) డెట్రాయిట్‌లోని తన కార్లు తయారుచేసే కర్మాగారంలో అనుసరించాడు. 'అసెంబ్లీ లైను పద్ధతి' వాహనాల ఉత్పత్తిని చౌకగా, వేగంగా మారుస్తుందనే విషయాన్ని అతను గ్రహించాడు. కన్వేయర్ బెల్ట్ మీద నిర్దేశించిన వేగంతో కారుకు నిర్దిష్ట భాగాన్ని అమర్చడం వంటి ఒకే పనిని యాంత్రికంగా, నిరంతరాయంగా చేసే 'అసెంబ్లీ లైను పద్ధతి' కార్మికులపై ఒత్తిడిని పెంచింది. ఇది పని వేగాన్ని పెంచడం ద్వారా ఒక్కో కార్మికుని యొక్క తలసరి ఉత్పత్తిని పెంచింది. కన్వేయర్ బెల్ట్ ముందు నిలబడి ఒక కార్మికుడు తన కదలికలను ఆలస్యం చేయడం, విశ్రాంతి తీసుకోవడం లేదా తోటి కార్మికుడితో ఆప్యాయంగా మాట్లాడటం వంటివి చేయలేడు. దాని ఫలితంగా ప్రతి మూడు నిమిషాలకు ఒక కారు చొప్పున అసెంబ్లీ లైను నుంచి బయటకు రాసాగాయి. ఆవిధంగా అసెంబ్లీ లైను పద్ధతి అంతకు ముందు పద్ధతుల కంటే ఉత్పత్తిని చాలా వేగంగా పెంచింది. 'T' ఆకారపు ఫోర్డ్ కారు ప్రపంచంలోనే భారీ ఉత్పత్తి అయిన మొదటి కారు అయింది.

మొట్టమొదట ఫోర్డ్ కర్మాగారంలో పనిచేసే కార్మికులు అసెంబ్లీ లైను పద్ధతిలో పనివేయడం వలన దాని వేగాన్ని అందుకోలేక ఒత్తిడికి గురి అయ్యేవారు.ఫలితంగా ఎక్కువమంది శ్రామికులు పని వదిలి వెళ్ళిపోయేవారు. 1914 జనవరిలో ఫోర్డ్ నిరాశతో దినసరి వేతనాన్ని రెట్టింపు చేసి ఐదు డాలర్లకు పెంచాడు.తన కర్మాగారపు ప్రదేశాలలో అతను కార్మిక సంఘ కార్యకలాపాలను నిషేధించాడు.

పదేపదే ఉత్పత్తి లైన్ వేగాన్ని పెంచడం ద్వారా అధిక వేతనాల వలన అవుతున్న వ్యయాన్ని భర్తీ చేసుకున్నాడు. దీనితో కార్మికులు ఎన్నడూ లేనంతగా కష్టపడాల్సి వచ్చింది. అతను తన దినసరి వేతన రెట్టింపు నిర్ణయాన్ని అత్యుత్తమమైన వ్యయం తగ్గింపు నిర్ణయంగా అభివర్ణించుకున్నాడు.

ఫోర్డ్ పారిశ్రామిక పద్ధతులు అమెరికా అంతటా వ్యాపించాయి. 1920లలో ఐరోపాలో వీటిని విస్తృతంగా అనుకరించారు. అధికంగా ఉత్పత్తి చేయడం అనేది వ్యయాలను, ఇంజనీరింగ్ వస్తువుల ధరలనూ తగ్గించింది. అధిక వేతనాల వలన ఎక్కువమంది కార్మికులు కార్ల వంటి మన్నిక గల వస్తువులను కొనుగోలు చేయగలిగారు. 1919లో రెండు మిలియన్లుగా ఉన్న కార్ల ఉత్పత్తి 1929 నాటికి ఐదు మిలియన్లకు పెరిగింది. అదేవిధంగా శీతలీకరణ యంత్రాలు, వాషింగ్ మెషీన్లు, రేడియోలు, గ్రామ్ ఫోన్ ప్లేయర్ల కొనుగోలు ఒక్కసారిగా పెరిగింది. వీటిని 'అద్దెకు కొనుగోలు' (అనగా అప్పును వారానికి ఒకసారి, నెలకు

credit repaid in weekly or monthly instalments). The demand for refrigerators, washing machines, etc. was also fuelled by a boom in house construction and home ownership, financed once again by loans.

The housing and consumer boom of the 1920s created the basis of prosperity in the US. Large investments in housing and household goods seemed to create a cycle of higher employment and incomes, rising consumption demand, more investment, and yet more employment and incomes.

In 1923, the US resumed exporting capital to the rest of the world and became the largest overseas lender. US imports and capital exports also boosted European recovery and world trade and income growth over the next six years.

All this, however, proved too good to last. By 1929 the world would be plunged into a depression such as it had never experienced before.

### 3.4 The Great Depression

The Great Depression began around 1929 and lasted till the mid-1930s. During this period most parts of the world experienced catastrophic declines in production, employment, incomes and trade. The exact timing and impact of the depression varied across countries. But in general, agricultural regions and communities were the worst affected. This was because the fall in agricultural prices was greater and more prolonged than that in the prices of industrial goods.

The depression was caused by a combination of several factors. We have already seen how fragile the post-war world economy was. First: agricultural overproduction remained a problem. This was made worse by falling agricultural prices. As prices slumped and agricultural incomes declined, farmers tried to expand production and bring a larger volume of produce to the market to maintain their overall income. This worsened the glut in the market, pushing down prices even further. Farm produce rotted for a lack of buyers.

Second: in the mid-1920s, many countries financed their investments through loans from the US. While it was often extremely easy to raise loans in the US when the going was good, US overseas lenders panicked at the first sign of trouble. In the first half of 1928, US

*Box 3*



***Fig. 22 – Migrant agricultural worker's family, homeless and hungry, during the Great Depression, 1936.*** *Courtesy: Library of Congress, Prints and Photographs Division.*

Many years later, Dorothea Lange, the photographer who shot this picture, recollected the moment of her encounter with the hungry mother:

'I saw and approached the hungry and desperate mother, as if drawn by a magnet ... I did not ask her name or her history. She told me her age, that she was thirty-two. She said that they (i.e., she and her seven children) had been living on frozen vegetables from the surrounding fields, and birds that the children killed ... There she sat ... with her children huddled around her, and seemed to know that my pictures might help her, and so she helped me ...'

From: *Popular Photography*, February 1960.

ఒకసారి వాయిదాలలో తిరిగి చెల్లించడం) అనే పద్ధతి ద్వారా తీసుకొనేవారు. ఋణాల ద్వారా సమకూరిన నిధులతో గృహనిర్మాణం మరియు స్వంత గృహాల ఏర్పాటు అనూహ్యంగా పెరిగాయి. ఇది శీతలీకరణ యంత్రాలు, వాషింగ్ మెషీన్ల డిమాండ్ పెరుగుదలకు ఆజ్యం పోసింది.

గృహాల నిర్మాణం మరియు వినియోగంలో వచ్చిన అనూహ్యమైన పెరుగుదల అమెరికాలో సంపద సృష్టికి ఆధారమైంది. అమెరికాలో గృహాల మీద, గృహోపకరణ వస్తువుల మీద భారీ పెట్టుబడులు "అధిక ఉద్యోగిత, ఆదాయాలు, వినియోగ వస్తువుల డిమాండ్ పెరుగుదల,మరిన్ని పెట్టుబడులు, ఎక్కువ ఉద్యోగిత, ఆదాయాలు" అనే చక్రీయ పరిణామానికి కారణమయ్యాయి.

1923లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు మిగిలిన ప్రపంచానికి పెట్టుబడులను అందిస్తూ ప్రపంచ దేశాలకు అతిపెద్ద ఋణవితరణ దేశంగా మారింది. అమెరికా దిగుమతులు మరియు మూలధన ఎగుమతులు ఐరోపా కోలుకోవడానికీ తదుపరి ఆరు సంవత్సరాల కాలంలో ప్రపంచ వ్యాపార, ఆదాయ వృద్ధికీ తోడ్పడ్డాయి.

ఇదంతా బాగానే ఉన్నా ఇది ఎక్కువ కాలం కొనసాగలేదు. 1929 నాటికి ప్రపంచం గతంలో ఎప్పుడూ ఎదుర్కొనని మాంద్యంలోకి నెట్టివేయబడింది.

## 3.4 తీవ్ర ఆర్థిక మాంద్యం

1929లో తీవ్ర ఆర్థిక మాంద్యం ప్రారంభమై 1930ల మధ్య వరకు కొనసాగింది. ఈ సమయంలో ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో ఉత్పత్తి, ఉద్యోగిత మరియు వ్యాపారం దారుణంగా క్షీణించాయి. మాంద్యం ఏర్పడిన ఖచ్చితమైన సమయం మరియు ప్రభావం వివిధ దేశాలలో వేరు వేరుగా ఉంది. అయితే సాధారణంగా వ్యవసాయ ప్రాంతాలు మరియు వ్యవసాయ వర్గాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఎందుకంటే పారిశ్రామిక వస్తువుల ధరల కన్నా వ్యవసాయ వస్తువుల ధరల పతనం ఎక్కువగా మరియు ఎక్కువ కాలం కొనసాగింది.

అనేక కారకాల కలయిక వలన ఆర్థిక మాంద్యం ఏర్పడింది. యుద్ధానంతర ఆర్థిక వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో మనం ఇప్పటికే చూశాం. మొదటిది: వ్యవసాయ అధికోత్పత్తి ఒక సమస్యగానే కొనసాగుతూ ఉన్నది. వ్యవసాయరంగ ధరలు క్షీణించుట వలన ఈ పరిస్థితి బాగా దిగజారింది. ధరలు బాగా తగ్గాయి. వ్యవసాయ ఆదాయాలు క్షీణించాయి. రైతులు ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నించారు. మొత్తం మీద వారు తమ ఆదాయాన్ని సుస్థిరపరచుకోవడానికి పెద్ద మొత్తంలో ఉత్పత్తిని మార్కెట్లోకి తెచ్చారు. దీని వలన మార్కెట్లో ఉత్పత్తి అపరిమితంగా పెరిగి ధరలు మరింతగా పతనమయ్యాయి. కొనుగోలుదారులు లేక వ్యవసాయ ఉత్పత్తులు కుళ్ళి పాడైపోయాయి.

రెండవది – 1920 మధ్య దశకంలో అమెరికా చాలా దేశాలకు అప్పులు ఇవ్వడం ద్వారా పెట్టుబడులకు నిధులను సమకూర్చింది. పరిస్థితులు సజావుగా ఉన్నప్పుడు అమెరికాలో ఋణాల సేకరణ చాలా సులభంగా ఉండేది. పరిస్థితులు విషమిస్తున్నాయనే మొదటి సంకేతంతో ఋణదాతలు భయాందోళనకు లోనయ్యారు. 1928 మొదటి సగభాగంలో

**బాక్స్ 3**



చిత్రం 22 – 1936లో తీవ్ర ఆర్థిక మాంద్యం సమయంలో వ్యవసాయ శ్రామికుని వలస కుటుంబం నిరాశ్రయులై ఆకలితో అలమటిస్తున్న దృశ్యం. లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, ముద్రణ మరియు ఫోటోగ్రాఫ్ల విభాగం సౌజన్యంతో

చాలా సంవత్సరాల తరువాత, డొరోథియా లాంగే (ఈ ఛాయా చిత్రాన్ని తీసిన మహిళ) ఆకలితో ఉన్న తల్లితో మాట్లాడిన మాటలను గుర్తు చేసుకొంది.

"నేను ఆకలితో నిరాశగా ఉన్న తల్లిని చూసి అయస్కాంతం ఆకర్షించిన విధంగా దగ్గరకు వెళ్ళాను. నేను ఆమె పేరుని కాని గతాన్ని గాని అడగలేదు. తన వయస్సు 32 సంవత్సరాలని ఆమె చెప్పింది. తను, తన ఏడుగురు సంతానం దగ్గరలో ఉన్న పొలాల నుంచి మంచుకి గడ్డకట్టిన కూరగాయలు మరియు తన పిల్లలు చంపిన పక్షులను తింటూ జీవిస్తున్నట్లు చెప్పింది. అక్కడ ఆమె తన చుట్టూ పిల్లలతో కూర్చుంది. నా ఛాయాచిత్రాలు తనకు సహాయం చేసేలా ఉన్నాయని ఆమెకు అనిపించి నాకు సహాయం చేసింది.

– పాపులర్ ఫోటోగ్రఫీ, ఫిబ్రవరి, 1960 నుండి

overseas loans amounted to over $ 1 billion. A year later it was one quarter of that amount. Countries that depended crucially on US loans now faced an acute crisis.

The withdrawal of US loans affected much of the rest of the world, though in different ways. In Europe it led to the failure of some major banks and the collapse of currencies such as the British pound sterling. In Latin America and elsewhere it intensified the slump in agricultural and raw material prices. The US attempt to protect its economy in the depression by doubling import duties also dealt another severe blow to world trade.

The US was also the industrial country most severely affected by the depression. With the fall in prices and the prospect of a depression, US banks had also slashed domestic lending and called back loans. Farms could not sell their harvests, households were ruined, and businesses collapsed. Faced with falling incomes, many households in the US could not repay what they had borrowed, and were forced to give up their homes, cars and other consumer durables. The consumerist prosperity of the 1920s now disappeared in a puff of dust. As unemployment soared, people trudged long distances looking for any work they could find. Ultimately, the US banking system itself collapsed. Unable to recover investments, collect loans and repay depositors, thousands of banks went bankrupt and were forced to close. The numbers are phenomenal: by 1933 over 4,000 banks had closed and between 1929 and 1932 about 110, 000 companies had collapsed.

By 1935, a modest economic recovery was under way in most industrial countries. But the Great Depression's wider effects on society, politics and international relations, and on peoples' minds, proved more enduring.



***Fig. 23 – People lining up for unemployment benefits, US, photograph by Dorothea Lange, 1938.*** *Courtesy: Library of Congress, Prints and Photographs Division.*
*When an unemployment census showed 10 million people out of work, the local government in many US states began making small allowances to the unemployed. These long queues came to symbolise the poverty and unemployment of the depression years.*

### 3.5 India and the Great Depression

If we look at the impact of the depression on India we realise how integrated the global economy had become by the early twentieth century. The tremors of a crisis in one part of the world were quickly relayed to other parts, affecting lives, economies and societies worldwide.

In the nineteenth century, as you have seen, colonial India had become an exporter of agricultural goods and importer of manufactures. The depression immediately affected Indian trade. India's exports

అమెరికా విదేశీ ఋణాలు ఒక బిలియన్ డాలర్లకు చేరాయి. ఒక సంవత్సరం తర్వాత అది ఆ మొత్తంలో నాలుగవ వంతుకు తగ్గిపోయింది. అమెరికా ఋణాలపై ఆధారపడ్డ దేశాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి.

అమెరికా ఋణాల ఉపసంహరణ ప్రపంచంలోని చాలా దేశాలపై దుష్ప్రభావాన్ని చూపించింది. ఇది ఐరోపాలో కొన్ని పెద్ద బ్యాంకుల పతనానికి దారితీసింది. బ్రిటీష్ పౌండ్ స్టెర్లింగ్ వంటి కరెన్సీలు కూడా బాగా పతనమయ్యాయి. లాటిన్ అమెరికాలో, ఇతర ప్రదేశాలలో వ్యవసాయం, ముడిసరుకుల ధరలు క్షీణించడాన్ని ఇది తీవ్రతరం చేసింది. అమెరికా ఆర్థిక మాంద్యం నుంచి తన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి దిగుమతి సుంకాలను రెట్టింపు చేయుట ప్రపంచ వ్యాపారానికి దెబ్బగా పరిణమించింది.

పారిశ్రామిక దేశమైన అమెరికా మాంద్యం వలన తీవ్రంగా ప్రభావితమైంది. ధరల పతనం, మాంద్యాలను దృష్టిలో ఉంచుకొని అమెరికా బ్యాంకులు దేశీయ ఋణాలను తగ్గించాయి. ఇచ్చిన ఋణాలను వెనక్కి తీసుకొన్నాయి. వ్యవసాయ క్షేత్రాలు తమ పంటలను అమ్మలేకపోయాయి. కుటుంబాలు నాశనమయ్యాయి. వ్యాపారం కుప్పకూలిపోయింది. ఆదాయాల పతనంతో అమెరికాలో చాలా కుటుంబాలు తాము తెచ్చుకున్న అప్పును తిరిగి చెల్లించలేక బలవంతంగా తమ ఇళ్లను, కార్లను మరియు వినియోగ వస్తువులను వదిలివేయవలసి వచ్చింది. 1920 దశకంలో వినియోగదారుల సంపద అదృశ్యమైపోయింది. నిరుద్యోగం ఆకాశాన్నంటింది. ప్రజలు తాము చేయగలిగే పని కొరకు చాలా దూరాలు ప్రయాసతో నడిచి వెళ్లారు. అంతిమంగా అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ దానంతట అదే కుప్పకూలిపోయింది. పెట్టుబడులను పునరుద్ధరించలేక, ఋణాలను వసూలు చేయలేక, డిపాజిటర్లకు తిరిగి చెల్లించలేక వేలాది బ్యాంకులు దివాళా తీసి మూతపడాల్సి వచ్చింది. ఆ సంఖ్యలు అసాధారణమైనవి. 1933 నాటికి నాలుగువేల బ్యాంకులు మూత పడగా 1929 నుండి 1932ల మధ్య 1,10,000 కంపెనీలు పతనమయ్యాయి.

1935 నాటికి ఒక మాదిరి ఆర్థిక పునరుద్ధరణ చాలా పారిశ్రామిక దేశాలలో ప్రారంభమైంది. తీవ్ర ఆర్థిక మాంద్యం సమాజం, రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాలు, ప్రజల మనసులపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపింది.

### 3.5. భారతదేశం – గొప్ప ఆర్థికమాంద్యం

భారతదేశంపై మాంద్యం ప్రభావాన్ని ఒకసారి చూస్తే 20వ శతాబ్దం ప్రారంభం నాటికి ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఎలా అనుసంధానించబడిందో తెలుసుకోవచ్చు. ప్రపంచంలో ఒక ప్రాంతంలోని సంక్షోభాల ప్రకంపనలు చాలా త్వరగా ఇతర ప్రాంతాలకు ప్రాకాయి. ఇవి ప్రపంచ వ్యాప్తంగా జీవితాలపై, ఆర్థిక వ్యవస్థలపై, సమాజాలపై చెడు ప్రభావాలను కలుగజేశాయి.

19వ శతాబ్దంలో వలస పాలనలోని భారతదేశం వ్యవసాయ వస్తువులను ఎగుమతి చేసే దేశంగా మరియు తయారైన వస్తువులను దిగుమతి చేసుకొనే దేశంగా ఉండేదని మీకు తెలుసు. మాంద్యం భారతీయ వ్యాపారాన్ని వెంటనే దెబ్బతీసింది.



*చిత్రం 23 – అమెరికాలో నిరుద్యోగ ప్రయోజనాల కొరకు బారులు తీరుతున్న ప్రజలు. డొరోతీ లాంగేచే తీయబడిన ఛాయాచిత్రం, **1938.** (కాంగ్రెస్ గ్రంథాలయం ముద్రణ మరియు ఛాయాచిత్రాల విభాగం సౌజన్యంతో).*

పది లక్షల మంది ప్రజలు పనికి దూరంగా ఉన్నట్లు నిరుద్యోగ లెక్కలు తెలియజేయగా అమెరికాలోని చాలా రాష్ట్రాలలోని స్థానిక ప్రభుత్వాలు నిరుద్యోగులకు కొద్ది మొత్తాలలో భృతులను చెల్లించడం ప్రారంభించాయి. మాంద్యం ఏర్పడిన సంవత్సరాలలో పొడవాటి వరుసలు పేదరికాన్ని మరియు నిరుద్యోగితను సూచిస్తున్నాయి.

and imports nearly halved between 1928 and 1934. As international prices crashed, prices in India also plunged. Between 1928 and 1934, wheat prices in India fell by 50 per cent.

Peasants and farmers suffered more than urban dwellers. Though agricultural prices fell sharply, the colonial government refused to reduce revenue demands. Peasants producing for the world market were the worst hit.

Consider the jute producers of Bengal. They grew raw jute that was processed in factories for export in the form of gunny bags. But as gunny exports collapsed, the price of raw jute crashed more than 60 per cent. Peasants who borrowed in the hope of better times or to increase output in the hope of higher incomes faced ever lower prices, and fell deeper and deeper into debt. Thus the Bengal jute growers' lament:

> grow more jute, brothers, with the hope of greater cash.
> Costs and debts of jute will make your hopes get dashed.
> When you have spent all your money and got the crop off the ground,
> … traders, sitting at home, will pay only Rs 5 a maund.

Across India, peasants' indebtedness increased. They used up their savings, mortgaged lands, and sold whatever jewellery and precious metals they had to meet their expenses. In these depression years, India became an exporter of precious metals, notably gold. The famous economist John Maynard Keynes thought that Indian gold exports promoted global economic recovery. They certainly helped speed up Britain's recovery, but did little for the Indian peasant. Rural India was thus seething with unrest when Mahatma Gandhi launched the civil disobedience movement at the height of the depression in 1931.

## Discuss

Who profits from jute cultivation according to the jute growers' lament? Explain.

The depression proved less grim for urban India. Because of falling prices, those with fixed incomes – say town-dwelling landowners who received rents and middle-class salaried employees – now found themselves better off. Everything cost less. Industrial investment also grew as the government extended tariff protection to industries, under the pressure of nationalist opinion.

1928–1934ల మధ్య కాలంలో భారతీయ ఎగుమతులు, దిగుమతులు దాదాపుగా సగానికి పడిపోయాయి. అంతర్జాతీయ ధరలు అట్టడుగు స్థాయికి పతనం కాగా భారతదేశంలో కూడా ధరలు దిగజారాయి. 1928–1934ల మధ్య భారతదేశంలో గోధుమల ధరలు 50 శాతానికి పడిపోయాయి.

రైతులు, వ్యవసాయదారులు పట్టణ వాసుల కంటే ఎక్కువగా నష్టపోయారు. వ్యవసాయ ధరలు చాలా తీవ్రంగా పడిపోయినప్పటికీ వలసవాద ప్రభుత్వం భూమిశిస్తు బకాయిలను తగ్గించడానికి నిరాకరించింది. ప్రపంచ మార్కెట్ కొరకు ఉత్పత్తి చేసే రైతులు చాలా దారుణంగా దెబ్బతిన్నారు.

బెంగాల్‌కు చెందిన జనపనార ఉత్పత్తిదారులను పరిశీలించండి. వారు జనపనారను పండించి ఫ్యాక్టరీలలో జనపనారను సంచుల రూపంలో తయారుచేసి ఎగుమతి కొరకు సిద్ధంగా ఉంచేవారు. అయితే జనపనార సంచుల ఎగుమతులు పడిపోవడం వల్ల ముడి జనపనార ధర 60 శాతం క్షీణించింది. మంచి రోజులు వస్తాయని భావించిన రైతులు అధిక ఆదాయాల కోసం తమ ఉత్పత్తిని పెంచారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనంత తక్కువ ధరలు లభించడం వలన వారు మరింత తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయారు. బెంగాల్‌లో జనపనార పండించేవారి బాధ కింది విధంగా ఉండేది:

> "సహోదరులారా! ఎక్కువ డబ్బు ఆశతో మరింత జనపనారను పండించండి. జనపనార ఖర్చులు మరియు అప్పులు మీ ఆశలను అంతం చేస్తాయి. మీరు మీ డబ్బు మొత్తాన్ని ఖర్చు చేసి పంటను భూమి నుండి తీసుకుంటూ ఉండగా వ్యాపారులు ఇంట్లో కూర్చొని ఒక మాండ్‌కు (37 కేజీలు) కేవలం ఐదు రూపాయలు మాత్రమే చెల్లిస్తారు."

భారతదేశమంతటా రైతుల ఋణభారం పెరిగింది. వారు పొదుపు చేసిన డబ్బునంతా ఖర్చు చేశారు. భూములను తనఖా పెట్టారు. ఆభరణాలను, విలువైన లోహాలను తమ ఖర్చుల కోసం అమ్ముకున్నారు. భారతదేశం విలువైన లోహాలను, ప్రముఖంగా బంగారాన్ని ఎగుమతి చేసే దేశమైనది. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త అయిన జాన్ మేనార్డ్ కీన్స్ భారత బంగారు ఎగుమతులు ప్రపంచ ఆర్థిక పునరుద్ధరణకు ఊతమిచ్చాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. నిజానికి అవి బ్రిటన్ పునరుద్ధరణను వేగవంతం చేశాయి. కానీ భారతీయ రైతుకు మాత్రం ఒరిగిందేమీ లేదు. మహాత్మాగాంధీ 1931లో శాసనోల్లంఘన ఉద్యమాన్ని నడుపుతున్నప్పుడు మాంద్యం పతాక స్థాయిలో ఉండి గ్రామీణ భారతదేశం అశాంతితో అట్టుడుకుతోంది.

పట్టణ ప్రాంతానికి మాంద్యం తక్కువ నష్టాన్ని కలిగించింది. స్థిర ఆదాయం గల, కౌలును తీసుకొనే పట్టణ వాసులైన భూస్వాములు మరియు జీతాలు తీసుకొనే మధ్య తరగతి ఉద్యోగులు ధరలు తగ్గతూ ఉండడం వల్ల మెరుగైన జీవనాన్ని గడిపేవారు. ప్రతి ఒక్క వస్తువు ధర తగ్గింది. జాతీయవాదుల ఒత్తిడి మేరకు పరిశ్రమలకు సుంకాల రక్షణ కల్పించినందున పారిశ్రామిక పెట్టుబడి పెరిగింది.

### చర్చించండి

జనపనార పండించే వారి అభిప్రాయం ప్రకారం జనపనార వ్యవసాయం నుండి ఎవరు లబ్ది పొందారు? వివరించుము.

# 4 Rebuilding a World Economy: The Post-war Era

The Second World War broke out a mere two decades after the end of the First World War. It was fought between the Axis powers (mainly Nazi Germany, Japan and Italy) and the Allies (Britain, France, the Soviet Union and the US). It was a war waged for six years on many fronts, in many places, over land, on sea, in the air.



*Fig. 24 – German forces attack Russia, July 1941.*
*Hitler's attempt to invade Russia was a turning point in the war.*

Once again death and destruction was enormous. At least 60 million people, or about 3 per cent of the world's 1939 population, are believed to have been killed, directly or indirectly, as a result of the war. Millions more were injured.

Unlike in earlier wars, most of these deaths took place outside the battlefields. Many more civilians than soldiers died from war-related causes. Vast parts of Europe and Asia were devastated, and several cities were destroyed by aerial bombardment or relentless artillery attacks. The war caused an immense amount of economic devastation and social disruption. Reconstruction promised to be long and difficult.

Two crucial influences shaped post-war reconstruction. The first was the US's emergence as the dominant economic, political and military power in the Western world. The second was the dominance of the Soviet Union. It had made huge sacrifices to defeat Nazi Germany, and transformed itself from a backward agricultural country into a world power during the very years when the capitalist world was trapped in the Great Depression.



*Fig. 25 – Stalingrad in Soviet Russia devastated by the war.*

### 4.1 Post-war Settlement and the Bretton Woods Institutions

Economists and politicians drew two key lessons from inter-war economic experiences. First, an industrial society based on mass production cannot be sustained without mass consumption. But to ensure mass consumption, there was a need for high and stable incomes. Incomes could not be stable if employment was unstable. Thus stable incomes also required steady, full employment.

But markets alone could not guarantee full employment. Therefore governments would have to step in to minimise

# 4 యుద్ధానంతర యుగం – ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం

మొదటి ప్రపంచయుద్ధం ముగిసిన తర్వాత రెండు దశాబ్దాలకే రెండో ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. అది అక్ష రాజ్యాలైన నాజీ జర్మనీ, జపాన్, ఇటలీ మరియు మిత్ర రాజ్యాలైన బ్రిటన్, ఫ్రాన్స్, సోవియట్ రష్యా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల మధ్య జరిగింది. ఆ యుద్ధం అనేక రంగాలలో, అనేక చోట్ల, భూమి మీద, సముద్రం మీద, గాలిలో దాదాపు 6 సంవత్సరాల పాటు జరిగింది.

మరోసారి మరణాలు, విధ్వంసం అత్యంత భారీ స్థాయిలో జరిగాయి. కనీసం 60 లక్షల మంది ప్రజలు అనగా 1939 నాటి ప్రపంచ జనాభాలో మూడు శాతం యుద్ధం వలన ప్రత్యక్షంగా లేక పరోక్షంగా మరణించారు. మిలియన్ల మంది గాయపడ్డారు.



చిత్రం **24 – 1941**లో జర్మనీ సైన్యం రష్యాపై దాడి చేసిన దృశ్యం. రష్యాపై దండయాత్ర చేయడానికి హిట్లర్ చేసిన ప్రయత్నం యుద్ధంలో ఒక కీలకమైన మలుపు.

అంతకు ముందు జరిగిన యుద్ధాల లాగా కాకుండా అత్యధిక మరణాలు యుద్ధ క్షేత్రాల బయట జరిగాయి. యుద్ధ సంబంధ కారణాల వలన సైనికుల కంటే ఎక్కువ మంది పౌరులు చనిపోయారు. ఐరోపా, ఆసియాలలోని ఎక్కువ భాగాలలో విధ్వంసం జరిగింది. ఆకాశం నుంచి బాంబులు వేయడం ద్వారా లేదా తీవ్రమైన యుద్ధ ఫిరంగుల దాడుల వలన చాలా నగరాలు విధ్వంసానికి గురి అయ్యాయి. యుద్ధం భారీ స్థాయిలో ఆర్థిక విధ్వంసానికి, సామాజిక అశాంతికి కారణమైంది. యుద్ధానంతరం అగ్రదేశాలు వాగ్దానం చేసిన పునర్నిర్మాణం చాలా కష్టంగా మరియు సుదీర్ఘకాలం పట్టేలా ఉంది.

రెండు ముఖ్యమైన శక్తులు యుద్ధం తర్వాత ప్రపంచ పునర్నిర్మాణానికి ఒక రూపాన్ని తీసుకొచ్చాయి. మొదటిది పశ్చిమ ప్రపంచంలో అమెరికా ఒక ప్రబల ఆర్థిక, రాజకీయ, సైనికశక్తిగా ఆవిర్భవించింది. రెండవది సోవియట్ యూనియన్ యొక్క ఆధిపత్యం. నాజీ జర్మనీని ఓడించడానికి రష్యా పెద్ద త్యాగాలు చేసింది. పెట్టుబడిదారీ దేశాలన్నీ గొప్ప ఆర్థిక మాంద్యంలో చిక్కుకొని విలవిలలాడుతున్నప్పుడు రష్యా తనంతట తానుగా వెనుకబడిన వ్యవసాయదేశం నుంచి ప్రపంచ శక్తిగా రూపాంతరం చెందింది.



చిత్రం **25** – యుద్ధం వలన ధ్వంసం అయిన సోవియట్ రష్యాలోని స్టాలిన్‌గ్రాడ్ నగరం.

## 4.1. యుద్ధానంతర పరిష్కారం మరియు బ్రెట్టన్ ఉడ్స్ సంస్థలు

యుద్ధాల మధ్య కాలంలో జరిగిన ఆర్థిక పరిణామాల నుంచి ఆర్థిక శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు రెండు కీలకమైన పాఠాలు నేర్చుకున్నారు. అందులో మొదటిది అధిక వినియోగం లేకుండా కేవలం అధిక ఉత్పత్తి మీద ఆధారపడిన పారిశ్రామిక సమాజం మనుగడ సాగించలేదు. అధిక వినియోగం జరగాలంటే ప్రజలకు అధిక, స్థిరమైన ఆదాయాలు ఉండాలి. ఉద్యోగాలు స్థిరంగా లేకపోతే ఆదాయాలు స్థిరంగా ఉండవు. ఈ విధంగా స్థిరమైన ఆదాయం కావాలంటే ఒక క్రమబద్ధమైన సంపూర్ణ ఉద్యోగిత అవసరం.

అయితే మార్కెట్లు మాత్రమే సంపూర్ణ ఉద్యోగితను సాధిస్తాయనే ఖచ్చితమైన నమ్మకం ఏదీలేదు. అందుకనే ధరల హెచ్చుతగ్గులను కనిష్ట స్థాయికి తీసుకొని రావడానికి

fluctuations of price, output and employment. Economic stability could be ensured only through the intervention of the government.

The second lesson related to a country's economic links with the outside world. The goal of full employment could only be achieved if governments had power to control flows of goods, capital and labour.

Thus in brief, the main aim of the post-war international economic system was to preserve economic stability and full employment in the industrial world. Its framework was agreed upon at the United Nations Monetary and Financial Conference held in July 1944 at Bretton Woods in New Hampshire, USA.



***Fig. 26 – Mount Washington Hotel situated in Bretton Woods, US.***
*This is the place where the famous conference was held.*

The Bretton Woods conference established the International Monetary Fund (IMF) to deal with external surpluses and deficits of its member nations. The International Bank for Reconstruction and Development (popularly known as the World Bank) was set up to finance post-war reconstruction. The IMF and the World Bank are referred to as the Bretton Woods institutions or sometimes the Bretton Woods twins. The post-war international economic system is also often described as the Bretton Woods system.

The IMF and the World Bank commenced financial operations in 1947. Decision-making in these institutions is controlled by the Western industrial powers. The US has an effective right of veto over key IMF and World Bank decisions.

The international monetary system is the system linking national currencies and monetary system. The Bretton Woods system was based on fixed exchange rates. In this system, national currencies, for example the Indian rupee, were pegged to the dollar at a fixed exchange rate. The dollar itself was anchored to gold at a fixed price of $35 per ounce of gold.

### Discuss

Briefly summarise the two lessons learnt by economists and politicians from the inter-war economic experience?

### 4.2 The Early Post-war Years

The Bretton Woods system inaugurated an era of unprecedented growth of trade and incomes for the Western industrial nations and Japan. World trade grew annually at over 8 per cent between 1950 and 1970 and incomes at nearly 5 per cent. The growth was also mostly stable, without large fluctuations. For much of this period the unemployment rate, for example, averaged less than 5 per cent in most industrial countries.

ఉత్పత్తిని, ఉద్యోగ అవకాశాలను నియంత్రించడానికి ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రభుత్వ జోక్యం ద్వారానే ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చు.

బయట ప్రపంచంతో దేశం యొక్క ఆర్థిక సంబంధాలకు సంబంధించినది రెండవ పాఠం. వస్తువులు, మూలధనం మరియు శ్రామికుల ప్రవాహాలపై ప్రభుత్వం నియంత్రణ కలిగి ఉన్నప్పుడే సంపూర్ణ ఉద్యోగిత అనే లక్ష్యం సాధ్యమవుతుంది.


చిత్రం 26 – అమెరికాలోని బ్రెట్టన్ ఉడ్స్‌లో మౌంట్ వాషింగ్టన్ హోటల్.
ఇదే ప్రసిద్ధ సమావేశం జరిగిన స్థలం.

ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడి పారిశ్రామికరంగంలో సంపూర్ణ ఉద్యోగిత సాధించడం పారిశ్రామిక ప్రపంచంలో యుద్ధానంతర అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దాని యొక్క నమూనా రూపాన్ని 1944 జూలైలో అమెరికాలోని న్యూ హేంప్‌షైర్‌లోని బ్రెట్టన్ ఉడ్స్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి ద్రవ్య మరియు ఆర్థిక సమావేశంలో ఆమోదించడం జరిగింది.

బ్రెట్టన్ ఉడ్స్ సమావేశం తన సభ్య దేశాల విదేశీ మిగులు మరియు లోటులను సరిదిద్దడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధిని (IMF) ఏర్పాటు చేసింది. యుద్ధానంతర పునర్నిర్మాణానికి నిధులు సమకూర్చుటకు అంతర్జాతీయ పునర్నిర్మాణ అభివృద్ధి బ్యాంకు (ప్రపంచ బ్యాంకుగా పేరు పొందినది) ఏర్పాటు చేయబడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎమ్.యఫ్) మరియు ప్రపంచ బ్యాంకు కొన్నిసార్లు బ్రెట్టన్ ఉడ్స్ కవలలుగా పిలవబడుతున్నాయి. యుద్ధానంతర అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను తరచుగా బ్రెట్టన్ ఉడ్స్ వ్యవస్థగా వర్ణిస్తారు.

1947లో అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచబ్యాంకులు తమ ఆర్థిక కార్యకలాపాలను ప్రారంభించాయి. ఈ సంస్థలలో నిర్ణయాలు తీసుకునే అధికారం పశ్చిమ పారిశ్రామిక దేశాల నియంత్రణలో ఉండేది. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు తీసుకొనే నిర్ణయాలను ప్రభావితం చేసే వీటో అధికారం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఉంది.

అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ అనగా జాతీయ కరెన్సీలను, ద్రవ్య సంస్థలను అనుసంధానం చేసే వ్యవస్థ. బ్రెట్టన్ ఉడ్స్ వ్యవస్థ స్థిరమైన మార్పిడి రేట్లపై ఆధారపడింది. ఈ వ్యవస్థలో జాతీయ కరెన్సీలు డాలర్‌తో ఒక స్థిరమైన మార్పిడీ రేటుతో నిర్ధారించబడి ఉన్నాయి. ఉదాహరణ : భారతీయ రూపాయి డాలర్ ధర కూడా బంగారానికి ముడిపెట్టబడింది. ఒక ఔన్స్ బంగారం ధర 35 డాలర్లుగా నిర్ధారించబడింది.

## చర్చించండి

రెండు యుద్ధాల మధ్య కాలంలో ఆర్థిక అనుభవాల నుంచి రాజకీయ నాయకులు మరియు ఆర్థిక వేత్తలు నేర్చుకొన్న పాఠాలను క్లుప్తంగా వివరించండి.

### 4.2. యుద్ధానంతర తొలి సంవత్సరాలు

బ్రెట్టన్ ఉడ్స్ వ్యవస్థ వల్ల పాశ్చాత్య పారిశ్రామిక దేశాలు, జపాన్‌లలో కనీవినీ ఎరుగని వ్యాపార, ఆదాయాల వృద్ధి ప్రారంభమైంది. 1950–1970 మధ్యలో ప్రపంచ వ్యాపారం సంవత్సరానికి 8 శాతం చొప్పున, ఆదాయాలు 5 శాతం చొప్పున వృద్ధి చెందాయి. వృద్ధి ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరంగా ఉంటూ వచ్చింది. ఈ కాల వ్యవధిలో, నిరుద్యోగిత రేటు ఎక్కువ కాలం పాటు అత్యధిక పారిశ్రామిక దేశాలలో సగటున 5 శాతం కంటే తక్కువగా ఉండేది.

These decades also saw the worldwide spread of technology and enterprise. Developing countries were in a hurry to catch up with the advanced industrial countries. Therefore, they invested vast amounts of capital, importing industrial plant and equipment featuring modern technology.

### 4.3 Decolonisation and Independence

When the Second World War ended, large parts of the world were still under European colonial rule. Over the next two decades most colonies in Asia and Africa emerged as free, independent nations. They were, however, overburdened by poverty and a lack of resources, and their economies and societies were handicapped by long periods of colonial rule.

The IMF and the World Bank were designed to meet the financial needs of the industrial countries. They were not equipped to cope with the challenge of poverty and lack of development in the former colonies. But as Europe and Japan rapidly rebuilt their economies, they grew less dependent on the IMF and the World Bank. Thus from the late 1950s the Bretton Woods institutions began to shift their attention more towards developing countries.

As colonies, many of the less developed regions of the world had been part of Western empires. Now, ironically, as newly independent countries facing urgent pressures to lift their populations out of poverty, they came under the guidance of international agencies dominated by the former colonial powers. Even after many years of decolonisation, the former colonial powers still controlled vital resources such as minerals and land in many of their former colonies.

Large corporations of other powerful countries, for example the US, also often managed to secure rights to exploit developing countries' natural resources very cheaply.

At the same time, most developing countries did not benefit from the fast growth the Western economies experienced in the 1950s and 1960s. Therefore they organised themselves as a group – the Group of 77 (or G-77) – to demand a new international economic order (NIEO). By the NIEO they meant a system that would give them real control over their natural resources, more development assistance, fairer prices for raw materials, and better access for their manufactured goods in developed countries' markets.

*Box 4*

**What are MNCs?**

Multinational corporations (MNCs) are large companies that operate in several countries at the same time. The first MNCs were established in the 1920s. Many more came up in the 1950s and 1960s as US businesses expanded worldwide and Western Europe and Japan also recovered to become powerful industrial economies. The worldwide spread of MNCs was a notable feature of the 1950s and 1960s. This was partly because high import **tariffs** imposed by different governments forced MNCs to locate their manufacturing operations and become 'domestic producers' in as many countries as possible.

**New words**

Tariff – Tax imposed on a country's imports from the rest of the world. Tariffs are levied at the point of entry, i.e., at the border or the airport.

ఈ దశాబ్దాలలో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం మరియు పారిశ్రామిక సంస్థలు విస్తరించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు పారిశ్రామికంగా ముందున్న దేశాల స్థాయికి చేరుకోవడానికి తొందరపడ్డాయి. దీని వలన అవి భారీ మొత్తాలలో పెట్టుబడి పెట్టి పారిశ్రామిక కర్మాగారాలను మరియు ఆధునిక సాంకేతికత కలిగిన పరికరాలను దిగుమతి చేసుకొన్నాయి.

## 4.3. వలసల విముక్తి మరియు స్వాతంత్ర్యం

రెండో ప్రపంచయుద్ధం ముగిసే సరికి ప్రపంచంలో చాలా భాగాలు ఐరోపా వారి వలస పాలన క్రింద ఉండేవి. తదుపరి రెండు దశాబ్దాలలో ఆసియా, ఆఫ్రికాలలో చాలా వలసలు స్వేచ్ఛను పొంది స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. అలాంటి దేశాలన్నీ పేదరికంతో సతమతమవడం, వసతులు లేకపోవడం, సుదీర్ఘకాలం పాటు వలస పాలనలో ఉండడం అనే కారణాల వల్ల ఆర్థిక వ్యవస్థలు మరియు సమాజాలు కుంటుపడ్డాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచబ్యాంకు పారిశ్రామిక దేశాల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేయబడ్డాయి. అవి ఒకప్పటి వలస ప్రాంతాల పేదరికాన్ని, అభివృద్ధి లేమిని నిరోధించుటకు తగినంత సన్నద్ధంగా లేవు. అయితే శరవేగంగా తమ ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్మించుకున్న జపాన్, ఐరోపాలు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకుపై తక్కువ ఆధారపడేలా ఎదిగాయి. ఈ విధంగా 1950 దశాబ్దపు చివరిలో బ్రెట్టన్ ఉడ్స్ సంస్థలు తమ దృష్టిని అభివృద్ధి చెందుతున్న దేశాలవైపు మరల్చడం జరిగినది.

ప్రపంచంలో తక్కువగా అభివృద్ధి చెందిన వలస ప్రాంతాలు అన్నీ పశ్చిమ సామ్రాజ్యాలలోని భాగాలుగా ఉండేవి.ఇప్పుడు క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నీ తమ జనాభాను పేదరికం నుంచి వెంటనే బయటపడేయాలనే ఒత్తిడిలో, వలసవాద శక్తుల ఆధిపత్యం గల అంతర్జాతీయ సంస్థల మార్గదర్శకత్వంలోకి వచ్చాయి. వలసలు విముక్తి పొందిన చాలా సంవత్సరాల తర్వాత కూడా ఒకప్పటి వలసవాద శక్తులు తమ పూర్వపు వలసలలోని ఖనిజాలు, భూమి వంటి వనరులను నియంత్రిస్తూనే ఉన్నాయి.

అమెరికా లాంటి ఇతర శక్తివంతమైన దేశాలలోని పెద్ద సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని సహజ వనరులను బలవంతంగా లాక్కొనే హక్కులను కారుచౌకగా పొందగలిగాయి.

అదే సమయంలో 1950–1960ల మధ్య కాలంలో పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థల వేగ వంతమైన పెరుగుదల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రయోజనాన్ని పొందలేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకు తాముగా G - 77 పేరుతో సమూహంగా ఏర్పడి నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (NIEO) కావాలని డిమాండ్ చేశాయి. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ అనగా తమ దేశాలలోని సహజ వనరులపై తమకు నిజమైన నియంత్రణ, ఎక్కువ అభివృద్ధికి ఇతోధికంగా సహాయం, ముడి సరుకులకు న్యాయమైన ధరలు మరియు అభివృద్ధి చెందిన దేశాలలోని మార్కెట్లలో తమ దేశాలలో తయారైన వస్తువులకు మెరుగైన అవకాశాలు కల్పించడం అని అర్థం.

*బాక్స్ 4*

**బహుళ జాతి సంస్థలు అనగానేమి?**

ఒకే సమయంలో వేర్వేరు దేశాలలో కార్యకలాపాలు నిర్వహించే పెద్ద కంపెనీలను బహుళ జాతి సంస్థలు (MNCs) అంటారు. బహుళ జాతి సంస్థలను మొదట 1920లో స్థాపించారు. అమెరికా వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం, పశ్చిమ ఐరోపా మరియు జపాన్ కోలుకుని శక్తివంతమైన పారిశ్రామిక దేశాలు కావడంతో 1950–1960 దశకాలలో చాలా బహుళ జాతి సంస్థలు పుట్టుకొచ్చాయి. బహుళ జాతి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించటం 1950–1960 దశకాల్లో జరిగిన చెప్పుకోదగిన పరిణామం. వివిధ ప్రభుత్వాలు అధిక దిగుమతి సుంకాలు విధించుట వలన బహుళజాతి సంస్థలు, తమ తయారీ కార్యకలాపాలను వీలైనన్ని ఎక్కువ దేశాలలో నిర్వహించాయి. ఈ విధంగా అవి ఆయా దేశాలలో 'దేశీయ ఉత్పత్తిదారులుగా' మారాయి.

**క్రొత్త పదాలు**

సుంకం :- మిగిలిన ప్రపంచ దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువుల మీద ఒక దేశం విధించే పన్ను. సుంకాలు ప్రవేశించే ప్రదేశం అనగా సరిహద్దు లేదా విమానాశ్రయం దగ్గర విధించేవారు.

### 4.4 End of Bretton Woods and the Beginning of 'Globalisation'

Despite years of stable and rapid growth, not all was well in this post-war world. From the 1960s the rising costs of its overseas involvements weakened the US's finances and competitive strength. The US dollar now no longer commanded confidence as the world's principal currency. It could not maintain its value in relation to gold. This eventually led to the collapse of the system of **fixed exchange rates** and the introduction of a system of **floating exchange rates**.

From the mid-1970s the international financial system also changed in important ways. Earlier, developing countries could turn to international institutions for loans and development assistance. But now they were forced to borrow from Western commercial banks and private lending institutions. This led to periodic debt crises in the developing world, and lower incomes and increased poverty, especially in Africa and Latin America.

The industrial world was also hit by unemployment that began rising from the mid-1970s and remained high until the early 1990s. From the late 1970s MNCs also began to shift production operations to low-wage Asian countries.

China had been cut off from the post-war world economy since its revolution in 1949. But new economic policies in China and the collapse of the Soviet Union and Soviet-style communism in Eastern Europe brought many countries back into the fold of the world economy.

Wages were relatively low in countries like China. Thus they became attractive destinations for investment by foreign MNCs competing to capture world markets. Have you noticed that most of the TVs, mobile phones, and toys we see in the shops seem to be made in China? This is because of the low-cost structure of the Chinese economy, most importantly its low wages.

The relocation of industry to low-wage countries stimulated world trade and capital flows. In the last two decades the world's economic geography has been transformed as countries such as India, China and Brazil have undergone rapid economic transformation.

**New words**

Exchange rates – They link national currencies for purposes of international trade. There are broadly two kinds of exchange rates: fixed exchange rate and floating exchange rate

Fixed exchange rates – When exchange rates are fixed and governments intervene to prevent movements in them

Flexible or floating exchange rates – These rates fluctuate depending on demand and supply of currencies in foreign exchange markets, in principle without interference by governments

## 4.4 బ్రెట్టన్ ఉడ్స్ అంతం మరియు 'ప్రపంచీకరణ' ప్రారంభం

స్థిరమైన, వేగవంతమైన వృద్ధిరేటు గల సంవత్సరాలు ఉన్నప్పటికీ యుద్ధానంతర ప్రపంచం అంత బాగాలేదు. విదేశీ వ్యాపారంలో ఖర్చులు పెరగడం వలన 1960ల నుంచి అమెరికాకు నిధులు సమకూర్చేతత్వం, పోటీపడే శక్తి బలహీన పడింది. US డాలర్ ఇప్పుడు ప్రపంచంలో ప్రధాన కరెన్సీగా ఆధిపత్యాన్ని చలాయించడం లేదు.ఇది బంగారంతో పోలిస్తే తన విలువను నిలుపుకోలేక పోయింది. ఇది స్థిర మార్పిడి రేట్ల విధానం పతనానికీ, అస్థిర మార్పిడి రేటు విధానం ప్రవేశపెట్టడానికి దారితీసింది.

1970ల మధ్య కాలం నుండి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో కూడా ముఖ్యమైన మార్పులు సంభవించాయి. అంతకు ముందు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఋణాలు మరియు అభివృద్ధి సహాయం కోసం అంతర్జాతీయ ద్రవ్య సంస్థల వద్దకు వెళ్ళేవి. అయితే ఇప్పుడు వారు పాశ్చాత్య వాణిజ్య బ్యాంకులు, ఋణాలిచ్చే ప్రైవేట్ సంస్థల నుంచి అప్పు తెచ్చుకోవలసి వచ్చింది. అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ఇది కాలానుగత ఋణ సంక్షోభానికి దారితీసింది. దీనివల్ల ఆదాయాలు తగ్గిపోయి పేదరికం పెరిగింది. ఈ పరిణామం ఎక్కువగా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో సంభవించింది.

పారిశ్రామిక ప్రపంచం కూడా నిరుద్యోగానికి గురయ్యింది. అది 1970 దశకం మధ్య భాగం నుంచి పెరుగుతూ 1990 దశకం ప్రారంభం వరకు కొనసాగుతూ ఉంది. 1970 దశకం చివరి కాలంలో బహుళ జాతి సంస్థలు తమ ఉత్పత్తి కార్యకలాపాలను తక్కువ వేతనాలకు పనిచేసే ఆసియా దేశాలకు తరలించడం ప్రారంభమైనది.

1949లో చైనాలో విప్లవం జరిగినప్పటి నుండి యుద్ధానంతర ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో ఆ దేశానికి పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అయితే చైనాలో కొత్త ఆర్థిక విధానాలు, సోవియట్ యూనియన్ మరియు తూర్పు ఐరోపాలో సోవియట్ తరహా కమ్యూనిజం పతనం కావడంతో చాలా దేశాలు మరలా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములయ్యాయి.

చైనా వంటి దేశాలలో వేతనాలు సాపేక్షంగా తక్కువ. ప్రపంచ మార్కెట్‌ని చేజిక్కించుకోవడానికి పోటీపడే విదేశీ బహుళ జాతి సంస్థల పెట్టుబడులకు అలాంటి దేశాలు ఆకర్షణీయ గమ్యస్థానాలయ్యాయి. దుకాణాలలో ఉండే టెలివిజన్‌లు, మొబైల్ ఫోన్లు, బొమ్మలు చైనాలోనే తయారైనవనే విషయాన్ని నీవు గమనించావా? చైనా ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన తక్కువ వ్యయ వ్యవస్థ ప్రధానంగా తక్కువ వేతనాల వలన సాధ్యమైనది.

తక్కువ వేతనాలు గల దేశాలకు పరిశ్రమలను తరలించడం ప్రపంచ వాణిజ్యాన్నీ, మూలధన ప్రవాహాన్నీ ప్రోత్సహించింది. ఇండియా, చైనా, బ్రెజిల్ వంటి దేశాలలో చోటు చేసుకున్న సత్వర ఆర్థిక మార్పుల కారణంగా, గడచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక భౌగోళిక స్వరూపం పూర్తిగా మారిపోయింది.

### క్రొత్త పదాలు

మార్పిడి రేట్లు – అవి అంతర్జాతీయ వ్యాపార అవసరాల కొరకు జాతీయ కరెన్సీలను అనుసంధానం చేస్తాయి. మార్పిడి రేట్లు స్థూలంగా రెండు రకాలు 1) స్థిర మార్పిడి రేట్లు 2) అస్థిర మార్పిడి రేట్లు

స్థిర మార్పిడి రేట్లు – మార్పిడి రేట్లు స్థిరంగా ఉండి వాటిలో మార్పులు రాకుండా చేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవడం.

అస్థిర మార్పిడి రేట్లు – విదేశీ మారకపు మార్కెట్లో కరెన్సీలకు ఉన్న గిరాకీ మరియు సప్లైలను బట్టి ఈ రేట్లు హెచ్చుతగ్గులకు లోనవుతూ ఉంటాయి. సూత్రప్రాయంగా ప్రభుత్వాల జోక్యం లేకుండా ఉంటుంది.

## Write in brief

1. Give two examples of different types of global exchanges which took place before the seventeenth century, choosing one example from Asia and one from the Americas.
2. Explain how the global transfer of disease in the pre-modern world helped in the colonisation of the Americas.
3. Write a note to explain the effects of the following:
   a) The British government's decision to abolish the Corn Laws.
   b) The coming of rinderpest to Africa.
   c) The death of men of working-age in Europe because of the World War.
   d) The Great Depression on the Indian economy.
   e) The decision of MNCs to relocate production to Asian countries.
4. Give two examples from history to show the impact of technology on food availability.
5. What is meant by the Bretton Woods Agreement?

Write in brief

## Discuss

6. Imagine that you are an indentured Indian labourer in the Caribbean. Drawing from the details in this chapter, write a letter to your family describing your life and feelings.
7. Explain the three types of movements or flows within international economic exchange. Find one example of each type of flow which involved India and Indians, and write a short account of it.
8. Explain the causes of the Great Depression.
9. Explain what is referred to as the G-77 countries. In what ways can G-77 be seen as a reaction to the activities of the Bretton Woods twins?

Discuss

## Project

Find out more about gold and diamond mining in South Africa in the nineteenth century. Who controlled the gold and diamond companies? Who were the miners and what were their lives like?

Project

## క్లుప్తంగా వ్రాయండి

1. 17వ శతాబ్దానికి ముందు జరిగిన వివిధ ప్రపంచ మార్పిడులకు సంబంధించిన రెండు ఉదాహరణలు- ఒకటి ఆసియా నుండి మరొకటి అమెరికాల నుండి ఇవ్వండి.
2. పూర్వ అధునిక ప్రపంచంలో వ్యాధి యొక్క ప్రపంచ బదిలీ అమెరికాల వలసీకరణకు ఎలా సహాయపడిందో వివరించండి.
3. ఈ క్రింది వాని యొక్క ఫలితాలపై ఒక వ్యాఖ్య వ్రాయుము.
   ఎ) మొక్కజొన్న చట్టాలను రద్దు చేయాలని బ్రిటీష్ ప్రభుత్వ నిర్ణయం.
   బి) ఆఫ్రికాకు రిండర్ పెస్ట్ అనే పశువుల వ్యాధి రాక.
   సి) ప్రపంచయుద్ధం వలన ఐరోపాలో పనిచేసే వయసు గల పురుషులు మరణించుట.
   డి) భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఆర్థిక మాంద్యం ప్రభావం.
   ఇ) బహుళ జాతి సంస్థలు తమ ఉత్పత్తిని ఆసియా దేశాలకు తరలించాలనే నిర్ణయం.
4. ఆహార లభ్యతపై సాంకేతిక పరిజ్ఞాన ప్రభావాన్ని తెలియజేయడానికి రెండు ఉదాహరణలు ఇవ్వండి.
5. బ్రెట్టన్ ఉడ్స్ ఒప్పందం అనగానేమి?

క్లుప్తంగా వ్రాయండి

## చర్చించండి

6. కరేబియన్ దేశాలలో నీవు ఒక ఒప్పంద కార్మికునిగా ఊహించుకో. ఈ అధ్యాయంలో ఇవ్వబడిన వివరాల ఆధారంగా నీ జీవితం, మనోభావాల గురించి మీ కుటుంబానికి లేఖ రాయండి.
7. అంతర్జాతీయ ఆర్థిక మారకంలో మూడు రకాల ప్రవాహాలను వివరించండి. భారతదేశంలో మరియు భారతీయులతో ముడిపడి ఉన్న ప్రతి ప్రవాహానికి ఒక ఉదాహరణ ఇచ్చి దాని గురించి ఒక లఘు వ్యాఖ్య రాయండి.
8. తీవ్ర ఆర్థిక మాంద్యానికి కారణాలు వివరించండి.
9. G - 77 దేశాలు అనగానేమి? వివరించుము. బ్రెట్టన్ ఉడ్స్ కవలల కార్యకలాపాలకు G-77ను ఒక ప్రతిచర్యగా ఏఏ విధాలుగా చూడవచ్చు?

చర్చించండి

## ప్రాజెక్టుపని

19వ శతాబ్దంలో దక్షిణాఫ్రికాలో జరిగిన బంగారం, వజ్రాల తవ్వకం గురించి మరింత సమాచారాన్ని తెలుసుకోండి. బంగారం, వజ్రాల కంపెనీలను ఎవరు నియంత్రించే వారు? ఎవరు గనులను త్రవ్వేవారు? వారి జీవితాలు ఎలా ఉండేవి?

# The Age of Industrialisation




*Fig. 1 – Dawn of the Century, published by E.T. Paull Music Co., New York, England, 1900.*

In 1900, a popular music publisher E.T. Paull produced a music book that had a picture on the cover page announcing the 'Dawn of the Century' (Fig. 1). As you can see from the illustration, at the centre of the picture is a goddess-like figure, the angel of progress, bearing the flag of the new century. She is gently perched on a wheel with wings, symbolising time. Her flight is taking her into the future. Floating about, behind her, are the signs of progress: railway, camera, machines, printing press and factory.

This glorification of machines and technology is even more marked in a picture which appeared on the pages of a trade magazine over a hundred years ago (Fig. 2). It shows two magicians. The one at the top is Aladdin from the **Orient** who built a beautiful palace with his

**New words**

Orient – The countries to the east of the Mediterranean, usually referring to Asia. The term arises out of a western viewpoint that sees this region as pre-modern, traditional and mysterious

M2V1H9

# పారిశ్రామికీకరణ యుగం




*చిత్రం 1 – శతాబ్దపు ఉషోదయం, ఇ.టి. పాల్ సంగీత కంపెనీ చే ప్రచురించబడింది, న్యూయార్క్, ఇంగ్లండు, 1900*

1900 లో ప్రముఖ సంగీత ప్రచురణ కర్త ఇ.టి.పాల్ ఒక సంగీత పుస్తకాన్ని రూపొందించాడు. దాని కవర్ పేజీపై 'శతాబ్దపు ఉషోదయం'ను ప్రకటించే చిత్రం వుంది. (చిత్రం-1) మీరు అ చిత్రాన్ని చూస్తే చిత్రం మధ్యలో ఒక దేవత లాంటి అకృతి, (పురోగతిని సూచించే దేవదూత) కొత్త శతాబ్దపు జెండాను పట్టుకొని ఉంది. అమె రెక్కలు గల చక్రం మీద కూర్చుని వుంది. ఇది కాలాన్ని సూచిస్తుంది. అమె తేలిపోతూ భవిష్యత్తులోకి తీసుకుపోతూ ఉంది. అమె వెనుక తేలియాడుతున్న రైల్వేలు, కెమెరా, యంత్రాలు, అచ్చుయంత్రం, కర్మాగారాలు పురోగతికి సంకేతాలు.

వంద సంవత్సరాల క్రితం నాటి ఒక వాణిజ్య పత్రిక పేజీలో ఈ చిత్రం ఉంది (చిత్రం-2) ఇది యంత్రాలు, సాంకేతికతల ఘనతను మరింత స్పష్టంగా వివరిస్తుంది. ఇందులో ఇద్దరు ఇంద్రజాలకులు వున్నారు. పై భాగం ప్రాచ్యదేశాలకు సంబంధించినది. దీనిలో అలాద్దీన్ తన అద్భుతదీపంతో అందమైన రాజ భవనాన్ని

### కొత్త పదాలు

ఓరియంట్-మధ్యధరా సముద్రానికి తూర్పున ఉన్న దేశాలు, సాధారణంగా ఆసియాను సూచిస్తాయి. పాశ్చాత్య దృక్కోణం నుండి ఉద్భవించిన ఈ పదం ఈ ప్రాంతాన్ని పూర్వ ఆధునిక, సాంప్రదాయ, నిగూఢమైనదిగా పరిగణిస్తుంది.

magic lamp. The one at the bottom is the modern mechanic, who with his modern tools weaves a new magic: builds bridges, ships, towers and high-rise buildings. Aladdin is shown as representing the East and the past, the mechanic stands for the West and modernity.




*Fig. 2 – Two Magicians, published in* Inland Printers, *26 January 1901.*

These images offer us a triumphant account of the modern world. Within this account the modern world is associated with rapid technological change and innovations, machines and factories, railways and steamships. The history of industrialisation thus becomes simply a story of development, and the modern age appears as a wonderful time of technological progress.

These images and associations have now become part of popular imagination. Do you not see rapid industrialisation as a time of progress and modernity? Do you not think that the spread of railways and factories, and construction of high-rise buildings and bridges is a sign of society's development?

How have these images developed? And how do we relate to these ideas? Is industrialisation always based on rapid technological development? Can we today continue to glorify continuous mechanisation of all work? What has industrialisation meant to people's lives? To answer such questions we need to turn to the history of industrialisation.

In this chapter we will look at this history by focusing first on Britain, the first industrial nation, and then India, where the pattern of industrial change was conditioned by colonial rule.

## Activity

Give two examples where modern development that is associated with progress has led to problems. You may like to think of areas related to environmental issues, nuclear weapons or disease.

నిర్మించాడు. దిగువన ఉన్నవాడు తన అధునిక సాధనాలతో కొత్త అద్భుతాలను సృష్టిస్తున్న అధునిక మెకానిక్. వంతెనలు, ఓడలు, టవర్లు, ఎత్తైన భవనాలను నిర్మిస్తున్నాడు. అలాద్దీన్ ప్రాచ్యానికి, గతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చూపారు. మెకానిక్ పశ్చిమానికి, అధునికతకు ప్రతీకగా ఉన్నాడు.

ఈ చిత్రాలు మనకు అధునిక ప్రపంచం యొక్క విజయగాథలను అందిస్తున్నాయి. ఈ కథనంలో అధునిక ప్రపంచం వేగవంతమైన సాంకేతిక మార్పు, అవిష్కరణలు, యంత్రాలు, కర్మాగారాలు, రైల్వేలు, అవిరి నౌకలకు సంబంధించినదిగా వుంది. ఈ విధంగా పారిశ్రామికీకరణ చరిత్ర కేవలం అభివృద్ధికి సంబంధించిన కథగా మారుతుంది. అధునిక యుగం సాంకేతిక పురోగతి యొక్క అద్భుతమైన కాలంగా కనిపిస్తుంది.



*చిత్రం **2** – ఇద్దరు ఇంద్రజాలికులు, ఇన్లాండ్ ప్రింటర్స్, **26** జనవరి **1901** లో ప్రచురించబడింది.*

ఈ చిత్రాలు, అనుబంధాలు, ఇప్పుడు జనాదరణ పొందిన ఊహాజనిత అంశాలలో భాగంగా మారాయి. దూసుకుపోతున్న పారిశ్రామికీకరణను మీరు పురోగతి, అధునికతల కాలంగా చూడరా? రైల్వేలు, కర్మాగారాల విస్తరణ, ఎత్తైన భవనాలు వంతెనల నిర్మాణం సమాజ అభివృద్ధికి సంకేతం అని మీరు అనుకోవడం లేదా?

ఈ చిత్రాలు ఎలా అభివృద్ధి చెందాయి. మనం ఈ భావాలను ఎలా అనుసంధానం చేస్తాం? పారిశ్రామికీకరణ ఎల్లప్పుడూ వేగవంతమైన సాంకేతిక అభివృద్ధి పైనే అధారపడి ఉంటుందా? ఈ రోజు మనం అన్ని పనులకు నిరంతర యాంత్రీకరణను కీర్తిస్తూనే ఉండగలమా? ప్రజల జీవితాలకు సంబంధించి పారిశ్రామికీకరణ అంటే ఏమిటి? ఇలాంటి ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి పారిశ్రామికీకరణ చరిత్ర వైపు మళ్లాలి.

ఈ అధ్యాయంలో మనం ఈ చరిత్రను పరిశీలిద్దాం. ముందుగా మొట్టమొదటి పారిశ్రామిక దేశమైన బ్రిటన్‌పై అ తర్వాత వలసపాలన వల్ల నియంత్రించబడి పారిశ్రామిక మార్పులకు లోనైన భారతదేశంపై దృష్టి సారిద్దాం.

### కృత్యం

పురోగతి కారణంగా జరిగిన అధునిక అభివృద్ధి సమస్యలకు దారి తీసింది. దీనికి రెండు ఉదాహరణలు ఇవ్వండి. మీరు పర్యావరణ సమస్యలు, అణ్వాయుధాలు లేదా వ్యాధులకు సంబంధించిన అంశాల గురించి అలోచించాలనుకోవచ్చు.

# 1 Before the Industrial Revolution

All too often we associate industrialisation with the growth of factory industry. When we talk of industrial production we refer to factory production. When we talk of industrial workers we mean factory workers. Histories of industrialisation very often begin with the setting up of the first factories.

There is a problem with such ideas. Even before factories began to dot the landscape in England and Europe, there was large-scale industrial production for an international market. This was not based on factories. Many historians now refer to this phase of industrialisation as **proto**-industrialisation.

**New words**

Proto – Indicating the first or early form of something

In the seventeenth and eighteenth centuries, merchants from the towns in Europe began moving to the countryside, supplying money to peasants and artisans, persuading them to produce for an international market. With the expansion of world trade and the acquisition of colonies in different parts of the world, the demand for goods began growing. But merchants could not expand production within towns. This was because here urban crafts and trade guilds were powerful. These were associations of producers that trained craftspeople, maintained control over production, regulated competition and prices, and restricted the entry of new people into the trade. Rulers granted different guilds the monopoly right to produce and trade in specific products. It was therefore difficult for new merchants to set up business in towns. So they turned to the countryside.

In the countryside poor peasants and artisans began working for merchants. As you have seen in the textbook last year, this was a time when open fields were disappearing and commons were being enclosed. Cottagers and poor peasants who had earlier depended on common lands for their survival, gathering their firewood, berries, vegetables, hay and straw, had to now look for alternative sources of income. Many had tiny plots of land which could not provide work for all members of the household. So when merchants came around and offered advances to produce goods for them, peasant households eagerly agreed. By working for the merchants, they



*Fig. 3 – Spinning in the eighteenth century.*
*You can see each member of the family involved in the production of yarn. Notice that one wheel is moving only one spindle.*

# 1 పారిశ్రామిక విప్లవానికి ముందు

మనము చాలా తరచుగా పారిశ్రామికీకరణను పరిశ్రమల వృద్ధితో అనుసంధానిస్తాము. మనము పారిశ్రామిక ఉత్పత్తి గురించి మాట్లాడేటప్పుడు ఫ్యాక్టరీ ఉత్పత్తిని సూచిస్తాం. పారిశ్రామిక కార్మికులంటే ఫ్యాక్టరీ కార్మికులు అని మనం అనుకుంటాం. పారిశ్రామికీకరణ చరిత్రలు చాలాసార్లు మొదటి కర్మాగారాల ఏర్పాటుతోనే ప్రారంభమవుతాయి.

అటువంటి ఆలోచనలతో సమస్య ఉంది. ఇంగ్లండ్, ఐరోపా భూభాగాలలో కర్మాగారాలు ఆవిర్భవించక ముందే అంతర్జాతీయ మార్కెట్ కోసం భారీ స్థాయి పారిశ్రామిక ఉత్పత్తి జరిగింది. ఇది కర్మాగారాలపై ఆధారపడి జరిగిన ఉత్పత్తి కాదు. చాలా మంది చరిత్రకారులు పారిశ్రామికీకరణ యొక్క ఈ దశను పూర్వ పారిశ్రామికీకరణ దశగా సూచిస్తారు.

**కొత్త పదాలు**

ప్రోటో: ఏదైనా మొదటి లేదా ప్రారంభ రూపాన్ని సూచిస్తుంది.

పదిహేడవ, పద్దెనిమిదవ శతాబ్దాలలో ఐరోపాలోని పట్టణాల నుండి వ్యాపారులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళడం ప్రారంభించారు. రైతులకు, చేతివృత్తులవారికి డబ్బును ఇచ్చి అంతర్జాతీయ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయమని వారిని ఒప్పించారు. ప్రపంచ వాణిజ్యం విస్తరించడం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వలసలను స్వాధీనం చేసుకోవడంతో వస్తువులకు డిమాండ్ పెరగడం ప్రారంభమైంది. కానీ వ్యాపారులు పట్టణాల్లో ఉత్పత్తిని విస్తరించలేకపోయారు. ఇక్కడ పట్టణ చేతివృత్తులవారు, వ్యాపార సంఘాలు శక్తివంతమైనవి కావడమే దీనికి కారణం. ఈ తయారీదారుల సంఘాలు కళాకారులకు శిక్షణనిచ్చి ఉత్పత్తిపై నియంత్రణను కలిగి వుంటూ మరొకవైపున పోటీనీ, ధరలనూ నియంత్రించాయి. వాణిజ్యంలోకి కొత్త వ్యక్తుల ప్రవేశాన్ని పరిమితం చేశాయి. పాలకులు వివిధ వర్తక సంఘాలకు నిర్దిష్ట ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి, వ్యాపారం చేయడానికి గుత్తాధిపత్యాన్ని మంజూరు చేశారు. అందువల్ల కొత్త వ్యాపారులకు పట్టణాల్లో వ్యాపారం చేయడం కష్టమైంది. దాంతో వారు పల్లెల వైపు మళ్ళారు.



చిత్రం 3 :- పద్దెనిమిదవ శతాబ్దంలో నూలు వడకడం
నూలు ఉత్పత్తిలో పాల్గొన్న కుటుంబంలోని ప్రతి సభ్యుడిని మీరు చూడవచ్చు. ఒక చక్రం, ఒక కదురును మాత్రమే కదిలించడాన్ని గమనించండి.

గ్రామీణ ప్రాంతాల్లో పేద రైతులు, చేతి వృత్తుల వారు వ్యాపారుల కోసం పనిచేయడం ప్రారంభించారు. మీరు గత సంవత్సరం పాఠ్యపుస్తకంలో చూసినట్లుగా ఇది బహిరంగ క్షేత్రాలు కనుమరుగవుతున్న సమయం. సముదాయ భూములకు కంచెవేయబడింది. కట్టెలు, పండ్లు, కూరగాయలు, ఎండు గడ్డిని, గడ్డిని సేకరించడం కోసం గతంలో సాధారణ భూములపై ఆధారపడి జీవించే కుటీరాలవారు, పేద రైతులు ఇప్పుడు ప్రత్యమ్నాయ ఆదాయ వనరుల కోసం వెతకవలసి వచ్చింది. చాలామందికి చిన్నపాటి వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇవి ఇంటిలోని సభ్యులందరికీ పనిని అందించ లేకపోయాయి. వ్యాపారులు ముందుకు వచ్చి చుట్టుప్రక్కల వారి కోసం వస్తువులను ఉత్పత్తి చేయడానికి అడ్వాన్సులను అందించినప్పుడు రైతు కుటుంబాలు ఆసక్తిగా అంగీకరించాయి. వ్యాపారుల కోసం పనిచేస్తూ వారు పల్లెల్లోనే ఉండి తమ చిన్న పొలాల సాగును

could remain in the countryside and continue to cultivate their small plots. Income from proto-industrial production supplemented their shrinking income from cultivation. It also allowed them a fuller use of their family labour resources.

Within this system a close relationship developed between the town and the countryside. Merchants were based in towns but the work was done mostly in the countryside. A merchant clothier in England purchased wool from a wool **stapler**, and carried it to the spinners; the yarn (thread) that was spun was taken in subsequent stages of production to weavers, **fullers**, and then to dyers. The finishing was done in London before the export merchant sold the cloth in the international market. London in fact came to be known as a finishing centre.

This proto-industrial system was thus part of a network of commercial exchanges. It was controlled by merchants and the goods were produced by a vast number of producers working within their family farms, not in factories. At each stage of production 20 to 25 workers were employed by each merchant. This meant that each clothier was controlling hundreds of workers.

**New words**

Stapler – A person who 'staples' or sorts wool according to its fibre

Fuller – A person who 'fulls' – that is, gathers – cloth by pleating

Carding – The process in which fibres, such as cotton or wool, are prepared prior to spinning

### 1.1 The Coming Up of the Factory

The earliest factories in England came up by the 1730s. But it was only in the late eighteenth century that the number of factories multiplied.

The first symbol of the new era was cotton. Its production boomed in the late nineteenth century. In 1760 Britain was importing 2.5 million pounds of raw cotton to feed its cotton industry. By 1787 this import soared to 22 million pounds. This increase was linked to a number of changes within the process of production. Let us look briefly at some of these.

A series of inventions in the eighteenth century increased the efficacy of each step of the production process (**carding**, twisting and spinning, and rolling). They enhanced the output per worker, enabling each worker to produce more, and they made possible the production of stronger threads and yarn. Then Richard Arkwright created the cotton mill. Till this time, as you have seen, cloth production was spread all over the countryside and carried out within village households. But now, the costly new machines could be purchased, set up and maintained in the mill. Within the mill all the



*Fig. 4 – A Lancashire cotton mill, painted by C.E. Turner,* The Illustrated London News, *1925.*
*The artist said: 'Seen through the humid atmosphere that makes Lancashire the best cotton-spinning locality in the world, a huge cotton-mill aglow with electricity in the twilight, is a most impressive sight.'*

కొనసాగించేవారు. ఫ్యాక్టరీలు లేకుండా జరిగిన ఈ ప్రోటో – పారిశ్రామిక ఉత్పత్తి ద్వారా వచ్చే ఆదాయం సాగులో తగ్గిపోతున్న వారి ఆదాయాన్ని భర్తీ చేసింది. ఇది వారి కుటుంబ శ్రామిక వనరులను పూర్తిగా ఉపయోగించుకోనేందుకు వీలు కల్పించింది.

ఈ వ్యవస్థలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడింది. వ్యాపారులు పట్టణాల్లోనే ఉన్నప్పటికీ పనులు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగేవి. ఇంగ్లండులోని ఒక బట్టల వ్యాపారి ఉన్ని స్టాప్లర్ (ఉన్నిని క్రమబద్ధీకరించే వ్యక్తి) నుండి ఉన్నిని కొనుగోలు చేసి దానిని స్పిన్నర్ (నూలు వడికే వ్యక్తి) దగ్గరకు తీసుకెళ్ళేవాడు. తదుపరి దశలలో వడకిన నూలును నేత కార్మికులు, ఫుల్లర్లు (వస్త్రం పూర్తి చేసి సేకరించే వ్యక్తి) రంగులు వేయడానికి తీసుకువెళ్ళేవారు. ఎగుమతి వ్యాపారి అంతర్జాతీయ మార్కెట్లో వస్త్రాన్ని విక్రయించడానికి ముందు లండన్‌లో మెరుగులు దిద్దేవాడు. వాస్తవానికి లండన్‌ను ముగింపు కేంద్రంగా పిలిచేవారు.

ఈ పూర్వ పారిశ్రామిక వ్యవస్థ వాణిజ్య మార్పిడిల అనుసంధానంలో భాగం. ఇది వ్యాపారులచే నియంత్రించబడుతూ కర్మాగారాల్లో కాకుండా వారి స్వంత పొలాలలో పని చేసే అధిక సంఖ్యాకులు వస్తువులను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పించింది. ప్రతిదశలో ఒక్కో వ్యాపారి 20 నుండి 25 మంది కార్మికులను నియమించుకుంటాడు. ప్రతి బట్టల వ్యాపారి వందలాది మంది కార్మికులను నియంత్రిస్తున్నాడు అని దీని అర్థం.

## 1.1 కర్మాగారం రాక

1730ల నాటికి ఇంగ్లండులో తొలి కర్మాగారాలు ఏర్పడ్డాయి. కానీ పద్దెనిమిదవ శతాబ్దం చివరలో మాత్రమే కర్మాగారాల సంఖ్య గణనీయంగా పెరిగింది.

కొత్త శకానికి మొదటి చిహ్నం పత్తి. దీని ఉత్పత్తి పంతొమ్మిదవ శతాబ్దం చివరలో విజృంభించింది. 1760లో బ్రిటన్ తన పత్తి పరిశ్రమకు అవసరమైన 2.5 మిలియన్ పౌండ్ల ముడి పత్తిని దిగుమతి చేసుకుంది. 1787 నాటికి ఈ దిగుమతి 22 మిలియన్ పౌండ్లకు పెరిగింది. ఈ పెరుగుదల ఉత్పత్తి ప్రక్రియలో జరిగే అనేక మార్పులతో ముడిపడి ఉంది. వీటిలో కొన్నింటిని మనం క్లుప్తంగా చూద్దాం.

పద్దెనిమిదవ శతాబ్దంలోని ఆవిష్కరణలు వరుసగా ఉత్పత్తి ప్రక్రియ యొక్క ప్రతి దశ (**దూది శుభ్రం చేయడం**, మెలిత్రిప్పుట, వడకటం, చుట్టడం) సామర్థ్యాన్ని పెంచాయి. అవి ప్రతి కార్మికుడి ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచాయి. ప్రతి కార్మికుడు మరింత ఉత్పత్తి చేయడానికి వీలు కల్పించాయి. అవి బలమైన దారాలు, నూలు ఉత్పత్తిని సాధ్యంచేశాయి. అప్పుడు రిచర్డ్ ఆర్క్‌రైట్ నూలు మిల్లును ఏర్పరచాడు. ఇది వరకు మీరు చూసినట్లుగా, బట్టల ఉత్పత్తి పల్లెలన్నింటిలోనూ వ్యాపించి గ్రామంలోని ఇళ్ళలోనే జరిగేది. కానీ ఇప్పుడు, ఖరీదైన కొత్త యంత్రాలను కొనుగోలు చేసి మిల్లులో అమర్చి ఏర్పాటు చేసి నిర్వహించారు. మిల్లులలోని అన్ని

**కొత్త పదాలు**

స్టాప్లర్ – స్టేపుల్స్ లేదా దాని ఫైబర్‌కు అనుగుణంగా ఉన్నిని క్రమబద్ధీకరించే వ్యక్తి.

ఫుల్లర్ – పూర్తి చేసే వ్యక్తి అంటే ప్లీటింగ్ ద్వారా వస్త్రం సేకరించే వ్యక్తి.

కార్డింగ్ – పత్తి లేదా ఉన్ని వంటి ఫైబర్లను వడకడానికి ముందు చేసే ప్రక్రియ.



చిత్రం 4 – ఎం.వి. టర్నర్ చిత్రించిన లాంక్ షైర్ కాటన్ మిల్లు.ది ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, **1925**
చిత్రకారుడు ఇలా అన్నాడు: 'లాంక్ షైర్ తేమ వాతావరణాన్ని కలిగి ప్రపంచంలోనే అత్యుత్తమ నూలు వడికే ప్రాంతం. సంధ్యా సమయంలో విద్యుత్‌తో ప్రకాశిస్తూ బాగా ఆకట్టుకుంటున్న భారీ నూలు మిల్లు దృశ్యం'

processes were brought together under one roof and management. This allowed a more careful supervision over the production process, a watch over quality, and the regulation of labour, all of which had been difficult to do when production was in the countryside.

In the early nineteenth century, factories increasingly became an intimate part of the English landscape. So visible were the imposing new mills, so magical seemed to be the power of new technology, that contemporaries were dazzled. They concentrated their attention on the mills, almost forgetting the bylanes and the workshops where production still continued.

## Activity

The way in which historians focus on industrialisation rather than on small workshops is a good example of how what we believe today about the past is influenced by what historians choose to notice and what they ignore. Note down one event or aspect of your own life which adults such as your parents or teachers may think is unimportant, but which you believe to be important.



*Fig. 5 – Industrial Manchester by M. Jackson,* **The Illustrated London News**, *1857.*
*Chimneys billowing smoke came to characterise the industrial landscape.*

### 1.2 The Pace of Industrial Change

How rapid was the process of industrialisation? Does industrialisation mean only the growth of factory industries?

First: The most dynamic industries in Britain were clearly cotton and metals. Growing at a rapid pace, cotton was the leading sector in the first phase of industrialisation up to the 1840s. After that the iron and steel industry led the way. With the expansion of railways, in England from the 1840s and in the colonies from the 1860s, the demand for iron and steel increased rapidly. By 1873 Britain was exporting iron and steel worth about £77 million, double the value of its cotton export.

## Activity

Look at Figs. 4 and 5. Can you see any difference in the way the two images show industrialisation? Explain your view briefly.

ప్రక్రియలు ఒకే గొడుగు క్రిందకు, నిర్వహణ కిందకు తేబడ్డాయి. ఇది ఉత్పత్తి ప్రక్రియను మరింత జాగ్రత్తగా పర్యవేక్షించడానికీ, నాణ్యతను పరిశీలించడానికీ, శ్రామికుల నియంత్రణకూ అవకాశం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి జరిగేటప్పుడు ఇవన్నీ చేయడం కష్టం.

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో కర్మాగారాలు ఇంగ్లండు పరిసరాలకు సన్నిహితంగా, అంతర్భాగంగా మారాయి. చూడడానికి అందంగా ఉండే కొత్త మిల్లులు, కొత్త సాంకేతికత యొక్క శక్తి అద్భుతంగా అనిపించి సమకాలీనులను అబ్బురపరిచింది. ఇంకా చిన్న వీధుల్లో, వర్క్‌షాపుల్లో ఉత్పత్తి కొనసాగుతున్నప్పటికీ, వాటిని దాదాపుగా మరచిపోయి వారు తమ దృష్టిని మిల్లులపై కేంద్రీకరించారు.

**కృత్యం**

గతానికి సంబంధించి మనం ఇప్పుడు ఏమి సమ్మతున్నామూ అన్నది చరిత్రకారులు దేనికి ప్రాధాన్యతనిచ్చారు, దేనిని ఉపేక్షించారు అన్నదానిచే ప్రభావితమవుతుంది. చరిత్రకారులు చిన్న కర్మాగారాలకి కాకుండా పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం దీనికి మంచి ఉదాహరణ. మీ తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల వంటి పెద్దలు ముఖ్యమైనది కాదని, మీరు ముఖ్యమైనదని భావించే మీ స్వంత జీవితంలోని ఒక సంఘటన లేదా అంశాన్ని గమనించండి.



చిత్రం– 5. యం. జాక్సన్‌చే చిత్రించబడ్డ పారిశ్రామిక మాంచెస్టర్ చిత్రం ది ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, 1857. పొగగొట్టాల నుండి వెలువడే పొగలు పారిశ్రామిక ప్రాంత దృశ్యాన్ని సూచిస్తున్నాయి.

## 1.2. పారిశ్రామిక మార్పు వేగం

పారిశ్రామికీకరణ ప్రక్రియ ఎంత వేగంగా జరిగింది? పారిశ్రామికీకరణ అంటే కర్మాగార ఆధారిత పరిశ్రమల వృద్ధి మాత్రమేనా?

మొదటిది : బ్రిటన్‌లో పత్తి, లోహాలే అత్యంత క్రియాశీలకమైన పరిశ్రమలుగా పేరుపొందాయి. శరవేగంగా వృద్ధి చెందుతూ, 1840 వరకు పారిశ్రామికీకరణ మొదటి దశలో పత్తి ప్రముఖ రంగంగా ఉన్నది. ఆ తర్వాత ఇనుము – ఉక్కు పరిశ్రమ ప్రాముఖ్యత సంతరించుకొంది. ఇంగ్లండ్‌లో 1840ల నుండి, వలస దేశాలలో 1860ల నుండి రైల్వేల విస్తరణతో ఇనుము – ఉక్కుకోసం గిరాకీ వేగంగా పెరిగింది.

1873 నాటికి బ్రిటన్ 77 మిలియన్ డాలర్ల విలువైన ఇనుము, ఉక్కును ఎగుమతి చేసింది. ఇది పత్తి ఎగుమతుల విలువకు రెట్టింపు.

**కృత్యం**

4, 5 చిత్రాలను పరిశీలించండి. రెండు చిత్రాలలో పారిశ్రామికీకరణను చూపడంలో ఏదైనా తేడాను మీరు గమనించారా? మీ అభిప్రాయాన్ని క్లుప్తంగా వివరించండి.

Second: the new industries could not easily displace traditional industries. Even at the end of the nineteenth century, less than 20 per cent of the total workforce was employed in technologically advanced industrial sectors. Textiles was a dynamic sector, but a large portion of the output was produced not within factories, but outside, within domestic units.



*Fig. 6 – A fitting shop at a railway works in England,* The Illustrated London News, *1849.*
*In the fitting shop new locomotive engines were completed and old ones repaired.*

Third: the pace of change in the 'traditional' industries was not set by steam-powered cotton or metal industries, but they did not remain entirely stagnant either. Seemingly ordinary and small innovations were the basis of growth in many non-mechanised sectors such as food processing, building, pottery, glass work, tanning, furniture making, and production of implements.

Fourth: technological changes occurred slowly. They did not spread dramatically across the industrial landscape. New technology was expensive and merchants and industrialists were cautious about using it. The machines often broke down and repair was costly. They were not as effective as their inventors and manufacturers claimed.

Consider the case of the steam engine. James Watt improved the steam engine produced by Newcomen and patented the new engine in 1781. His industrialist friend Mathew Boulton manufactured the new model. But for years he could find no buyers. At the beginning of the nineteenth century, there were no more than 321 steam engines all over England. Of these, 80 were in cotton industries, nine in wool industries, and the rest in mining, canal works and iron works. Steam engines were not used in any of the other industries till much later in the century. So even the most powerful new technology that enhanced the productivity of labour manifold was slow to be accepted by industrialists.



*Fig. 7 – A spinning factory in 1830.*
*You can see how giant wheels moved by steam power could set in motion hundreds of spindles to manufacture thread.*

Historians now have come to increasingly recognise that the typical worker in the mid-nineteenth century was not a machine operator but the traditional craftsperson and labourer.

రెండవది : కొత్త పరిశ్రమలు అంతసులభంగా సాంప్రదాయ పరిశ్రమలను స్థానభ్రంశం చేయలేవు. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి కూడా మొత్తం శ్రామికశక్తిలో 20 శాతం కంటే తక్కువ మంది సాంకేతికంగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక రంగాలలో ఉపాధి పొందారు. వస్త్రపరిశ్రమ ఒక చైతన్యవంతమైన రంగం. అయితే ఉత్పత్తిలో ఎక్కువ భాగం కర్మాగారాలలో కాకుండా బయట దేశీయ యూనిట్లలో ఉత్పత్తి చేయబడింది.



చిత్రం 6 – ఇంగ్లండులోని రైల్వేవర్క్‌లో ఒక ఫిట్టింగ్ షాపు. ది ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, 1849. ఫిట్టింగ్ షాపులో కొత్త గమనశక్తి యంత్రాలు పూర్తయ్యేవి. పాతవి రిపేరు చేయబడేవి.

మూడవది :– సాంప్రదాయ పరిశ్రమలలో సంభవించిన మార్పు వేగం ఆవిరితో నడిచే పత్తి లేదా లోహ పరిశ్రమల ద్వారా నిర్ణయించబడలేదు. కానీ అవి కూడా పూర్తిగా స్తబ్దుగా నిలిచిపోలేదు. ఆహార శుద్ధి భవన నిర్మాణం, కుండల తయారీ, గాజు పని, చర్మశుద్ధి, ఫర్నీచర్ తయారీ మరియు పనిముట్ల ఉత్పత్తి వంటి అనేక యంత్ర రహిత రంగాలలో జరిగిన సాధారణ, చిన్న ఆవిష్కరణలే వృద్ధికి ఆధారమయ్యాయి.

నాల్గవది : సాంకేతిక మార్పులు నెమ్మదిగా సంభవించాయి. అవి పారిశ్రామిక భూభాగంలో వేగంగా వ్యాపించలేదు. కొత్త సాంకేతికత ఖరీదైనది. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు దానిని ఉపయోగించడంలో జాగ్రత్త వహించారు. యంత్రాలు తరచుగా చెడిపోవడంతో మరమ్మత్తులకు అధిక వ్యయం అయ్యేది. అవి వాటి ఆవిష్కర్తలు మరియు తయారీదారులు పేర్కొన్నంత ప్రభావవంతంగా లేవు.

ఆవిరియంత్రం కేసును పరిగణించండి. న్యూకోమిన్ ఉత్పత్తి చేసిన ఆవిరి యంత్రాన్ని జేమ్స్ వాట్ మెరుగుపరిచాడు. 1781లో కొత్త యంత్రానికి సర్వ హక్కులు పొందాడు. అతని స్నేహితుడు మరియు పారిశ్రామిక వేత్త అయిన మ్యాథ్యూ బౌల్టన్ కొత్త రకాన్ని తయారు చేశాడు. కాని కొన్నాళ్ళుగా అతనికి కొనుగోలు దారులు దొరకలేదు. పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో ఇంగ్లాండు అంతటా 321 కంటే ఎక్కువ ఆవిరి యంత్రాలు లేవు. వీటిలో 80 నూలు పరిశ్రమలోనూ, 9 ఉన్ని పరిశ్రమలోనూ, మిగిలినవి ఖనిజాధారిత, కాలువ పనులు, ఇనుము పనుల్లో ఉన్నాయి. తర్వాత శతాబ్దంలో చాలా వరకు ఆవిరియంత్రాలు ఇతర పరిశ్రమలలో ఉపయోగించబడలేదు. కాని శ్రామికుల ఉత్పాదకతను అనేక రెట్లు పెంచిన అత్యంత శక్తివంతమైన కొత్త సాంకేతికతను కూడా పారిశ్రామికవేత్తలు ఆమోదించడానికి సమయం పట్టింది.

పంతొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలం నాటికి కూడా సాధారణ కార్మికుడు యంత్ర చోదకుడు కాదని, సాంప్రదాయ హస్తకళాకారుడు, కార్మికుడే చోదకుడని చరిత్రకారులు ప్రస్తుతం గుర్తించారు.



చిత్రం 7 – 1830లో ఒక నూలు వడికే కర్మాగారం.
నూలు తయారీలో వందలాది కుదురులను కదిలించడానికి ఆవిరి శక్తితో కదిలే పెద్ద పెద్ద చక్రాల అమరికను చూడవచ్చు.

# 2 Hand Labour and Steam Power

In Victorian Britain there was no shortage of human labour. Poor peasants and vagrants moved to the cities in large numbers in search of jobs, waiting for work. As you will know, when there is plenty of labour, wages are low. So industrialists had no problem of labour shortage or high wage costs. They did not want to introduce machines that got rid of human labour and required large capital investment.

In many industries the demand for labour was seasonal. Gas works and breweries were especially busy through the cold months. So they needed more workers to meet their peak demand. Book-binders and printers, catering to Christmas demand, too needed extra hands before December. At the waterfront, winter was the time that ships were repaired and spruced up. In all such industries where production fluctuated with the season, industrialists usually preferred hand labour, employing workers for the season.



*Fig. 8 – People on the move in search of work,* The Illustrated London News, *1879.*
*Some people were always on the move selling small goods and looking for temporary work.*

A range of products could be produced only with hand labour. Machines were oriented to producing uniforms, standardised goods for a mass market. But the demand in the market was often for goods with intricate designs and specific shapes. In mid-nineteenth-century Britain, for instance, 500 varieties of

***Source A***

Will Thorne is one of those who went in search of seasonal work, loading bricks and doing odd jobs. He describes how job-seekers walked to London in search of work:

'I had always wanted to go to London, and my desire ... was stimulated by letters from an old workmate ... who was now working at the Old Kent Road Gas Works ... I finally decided to go ... in November, 1881. With two friends I started out to walk the journey, filled with the hope that we would be able to obtain employment, when we get there, with the kind assistance of my friend ... we had little money when we started, not enough to pay for our food and lodgings each night until we arrived in London. Some days we walked as much as twenty miles, and other days less. Our money was gone at the end of the third day ... For two nights we slept out – once under a haystack, and once in an old farm shed ... On arrival in London we tried to find ... my friend ... but ... were unsuccessful. Our money was gone, so there was nothing for us to do but to walk around until late at night, and then try to find some place to sleep. We found an old building and slept in it that night. The next day, Sunday, late in the afternoon, we got to the Old Kent Gas Works, and applied for work. To my great surprise, the man we had been looking for was working at the time. He spoke to the foreman and I was given a job.'

Quoted in Raphael Samuel, 'Comers and Goers', in H.J. Dyos and Michael Wolff, eds, *The Victorian City: Images and Realities*, 1973.

Source

## Activity

Imagine that you are a merchant writing back to a salesman who has been trying to persuade you to buy a new machine. Explain in your letter what you have heard and why you do not wish to invest in the new technology.

# 2 చేతి శ్రమ మరియు ఆవిరి శక్తి

విక్టోరియా కాలం నాటి బ్రిటన్‌లో శ్రామికులకు కొరత లేదు. నిరుపేద రైతులు, బడుగు జీవులు ఉద్యోగాల కోసం పెద్ద సంఖ్యలో నగరాలకు తరలి వెళ్ళారు. పని కోసం ఎదురు చూస్తున్నారు. మీకు తెలిసినట్లుగా, పుష్కలంగా కార్మికులు ఉన్నప్పుడు, వేతనాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి పారిశ్రామికవేత్తలకు కార్మికుల కొరత లేదా అధిక వేతన ఖర్చుల సమస్యలేదు. వారు మానవ శ్రమను తొలగించి ఎక్కువ మూలధన పెట్టుబడి అవసరమయ్యే యంత్రాలను ప్రవేశపెట్టాలని కోరుకోలేదు.

చాలా పరిశ్రమలలో కార్మికుల డిమాండ్ కాలానుగుణంగా ఉంటుంది. గ్యాస్ పనులు, సారా తయారీలు చలి నెలల్లో ఎక్కువగా ఉంటాయి. కాబట్టి వాటి గరిష్ఠ డిమాండును తీర్చడానికి వారికి ఎక్కువ మంది కార్మికులు అవసరం. డిసెంబర్‌కు ముందు పుస్తకాలు బైండ్ చేయడానికి, ముద్రించడానికి, క్రిస్మస్ డిమాండ్ తీర్చడానికి అదనపు కార్మికులు అవసరం. తీర ప్రాంతాలలో శీతాకాలం ఓడలను మరమ్మత్తులు చేసి, అందంగా తీర్చిదిద్దే సమయం. నియమితకాలానికి అనుగుణంగా ఉత్పత్తి హెచ్చుతగ్గులకు లోనయ్యే పరిశ్రమలన్నింటిలో పారిశ్రామిక వేత్తలు సాధారణంగా చేతి పని కార్మికులను ఇష్టపడతారు. కాలానుగుణంగా కార్మికులను నియమించుకుంటారు.



చిత్రం 8 – పని అన్వేషణలో ప్రజలు, ది ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్, **1879**.
కొంత మంది చిన్నచిన్న వస్తువులను అమ్ముకుంటూ, తాత్కాలిక పనులు వెతుక్కుంటూ నిత్యం తిరుగుతూ ఉండేవారు.

కొన్ని రకాల వస్తువులను చేతి పని కార్మికులే ఉత్పత్తి చేయగలరు. విస్తృతస్థాయి మార్కెట్ కోసం ఏకరూప దుస్తులు, ప్రామాణిక వస్తువులను ఉత్పత్తి చేయడానికి యంత్రాలు ఉద్దేశించబడ్డాయి. కానీ విపణిలో తరచుగా సంక్లిష్టమైన నమూనాలు, నిర్దిష్ట ఆకృతులతో కూడిన వస్తువులకు డిమాండ్ ఉండేది. ఉదాహరణకు పంతొమ్మిదవ శతాబ్దం మధ్యలో బ్రిటన్‌లో 500 రకాల

మూలం – *A*

ఇటుకలు లోడు చేయడం, చిన్న చిన్న పనులులాంటి కొన్ని కాలాలలో దొరికే పనుల కోసం వెళ్ళినవారిలో విల్ థోర్న్ ఒకడు. ఈ పనుల కోసం లండన్ వెళ్ళేవారి గురించి అతడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

నేను లండన్ వెళ్ళాలని ఎప్పుడూ అనుకుంటూ ఉండే వాడిని. గతంలో నాతో పని చేసిన నాతోటి పనివాని ఉత్తరాలు నేను ఇలా అనుకోవడానికి కారణం. అతడు ఇప్పుడు ఓల్డ్ కెంట్ రోడ్‌లో గ్యాస్ పని చేస్తున్నాడు. చివరకు 1881 నవంబరులో నేను అక్కడకు వెళ్ళాలని నిర్ణయించుకొన్నాను. అక్కడకు వెళ్ళిన తర్వాత నా స్నేహితుని సహాయంతో ఉద్యోగం దొరుకుతుందనే ఆశతో ఇద్దరు స్నేహితులతో కలిసి నడిచి బయలుదేరాను. మేము లండన్ చేరేవరకు ప్రతిరోజూ తినడానికి, రాత్రి ఉండడానికి కావలసిన డబ్బు మా వద్ద లేదు. కొన్ని రోజులు మేము రోజుకు 20 మైళ్ళ చొప్పున, మరి కొన్ని రోజులు కొంచెం తక్కువగా నడిచాము. మూడవ రోజు చివరికి మా దగ్గర ఉన్న డబ్బంతా అయిపోయింది. రెండు రోజులలో మేము ఒక రోజు గడ్డివాము క్రింద, ఒకసారి పాత పొలం షెడ్డులో పడుకొన్నాము. లండన్ చేరిన తర్వాత మా మిత్రునికోసం వెతికాము. కాని అతనిని కలుసుకోలేక పోయాము. మా దగ్గర ఉన్న డబ్బు అయిపోయింది. రాత్రి పొద్దుపోయేవరకు నడవడం తప్ప ఇంకేమీ చేయలేకపోయాము. పడుకొనేందుకు స్థలం కోసం ప్రయత్నించాము. ఒక పాత భవనం కనిపించింది. ఆ రాత్రి దానిలో పడుకున్నాము. మరుసటి రోజు ఆదివారం ఆ రోజు సాయంత్రానికి ఓల్డ్ కెంట్ గ్యాస్‌కు వెళ్ళి పని కోసం దరఖాస్తు చేశాము. ఆశ్చర్యకరంగా, మేము ఎవరి కోసమైతే వెతుకుతున్నామో అతడు ఆ సమయంలో అక్కడ పని చేస్తున్నాడు. అతడు అక్కడి పై అధికారితో మాట్లాడి నాకు ఉద్యోగం ఇప్పించాడు.

హెచ్.జె. డ్యోస్, మైఖేల్ ఉల్ఫ్ ప్రచురించిన 'కమర్స్ అండ్ గోయర్స్' నుండి రాఫెల్ శామ్యూల్ ఉటంకించినది. విక్టోరియన్ సిటీ: ఇమేజస్ అండ్ రియాలిటీస్, 1973.

### కృత్యం

మీరు ఒక కొత్త యంత్రమును కొనుగోలు చేయడానికి మిమ్మల్ని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్న అమ్మకందారుడుకి జవాబు వ్రాస్తున్న వ్యాపారి అని ఊహించుకోండి. మీరు ఏమి విన్నారో, కొత్త టెక్నాలజీలో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదనుకుంటున్నారో మీ లేఖలో వివరించండి.

hammers were produced and 45 kinds of axes. These required human skill, not mechanical technology.

In Victorian Britain, the upper classes – the aristocrats and the bourgeoisie – preferred things produced by hand. Handmade products came to symbolise refinement and class. They were better finished, individually produced, and carefully designed. Machine-made goods were for export to the colonies.

In countries with labour shortage, industrialists were keen on using mechanical power so that the need for human labour can be minimised. This was the case in nineteenth-century America. Britain, however, had no problem hiring human hands.



***Fig. 9 – Workers in an iron works, north-east England, painting by William Bell Scott, 1861.***
*Many artists from the late nineteenth century began idealising workers: they were shown suffering hardship and pain for the cause of the nation.*

### 2.1 Life of the Workers

The abundance of labour in the market affected the lives of workers. As news of possible jobs travelled to the countryside, hundreds tramped to the cities. The actual possibility of getting a job depended on existing networks of friendship and kin relations. If you had a relative or a friend in a factory, you were more likely to get a job quickly. But not everyone had social connections. Many job-seekers had to wait weeks, spending nights under bridges or in night



***Fig. 10 – Houseless and Hungry, painting by Samuel Luke Fildes, 1874.***
*This painting shows the homeless in London applying for tickets to stay overnight in a workhouse. These shelters were maintained under the supervision of the Poor Law Commissioners for the 'destitute, wayfarers, wanderers and foundling'. Staying in these workhouses was a humiliating experience: everyone was subjected to a medical examination to see whether they were carrying disease, their bodies were cleansed, and their clothes purified. They had to also do hard labour.*

సుత్తులు, 45 రకాల గొడ్డళ్ళు తయారు చేయబడ్డాయి. వీటికి మానవ నైపుణ్యం అవసరం, యాంత్రిక సాంకేతికత కాదు.

విక్టోరియా కాలం నాటి బ్రిటన్ లోని ఉన్నత వర్గాలైన కులీనులు, బూర్జువాలు చేతితో తయారు చేసిన ఉత్పత్తులను కోరుకునేవారు. చేతితో తయారు చేసిన వస్తువులు అందంగా వుండేవి. అవి మంచి నగిషీతో, వ్యక్తిగత శ్రద్ధతో తయారుచేయబడి జాగ్రత్తగా రూపొందించబడినవి. యంత్రాలతో తయారుచేసిన వస్తువులను వలస దేశాలకు ఎగుమతి చేసేవారు.

కార్మికుల కొరత ఉన్న దేశాలలో మానవ శ్రమ అవసరాన్ని తగ్గించడానికి యాంత్రికశక్తిని ఉపయోగించడానికి పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపేవారు. 19వ శతాబ్దపు అమెరికాలో పరిస్థితి ఇలా ఉండేది. అయితే బ్రిటన్‌కు కార్మికులను నియమించుకోవడంలో సమస్య లేదు.



చిత్రం 9 – ఈశాన్య ఇంగ్లండ్‌లోని ఇనుప పనులలో కార్మికులు విలియం బెల్ స్కాట్ చిత్రలేఖనం, 1861. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి చాలా మంది కళాకారులు కార్మికులను ఆదర్శంగా చూపడం ప్రారంభించారు. వారు దేశం కోసం కష్టాలను, బాధలను అనుభవిస్తున్నట్లు చూపారు.

## 2.1. కార్మికుల జీవితం

మార్కెట్లో శ్రామికులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండటం కార్మికుల జీవితాలను ప్రభావితం చేసింది. ఉద్యోగాలు దొరుకుతున్నాయనే వార్తలు గ్రామాలకు చేరడంతో వందల మంది నగరాలవైపు పరిగెత్తారు. ఉద్యోగం పొందే అవకాశం నిజానికి పాత స్నేహాలు బంధువులపై ఆధారపడింది. కర్మాగారంలో మీకు బంధువో లేదా స్నేహితుడో ఉంటే మీరు త్వరగా ఉద్యోగం పొందే అవకాశం ఉంది. కానీ అందరికీ సామాజిక సంబంధాలు లేవు. చాలా మంది ఉద్యోగార్థులు వారాల పాటు వేచి ఉండాల్సి వచ్చింది. వారు రాత్రిపూట వంతెనల క్రింద, సత్రాల్లో వుండేవారు.



చిత్రం 10 – నిరాశ్రయులు మరియు ఆకలితో ఉన్నవారు, శామ్యూల్ ల్యూక్ ఫిల్డెస్ చిత్రం, 1874. ఈ చిత్రం లండన్‌లోని నిరాశ్రయులు ఆశ్రయాలలో రాత్రిపూట బస చేసేందుకు టిక్కెట్ల కోసం దరఖాస్తు చేస్తున్నట్లు చూపిస్తుంది. ఈ ఆశ్రయాలు పేద న్యాయ కమీషనర్ల పర్యవేక్షణలో 'నిరాశ్రయుల కోసం బాటసారుల కోసం, సంచరించే వారి కోసం అనాథల కోసం' నిర్వహించబడ్డాయి. ఈ ఆశ్రయాలలో ఉండడం అవమానకరమైన అనుభవం. ప్రతి ఒక్కరూ వారు వ్యాధిని కలిగి ఉన్నారో లేదో తెలుసుకోవడానికి వైద్య పరీక్షలకు గురయ్యారు, వారి శరీరాలు శుభ్రపరచబడ్డాయి, వారి బట్టలు శుద్ధి చేయబడ్డాయి. వారు కూడా కష్టపడి పని చేయాల్సి వచ్చింది.

shelters. Some stayed in Night Refuges that were set up by private individuals; others went to the Casual Wards maintained by the Poor Law authorities.

Seasonality of work in many industries meant prolonged periods without work. After the busy season was over, the poor were on the streets again. Some returned to the countryside after the winter, when the demand for labour in the rural areas opened up in places. But most looked for odd jobs, which till the mid-nineteenth century were difficult to find.

Wages increased somewhat in the early nineteenth century. But they tell us little about the welfare of the workers. The average figures hide the variations between trades and the fluctuations from year to year. For instance, when prices rose sharply during the prolonged Napoleonic War, the real value of what the workers earned fell significantly, since the same wages could now buy fewer things. Moreover, the income of workers depended not on the wage rate alone. What was also critical was the period of employment: the number of days of work determined the average daily income of the workers. At the best of times till the mid-nineteenth century, about 10 per cent of the urban population were extremely poor. In periods of economic slump, like the 1830s, the proportion of unemployed went up to anything between 35 and 75 per cent in different regions.

The fear of unemployment made workers hostile to the introduction of new technology. When the **Spinning Jenny** was introduced in




***Fig. 11 – A Spinning Jenny, a drawing by T.E. Nicholson, 1835.***
*Notice the number of spindles that could be operated with one wheel.*

**New words**

Spinning Jenny – Devised by James Hargreaves in 1764, this machine speeded up the spinning process and reduced labour demand. By turning one single wheel a worker could set in motion a number of spindles and spin several threads at the same time.

***Source B***

A magistrate reported in 1790 about an incident when he was called in to protect a manufacturer's property from being attacked by workers:

'From the depredations of a lawless Banditti of colliers and their wives, for the wives had lost their work to spinning engines ... they advanced at first with much insolence, avowing their intention of cutting to pieces the machine lately introduced in the woollen manufacture; which they suppose, if generally adopted, will lessen the demand for manual labour. The women became clamorous. The men were more open to conviction and after some expostulation were induced to desist from their purpose and return peaceably home.'

J.L. Hammond and B. Hammond, *The Skilled Labourer 1760-1832*, quoted in Maxine Berg, *The Age of Manufactures*.

Source

## Discuss

Look at Figs. 3, 7 and 11, then reread source B. Explain why many workers were opposed to the use of the Spinning Jenny.

కొందరు, ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన రాత్రి శరణాలయాలలో ఉండేవారు. మరికొందరు పేద న్యాయ అధికారులు నిర్వహించే సాధారణ విభాగాలకు వెళ్ళారు.

చాలా పరిశ్రమలలో కొన్ని కాలాలలోనే పని దొరకడం అంటే ఎక్కువకాలం పని లేకుండా వుండడం అని అంటాం. ముమ్మరంగా పని దొరికే కాలం ముగిసిన తర్వాత పేదలు మళ్ళీ వీధిన పడేవారు. శీతా కాలం తర్వాత గ్రామీణ ప్రాంతాలలో కార్మికులకు డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు గ్రామ ప్రాంతాలకు తిరిగి వచ్చేవారు. అయితే చాలా మంది చిన్న చిన్న ఉద్యోగాల కోసం వెతికేవారు, కానీ, పంతొమ్మిదవ శతాబ్దం మధ్యకాలం వరకు అలాంటివి దొరకడం కష్టంగా వుండేది.

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో వేతనాలు కొంత మేర పెరిగాయి. కానీ అవి కార్మికుల సంక్షేమం గురించి ప్రస్తావించలేదు.? సగటు గణాంకాలు వర్తకాల వ్యత్యాసాలను, సంవత్సరానికి సంవత్సరానికి మధ్యగల హెచ్చుతగ్గులను దాచిపెడతాయి. ఉదాహరణకు సుదీర్ఘమైన నెపోలియన్ కాలం నాటి యుద్ధంలో ధరలు బాగా పెరిగినప్పుడు కార్మికులు సంపాదించిన వేతనాల వాస్తవ విలువ గణనీయంగా పడిపోయింది. ఎందుకంటే అవే వేతనాలు ఇప్పుడు తక్కువ వస్తువులను కొనుగోలు చేస్తాయి. అంతేకాకుండా కార్మికుల ఆదాయం కేవలం వేతన రేటుపైనే ఆధారపడి ఉండదు. ఉద్యోగ కాలం కూడా కీలకమైనది. పని దినాల సంఖ్య కార్మికుల సగటు రోజువారీ ఆదాయాన్ని నిర్ణయిస్తుంది. పంతొమ్మిదవ శతాబ్దపు మధ్య కాలం వరకు అత్యుత్తమ కాలాలలో కూడా పట్టణ జనాభాలో దాదాపు 10 శాతం మంది అత్యంత పేదవారు ఉండేవారు. 1830లలో మాదిరిగానే ఆర్థికమాంద్యం కాలాల్లో వేరు వేరు ప్రాంతాల మధ్య నిరుద్యోగుల నిష్పత్తి 35 నుండి 75 శాతం మధ్య ఉండేది.

నిరుద్యోగ భయం కార్మికులను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించేలా చేసింది. స్పిన్నింగ్ జెన్నీని ప్రవేశపెట్టినపుడు చేతితో నూలు వడకడంతో

*మూలం B*

ఒక ఉత్పత్తిదారుని ఆస్తిని కార్మికుల దాడి నుండి రక్షించవలసినదిగా తనకు వచ్చిన పిలుపు గురించి 1790 లో ఒక న్యాయమూర్తి ఇలా తెలిపాడు.

కర్మాగారంలో బొగ్గు మోసే విధ్వంసకారులైన అరాచక దుష్ట సమూహం కర్మాగారంపై దాడి చేసింది. నూలు వడికే ఇంజన్లను ప్రవేశ పెట్టడం వల్ల వారి భార్యలు పనులు కోల్పోవడమే ఈ దాడికి కారణం. ఉన్ని తయారీలో ఇటీవల ప్రవేశపెట్టిన యంత్రాలను ముక్కలు చేయాలనే గట్టి పట్టుదలతో వారు చాలా దూకుడుగా ముందుకు వచ్చారు. ఇలా అంతటా ఈ యంత్రాలను ప్రవేశ పెడితే చేతి పని వారికి అవకాశం ఉండదని వారి భావన. స్త్రీలు గొడవకు దిగారు. మగవారు నచ్చచెబితే వినడానికి కొంతవరకు సిద్ధంగా ఉన్నారు. వారికి విషయాన్ని వివరించి చెప్పిన తర్వాత వారు ఈ దుశ్చర్యను విరమించుకొని ప్రశాంతంగా ఇంటికి వెళ్ళారు,

జె.యల్ హామండ్ మరియు బి. హామండ్ వ్రాసిన ది స్కిల్డ్ లేబరర్ 1760–1832 నుండి ది ఏజ్ ఆఫ్ మాన్యుఫాక్చరర్స్ లో మాక్సిన్ బెర్గ్ ఉటంకించినది.




చిత్రం ***11* – ఒక నూలు వడికే యంత్రం, టి.ఇ. నికల్సన్‌చే చిత్రీకరణ *1835.*** ఒక చక్రంతో పనిచేయ గల కుదురుల సంఖ్యను గమనించండి.

### కొత్త పదాలు

నూలు వడికే యంత్రం – 1764 లో జేమ్స్ హార్‌గ్రీవ్స్ రూపొందించిన ఈ యంత్రం నూలు వడికే ప్రక్రియను వేగవంతం చేసింది. కార్మిక డిమాండ్‌ను తగ్గించింది. ఒకే చక్రం తిప్పడం ద్వారా ఒక కార్మికుడు ఒకే సమయంలో అనేక కుదురులను, అనేక దారాలను తిప్పగలడు.

### చర్చించండి

చిత్రాలు 3, 7, 11లను చూడండి. తర్వాత ఆధారము B ను మళ్ళీ చదవండి. నూలు వడికే యంత్రాన్ని చాల మంది కార్మికులు ఎందుకు వ్యతిరేకించారో వివరించండి.



*Fig. 12 – A shallow underground railway being constructed in central London,* Illustrated Times, *1868.*
*From the 1850s railway stations began coming up all over London. This meant a demand for large numbers of workers to dig tunnels, erect timber scaffolding, do the brick and iron works. Job-seekers moved from one construction site to another.*

the woollen industry, women who survived on hand spinning began attacking the new machines. This conflict over the introduction of the jenny continued for a long time.

After the 1840s, building activity intensified in the cities, opening up greater opportunities of employment. Roads were widened, new railway stations came up, railway lines were extended, tunnels dug, drainage and sewers laid, rivers embanked. The number of workers employed in the transport industry doubled in the 1840s, and doubled again in the subsequent 30 years.



చిత్రం **12** – మధ్య లండన్‌లో నిర్మించబడుతున్న ఒక లోతులేని భూగర్భ రైల్వే చిత్రం ఇల్లస్ట్రేటెడ్ టైమ్స్, **1868.**
1850 నుండి లండన్ అంతటా రైల్వే స్టేషన్లు నిర్మించడం ప్రారంభమయింది. దీని అర్థం సొరంగాలు త్రవ్వడానికి, కలప పరంజాను నిర్మించడానికి, ఇటుక, ఇనుప పనులు చేయడానికి పెద్ద సంఖ్యలో కార్మికులకు డిమాండ్ ఏర్పడింది. ఉద్యోగార్థులు ఒక నిర్మాణ స్థలం నుండి మరొకదానికి వెళ్ళేవారు.

ద్వారా జీవనోపాధిని పొందుతున్న మహిళలు కొత్త యంత్రాలపై దాడి చేయడం ప్రారంభించారు. నూలు వడికే యంత్రం ప్రవేశ పెట్టడంపై ఈ వివాదం చాలా కాలం పాటు కొనసాగింది.

1840 ల తర్వాత నగరాల్లో భవన నిర్మాణ కార్యకలాపాలు తీవ్రరూపం దాల్చడం ద్వారా ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. రోడ్లు విస్తరించబడ్డాయి, కొత్త రైల్వే స్టేషన్లు వచ్చాయి. రైలు మార్గాలు పొడిగించబడ్డాయి. సొరంగాలు తవ్వబడ్డాయి. మురుగునీటి కాలువలు నిర్మించబడ్డాయి. నదులకు గట్లు కట్టారు. రవాణా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య 1840లలో రెండింతలు పెరిగింది. తర్వాత 30 సంవత్సరాలలో మళ్ళీ రెట్టింపు అయింది.

# 3 Industrialisation in the Colonies

Let us now move to India to see how a colony industrialises. Once again we will look not only at factory industries but also at the non-mechanised sector. We will limit our discussion primarily to textile industries.

## 3.1 The Age of Indian Textiles

Before the age of machine industries, silk and cotton goods from India dominated the international market in textiles. Coarser cottons were produced in many countries, but the finer varieties often came from India. Armenian and Persian merchants took the goods from Punjab to Afghanistan, eastern Persia and Central Asia. Bales of fine textiles were carried on camel back via the north-west frontier, through mountain passes and across deserts. A vibrant sea trade operated through the main pre-colonial ports. Surat on the Gujarat coast connected India to the Gulf and Red Sea Ports; Masulipatam on the Coromandel coast and Hoogly in Bengal had trade links with Southeast Asian ports.

A variety of Indian merchants and bankers were involved in this network of export trade – financing production, carrying goods and supplying exporters. Supply merchants linked the port towns to the inland regions. They gave advances to weavers, procured the woven cloth from weaving villages, and carried the supply to the ports. At the port, the big shippers and export merchants had brokers who negotiated the price and bought goods from the supply merchants operating inland.

By the 1750s this network, controlled by Indian merchants, was breaking down.

The European companies gradually gained power – first securing a variety of concessions from local courts, then the monopoly rights to trade. This resulted in a decline of the old ports of Surat and Hoogly through which local merchants had operated. Exports from these ports fell dramatically, the credit that had financed the earlier trade began drying up, and the local bankers slowly went bankrupt. In the last years of the seventeenth century, the gross value of trade that passed through Surat had been Rs 16 million. By the 1740s it had slumped to Rs 3 million.

### Activity

On a map of Asia, find and draw the sea and land links of the textile trade from India to Central Asia, West Asia and Southeast Asia.

# 3 వలసదేశాలలో పారిశ్రామికీకరణ

ఒక వలసదేశం ఎలా పారిశ్రామికీకరణ చెందుతుందో తెలుసుకోవడానికి మనం ఇప్పుడు భారతదేశానికి వెళ్దాం. మరోసారి మనం కర్మాగార పరిశ్రమలను మాత్రమే కాకుండా, యాంత్రికేతర రంగాన్ని కూడా పరిశీలిద్దాం. మనం మన చర్చను ప్రధానంగా వస్త్ర పరిశ్రమకు పరిమితం చేద్దాం.

## 3.1 భారతీయ వస్త్రాల యుగం

యంత్ర పరిశ్రమల యుగానికి ముందు భారతదేశపు పట్టు, పత్తి వస్తువులు అంతర్జాతీయ వస్త్ర మార్కెట్లో ఆధిపత్యం చెలాయించాయి. ముతక పత్తి చాలా దేశాల్లో ఉత్పత్తి చేయబడింది. అయితే నాజూకు రకాలు ఎక్కువగా భారతదేశం నుండి వచ్చాయి. ఆర్మేనియా, పర్షియా దేశాల వ్యాపారులు వాటిని పంజాబ్ నుండి ఆఫ్ఘనిస్తాన్, తూర్పుపర్షియా, మధ్యఆసియాకు తీసుకెళ్ళారు. చక్కటి వస్త్రాల మూటల్ని ఒంటె పై వాయవ్య సరిహద్దు, పర్వత మార్గాలు, ఎడారుల గుండా తీసుకెళ్ళారు. వలస పాలన కంటే ముందే నిర్మించిన నౌకాశ్రయాల ద్వారా శక్తివంతమైన సముద్ర వాణిజ్యం నిర్వహించారు. గుజరాత్ తీరంలోని సూరత్ భారతదేశాన్ని గల్ఫ్, ఎర్ర సముద్రపు ఓడరేవులను అనుసంధానం చేసింది. కోరమాండల్ తీరంలోని మచిలీపట్నం, బెంగాల్లోని హుగ్లీలకు ఆగ్నేయాసియా నౌకాశ్రయాలతో వాణిజ్య సంబంధాలు వుండేవి.

**కృత్యం**

ఆసియా పటంలో భారతదేశం నుండి మధ్య ఆసియా, పశ్చిమాసియా, ఆగ్నేయాసియాల వరకు వస్త్ర వాణిజ్యపు సముద్ర, భూమార్గములను కనుగొని గీయండి.

ఈ ఎగుమతి వ్యాపార వ్యవస్థలో వివిధ రకాల భారతీయ వ్యాపారులు, బ్యాంకర్లు (షరాబు) భాగస్వాములుగా ఉండేవారు. వారు ఉత్పత్తికి ఆర్థిక సహాయం చేయడం, వస్తువులను రవాణా చేయడం, ఎగుమతి దారులను సరఫరా చేయడం చేసేవారు. ఈ వ్యాపారులు ఓడరేవు పట్టణాలను లోతట్టు ప్రాంతాలకు అనుసంధానించేవారు. వారు నేత కార్మికులకు ధనాన్ని ముందుగా చెల్లించి నేత గ్రామాల నుండి నేసిన వస్త్రాన్ని సేకరించి ఓడరేవులకు సరఫరా చేసేవారు. ఓడరేవు వద్ద పెద్ద రవాణాదారులు, ఎగుమతి వ్యాపారులు మధ్యవర్తులను కలిగి ఉండేవారు. వారు ధరను కుదిర్చి, లోతట్టు ప్రాంతాలలో పనిచేస్తున్న సరఫరా వ్యాపారుల నుండి వస్తువులను కొనుగోలు చేసేవారు.

భారతీయ వ్యాపారులచే నియంత్రించబడిన ఈ వ్యవస్థ 1750ల నాటికి విచ్ఛిన్నమైంది.

ఐరోపాకు చెందిన కంపెనీలు క్రమంగా అధికారాన్ని పొందాయి. మొదట స్థానిక న్యాయస్థానాల నుండి వివిధ రకాల రాయితీలను, తర్వాత వాణిజ్యానికి గుత్తాధిపత్య హక్కులను పొందాయి. ఇది స్థానిక వ్యాపారులు నిర్వహించే పాత సూరత్, హుగ్లీ ఓడరేవుల క్షీణతకు దారి తీసింది. ఈ నౌకాశ్రయాల నుండి ఎగుమతులు ఆకస్మికంగా పడిపోయాయి. అంతకు ముందు వాణిజ్యానికి అందించిన ఆర్థిక సహాయం క్షీణించడం ప్రారంభమైంది. స్థానిక బ్యాంకర్లు నెమ్మదిగా దివాలా తీశారు. పదిహేడవ శతాబ్దం చివరి సంవత్సరాలలో సూరత్ గుండా సాగిన వాణిజ్యం స్థూల విలువ రూ. 16 మిలియన్లు. 1740ల నాటికి ఇది రూ. 3 మిలియన్లకు పడిపోయింది.



Fig. 13 – The English factory at Surat, a seventeenth-century drawing.

While Surat and Hoogly decayed, Bombay and Calcutta grew. This shift from the old ports to the new ones was an indicator of the growth of colonial power. Trade through the new ports came to be controlled by European companies, and was carried in European ships. While many of the old trading houses collapsed, those that wanted to survive had to now operate within a network shaped by European trading companies.

How did these changes affect the life of weavers and other artisans?

### 3.2 What Happened to Weavers?

The consolidation of East India Company power after the 1760s did not initially lead to a decline in textile exports from India. British cotton industries had not yet expanded and Indian fine textiles were in great demand in Europe. So the company was keen on expanding textile exports from India.

Before establishing political power in Bengal and Carnatic in the 1760s and 1770s, the East India Company had found it difficult to ensure a regular supply of goods for export. The French, Dutch,



Fig. 14 – A weaver at work, Gujarat.



చిత్రం **13** – సూరత్‌లోని బ్రిటిష్ కర్మాగారం, పదిహేడవ శతాబ్దపు చిత్రీకరణ

సూరత్, హుగ్లీ క్షీణించగా బొంబాయి, కలకత్తా అభివృద్ధి చెందాయి. పాత ఓడరేవుల నుండి కొత్త వాటికి మారడం వలసరాజ్యాల శక్తి పెరుగుదలకు సూచిక. కొత్త ఓడరేవుల ద్వారా జరిగే వాణిజ్యం ఐరోపా కంపెనీలచే నియంత్రించబడింది. ఐరోపా ఓడలలో సరుకు రవాణా చేసేవారు. పాత వ్యాపార సంస్థలు చాలా వరకు కుప్పకూలిపోయినప్పటికీ, మనుగడ సాగించాలనుకునే వారు ఇప్పుడు ఐరోపా వర్తక కంపెనీలచే రూపొందించబడిన నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేయవలసి వచ్చింది.

ఈ మార్పులు చేనేత కార్మికులు, ఇతర చేతివృత్తులవారి జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయి?

### 3.2 చేనేత కార్మికులకు ఏమి జరిగింది?

1760ల తర్వాత తూర్పు ఇండియా కంపెనీ అధికారాన్ని ఏకీకృతం చేయడం వలన, ప్రారంభంలో భారతదేశం నుండి వస్త్ర ఎగుమతులు క్షీణతకు దారితీయలేదు. బ్రిటీష్ పత్తి పరిశ్రమలు ఇంకా విస్తరించ లేదు. భారతీయ నాజూకు వస్త్రాలకు ఐరోపాలో చాలా డిమాండ్ ఉంది. కాబట్టి కంపెనీ భారతదేశం నుండి వస్త్ర ఎగుమతులను విస్తరించేందుకు ఆసక్తిని కనబరిచింది.



చిత్రం **14** – పనిలో ఉన్న నేత కార్మికుడు, గుజరాత్

1760, 1770లలో బెంగాల్, కర్నాటకలలో రాజకీయ అధికారాన్ని నెలకొల్పడానికి ముందు తూర్పు ఇండియా కంపెనీ ఎగుమతి కోసం వస్తువులను బ్రిటన్‌కు క్రమం తప్పకుండా సరఫరా చేయడం కష్టంగా ఉండేది. ఫ్రెంచ్‌వారు, డచ్‌వారు,

Portuguese as well as the local traders competed in the market to secure woven cloth. So the weaver and supply merchants could bargain and try selling the produce to the best buyer. In their letters back to London, Company officials continuously complained of difficulties of supply and the high prices.

However, once the East India Company established political power, it could assert a monopoly right to trade. It proceeded to develop a system of management and control that would eliminate competition, control costs, and ensure regular supplies of cotton and silk goods. This it did through a series of steps.

First: the Company tried to eliminate the existing traders and brokers connected with the cloth trade, and establish a more direct control over the weaver. It appointed a paid servant called the *gomastha* to supervise weavers, collect supplies, and examine the quality of cloth.

Second: it prevented Company weavers from dealing with other buyers. One way of doing this was through the system of advances. Once an order was placed, the weavers were given loans to purchase the raw material for their production. Those who took loans had to hand over the cloth they produced to the *gomastha*. They could not take it to any other trader.

As loans flowed in and the demand for fine textiles expanded, weavers eagerly took the advances, hoping to earn more. Many weavers had small plots of land which they had earlier cultivated along with weaving, and the produce from this took care of their family needs. Now they had to lease out the land and devote all their time to weaving. Weaving, in fact, required the labour of the entire family, with children and women all engaged in different stages of the process.

Soon, however, in many weaving villages there were reports of clashes between weavers and *gomasthas*. Earlier supply merchants had very often lived within the weaving villages, and had a close relationship with the weavers, looking after their needs and helping them in times of crisis. The new *gomasthas* were outsiders, with no long-term social link with the village. They acted arrogantly, marched into villages with **sepoys** and peons, and punished weavers for delays in supply – often beating and flogging them. The weavers lost the space to bargain for prices and sell to different buyers: the price they received from the Company was miserably low and the loans they had accepted tied them to the Company.

**New words**

Sepoy – This is how the British pronounced the word *sipahi*, meaning an Indian soldier in the service of the British

పోర్చుగీస్‌వారు, స్థానిక వ్యాపారులు నేసిన వస్త్రాన్ని కొనుగోలు చేయడానికి మార్కెట్లో పోటీ పడేవారు. కాబట్టి నేత పనివారు వ్యాపారులతో బేరమాడుకొని ఎక్కువ ధర పెట్టే కొనుగోలుదారుకు ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నించవచ్చు. కంపెనీ అధికారులు లండన్‌కు రాసిన లేఖలలో వస్తువుల సరఫరా, అధిక ధరల కారణంగా తాము ఎదుర్కొంటున్న కష్టాల గురించి నిరంతరం ఫిర్యాదు చేసేవారు.

అయితే ఈస్ట్ ఇండియా కంపెనీ రాజకీయ అధికారాన్ని స్థాపించిన తర్వాత వాణిజ్యంపై గుత్తాధిపత్యాన్ని స్థాపించింది. ఇది పోటీని తొలగించడానికి, ఖర్చులను నియంత్రించడానికి, పత్తి, పట్టు వస్తువుల నిరంతర సరఫరాలను జరిగేలా చూడడానికి నిర్వహణ, నియంత్రణ వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించింది. ఈ పనిని దశల వారీగా చేసింది.

మొదటిది : వస్త్ర వ్యాపారంతో సంబంధం ఉన్న ప్రస్తుత వ్యాపారులు, దళారులను తొలగించడానికి, నేతకార్మికుడిపై మరింత ప్రత్యక్ష నియంత్రణను ఏర్పాటు చేసుకోవడానికి కంపెనీ ప్రయత్నించింది. ఇది నేత కార్మికులను పర్యవేక్షించడానికి, సరఫరాలను, సామగ్రిని సేకరించడానికి, వస్త్ర నాణ్యతను పరిశీలించడానికి గుమస్తా అనే జీతగాడిని నియమించింది.

రెండవది : కంపెనీ నేత కార్మికులు ఇతర కొనుగోలుదారులతో లావాదేవీలు జరపకుండా నిరోధించింది. ఈ పనిని చేయడానికి ముందస్తు చెల్లింపు వ్యవస్థ ఒక మార్గం. ఒకసారి అర్డర్ ఇచ్చిన తరువాత నేత కార్మికులకు వారి ఉత్పత్తికి కావలసిన ముడి సరుకును కొనుగోలు చేయడానికి రుణాలు ఇచ్చారు. అప్పులు తీసుకున్న వారు తాము ఉత్పత్తి చేసిన వస్త్రాన్ని గుమస్తాకు అప్పగించాలి. వారు దానిని మరే ఇతర వ్యాపారి వద్దకు తీసుకెళ్ళలేరు.

రుణాలు వెల్లువెత్తడం, నాజూకు వస్త్రాలకు గిరాకీ పెరగడంతో నేత కార్మికులు మరింత సంపాదించాలనే ఆశతో ఆసక్తిగా ముందస్తు ధనాన్ని తీసుకున్నారు. గతంలో చాలా మంది చేనేత కార్మికులు నేతపనితోపాటు తమకు ఉన్న చిన్న వ్యవసాయ భూములను సాగుచేసేవారు. దాని నుండి వచ్చే ఉత్పత్తులు వారి కుటుంబ అవసరాలకు సరిపోయేవి. ఇప్పుడు వారు భూమిని కౌలుకు ఇచ్చి తమ సమయాన్ని పూర్తిగా చేనేతకు కేటాయించాల్సి వచ్చింది. వాస్తవానికి నేయడానికి మొత్తం కుటుంబం యొక్క శ్రమ అవసరం. మహిళలు, పిల్లలు అందరూ ప్రక్రియలోని వివిధ దశలలో నిమగ్నమై ఉండేవారు.

అయితే త్వరలో అనేక చేనేత గ్రామాల్లో చేనేత కార్మికులకు, గుమస్తాలకు మధ్య ఘర్షణలు జరిగినట్లు సమాచారం ఉంది. గతంలో సరఫరా వ్యాపారులు తరచూ చేనేత గ్రామాలలో నివసిస్తూ నేత కార్మికులతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండి సంక్షోభ సమయంలో వారి అవసరాలను చూస్తూ సహాయం చేసేవారు. కొత్త గుమాస్తాలు బయటి వ్యక్తులు. వారికి గ్రామాలతో దీర్ఘకాలిక సామాజిక సంబంధం లేదు. వారు అహంకార పూరితంగా ప్రవర్తించారు. సిపాయిలు, సేవకులతో గ్రామాలలోకి వెళ్ళి సరఫరాలో జాప్యం చేసినందుకు తరచుగా కొరడాలతో కొట్టి నేత కార్మికులను శిక్షించేవారు. కార్మికులు ధరల కోసం బేరసారాలు చేయడానికి, ఇతర కొనుగోలుదారులకు విక్రయించడానికి గల అవకాశాన్ని కోల్పోయారు. వారు కంపెనీ నుండి పొందే ధర చాలా తక్కువగా ఉండేది. కంపెనీ నుండి వారు తీసుకున్న రుణాలే వారిని కంపెనీకి కట్టుబడేటట్లు చేసాయి.

**కొత్త పదాలు**

సిపాయి – బ్రిటిష్ వారి సేవలో భారతీయ సైనికుడు. సైనికుడు అనే అర్థం వచ్చే 'సిపాహి' అనే పదాన్ని బ్రిటిష్ వారు ఈ విధంగా ఉచ్ఛరించారు

In many places in Carnatic and Bengal, weavers deserted villages and migrated, setting up looms in other villages where they had some family relation. Elsewhere, weavers along with the village traders revolted, opposing the Company and its officials. Over time many weavers began refusing loans, closing down their workshops and taking to agricultural labour.

By the turn of the nineteenth century, cotton weavers faced a new set of problems.

### 3.3 Manchester Comes to India

In 1772, Henry Patullo, a Company official, had ventured to say that the demand for Indian textiles could never reduce, since no other nation produced goods of the same quality. Yet by the beginning of the nineteenth century we see the beginning of a long decline of textile exports from India. In 1811-12 piece-goods accounted for 33 per cent of India's exports; by 1850-51 it was no more than 3 per cent.

Why did this happen? What were its implications?

As cotton industries developed in England, industrial groups began worrying about imports from other countries. They pressurised the government to impose import duties on cotton textiles so that Manchester goods could sell in Britain without facing any competition from outside. At the same time industrialists persuaded the East India Company to sell British manufactures in Indian markets as well. Exports of British cotton goods increased dramatically in the early nineteenth century. At the end of the eighteenth century there had been virtually no import of cotton piece-goods into India. But by 1850 cotton piece-goods constituted over 31 per cent of the value of Indian imports; and by the 1870s this figure was over 50 per cent.

Cotton weavers in India thus faced two problems at the same time: their export market collapsed, and the local market shrank, being glutted with Manchester imports. Produced by machines at lower costs, the imported cotton goods were so cheap that weavers could not easily compete with them. By the 1850s, reports from most weaving regions of India narrated stories of decline and desolation.

By the 1860s, weavers faced a new problem. They could not get sufficient supply of raw cotton of good quality. When the American

***Source C***

The Commissioner of Patna wrote:

'It appears that twenty yeas ago, a brisk trade was carried on in the manufacture of cloth at Jahanabad, and Behar, which has in the former place entirely ceased, while in the latter the amount of manufacture is very limited, in consequence of the cheap and durable goods from Manchester with which the Native manufactures are unable to compete.'

Quoted in J. Krishnamurty, 'Deindustrialisation in Gangetic Bihar during the nineteenth century', *The Indian Economic and Social History Review*, 1985.

***Source D***

Reporting on the Koshtis, a community of weavers, the *Census Report of Central Provinces* stated:

'The Koshtis, like the weavers of the finer kinds of cloth in other parts of India, have fallen upon evil times. They are unable to compete with the showy goods which Manchester sends in such profusion, and they have of late years emigrated in great numbers, chiefly to Berar, where as day labourers they are able to obtain wages ...'

*Census Report of Central Provinces*, 1872, quoted in Sumit Guha, 'The handloom industry in Central India, 1825-1950', *The Indian Economic and Social History Review*.

కర్ణాటిక్, బెంగాల్‌లలోని అనేక ప్రదేశాలలో, నేత కార్మికులు గ్రామాలను విడిచిపెట్టి వారికి బంధువులున్న గ్రామాలకు వెళ్ళి అక్కడ మగ్గాలను ఏర్పాటు చేసుకున్నారు. మరో చోట కంపెనీని, దాని అధికారులను వ్యతిరేకిస్తూ గ్రామ వ్యాపారులతో పాటు నేత కార్మికులు తిరుగుబాటు చేశారు. కాల క్రమేణా చాలా మంది నేత కార్మికులు రుణాలను తిరస్కరించడం ప్రారంభించారు. వారి కార్యశాలలను మూసివేసి వ్యవసాయ కార్మికులుగా మారారు.

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో నూలు నేత కార్మికులు సరికొత్త సమస్యలను ఎదుర్కొన్నారు.

### 3.3 మాంచెస్టర్ భారతదేశానికి వచ్చింది

1772లో హెన్రీ పటుల్లో అనే కంపెనీ అధికారి భారతీయ వస్త్రాల డిమాండ్‌ను ఎప్పటికీ తగ్గించలేమనీ మరే దేశం కూడా ఇంత నాణ్యతగల వస్తువులను ఉత్పత్తి చేయలేదనీ చెప్పే సాహసం చేశాడు. అయినప్పటికీ పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభం నాటికి భారతదేశం నుండి పెద్దగా వస్త్ర ఎగుమతులు క్షీణించడం ప్రారంభమవడాన్ని మనం చూడవచ్చు. 1811–12 లో భారతదేశ ఎగుమతుల్లో 33 శాతం ఉండే ముక్కల వస్త్రాలు 1850–51 నాటికి 3 శాతానికి మించి ఉండలేదు.
ఇది ఎందుకు జరిగింది? దాని వల్ల కలిగిన చిక్కులు ఏమిటి?

ఇంగ్లాండులో నూలు పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పారిశ్రామిక వర్గాలు ఇతర దేశాల దిగుమతుల గురించి ఆందోళన చెందటం ప్రారంభించాయి. మాంచెస్టర్ వస్తువులు బయట నుండి ఎలాంటి పోటీని ఎదుర్కోకుండా బ్రిటన్‌లో విక్రయించడానికి నూలు వస్త్రాలపై దిగుమతి సుంకాలు విధించాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అదే సమయంలో పారిశ్రామికవేత్తలు భారతీయ మార్కెట్‌లో కూడా బ్రిటిష్ ఉత్పత్తులను విక్రయించడానికి తూర్పు ఇండియా కంపెనీని ఒప్పించారు. పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో బ్రిటీష్ నూలు వస్తువుల ఎగుమతులు అకస్మికంగా పెరిగాయి. పద్దెనిమిదవ శతాబ్దం చివరలో వాస్తవానికి భారతదేశంలోకి నూలు వస్తువుల దిగుమతే లేదు. కానీ 1850 నాటికి నూలు ముక్కల వస్త్రాలు భారత దిగుమతుల విలువలో 31 శాతానికి పైగా ఉండేవి. 1870 నాటికి ఇది 50 శాతానికి పైగా ఉంది.

భారతదేశంలోని చేనేత కార్మికులు ఒకే సమయంలో రెండు సమస్యలను ఎదుర్కొన్నారు. వారి ఎగుమతుల మార్కెట్ కుప్పకూలింది. మాంచెస్టర్ దిగుమతులతో స్థానిక మార్కెట్ పడిపోయింది. తక్కువ ధరకు యంత్రాల ద్వారా ఉత్పత్తి చేయబడి, దిగుమతి చేసుకున్న నూలు వస్తువులు చాలా చౌకగా ఉన్నాయి. నేత కార్మికులు వాటితో సులభంగా పోటీపడలేకపోయారు. 1850 ల నాటికి భారతదేశంలోని అత్యధిక నేత ప్రాంతాల నుండి వచ్చిన నివేదికలు వాటి క్షీణత, దీనస్థితికి సంబంధించిన కథలను వివరించాయి.

1860ల నాటికి నేత కార్మికులు ఒక కొత్త సమస్యను ఎదుర్కొన్నారు. వారికి తగినంత నాణ్యమైన ముడి పత్తి అందుబాటులో లేదు. అప్పుడు అమెరికాలో

*మూలం–C*

పాట్నా కమీషనర్ ఇలా వ్రాశాడు :
ఇరవై సంవత్సరాల క్రితం జహనాబాద్, బీహార్‌లలో ఇంతకు పూర్వం చురుకుగా సాగే వస్త్రాల తయారీ వ్యాపారం ఇప్పుడు పూర్తిగా స్తంభించిపోయింది. అయితే తరువాత కాలంలో సాగిన తయారీ పరిమితంగా ఉంది. మాంచెస్టర్ నుండి వచ్చే చౌకైన, మన్నికైన వస్తువులతో స్థానిక తయారీదారులు పోటీ పడలేక పోతున్నారు.
J. కృష్ణమూర్తి "పంతొమ్మిదవ శతాబ్దంలో గంగానది పరివాహక బీహార్‌లో తగ్గిన పారిశ్రామికీకరణ" భారతదేశ ఆర్థిక మరియు సాంఘిక చరిత్ర సమీక్ష, 1985 నందు ఉదహరించబడింది.

*మూలం–D*

చేనేత కార్మికుల సంఘం అయిన కోష్టీస్‌పై నివేదికనిస్తూ సెంట్రల్ ప్రావిన్స్‌లలోని జన గణన నివేదిక ఇలా పేర్కొంది.
భారత దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న నాణ్యమైన బట్టలను నేసేవారిలాగే కోష్టీస్‌లు కూడా విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నారు. మాంచెస్టర్ అపరిమితంగా పంపే సొగసైన వస్తువులతో వారు పోటీ పడలేరు. వారు చాలా కాలం క్రితమే పెద్ద సంఖ్యలో బేరారుకు వలస వచ్చారు. రోజువారీ కార్మికులుగా వారు వేతనాలు పొందగలిగారు.

సెంట్రల్ ప్రావిన్స్ జన గణన నివేదిక, 1872 మధ్య భారతదేశంలో చేనేత పరిశ్రమ, 1825–1950, భారత దేశ ఆర్థిక, సాంఘిక చరిత్ర సమీక్ష నందు సుమిత్ గుహచే ఉదహరించబడింది.



*Fig. 15 – **Bombay harbour, a late-eighteenth-century drawing.***
*Bombay and Calcutta grew as trading ports from the 1780s. This marked the decline of the old trading order and the growth of the colonial economy.*

Civil War broke out and cotton supplies from the US were cut off, Britain turned to India. As raw cotton exports from India increased, the price of raw cotton shot up. Weavers in India were starved of supplies and forced to buy raw cotton at exorbitant prices. In this, situation weaving could not pay.

Then, by the end of the nineteenth century, weavers and other craftspeople faced yet another problem. Factories in India began production, flooding the market with machine-goods. How could weaving industries possibly survive?



*చిత్రం **15** - బొంబే నౌకాశ్రయం, పద్దెనిమిదవ శతాబ్దపు చివరి నాటి చిత్రం. **1780**ల నుండి బొంబాయి, కలకత్తాలు వాణిజ్య నౌకాశ్రయాలుగా అభివృద్ధి చెందాయి. ఇది పాత వాణిజ్య క్రమం క్షీణించడానికి, వలస ఆర్థిక వ్యవస్థ వృద్ధికి చిహ్నం*

అంతర్యుద్ధం ప్రారంభమైనందున అమెరికా నుండి బ్రిటన్‌కు పత్తి సరఫరా నిలిచిపోయింది. అప్పుడు బ్రిటన్ భారతదేశం వైపు మళ్లింది. భారతదేశం నుండి ముడి పత్తి ఎగుమతులు పెరగడంతో ముడి పత్తి ధర పెరిగింది. భారతదేశంలోని నేత కార్మికులు సరఫరా కొరతతో ముడిపత్తిని అధిక ధరలకు కొనుగోలు చేయవలసి వచ్చింది. ఈ పరిస్థితిలో నేత గిట్టుబాటు కాలేదు.

పందొమ్మిదవ శతాబ్దం చివరినాటికి నేత కార్మికులు, ఇతర చేతి వృత్తులవారు మరొక సమస్యను ఎదుర్కొన్నారు. భారతదేశంలోని కర్మాగారాలు ఉత్పత్తిని ప్రారంభించాయి. యంత్రాలతో తయారైన వస్తువులు మార్కెట్‌ను ముంచెత్తాయి. నేత పరిశ్రమలు ఎలా మనుగడ సాగించ గలవు?

## 4 Factories Come Up

The first cotton mill in Bombay came up in 1854 and it went into production two years later. By 1862 four mills were at work with 94,000 spindles and 2,150 looms. Around the same time jute mills came up in Bengal, the first being set up in 1855 and another one seven years later, in 1862. In north India, the Elgin Mill was started in Kanpur in the 1860s, and a year later the first cotton mill of Ahmedabad was set up. By 1874, the first spinning and weaving mill of Madras began production.

Who set up the industries? Where did the capital come from? Who came to work in the mills?



*Fig. 16 – **Jamsetjee Jeejeebhoy.***
*Jeejeebhoy was the son of a Parsi weaver. Like many others of his time, he was involved in the China trade and shipping. He owned a large fleet of ships, but competition from English and American shippers forced him to sell his ships by the 1850s.*

### 4.1 The Early Entrepreneurs

Industries were set up in different regions by varying sorts of people. Let us see who they were.

The history of many business groups goes back to trade with China. From the late eighteenth century, as you have read in your book last year, the British in India began exporting opium to China and took tea from China to England. Many Indians became junior players in this trade, providing finance, procuring supplies, and shipping consignments. Having earned through trade, some of these businessmen had visions of developing industrial enterprises in India. In Bengal, Dwarkanath Tagore made his fortune in the China trade before he turned to industrial investment, setting up six joint-stock companies in the 1830s and 1840s. Tagore's enterprises sank along with those of others in the wider business crises of the 1840s, but later in the nineteenth century many of the China traders became successful industrialists. In Bombay, Parsis like Dinshaw Petit and Jamsetjee Nusserwanjee Tata who built huge industrial empires in India, accumulated their initial wealth partly from exports to China, and partly from raw cotton shipments to England. Seth Hukumchand, a Marwari businessman who set up the first Indian jute mill in Calcutta in 1917, also traded with China. So did the father as well as grandfather of the famous industrialist G.D. Birla.



*Fig. 17 – **Dwarkanath Tagore.***
*Dwarkanath Tagore believed that India would develop through westernisation and industrialisation. He invested in shipping, shipbuilding, mining, banking, plantations and insurance.*

Capital was accumulated through other trade networks. Some merchants from Madras traded with Burma while others had links with the Middle East and East Africa. There were yet other

# 4 కర్మాగారాల రాక

బొంబాయిలో మొదటి నూలు మిల్లు 1854లో ఏర్పాటైంది. అది రెండు సంవత్సరాల తర్వాత ఉత్పత్తిని ప్రారంభించింది. 1862 నాటికి 94,000 కుదురులు, 2150 మగ్గాలతో నాలుగు మిల్లులు పని చేశాయి. దాదాపు అదే సమయంలో బెంగాల్లో జనపనార మిల్లులు ఏర్పాటయ్యాయి. మొదటిది 1855లో, మరొకటి ఏడు సంవత్సరాల తర్వాత 1862 లో స్థాపించబడింది. 1860లలో ఉత్తర భారతదేశంలోని కాన్పూర్‌లో ఎల్గిన్ మిల్లు ప్రారంభించబడింది. ఒక సంవత్సరం తర్వాత అహ్మదాబాద్‌లో మొదటి నూలు మిల్లు ప్రారంభమైంది. 1874 నాటికి మద్రాస్‌లో మొదటి నూలు వడికే, నేత నేసే మిల్లు ఉత్పత్తిని ప్రారంభించింది.



చిత్రం 16 – జంషెట్జీ జీజీభోయ్

జీజీభోయ్ ఒక పార్శీ నేతపనివారి కుమారుడు. అతని కాలంలోని అనేక కుటుంబాలలాగే అతను చైనాతో వాణిజ్యం, ఓడల ద్వారా సరుకు రవాణాలో పాల్గొన్నాడు. అతనికి పెద్ద సంఖ్యలో ఓడలు ఉండేవి. కానీ ఇంగ్లీష్, అమెరికా ఓడ రవాణా దారుల పోటీ కారణంగా 1850ల నాటికి అతని ఓడలను విక్రయించవలసి వచ్చింది.

పరిశ్రమలను ఎవరు స్థాపించారు ? పెట్టుబడి ఎక్కడి నుంచి లభించింది? ఈ మిల్లుల్లో పని చేయడానికి ఎవరు వచ్చారు?

## 4.1 తొలి పారిశ్రామిక వేత్తలు

పరిశ్రమలు వివిధ ప్రాంతాలలో వివిధ రకాల వ్యక్తులచే స్థాపించబడ్డాయి. వారు ఎవరో చూద్దాం.

అనేక వ్యాపార సమూహాల చరిత్ర తెలుసుకోవాలంటే చైనాతో వర్తకాన్ని అధ్యయనం చేయాలి. మీరు గత సంవత్సరం పుస్తకంలో చదివినట్లుగా, పద్దెనిమిదవ శతాబ్దం చివరి నుండి భారతదేశంలోని బ్రిటిష్ వారు చైనాకు నల్లమందు ఎగుమతి చేసి చైనా నుండి తేయాకును ఇంగ్లండ్‌కు దిగుమతి చేసుకునేవారు. చాలా మంది భారతీయులు ఈ వ్యాపారంలో ధనాన్ని పెట్టుబడిగా పెట్టడం, సామాగ్రిని సేకరించడం, ఓడలకు సరుకులను అందించడం ద్వారా చిన్నస్థాయి సహాయకారులుగా వుండేవారు. వాణిజ్యం ద్వారా సంపాదించిన తర్వాత ఈ వ్యాపారవేత్తలలో కొందరు భారతదేశంలో పారిశ్రామిక సంస్థలను అభివృద్ధి చేయాలనే ఆలోచనలు చేశారు. బెంగాల్లో ద్వారకానాథ్ ఠాగూర్ 1830, 1840లలో ఆరు ఉమ్మడి భాగస్వామ్య కంపెనీలను స్థాపించి పారిశ్రామిక పెట్టుబడుల వైపు మళ్ళడానికి ముందు చైనా వాణిజ్యంలో లాభపడ్డాడు. 1840ల విస్తృత వ్యాపార సంక్షోభాలలో ఠాగూర్ సంస్థలు కూడా ఇతరులతోపాటు నష్టాలకు గురయ్యాయి. అయితే ఆ తర్వాత పంతొమ్మిదవ శతాబ్దంలో అనేక మంది చైనా వ్యాపారులు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారారు. భారతదేశంలోని బొంబాయిలో భారీ పారిశ్రామిక సామ్రాజ్యాలను నిర్మించిన పార్శీలు దిన్‌షా పెటిట్, జంషెట్జీ నుసెర్వాంజీ టాటాలు వారి ప్రారంభ సంపదను పాక్షికంగా చైనాకు ఎగుమతి చేయడం ద్వారా మరియు పాక్షికంగా ఇంగ్లండుకు ముడిపత్తి రవాణా ద్వారా సమకూర్చుకున్నారు. 1917లో కలకత్తాలో మొట్టమొదటి భారతీయ జనపనార మిల్లును స్థాపించిన మార్వాడీ వ్యాపారవేత్త సేఠ్ హుకుంచంద్ కూడా చైనాతో వ్యాపారం చేశాడు. ప్రముఖ పారిశ్రామికవేత్త జి.డి.బిర్లా తండ్రి, తాత కూడా అలాగే చేశారు.



చిత్రం 17 – ద్వారకనాథ్ ఠాగూర్

పాశ్చాత్యీకరణ, పారిశ్రామికీకరణ ద్వారా భారతదేశం అభివృద్ధి చెందుతుందని ద్వారకనాథ్ ఠాగూర్ విశ్వసించాడు. అతను ఓడల ద్వారా సరుకుల రవాణా, ఓడల నిర్మాణం, గనుల తవ్వకాలు, బ్యాంకింగ్, తోటల పెంపకం మరియు బీమా రంగంలో పెట్టుబడులు పెట్టాడు.

ఇతర వాణిజ్య అనుసంధానాల ద్వారా మూలధనం సేకరించుకున్నారు. మద్రాసుకు చెందిన కొందరు వ్యాపారులు బర్మాతో వర్తకం చేయగా మరికొందరు మధ్య ప్రాచ్యం, తూర్పు ఆఫ్రికాలతో సంబంధాలు కలిగివున్నారు. ఇంకా మరికొన్ని వాణిజ్య

commercial groups, but they were not directly involved in external trade. They operated within India, carrying goods from one place to another, banking money, transferring funds between cities, and financing traders. When opportunities of investment in industries opened up, many of them set up factories.

As colonial control over Indian trade tightened, the space within which Indian merchants could function became increasingly limited. They were barred from trading with Europe in manufactured goods, and had to export mostly raw materials and food grains – raw cotton, opium, wheat and indigo – required by the British. They were also gradually edged out of the shipping business.

Till the First World War, European Managing Agencies in fact controlled a large sector of Indian industries. Three of the biggest ones were Bird Heiglers & Co., Andrew Yule, and Jardine Skinner & Co. These Agencies mobilised capital, set up joint-stock companies and managed them. In most instances Indian financiers provided the capital while the European Agencies made all investment and business decisions. The European merchant-industrialists had their own chambers of commerce which Indian businessmen were not allowed to join.



***Fig. 18 – Partners in enterprise – J.N. Tata, R.D. Tata, Sir R.J. Tata, and Sir D.J. Tata.***
*In 1912, J.N. Tata set up the first iron and steel works in India at Jamshedpur. Iron and steel industries in India started much later than textiles. In colonial India industrial machinery, railways and locomotives were mostly imported. So capital goods industries could not really develop in any significant way till Independence.*

### 4.2 Where Did the Workers Come From?

Factories needed workers. With the expansion of factories, this demand increased. In 1901, there were 584,000 workers in Indian factories. By 1946 the number was over 2,436, 000. Where did the workers come from?

In most industrial regions workers came from the districts around. Peasants and artisans who found no work in the village went to the industrial centres in search of work. Over 50 per cent workers in the Bombay cotton industries in 1911 came from the neighbouring district of Ratnagiri, while the mills of Kanpur got most of their textile hands from the villages within the district of Kanpur. Most often millworkers moved between the village and the city, returning to their village homes during harvests and festivals.

Over time, as news of employment spread, workers travelled great distances in the hope of work in the mills. From the United Provinces, for instance, they went to work in the textile mills of Bombay and in the jute mills of Calcutta.



***Fig. 19 – Young workers of a Bombay mill, early twentieth century.***
*When workers went back to their village homes, they liked dressing up.*

సమూహాలు ఉండేవి. కానీ వారు విదేశీ వాణిజ్యంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. వారు వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకువెళ్ళడం, డబ్బును బ్యాంక్‌లో దాచడం, నగరాల మధ్య నిధులను బదిలీ చేయడం, వ్యాపారులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా భారతదేశంలో పనిచేశారు. పరిశ్రమలలో పెట్టుబడి అవకాశాలు లభించినప్పుడు వారిలో చాలా వరకు పరిశ్రమలను నెలకొల్పారు.

భారతీయ వాణిజ్యంపై వలసవాద నియంత్రణ కఠినతరం కావడంతో భారతీయ వ్యాపారులు పనిచేసే పరిధి చాలా పరిమితమయ్యింది. వారు ఉత్పత్తి చేసిన వస్తువులతో ఐరోపాతో వ్యాపారం చేయకుండా నిరోధించారు. వారు బ్రిటీష్ వారికి అవసరమైన ముడిపత్తి, నల్లమందు, గోధుమలు, నీలిమందు లాంటి ముడిసరుకులు, ఆహారధాన్యాలు మాత్రమే ఎక్కువగా ఎగుమతి చేయవలసి వచ్చింది. వారిని క్రమంగా ఓడల సరకు రవాణా వ్యాపారం నుండి కూడా తప్పించారు.

నిజానికి మొదటి ప్రపంచ యుద్ధం వరకు ఐరోపాకు చెందిన నిర్వాహక సంస్థలు భారతీయ పరిశ్రమలలోని ఎక్కువ భాగాన్ని నియంత్రించాయి. వాటిలో బర్డ్ హీగ్లర్స్ కంపెనీ, ఆండ్రూ యేల్ మరియు జార్డిన్ స్కిన్నర్ అనేవి మూడు అతిపెద్ద కంపెనీలు. ఈ సంస్థలు మూలధనాన్ని సమీకరించాయి. ఉమ్మడి భాగస్వామ్య కంపెనీలను స్థాపించి వాటిని నిర్వహించాయి. చాలా సందర్భాలలో భారతీయ వడ్డీ వ్యాపారస్తులు మూలధనాన్ని అందించగా ఐరోపా సంస్థలన్నీ పెట్టుబడి, వ్యాపార నిర్ణయాలు తీసుకునేవి. ఐరోపా వ్యాపార పారిశ్రామిక వేత్తలకు తమ స్వంత వాణిజ్య చాంబర్లు ఉండేవి. వీటిలో భారతీయ వ్యాపారవేత్తలు చేరడానికి అనుమతించే వారు కాదు.



చిత్రం18 – సంస్థల భాగస్వాములు. జె.యన్.టాటా, ఆర్.డి. టాటా, సర్ ఆర్. జె. టాటా మరియు డి.జె. టాటా. 1912లో జె.యన్. టాటా భారతదేశంలో మొదటి ఇనుము – ఉక్కు పరిశ్రమను జంషెడ్‌పూర్‌లో ఏర్పాటు చేశారు. భారతదేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమలు వస్త్రాల కంటే చాలా ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. వలస భారతదేశంలో పారిశ్రామిక యంత్రాలు, రైల్వేలు, లోకోమోటివ్‌లు చాలా వరకు దిగుమతి అయ్యాయి. కాబట్టి స్వాతంత్ర్యం వచ్చే వరకు మూలధన వస్తు పరిశ్రమలు చెప్పుకోదగిన రీతిలో అభివృద్ధి చెందలేదు.

## 4.2 కార్మికులు ఎక్కడ నుండి వచ్చారు?

పరిశ్రమలకు కార్మికులు కావాలి. కర్మాగారాల విస్తరణతో ఈ డిమాండ్ పెరిగింది. 1901లో భారతదేశ పరిశ్రమలలో 5,84,000 మంది కార్మికులు ఉన్నారు. 1946 నాటికి వారి సంఖ్య 24,36,000 కంటే ఎక్కువయ్యింది. ఈ కార్మికులు ఎక్కడ నుంచి వచ్చారు?

చాలా పారిశ్రామిక ప్రాంతాలకు చుట్టు ప్రక్కల జిల్లాల నుండి కార్మికులు వచ్చారు. గ్రామంలో పని దొరకని రైతులు, చేతివృత్తుల వారు పని వెతుక్కుంటూ పారిశ్రామిక కేంద్రాలకు వెళ్లారు. 1911లో బొంబాయి నూలు పరిశ్రమలలో 50 శాతానికి పైగా కార్మికులు పొరుగు జిల్లా రత్నగిరి నుండి వచ్చారు. అయితే కాన్పూర్ మిల్లులకు చాలా వరకు కాన్పూర్ జిల్లాలోని గ్రామాల నుండి వస్త్రకార్మికులు వచ్చారు. తరచుగా మిల్లు కార్మికులు గ్రామం, నగరాల మధ్య అటు ఇటూ తిరుగుతూ పంటల కోతలు, పండుగల సమయంలో వారి గ్రామంలోని ఇంటికి తిరిగి వచ్చేవారు.

కాలక్రమేణా ఉపాధి వార్తలు వ్యాప్తి చెందడంతో కార్మికులు మిల్లులలో పని కోసం చాలా దూరాలు వెళ్ళేవారు. ఉదాహరణకు యునైటెడ్ ప్రావిన్స్‌ల నుండి వారు బొంబాయిలోని వస్త్రాల మిల్లులలో, కలకత్తాలోని జనపనార మిల్లులలో పని చేయడానికి వెళ్ళారు.



చిత్రం 19 – ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో బొంబాయి మిల్లుకు చెందిన యువ కార్మికులు.
కార్మికులు తమ గ్రామంలోని ఇళ్ళకు తిరిగి వెళ్ళినప్పుడు వారు మంచి దుస్తులు ధరించడానికి ఇష్టపడేవారు.

Getting jobs was always difficult, even when mills multiplied and the demand for workers increased. The numbers seeking work were always more than the jobs available. Entry into the mills was also restricted. Industrialists usually employed a jobber to get new recruits. Very often the jobber was an old and trusted worker. He got people from his village, ensured them jobs, helped them settle in the city and provided them money in times of crisis. The jobber therefore became a person with some authority and power. He began demanding money and gifts for his favour and controlling the lives of workers.

The number of factory workers increased over time. However, as you will see, they were a small proportion of the total industrial workforce.



***Fig. 20 – A head jobber.***
*Notice how the posture and clothes emphasise the jobber's position of authority.*

**Source E**

Vasant Parkar, who was once a millworker in Bombay, said:

'The workers would pay the jobbers money to get their sons work in the mill ... The mill worker was closely associated with his village, physically and emotionally. He would go home to cut the harvest and for sowing. The Konkani would go home to cut the paddy and the Ghati, the sugarcane. It was an accepted practice for which the mills granted leave.'

Meena Menon and Neera Adarkar, *One Hundred Years: One Hundred Voices,* 2004.

Source



***Fig. 21 – Spinners at work in an Ahmedabad mill.***
*Women worked mostly in the spinning departments.*

**Source F**

Bhai Bhosle, a trade unionist of Bombay, recollected his childhood in the 1930s and 1940s:

'In those days, the shift was 10 hours – from 5 pm to 3 am – terrible working hours. My father worked for 35 years; he got the asthma like disease and could not work any more...Then my father went back to village.'

Meena Menon and Neera Adarkar, *One Hundred Years: One Hundred Voices.*

Source

మిల్లులు అనేక రెట్లు పెరిగి కార్మికులకు డిమాండ్ పెరిగినప్పటికీ ఉద్యోగాలు పొందడం ఎల్లప్పుడూ కష్టంగా ఉండేది. అందుబాటులో ఉన్న ఉద్యోగాల కంటే పని కోరుకునే వారి సంఖ్య ఎప్పుడూ ఎక్కువగా ఉండేది. మిల్లుల్లో ప్రవేశంపై కూడా ఆంక్షలు విధించారు. పారిశ్రామిక వేత్తలు సాధారణంగా కొత్త నియామకాలు చేపట్టడానికి ధళారిని నియమించుకునేవారు. చాలా తరచుగా ఈ దళారి పాత, నమ్మకమైన కార్మికుడు అయివుంటాడు. అతను తన గ్రామంలోని ప్రజలను కూడగట్టుకొని వారికి ఉద్యోగాలు కల్పించేవాడు. నగరంలో స్థిరపడటానికి సహాయం చేసేవాడు. కష్టసమయాల్లో వారికి ఆర్థిక సహాయం అందించేవాడు. కాబట్టి ఈ దళారి కొంత అధికారం, శక్తి వున్న వ్యక్తి అయ్యాడు. అతను తన కోసం డబ్బు, బహుమతులు డిమాండ్ చేస్తూ కార్మికుల జీవితాలను నియంత్రించడం ప్రారంభించాడు.



చిత్రం **20** – ఒక ప్రధాన దళారీ
అతను నిలబడ్డ తీరు, వస్త్రధారణ దళారి అధికార స్థానాన్ని ఎలా నొక్కి చెబుతున్నాయో గమనించండి.

కాల క్రమేణా కర్మాగార కార్మికుల సంఖ్య పెరిగింది. అయినప్పటికీ వారు మొత్తం పారిశ్రామిక శ్రామిక శక్తిలో ఒక చిన్న భాగంగా మీకు కనిపిస్తుంది.

మూలం-*E*

బొంబాయిలో ఒకప్పుడు మిల్లు కార్మికుడుగా ఉన్న వసంత్ పార్కర్ ఇలా అన్నాడు: కార్మికులు తమ కుమారులకు మిల్లులో పని ఇప్పించడానికి దళారీకి డబ్బు ఇస్తారు. మిల్లు కార్మికుడు తన గ్రామంతో భౌతికంగా, మానసికంగా సన్నిహితంగా ఉండేవాడు. పంట కోయడానికి, విత్తడానికి ఇంటికి వెళ్ళేవాడు. వరి, ఘాటీ, చెరకు కోయడానికి కొంకణి ఇంటికి వెళ్తాడు. ఈ పనులకు సాధారణంగా మిల్లువారు అతనికి సెలవు మంజూరు చేసేవారు.

మీనా మీనన్ మరియు నీరా అదార్కర్
వంద సంవత్సరాలు : వంద స్వరాలు, 2004.



చిత్రం **21** – అహ్మదాబాద్ మిల్లులో నూలు వడికే పని చేస్తున్న వారు. మహిళలు ఎక్కువగా నూలు వడికే విభాగాల్లో పనిచేసేవారు.

మూలం-*F*

భాయ్ భోస్లే బొంబాయికి చెందిన కార్మిక సంఘ నాయకుడు. 1930, 1940లలో తన బాల్యాన్ని ఇలా గుర్తు చేసుకున్నాడు. 'ఆ రోజుల్లో 10 గంటలకు పని మార్పు జరిగేది. సాయంత్రం 5 గంటల నుండి తెల్లవారుజామున 3 గంటలు వరకు భయంకరమైన పని గంటలు. నా తండ్రి 35 సంవత్సరాలు పనిచేసాడు. అతనికి ఆస్తమా వంటి జబ్బు వచ్చింది. ఇక పని చేయలేకపోయాడు. తర్వాత మా నాన్న తిరిగి గ్రామానికి వెళ్ళిపోయాడు.
మీనా మీనన్ మరియు నీరా అదార్కర్.
వంద సంవత్సరాలు : వంద స్వరాలు.

Source

పారిశ్రామికీకరణ యుగం

# 5 The Peculiarities of Industrial Growth

European Managing Agencies, which dominated industrial production in India, were interested in certain kinds of products. They established tea and coffee plantations, acquiring land at cheap rates from the colonial government; and they invested in mining, indigo and jute. Most of these were products required primarily for export trade and not for sale in India.

When Indian businessmen began setting up industries in the late nineteenth century, they avoided competing with Manchester goods in the Indian market. Since yarn was not an important part of British imports into India, the early cotton mills in India produced coarse cotton yarn (thread) rather than fabric. When yarn was imported it was only of the superior variety. The yarn produced in Indian spinning mills was used by handloom weavers in India or exported to China.

By the first decade of the twentieth century a series of changes affected the pattern of industrialisation. As the swadeshi movement gathered momentum, nationalists mobilised people to boycott foreign cloth. Industrial groups organised themselves to protect their collective interests, pressurising the government to increase tariff protection and grant other concessions. From 1906, moreover, the export of Indian yarn to China declined since produce from Chinese and Japanese mills flooded the Chinese market. So industrialists in India began shifting from yarn to cloth production. Cotton piece-goods production in India doubled between 1900 and 1912.

Yet, till the First World War, industrial growth was slow. The war created a dramatically new situation. With British mills busy with war production to meet the needs of the army, Manchester imports into India declined. Suddenly, Indian mills had a vast home market to supply. As the war prolonged, Indian factories were called upon to supply war needs: jute bags, cloth for army uniforms, tents and leather boots, horse and mule saddles and a host of other items. New factories were set up and old



*Fig. 22 – The first office of the Madras Chamber of Commerce.*
*By the late nineteenth century merchants in different regions began meeting and forming Chambers of Commerce to regulate business and decide on issues of collective concern.*

# 5 పారిశ్రామిక వృద్ధి ప్రత్యేకతలు

భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తిలో అధిపత్యం చెలాయించిన ఐరోపా నిర్వహణ సంస్థలకు కొన్ని రకాల ఉత్పత్తులపై మాత్రమే అసక్తి ఉంది. వలస ప్రభుత్వం నుండి చౌక ధరలకు భూమిని కొనుగోలు చేసుకొని వారు తేయాకు, కాఫీ తోటలను పెంచారు. వారు గనుల త్రవ్వకం, నీలిమందు, జనుములో పెట్టుబడి పెట్టారు. వీటిలో ఎక్కువ భాగం ప్రధానంగా ఎగుమతి వాణిజ్యానికే తప్ప భారతదేశంలో అమ్మకానికి కాదు.

పంతొమ్మిదవ శతాబ్దపు చివరి భాగంలో భారతీయ వ్యాపారవేత్తలు పరిశ్రమలను స్థాపించడం ప్రారంభించినపుడు వారు భారత మార్కెట్‌లోని మాంచెస్టర్ వస్తువులతో పోటీ పడకుండా తప్పించుకున్నారు. భారతదేశంలోకి బ్రిటీష్ దిగుమతులలో నూలు ముఖ్యమైన భాగం కానందున భారతదేశంలోని మొదటి పత్తి మిల్లులు ఫాబ్రిక్ (ప్రత్తి, నైలాన్, ఉన్ని, పట్టు కలిపి ఉత్పత్తి చేసిన) కంటే ముతక నూలును ఉత్పత్తి చేశారు. మేలు రకానికి చెందిన నూలును మాత్రమే దిగుమతి చేసుకునేవారు. భారతీయ నూలు మిల్లులలో ఉత్పత్తి చేయబడిన నూలు భారతదేశంలోని చేనేత మర మగ్గాలకు ఉపయోగించే వారు లేదా చైనాకు ఎగుమతి చేసేవారు.

ఇరవయ్యవ శతాబ్దపు మొదటి దశాబ్దం నాటికి అనేక మార్పులు పారిశ్రామికీకరణ విధానాన్ని ప్రభావితం చేశాయి. స్వదేశీ ఉద్యమం ఊపందుకోవడంతో జాతీయవాదులు విదేశీ వస్త్రాలను బహిష్కరించడానికి ప్రజలను సమీకరించారు. పారిశ్రామిక సమూహాలు తమ సమిష్టి ప్రయోజనాలను కాపాడుకోవడానికి తమను తాము సంఘటితం చేసుకుని సుంకాల ద్వారా రక్షణను పెంచాలని, ఇతర రాయితీలను మంజూరు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. 1906 నుండి చైనా, జపాను మిల్లుల నుండి ఉత్పత్తి చైనా మార్కెట్‌ను ముంచెత్తడంతో చైనాకు భారతీయ నూలు ఎగుమతి క్షీణించింది. కాబట్టి భారతదేశంలోని పారిశ్రామిక వేత్తలు నూలు నుండి వస్త్ర ఉత్పత్తికి మారడం ప్రారంభించారు. 1900-1912 మధ్య భారతదేశంలో నూలు వస్త్రం ఉత్పత్తి రెట్టింపు అయింది.

అయినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం వరకు, పారిశ్రామిక వృద్ధి నెమ్మదిగా ఉంది. అకస్మికంగా యుద్ధం కొత్త పరిస్థితిని సృష్టించింది. బ్రిటిష్ మిల్లులు సైనిక అవసరాలను తీర్చడానికి యుద్ధ ఉత్పత్తిలో తీరికలేకుండా ఉండటంతో భారతదేశంలోకి మాంచెస్టర్ దిగుమతులు తగ్గాయి. భారతీయ మిల్లులకు సరఫరా చేయడానికి సొంత విస్తృత మార్కెట్ ఉంది. యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగడంతో భారతీయ పరిశ్రమలు యుద్ధ అవసరాల కోసం జనపనార సంచులు, సైనిక ఏకరూప దుస్తులు, వస్త్రాలు, గుడారాలు, తోలు బూట్లు, గుర్రం, కంచర గాడిదల జీనులు, అనేక ఇతర వస్తువులు ఉత్పత్తి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త పరిశ్రమలు స్థాపించబడ్డాయి, పాతవి ఎక్కువ



*చిత్రం 22 – మద్రాసు వాణిజ్య మండలి మొదటి కార్యాలయం*
*పంతొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి వివిధ ప్రాంతాలలోని వ్యాపారులు సమావేశమై వ్యాపారాన్ని నియంత్రించడానికి, అందరికీ సంబంధించిన సమస్యలపై నిర్ణయం తీసుకోవడానికి వాణిజ్య మండళ్ళను ఏర్పాటు చేయడం ప్రారంభించారు.*

ones ran multiple shifts. Many new workers were employed and everyone was made to work longer hours. Over the war years industrial production boomed.

After the war, Manchester could never recapture its old position in the Indian market. Unable to modernise and compete with the US, Germany and Japan, the economy of Britain crumbled after the war. Cotton production collapsed and exports of cotton cloth from Britain fell dramatically. Within the colonies, local industrialists gradually consolidated their position, substituting foreign manufactures and capturing the home market.

### 5.1 Small-scale Industries Predominate

While factory industries grew steadily after the war, large industries formed only a small segment of the economy. Most of them – about 67 per cent in 1911 – were located in Bengal and Bombay. Over the rest of the country, small-scale production continued to predominate. Only a small proportion of the total industrial labour force worked in registered factories: 5 per cent in 1911 and 10 per cent in 1931. The rest worked in small workshops and household units, often located in alleys and bylanes, invisible to the passer-by.



***Fig. 23 – A Hand-woven Cloth.***
*The intricate designs of hand-woven cloth could not be easily copied by the mills.*

In fact, in some instances, handicrafts production actually expanded in the twentieth century. This is true even in the case of the handloom sector that we have discussed. While cheap machine-made thread wiped out the spinning industry in the nineteenth century, the weavers survived, despite problems. In the twentieth century, handloom cloth production expanded steadily: almost trebling between 1900 and 1940.

How did this happen?

This was partly because of technological changes. Handicrafts people adopt new technology if that helps them improve production without excessively pushing up costs. So, by the second decade of the twentieth century we find weavers using looms with a **fly shuttle.** This increased productivity per worker, speeded up production and reduced labour demand. By 1941, over 35 per cent of handlooms in India were fitted with fly shuttles: in regions like Travancore, Madras, Mysore, Cochin, Bengal the proportion was 70 to 80 per cent. There were several other small innovations that helped weavers improve their productivity and compete with the mill sector.

**New words**

Fly shuttle – It is a mechanical device used for weaving, moved by means of ropes and pullies. It places the horizontal threads ( called the weft) into the verticle threads (called the warp). The invention of the fly shuttle made it possible for weavers to operate large looms and weave wide pieces of cloth.

షిఫ్టులలో నడిచాయి. చాలా మంది కొత్త కార్మికులు నియమించబడ్డారు. ప్రతి ఒక్కరూ ఎక్కువ గంటలు పని చేసేలా చేసారు. యుద్ధ సంవత్సరాల్లో పారిశ్రామిక ఉత్పత్తి పుంజుకుంది.

యుద్ధం తర్వాత మాంచెస్టర్ భారతీయ మార్కెట్లో తన పాత స్థానాన్ని ఎప్పటికీ తిరిగి ఆక్రమించలేకపోయింది. అమెరికా, జర్మనీ, జపాన్‌లతో సమానంగా ఆధునీకరించలేక, పోటీపడలేక యుద్ధం తర్వాత బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. పత్తి ఉత్పత్తి పడిపోయింది. బ్రిటన్ నుండి నూలు వస్త్రాల ఎగుమతులు ఆకస్మికంగా పడిపోయాయి. వలసదేశాలలో స్థానిక పారిశ్రామిక వేత్తలు క్రమంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. వీరు విదేశీ తయారీదారులకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ మార్కెట్‌ను స్వాధీనపరచుకున్నారు.

## 5.1 చిన్న తరహా పరిశ్రమల ఆధిపత్యం

యుద్ధానంతరం కర్మాగారాల పరిశ్రమలు స్థిరంగా వృద్ధి చెందగా పెద్ద పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థలోని ఒక చిన్న భాగాన్ని మాత్రమే ఆక్రమించాయి. 1911లో వాటిలో ఎక్కువ భాగం అంటే దాదాపుగా 67 శాతం బొంబాయి, కలకత్తాలలోనే ఉండేవి. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న తరహా ఉత్పత్తి అగ్రస్థానంలో కొనసాగింది. మొత్తం పారిశ్రామిక శ్రామికశక్తిలో కొద్ది భాగం మాత్రమే గుర్తించబడిన పరిశ్రమల్ని పని చేసింది. అనగా 1911 లో 5 శాతం, 1931 లో 10 శాతం మాత్రమే వీటిలో ఉన్నారు. మిగిలిన వారు చిన్న చిన్న కార్యశాలల్లో, గృహాలలో పని చేశారు. ఇవి సందులు, చిన్న చిన్న గొందులలో వుండేవి. ఇవి పాదచారులకు కూడా కనిపించనంతటి చిన్నవి.



చిత్రం 23 – చేతితో నేసిన వస్త్రం
చేతితో నేసిన వస్త్రం యొక్క క్లిష్టమైన రూపకల్పనను మిల్లులు సులభంగా కాపీ చేయలేవు.

నిజానికి కొన్ని సందర్భాల్లో హస్తకళల ఉత్పత్తి 20వ శతాబ్దంలో విస్తరించింది. మనం చర్చించుకున్న చేనేతరంగం విషయంలోనూ ఇది నిజమైంది. 19వ శతాబ్దంలో చౌకైన యంత్రంతో తయారుచేయబడిన దారం నూలు వడికే పరిశ్రమలు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ నేత కార్మికులు మనుగడ సాగించారు. ఇరవయ్యవ శతాబ్దంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి క్రమంగా విస్తరించింది. ఇది 1900 మరియు 1940 మధ్య దాదాపు మూడు రెట్లు పెరిగింది.

ఇది ఎలా జరిగింది?

ఇది కొంతవరకు సాంకేతిక మార్పుల కారణంగా జరిగింది. ఎక్కువ వ్యయాలు లేకుండా ఉత్పత్తి పెంచడానికి దోహదపడే నూతన సాంకేతికతను హస్తకళల వారు ఉపయోగించారు. కాబట్టి ఇరవయ్యవ శతాబ్దపు రెండవ దశాబ్దం నాటికి ఫ్లై షటిల్‌తో మగ్గాలను ఉపయోగించే నేత కార్మికులను మనం చూడవచ్చు. ఇది సగటు కార్మికుని ఉత్పాదకతను పెంచింది. ఉత్పత్తిని వేగవంతం చేసింది. కార్మిక డిమాండ్‌ను తగ్గించింది. 1941 నాటికి భారతదేశంలోని చేనేతలో 35 శాతానికి పైగా ఫ్లై షటిల్‌లను అమర్చారు. ట్రావెన్ కోర్, మద్రాస్, మైసూర్, కొచ్చిన్, బెంగాల్ వంటి ప్రాంతాలలో ఈ నిష్పత్తి 70 నుండి 80 శాతం ఉంది. చేనేత కార్మికులు తమ ఉత్పాదకతను మెరుగుపరచడంలో అనేక ఇతర చిన్న ఆవిష్కరణలు జరిగి మిల్లు రంగంతో పోటీ పడేలా చేశాయి.

### కొత్త పదాలు

ఫ్లై షటిల్ – ఇది తీగలు, కప్పీల ద్వారా కదిలించబడే నేత కోసం ఉపయోగించే ఒక యాంత్రిక పరికరం. ఇది అడ్డ దారాలను (వెఫ్ట్ అని పిలుస్తారు) నిలువు దారాలతో (వార్ప్ అని పిలుస్తారు) కలుపుతుంది. ఫ్లై షటిల్ ఆవిష్కరణ, నేత కార్మికులకు పెద్ద మగ్గాలు ఉపయోగించి వెడల్పు బట్టలు నేయడం సాధ్యం చేసింది.

Certain groups of weavers were in a better position than others to survive the competition with mill industries. Amongst weavers some produced coarse cloth while others wove finer varieties. The coarser cloth was bought by the poor and its demand fluctuated violently. In times of bad harvests and famines, when the rural poor had little to eat, and their cash income disappeared, they could not possibly buy cloth. The demand for the finer varieties bought by the well-to-do was more stable. The rich could buy these even when the poor starved. Famines did not affect the sale of Banarasi or Baluchari saris. Moreover, as you have seen, mills could not imitate specialised weaves. Saris with woven borders, or the famous lungis and handkerchiefs of Madras, could not be easily displaced by mill production.

Weavers and other craftspeople who continued to expand production through the twentieth century, did not necessarily prosper. They lived hard lives and worked long hours. Very often the entire household – including all the women and children – had to work at various stages of the production process. But they were not simply remnants of past times in the age of factories. Their life and labour was integral to the process of industrialisation.




***Fig. 24 – Location of large-scale industries in India, 1931.***
*The circles indicate the size of industries in the different regions.*

మిల్లు పరిశ్రమలతో పోటీని తట్టుకుని నిలబడేందుకు కొన్ని రకాల నేత కార్మికులు ఇతరుల కంటే మెరుగైన స్థితిలో ఉన్నారు. నేత కార్మికులలో కొందరు ముతక వస్త్రాన్ని ఉత్పత్తి చేసారు. మరికొందరు నాజూకు రకాలను నేసేవారు. ముతక వస్త్రాన్ని పేదలు కొనుగోలు చేసేవారు. దాని డిమాండ్ విపరీతమైన హెచ్చుతగ్గులకు లోనయింది. పంటలు సరిగా పండనప్పుడు, కరువుల కాలంలో గ్రామీణ పేదలకు తినడానికి కూడా ఏమీ లేనపుడు, వారి నగదు ఆదాయం అదృశ్యమైనప్పుడు వారు వస్త్రాన్ని కొనుగోలు చేయలేరు. బాగా సంపాదించిన వారు కొనుగోలు చేసిన నాణ్యమైన రకాలకు డిమాండ్ మరింత స్థిరంగా ఉండేది. పేదలు ఆకలితో ఉన్నప్పుడు కూడా ధనికులు వీటిని కొనుగోలు చేయవచ్చు. బనారసీ లేదా బలూచరీ చీరల అమ్మకాలపై కరువు ప్రభావం చూపలేదు. అంతే కాకుండా మీరు చూసినట్లుగా, మిల్లులు ప్రత్యేకమైన నేతలను అనుకరించలేవు. నేసిన అంచులతో కూడిన చీరలు లేదా మద్రాస్ లోని ప్రసిద్ధ లుంగీలు, రుమాళ్ళు, మిల్లు ఉత్పత్తి వల్ల సులభంగా తమ స్థానాన్ని కోల్పోవు.

ఇరవయ్యవ శతాబ్దంలో ఉత్పత్తిని విస్తరించడం కొనసాగించిన నేత కార్మికులు, ఇతర హస్తకళాకారులు అందరూ అభివృద్ధి చెందలేదు. వారి జీవితాలు దుర్భరంగా ఉండేవి. ఎక్కువ గంటలు పనిచేసేవారు. చాలా తరుచుగా స్త్రీలు, పిల్లలతో సహా ఇంటిల్లిపాది ఉత్పత్తి ప్రక్రియలోని వివిధ దశలలో పని చేయాల్సి వచ్చేది. కానీ అవి కర్మాగారాల యుగంలో గత కాలపు అవశేషాలుగా మిగిలిపోలేదు. వారి జీవితం, శ్రమ పారిశ్రామికీకరణ ప్రక్రియలో అంతర్భాగంగా ఉండిపోయింది.




చిత్రం **24** – భారతదేశంలో పెద్ద స్థాయి పరిశ్రమలు గల ప్రాంతాలు ***1931.***
వృత్తాలు వివిధ ప్రాంతాలలోని పరిశ్రమల పరిమాణాన్ని సూచిస్తాయి.

# 6 Market for Goods

We have seen how British manufacturers attempted to take over the Indian market, and how Indian weavers and craftsmen, traders and industrialists resisted colonial controls, demanded tariff protection, created their own spaces, and tried to extend the market for their produce.

But when new products are produced people have to be persuaded to buy them. They have to feel like using the product. How was this done?

One way in which new consumers are created is through advertisements. As you know, advertisements make products appear desirable and necessary. They try to shape the minds of people and create new needs. Today we live in a world where advertisements surround us. They appear in newspapers, magazines, hoardings, street walls, television screens. But if we look back into history we find that from the very beginning of the industrial age, advertisements have played a part in expanding the markets for products, and in shaping a new consumer culture.

When Manchester industrialists began selling cloth in India, they put labels on the cloth bundles. The label was needed to make the place of manufacture and the name of the company familiar to the buyer. The label was also to be a mark of quality. When buyers saw 'MADE IN MANCHESTER' written in bold on the label, they were expected to feel confident about buying the cloth.




*Fig. 25 – Gripe Water calendar of 1928 by M.V. Dhurandhar.*
*The image of baby Krishna was most commonly used to popularise baby products.*



Fig. 26(a)



Fig. 26(b)

***Fig. 26(a) – Manchester labels, early twentieth century.***
*Images of numerous Indian gods and goddesses – Kartika, Lakshmi, Saraswati – are shown in imported cloth labels approving the quality of the product being marketed.*

***Fig. 26(b) – Maharaja Ranjit Singh on a Manchester label.***
*Historic figures are used to create respect for the product.*

# 6 వస్తువుల మార్కెట్

బ్రిటిష్ తయారీదారులు భారత మార్కెట్‌ని ఎలా హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నించారో, భారతీయ చేనేత కార్మికులు, హస్త కళాకారులు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, వలసరాజ్యాల నియంత్రణలను ఎలా ప్రతిఘటించారో, సుంకాల ద్వారా ఎలా రక్షణను డిమాండ్ చేశారో, వారి సొంత స్థలాలను ఎలా సుస్థిరపరుచుకొన్నారో, వారి ఉత్పత్తుల కోసం మార్కెట్‌ను విస్తరించడానికి ఎలా ప్రయత్నించారో మనం చూసాం.




చిత్రం **25** – యం.వి. ధురంధర్ రూపొందించిన **1928** నాటి గ్రైప్ వాటర్ క్యాలండర్.
శిశు ఉత్పత్తులను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి చాలా సాధారణంగా బాల కృష్ణుడి చిత్రాన్ని ఉపయోగించారు.

అయితే కొత్త ఉత్పత్తులు ఉత్పత్తి చేయబడినప్పుడు వాటిని కొనుగోలు చేయడానికి ప్రజలను ఒప్పించవలసి ఉంటుంది. వారికి ఆ ఉత్పత్తిని ఉపయోగించాలని అనిపించాలి.

ఇది ఎలా జరిగింది?

ప్రకటనల ద్వారా కొత్త వినియోగదారులను సృష్టించడం ఒక మార్గం. ప్రకటనల వల్ల ఉత్పత్తులు కావాల్సినవిగా, అవసరమైనవిగా కనిపిస్తాయని మీకు తెలుసు. వారు ప్రజల మనస్సులను మార్చి కొత్త అవసరాలను సృష్టించడానికి ప్రయత్నిస్తారు. ఈ రోజు మనం ప్రకటనలతో చుట్టు ముట్టి ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాము. అవి వార్తాపత్రికలు, పత్రికలు, హోర్డింగ్‌లు(బహిరంగ ప్రదేశాల్లో పెట్టె పెద్ద ప్రకటనలు) వీధి గోడలు, దూరదర్శన్ తెరలలో కనిపిస్తాయి. కానీ మనం చరిత్రలోకి తిరిగి చూస్తే పారిశ్రామిక యుగం ప్రారంభం నుండి ఉత్పత్తుల కోసం మార్కెట్లను విస్తరించడంలో కొత్త వినియోగదారీ సంస్కృతిని రూపొందించడంలో ప్రకటనలు తమ పాత్ర పోషించాయని మనకు తెలుస్తుంది.

మాంచెస్టర్ పారిశ్రామిక వేత్తలు భారతదేశంలో వస్త్రాన్ని విక్రయించడం ప్రారంభించినప్పుడు వారు తానులపై లేబుళ్ళను అంటించారు. తయారీ స్థలం, కంపెనీ పేరు కొనుగోలు దారుకు సుపరిచితం చేయడానికి ఈ లేబుల్ అవసరం. లేబుల్ నాణ్యతకు గుర్తుగా కూడా ఉండాలి. కొనుగోలుదారులు లేబుల్‌పై పెద్దవిగా వ్రాసిన 'మాంచెస్టర్‌లో తయారు చేయబడింది' అని చూసినప్పుడు, వారు వస్త్రాన్ని కొనుగోలు చేయడం పై నమ్మకంతో ఉంటారని భావించారు.



చిత్రం **26** (ఎ)



చిత్రం **26** (బి)

చిత్రం **26**(ఎ) – ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో మాంచెస్టర్ లేబుళ్ళు దిగుమతి చేసుకున్న వస్త్రాలపై కార్తీక, లక్ష్మి, సరస్వతి లాంటి దేవతల చిత్రాల లేబుళ్ళు వుండేవి. అమ్మబడుతున్న సరుకు నాణ్యతను ఆమోదిస్తున్నట్లుగా ఈ చిత్రాల లేబుళ్ళు వుండేవి.

చిత్రం **26**(బి) – మాంచెస్టర్ లేబుల్స్‌పై మహారాజా రంజిత్ సింగ్.
ఉత్పత్తి పట్ల గౌరవాన్ని కల్పించడానికి చారిత్రక బొమ్మలు ఉపయోగించారు.

But labels did not only carry words and texts. They also carried images and were very often beautifully illustrated. If we look at these old labels, we can have some idea of the mind of the manufacturers, their calculations, and the way they appealed to the people.

Images of Indian gods and goddesses regularly appeared on these labels. It was as if the association with gods gave divine approval to the goods being sold. The imprinted image of Krishna or Saraswati was also intended to make the manufacture from a foreign land appear somewhat familiar to Indian people.

By the late nineteenth century, manufacturers were printing calendars to popularise their products. Unlike newspapers and magazines, calendars were used even by people who could not read. They were hung in tea shops and in poor people's homes just as much as in offices and middle-class apartments. And those who hung the calendars had to see the advertisements, day after day, through the year. In these calendars, once again, we see the figures of gods being used to sell new products.




***Fig. 27 – Sunlight soap calendar of 1934.***
*Here God Vishnu is shown bringing sunlight from across the skies.*

Like the images of gods, figures of important personages, of emperors and nawabs, adorned advertisement and calendars. The message very often seemed to say: if you respect the royal figure, then respect this product; when the product was being used by kings, or produced under royal command, its quality could not be questioned.

When Indian manufacturers advertised the nationalist message was clear and loud. If you care for the nation then buy products that Indians produce. Advertisements became a vehicle of the nationalist message of swadeshi.




***Fig. 28 – An Indian mill cloth label.***
*The goddess is shown offering cloth produced in an Ahmedabad mill, and asking people to use things made in India.*

## Conclusion

Clearly, the age of industries has meant major technological changes, growth of factories, and the making of a new industrial labour force. However, as you have seen, hand technology and small-scale production remained an important part of the industrial landscape.

Look again at Figs. 1 and 2. What would you now say of the images they project?

అయితే ఈ లేబుళ్ళు పదాలు, వాక్యాలను మాత్రమే కలిగి ఉండవు. వాటిలో బొమ్మలు, అందమైన చిత్రాలు కూడా ఉంటాయి. మనం ఈ పాత లేబుళ్ళను పరిశీలిస్తే తయారీదారుల ఆలోచన, వారి లెక్కలు, వారు ప్రజలను ఆకర్షించే విధానం గురించి మనకు కొంత తెలుస్తుంది.

ఈ లేబుళ్ళపై భారతీయ దేవుళ్ళు, దేవతల చిత్రాలు క్రమం తప్పకుండా కనిపిస్తాయి. దేవుళ్ళ చిత్రాలు ఉండటం వల్ల అమ్మే వస్తువులకు దైవ ఆమోదం లభించినట్లు అనిపిస్తుంది. విదేశీ భూభాగాల నుండి తయారైనప్పటికీ కృష్ణుడు లేదా సరస్వతి ముద్రిత చిత్రం ద్వారా ఆ వస్తువులు భారతీయులకు సుపరిచితమైనట్లు కనిపిస్తుంది.

పంతొమ్మిదవ శతాబ్దం చివరినాటికి తయారీదారులు తమ ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించడానికి క్యాలండర్‌లను ముద్రించేవారు. వార్తా పత్రికలు, పత్రికల మాదిరిగా కాకుండా చదవలేని వ్యక్తులు కూడా క్యాలండర్‌లను ఉపయోగించారు. వాటిని టీ దుకాణాల్లో, పేద ప్రజల ఇళ్ళతో పాటు, కార్యాలయాలు, మధ్యతరగతి గృహసముదాయాలలో కూడా తగిలించారు. క్యాలండర్‌ను తగిలించిన వారు రోజు తర్వాత రోజు సంవత్సరం పొడవునా ప్రకటనలను చూడవలసి ఉంటుంది. ఈ క్యాలండర్‌లలో కూడా కొత్త ఉత్పత్తులను విక్రయించడానికి దేవతల బొమ్మలను ఉపయోగించడం మనం చూస్తాం.

దేవుళ్ళ చిత్రాల వలే ముఖ్యమైన వ్యక్తులు, చక్రవర్తులు, నవాబుల బొమ్మలు కూడా ప్రకటనలపై, క్యాలండర్‌లపై అలంకారంగా ఉండేవి. 'మీరు రాజు బొమ్మను గౌరవిస్తే, ఈ ఉత్పత్తిని కూడా గౌరవించండి, ఉత్పత్తిని రాజులు ఉపయోగిస్తున్నప్పుడు లేదా రాజు ఆదేశం ప్రకారం ఉత్పత్తి చేసినప్పుడు దాని నాణ్యతను ప్రశ్నించలేము' అన్నట్లుగా ఈ ప్రకటనలు ఉండేవి.

భారతీయ తయారీదారులు జాతీయవాద సందేశాన్ని ప్రచారం చేసినప్పుడు స్పష్టంగాను, బిగ్గరగా ఉండేది. మీకు దేశం పట్ల శ్రద్ధ ఉంటే భారతీయులు ఉత్పత్తి చేసే ఉత్పత్తులను కొనండి. ప్రకటనలు స్వదేశీ జాతీయవాద సందేశానికి ఒక సాధనంగా మారాయి.




చిత్రం 27 – 1934 నాటి సన్‌లైట్, సబ్బు క్యాలండర్.
ఇక్కడ విష్ణు భగవానుడు ఆకాశం నుండి సూర్యకాంతిని తీసుకు వస్తున్నట్లు చూపబడింది.



చిత్రం 28 – ఒక భారతీయ మిల్లు వస్త్రం లేబుల్
అహ్మదాబాద్ మిల్లులో ఉత్పత్తి చేయబడిన వస్త్రాన్ని దేవత అందిస్తున్నట్లు మరియు భారతదేశంలో తయారైన వస్తువులను ఉపయోగించమని ప్రజలను కోరినట్లు చూపబడింది.

**ముగింపు:-**

పరిశ్రమల యుగం అంటే పెద్ద సాంకేతిక మార్పులు, పరిశ్రమల పెరుగుదల, కొత్త పారిశ్రామిక శక్తి తయారీ అని అర్థం. అయితే మీరు చూసినట్లుగా హస్త సాంకేతికత, చిన్న స్థాయి ఉత్పత్తి పారిశ్రామిక దృశ్యంలో ఒక ముఖ్యమైన భాగంగా మిగిలిపోయింది.

చిత్రాలు 1 మరియు 2లను మళ్ళీ చూడండి.

వారు ప్రదర్శించిన చిత్రాల గురించి మీరు ఇప్పుడు ఏమి చెబుతారు ?

## Write in brief

1. Explain the following:
   a) Women workers in Britain attacked the Spinning Jenny.
   b) In the seventeenth century merchants from towns in Europe began employing peasants and artisans within the villages.
   c) The port of Surat declined by the end of the eighteenth century.
   d) The East India Company appointed *gomasthas* to supervise weavers in India.
2. Write True or False against each statement:
   a) At the end of the nineteenth century, 80 per cent of the total workforce in Europe was employed in the technologically advanced industrial sector.
   b) The international market for fine textiles was dominated by India till the eighteenth century.
   c) The American Civil War resulted in the reduction of cotton exports from India.
   d) The introduction of the fly shuttle enabled handloom workers to improve their productivity.
3. Explain what is meant by proto-industrialisation.

Write in brief

## Discuss

1. Why did some industrialists in nineteenth-century Europe prefer hand labour over machines?
2. How did the East India Company procure regular supplies of cotton and silk textiles from Indian weavers?
3. Imagine that you have been asked to write an article for an encyclopaedia on Britain and the history of cotton. Write your piece using information from the entire chapter.
4. Why did industrial production in India increase during the First World War?

Discuss

## Project work

Project

Select any one industry in your region and find out its history. How has the technology changed? Where do the workers come from? How are the products advertised and marketed? Try and talk to the employers and some workers to get their views about the industry's history.

## క్లుప్తంగా రాయండి

1. క్రింది వాటిని వివరించండి
   a) బ్రిటన్‌లోని మహిళా కార్మికులు నూలు వడికే యంత్రంపై దాడి చేశారు
   b) పదిహేడవ శతాబ్దంలో ఐరోపాలోని పట్టణాల నుండి వచ్చిన వ్యాపారులు గ్రామాలలో రైతులకు, చేతివృత్తుల వారికి ఉపాధి కల్పించడం ప్రారంభించారు.
   c) పద్దెనిమిదవ శతాబ్దం చివరి నాటికి సూరత్ ఓడరేవు క్షీణించింది.
   d) భారతదేశంలో నేత కార్మికులను పర్యవేక్షించడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ గుమాస్తాలను నియమించింది

2. ప్రతి వాక్యానికి ఎదురుగా ఒప్పు లేదా తప్పు అని రాయండి.
   a) పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో ఐరోపాలోని మొత్తం శ్రామికశక్తిలో 80 శాతం మంది సాంకేతికంగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక రంగంలో ఉపాధి పొందారు.
   b) పద్దెనిమిదవ శతాబ్దం వరకు భారతదేశపు నాజూకు వస్త్రాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించాయి.
   c) అమెరికా అంతర్యుద్ధం ఫలితంగా భారతదేశం నుండి పత్తి ఎగుమతులు తగ్గాయి.
   d) ఫ్లై షటిల్ ప్రవేశపెట్టడం చేనేత కార్మికులు తమ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు వీలు కల్పించింది.

3. ప్రోటో పారిశ్రామికీకరణ అనగానేమి?

క్లుప్తంగా రాయండి

## చర్చించండి

1. పంతొమ్మిదవ శతాబ్దపు ఐరోపాలోని కొంతమంది పారిశ్రామికవేత్తలు యంత్రాల కంటే చేతి పనికి ఎందుకు ప్రాధాన్యతను ఇచ్చారు ?
2. ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయ చేనేత కార్మికుల నుండి నిరంతరాయంగా పత్తి, పట్టు వస్త్రాల సాధారణ సరఫరాలను ఎలా సేకరించింది?
3. బ్రిటన్ మరియు పత్తి చరిత్రపై ఎన్‌సైక్లోపీడియా కోసం ఒక కథనాన్ని వ్రాయమని మిమ్మల్ని అడిగారని ఊహించుకోండి. ఈ అధ్యాయపు పూర్తి సమాచారాన్ని ఉపయోగించి ఒక చిన్న వ్యాసం వ్రాయండి.
4. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో భారతదేశంలో పారిశ్రామిక ఉత్పత్తి ఎందుకు పెరిగింది ?

చర్చించండి

## ప్రాజెక్టు పని

మీ ప్రాంతంలో ఏదైనా ఒక పరిశ్రమను ఎంచుకోండి. దాని చరిత్రను తెలుసుకోండి. సాంకేతికత ఎలా మారిపోయింది? కార్మికులు ఎక్కడి నుంచి వస్తున్నారు? ఉత్పత్తులను ఎలా ప్రచారం చేసుకున్నారు, మార్కెట్ ఎలా చేస్తున్నారు? పరిశ్రమ చరిత్ర గురించి కొంతమంది యజమానులు, కార్మికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

ప్రాజెక్టు

# Print Culture and the Modern World

1066CH05

It is difficult for us to imagine a world without printed matter. We find evidence of print everywhere around us – in books, journals, newspapers, prints of famous paintings, and also in everyday things like theatre programmes, official circulars, calendars, diaries, advertisements, cinema posters at street corners. We read printed literature, see printed images, follow the news through newspapers, and track public debates that appear in print. We take for granted this world of print and often forget that there was a time before print. We may not realise that print itself has a history which has, in fact, shaped our contemporary world. What is this history? When did printed literature begin to circulate? How has it helped create the modern world?

In this chapter we will look at the development of print, from its beginnings in East Asia to its expansion in Europe and in India. We will understand the impact of the spread of technology and consider how social lives and cultures changed with the coming of print.



***Fig. 1 – Book making before the age of print, from* Akhlaq-i-Nasiri*, 1595.***
*This is a royal workshop in the sixteenth century, much before printing began in India. You can see the text being dictated, written and illustrated. The art of writing and illustrating by hand was important in the age before print. Think about what happened to these forms of art with the coming of printing machines.*

# ముద్రణా సంస్కృతి - ఆధునిక ప్రపంచం

ముద్రిత సమాచారం లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టం. పుస్తకాలు, పత్రికలు, వార్తా పత్రికలు, ప్రసిద్ధ చిత్రలేఖనాలు, రోజువారీ విషయాలైన థియేటర్ కార్యక్రమాలు, అధికారిక సర్క్యులర్లు, క్యాలెండర్స్, దినచర్యలు, ప్రకటనలు, వీధి మూలలలోని సినిమా పోస్టర్స్ వంటి ముద్రణలకు సంబంధించిన ఆధారాలను చుట్టూ చూస్తుంటాం. ముద్రిత సాహిత్యాన్ని చదువుతాం, ముద్రిత చిత్రాలను చూస్తాం, దినపత్రికల ద్వారా వార్తలు తెలుసుకుంటాం మరియు ముద్రించిన ప్రజాచర్చలను గమనిస్తాం. ముద్రణ లేని ఒక కాలం కూడా ఉందన్న విషయాన్ని మరిచిపోతూ ముద్రణా ప్రపంచ ప్రాముఖ్యాన్ని గుర్తించలేకపోతున్నాం. ముద్రణకు ఒక చరిత్ర ఉన్నదని, అది సమకాలీన ప్రపంచాన్ని మలిచిందనే విషయం మనం గ్రహించలేకపోవచ్చు. ఈ చరిత్ర ఏమిటి? ముద్రణ సాహిత్యం ఎప్పుడు విస్తరించింది? ఆధునిక ప్రపంచ నిర్మాణానికి ఏవిధంగా దోహదపడింది?

ఈ పాఠ్యాంశంలో ముద్రణ ఏ విధంగా అభివృద్ధి చెందిందో, ఇది తూర్పు ఆసియాలో ప్రారంభమై యూరప్ మరియు భారతదేశానికి ఏ విధంగా విస్తరించిందో పరిశీలిస్తాం. మనం సాంకేతిక వ్యాప్తి ప్రభావాన్ని అర్థం చేసుకుంటూ, ముద్రణ రాకతో సామాజిక జీవనాలు, సంస్కృతులు ఎలా మారాయో తెలుసుకుంటాం.



*చిత్రం.**1**-ముద్రణ కంటే ముందు పుస్తక తయారీ, **1595** లో అక్బర్-ఈ- నవీర నుండి*
*భారతదేశంలో ముద్రణ ప్రారంభం కావడానికి ముందు 16వ శతాబ్దంలోని రాజాస్థానంలోని కార్యశాల. విషయాన్ని చెప్పడం, రాయడం, చిత్రీకరించడం గమనించవచ్చు. ముద్రణకు ముందు యుగంలో రాతకళ, చేతితో చిత్రించడం వంటి కళలు ముఖ్యమైనవిగా ఉండేది. ముద్రణ యంత్రాలు వచ్చిన తరువాత ఈ కళా రూపాలు ఏమయ్యాయో ఆలోచించండి.*

# 1 The First Printed Books

The earliest kind of print technology was developed in China, Japan and Korea. This was a system of hand printing. From AD 594 onwards, books in China were printed by rubbing paper – also invented there – against the inked surface of woodblocks. As both sides of the thin, porous sheet could not be printed, the traditional Chinese 'accordion book' was folded and stitched at the side. Superbly skilled craftsmen could duplicate, with remarkable accuracy, the beauty of **calligraphy.**

**New words**

Calligraphy – The art of beautiful and stylised writing

The imperial state in China was, for a very long time, the major producer of printed material. China possessed a huge bureaucratic system which recruited its personnel through civil service examinations. Textbooks for this examination were printed in vast numbers under the sponsorship of the imperial state. From the sixteenth century, the number of examination candidates went up and that increased the volume of print.

By the seventeenth century, as urban culture bloomed in China, the uses of print diversified. Print was no longer used just by scholar-officials. Merchants used print in their everyday life, as they collected trade information. Reading increasingly became a leisure activity. The new readership preferred fictional narratives, poetry, autobiographies, anthologies of literary masterpieces, and romantic plays. Rich women began to read, and many women began publishing their poetry and plays. Wives of scholar-officials published their works and courtesans wrote about their lives.

This new reading culture was accompanied by a new technology. Western printing techniques and mechanical presses were imported in the late nineteenth century as Western powers established their outposts in China. Shanghai became the hub of the new print culture, catering to the Western-style schools. From hand printing there was now a gradual shift to mechanical printing.



*Fig. 2a – A page from the* Diamond Sutra.

### 1.1 Print in Japan

Buddhist missionaries from China introduced hand-printing technology into Japan around AD 768-770. The oldest Japanese book, printed in AD 868, is the Buddhist *Diamond Sutra*, containing six sheets of text and woodcut illustrations. Pictures were printed on textiles,

# 1 మొదటి ముద్రిత పుస్తకాలు

మొట్టమొదటి ముద్రణా సాంకేతికత చైనా, జపాన్, కొరియాలలో అభివృద్ధి చెందింది. ఇది ఒక హస్తముద్రితా పద్ధతి. క్రీ.శ 594 నుండి చైనాలో పుస్తకాలను చెక్క బ్లాకులపై సిరా పూసి దానిపై పేపర్‌ను రుద్దడం ద్వారా ముద్రించేవారు. చైనా వారే కాగితాన్ని కూడా కనిపెట్టారు. పల్చని, రంధ్రాలున్న షీట్లపై రెండు వైపులా ముద్రించలేకపోవుటచేత సాంప్రదాయ చైనీయుల అకార్డియన్ పుస్తకాన్ని మడిచి ఒకవైపు కుట్టేవారు. అద్భుతమైన నైపుణ్యం కలిగిన కళాకారులు అత్యంత కచ్చితత్వంతో, కళాత్మకమైన చేతివ్రాతతో నకిలు ప్రతిని తయారుచేయగలిగారు.

చైనా చాలా కాలం వరకు ముద్రిత సామగ్రిని తయారు చేసే ప్రధాన దేశంగా ఉండేది. చైనాకు సివిల్ సర్వీస్ పరీక్షల ద్వారా వారి సిబ్బందిని ఎంపిక చేసుకునే విస్తృత ప్రభుత్వ యంత్రాంగం ఉండేది. ఈ సామ్రాజ్యవాద దేశం సౌజన్యంతో ఈ పరీక్ష కొరకు ప్రభుత్వ సౌజన్యంతో పాఠ్యపుస్తకాలు పెద్ద సంఖ్యలో ముద్రించబడ్డాయి. 16 శతాబ్దం నుండి పరీక్షార్థుల సంఖ్య పెరగడంతో ముద్రణా పరిమాణం పెరిగింది.

17వ శతాబ్దపు చైనాలో పట్టణ సంస్కృతి వికసించడంతో ముద్రణ ఉపయోగాలు వైవిధ్య భరితంగా ఉండేవి. ముద్రిత సాహిత్యం కేవలం విద్యావంతులైన అధికారులకు మాత్రమే పరిమితం కాలేదు. వ్యాపారులు కూడా తమ నిత్య జీవితంలో వాణిజ్య సమాచారాన్ని సేకరించడంలో ముద్రణను ఉపయోగించారు. పఠనం మరింత విరామ కార్యకలాపంగా మారింది. కొత్త పాఠకులు కల్పిత కథనాలు, కవిత్వం, ఆత్మకథలు, సాహిత్యకళాఖండాల సంకలనాలు మరియు శృంగార నాటకాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. ధనిక మహిళలు చదవడం ప్రారంభించారు. చాలామంది మహిళలు తమ కవితలు, నాటకాలను ప్రచురించడం ప్రారంభించారు. విద్యాధికులైన అధికారుల భార్యలు వారి రచనలను ప్రచురించారు, దేవదాసీలు తమ జీవితాలను గురించి రాశారు.

ఈ కొత్త పఠన సంస్కృతికి కొత్త సాంకేతికత తోడయింది. 19వ శతాబ్దం చివరలో పాశ్చాత్య శక్తులు చైనాలో తమ స్థావరాలను స్థాపించడంతో పాశ్చాత్య ముద్రణ పద్ధతులు, యాంత్రిక ముద్రణా యంత్రాలు దిగుమతి అయ్యాయి. షాంఘై కొత్త ముద్రణ సంస్కృతికి కేంద్రంగా మారడంతో పాటు పాశ్చాత్య శైలులను అనుసరించే పాఠశాలల అవసరాలను తీర్చింది. చేతి ముద్రణ నుంచి క్రమంగా యాంత్రిక ముద్రణకు మారింది.

## 1.1 జపాన్‌లో ముద్రణ

చైనాకు చెందిన బౌద్ధమత ప్రచారకులు క్రీ.శ 768 నుండి 770 మధ్య కాలంలో జపాన్‌లోకి చేతి ముద్రణ సాంకేతికతను ప్రవేశపెట్టారు. క్రీ.శ 868 లో జపాన్‌లో ముద్రించబడిన ప్రాచీన జపనీస్ పుస్తకమైన బౌద్ధ 'డైమండ్ సూత్రా'లో ఆరు టెక్స్ట్ షీట్లు మరియు వుడ్ కట్ చిత్రాలు ఉన్నాయి. వస్త్రాలపైన, పేక

**కొత్త పదాలు**

కాలిగ్రఫీ (నగిషీ వ్రాత)–అందమైన సొగసైన రాత కళ.



చిత్రం.2 a – డైమండ్ సూత్ర నుండి ఒక పేజీ

playing cards and paper money. In medieval Japan, poets and prose writers were regularly published, and books were cheap and abundant.

Printing of visual material led to interesting publishing practices. In the late eighteenth century, in the flourishing urban circles at Edo (later to be known as Tokyo), illustrated collections of paintings depicted an elegant urban culture, involving artists, courtesans, and teahouse gatherings. Libraries and bookstores were packed with hand-printed material of various types – books on women, musical instruments, calculations, tea ceremony, flower arrangements, proper etiquette, cooking and famous places.

Belonging to the mid-13th century, printing woodblocks of the *Tripitaka Koreana* are a Korean collection of Buddhist scriptures. They were engraved on about 80,000 woodblocks. They were inscribed on the UNESCO Memory of the World Register in 2007.

Source: http://www.cha.go.kr



*Fig. 2b – Tripitaka Koreana*

***Box 1***

**Kitagawa Utamaro**, born in Edo in 1753, was widely known for his contributions to an art form called *ukiyo* ('pictures of the floating world') or depiction of ordinary human experiences, especially urban ones. These prints travelled to contemporary US and Europe and influenced artists like Manet, Monet and Van Gogh. Publishers like Tsutaya Juzaburo identified subjects and commissioned artists who drew the theme in outline. Then a skilled woodblock carver pasted the drawing on a woodblock and carved a printing block to reproduce the painter's lines. In the process, the original drawing would be destroyed and only prints would survive.



*Fig. 3 – An* ukiyo *print by Kitagawa Utamaro.*



*Fig. 4a – A morning scene,* ukiyo *print by Shunman Kubo, late eighteenth century.*
*A man looks out of the window at the snowfall while women prepare tea and perform other domestic duties.*

ముక్కలపైన, పేపర్ మనీ పైన చిత్రాలు ముద్రించబడ్డాయి. మధ్య యుగ జపాన్‌లో పద్య, గద్య రచయితలు క్రమం తప్పకుండా రచనలను ప్రచురించేవారు మరియు చౌకగా, సమృద్ధిగా పుస్తకాలు దొరికేవి.

13వ శతాబ్దపు మధ్య కాలానికి చెందిన 'త్రిపిటకా కొరియానా'కు సంబంధించిన ముద్రణ చెక్క బ్లాకులు. ఇవి కొరియా వారు సేకరించిన బౌద్ధ లేఖనాలు. అవి దాదాపు 80,000 చెక్క బ్లాకులపై చెక్కబడ్డాయి. వీటిని 2007లో యునెస్కో వారు మెమోరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేశారు.

**Source:http://www.cha.go.kr**



చిత్రం *2 b* – త్రిపిటకా కొరియానా

దృశ్య సామగ్రి ముద్రణ ఆసక్తికరమైన ప్రచురణ పద్ధతులకు దారితీసింది. 18వ శతాబ్దం చివరిలో 'ఈడో' (ఆ తర్వాత టోక్యో అని పిలవబడింది). విలసిల్లుతున్న పట్టణ కేంద్రాలలో సొగసైన పట్టణ సంస్కృతి, నిమగ్నులైన కళాకారులు, దేవదాసీలు మరియు టీ దుకాణ సమావేశ వర్ణనలు చిత్రీకరించబడ్డాయి. గ్రంథాలయాలు, పుస్తక దుకాణాలు వివిధ రకాల ముద్రిత సామగ్రితో నిండిపోయాయి. వీటిలో స్త్రీలను గురించిన, సంగీత పరికరాలు, గణనలు, టీపార్టీలు, పూల అమరికలు, సంప్రదాయాలు, వంట, ప్రసిద్ధ స్థలాలకు చెందిన పుస్తకాలవంటివి ఉండేవి.

*బాక్స్ 1*

1753లో ఎడోలో జన్మించిన కిటగవాఉతమారో, ఉకియో ('తేలియాడే ప్రపంచం యొక్క చిత్రాలు) కళారూపాలు, లేదా సాధారణ మానవ అనుభవాలను, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల చిత్రణ అనే కళారూపానికి చేసిన కృషికి ప్రసిద్ధి చెందాడు. ఈ ముద్రణలు సమకాలీన అమెరికా మరియు యూరప్ వరకు ప్రయాణించాయి. మానేట్, మరియు వాన్ గోగ్ వంటి కళాకారులను ప్రభావితం చేశాయి. సుతయ జుజాబురో వంటి ప్రచురణ కర్తలు విషయాన్ని గుర్తించి, వారు నిర్దేశించిన పరిధిలో విషయాన్ని గీయమని కళాకారులను నిర్దేశించేవారు. అప్పుడు నిపుణుడైన కొయ్యబ్లాకు తయారీదారుడు ఈ డ్రాయింగ్‌ను కొయ్య బ్లాకుకు అంటించేవాడు. ఈ పద్ధతిలో డ్రాయింగ్ పాడయ్యేది. దాని ద్వారా వచ్చిన ప్రింట్లు మిగిలేవి.



చిత్రం.3 – కిటగవఉటమరో చేత గీయబడిన ఒక ఉకియో చిత్రం.



చిత్రం. *4a* – ఉదయం సమయంలోని దృశ్యం.
*18*వ శతాబ్దం చివరిలో షున్మాన్ కుబో ద్వారా చిత్రీకరించిన ఉకియో ముద్రణ. మహిళలు ఇతర గృహ విధులు నిర్వహిస్తూ మరియు టీ సిద్ధం చేస్తుండగా ఒక వ్యక్తి కిటికీ నుండి హిమపాతంవైపు చూస్తున్నాడు.

## 2 Print Comes to Europe

For centuries, silk and spices from China flowed into Europe through the silk route. In the eleventh century, Chinese paper reached Europe via the same route. Paper made possible the production of manuscripts, carefully written by scribes. Then, in 1295, Marco Polo, a great explorer, returned to Italy after many years of exploration in China. As you read above, China already had the technology of woodblock printing. Marco Polo brought this knowledge back with him. Now Italians began producing books with woodblocks, and soon the technology spread to other parts of Europe. Luxury editions were still handwritten on very expensive **vellum**, meant for aristocratic circles and rich monastic libraries which scoffed at printed books as cheap vulgarities. Merchants and students in the university towns bought the cheaper printed copies.

As the demand for books increased, booksellers all over Europe began exporting books to many different countries. Book fairs were held at different places. Production of handwritten manuscripts was also organised in new ways to meet the expanded demand. Scribes or skilled handwriters were no longer solely employed by wealthy or influential patrons but increasingly by booksellers as well. More than 50 scribes often worked for one bookseller.

But the production of handwritten manuscripts could not satisfy the ever-increasing demand for books. Copying was an expensive, laborious and time-consuming business. Manuscripts were fragile, awkward to handle, and could not be carried around or read easily. Their circulation therefore remained limited. With the growing demand for books, woodblock printing gradually became more and more popular. By the early fifteenth century, woodblocks were being widely used in Europe to print textiles, playing cards, and religious pictures with simple, brief texts.

There was clearly a great need for even quicker and cheaper reproduction of texts. This could only be with the invention of a new print technology. The breakthrough occurred at Strasbourg, Germany, where Johann Gutenberg developed the first-known printing press in the 1430s.

**New words**

Vellum – A parchment made from the skin of animals



*Fig. 4b – Jikji*

The *Jikji* of Korea is among the world's oldest existing books printed with movable metal type. It contains the essential features of Zen Buddhism. About 150 monks of India, China and Korea are mentioned in the book. It was printed in late 14th century. While the first volume of the book is unavailable, the second one is available in the National Library of France. This work marked an important technical change in the print culture. That is why it was inscribed on the UNESCO Memory of the World Register in 2001.

### Activity

Imagine that you are Marco Polo. Write a letter from China to describe the world of print which you have seen there.

## 2 యూరప్‌కు ముద్రణ రాక

శతాబ్దాలుగా పట్టు మరియు సుగంధ ద్రవ్యాలు చైనా నుండి యూరప్‌కు సిల్క్ మార్గం ద్వారా చేరుకునేవి. 11వ శతాబ్దంలో చైనా కాగితం కూడా అదే మార్గం ద్వారా యూరప్‌కి వచ్చింది. లేఖకులు ఎంతో జాగ్రత్తగా రాసిన ప్రతుల తయారీ కాగితం వల్లనే సాధ్యమయింది. 1295లో మార్కోపోలో అనే గొప్ప నావికా అన్వేషకుడు చైనాలో అనేక సంవత్సరాల అన్వేషణ తర్వాత ఇటలీకి తిరిగి వచ్చాడు. ఇంతకుముందు మీరు చదివినట్లుగా చైనాలో అప్పటికే వుడ్ బ్లాక్ ప్రింటింగ్ టెక్నాలజీ ఉండేది. మార్కోపోలో ఈ జ్ఞానాన్ని అతనితో తిరిగి తెచ్చాడు. ఇప్పుడు ఇటాలియన్లు వుడ్ బ్లాక్‌లతో పుస్తకాలను ఉత్పత్తి చేయడం ప్రారంభించడంతో త్వరలోనే ఈ సాంకేతికత ఐరోపాలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ముద్రిత పుస్తకాలను చవకబారువిగా, అసభ్యమైనవిగా హేళన చేయటంతో కులీనులు మరియు ధనిక సన్యాసుల లైబ్రరీల కోసం ఖరీదైన వెల్లమ్ పై చేతితో రాయబడ్డ విలాసవంతమైన ప్రచురణలు ఉండేవి. వ్యాపారులు, విశ్వవిద్యాలయాలు పట్టణాలలోని విద్యార్థులు తక్కువ ధరలో ముద్రించిన ప్రతులను కొనుగోలు చేసేవారు.

పుస్తకాలకు డిమాండ్ పెరిగే కొద్దీ ఐరోపా అంతటి నుండి పుస్తక విక్రేతలు అనేక దేశాలకు పుస్తకాలను ఎగుమతి చేయడం ప్రారంభించారు. వివిధ ప్రదేశాలలో పుస్తక ప్రదర్శనలు జరిగేవి. విస్తృతమైన గిరాకీకి తగినట్లుగా చేతిరాత ప్రతుల ఉత్పత్తి కూడా కొత్త మార్గాలలో నిర్వహించబడింది. లేఖికులను, నైపుణ్యం కలిగినచేతివ్రాతగాళ్ళను కేవలం ధనికులు మాత్రమే కాక పుస్తక విక్రేతలు కూడా నియమించుకున్నారు. ఒక్కొక్క పుస్తక విక్రేత వద్ద యాభై మందికి పైగా లేఖికులు ఉండేవారు.

కానీ చేతితో రాయబడ్డ రాతప్రతుల తయారీ పుస్తకాలకు నానాటికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చ లేకపోయింది. కాపీ చేయడం అనేది ఖరీదైన, శ్రమతో కూడుకున్న, ఎక్కువ సమయం తీసుకునే వ్యాపారం అయిపోయింది. రాత ప్రతులు పెళుసుగా ఉండి నిర్వహించడానికి ఇబ్బందికరంగా ఉంటూ, సులభంగా తీసుకువెళ్లడం గానీ, చదవడం గానీ సాధ్యం అయ్యేది కాదు. అందువలన వాటి సర్కులేషన్ పరిమితంగా ఉండేది. పుస్తకాలకు పెరుగుతున్న డిమాండ్ వల్ల క్రమంగా వుడ్ బ్లాక్ ప్రింటింగ్ మరింత ప్రాచుర్యం పొందింది. 15వ శతాబ్దం ప్రారంభం నాటికి సరళమైన చిన్న అక్షరాలతో వస్త్రాలు, పేకాట కార్డులు మరియు మత సంబంధ బొమ్మలు ముద్రించడానికి చెక్క బ్లాకులను యూరప్‌లో విస్తృతంగా ఉపయోగించేవారు.

విషయాన్ని మరింత వేగంగా, చౌకగా పునర్ముద్రించవలసిన అవసరం ఎంతో ఉంది. ఇది కొత్త ముద్రణ సాంకేతిక ఆవిష్కరణతో మాత్రమే సాధ్యమవుతుంది. జర్మనీలోని స్ట్రాస్‌బర్గ్‌లో జోహాన్ గూటెన్‌బర్గ్ 1430లో మొట్టమొదటిగా ముద్రణ యంత్రాన్ని అభివృద్ధి చేయడం వల్ల ఈ పురోగతి జరిగింది.

**కొత్త పదాలు**

వెల్లమ్ – జంతువుల చర్మంతో తయారు చేయబడిన దళసరి కాగితం



చిత్రం. 4. b జిక్జి

ప్రపంచంలోని పురాతన పుస్తకాలలో ఒకటైన కొరియాకు చెందిన జిక్జి అనే పుస్తకం కదిలే లోహ యంత్రంతో ముద్రించబడింది. దీనిలో జెన్ బౌద్ధమతం యొక్క ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. భారతదేశం, చైనా మరియు కొరియాకు చెందిన 150 మంది సన్యాసుల గురించి ఈ పుస్తకంలో ప్రస్తావించబడింది. ఇది 14వ శతాబ్దం చివరలో ముద్రించబడింది. పుస్తకం యొక్క మొదటి సంపుటం అందుబాటులో లేనప్పటికీ, రెండవది నేషనల్ లైబ్రరీ ఆఫ్ ఫ్రాన్స్‌లో అందుబాటులో ఉంది. ఈ పని ముద్రణ సంస్కృతిలో వచ్చినముఖ్యమైన సాంకేతిక మార్పును సూచిస్తుంది. అందుకే ఇది 2001లో యునెస్కో మెమోరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో నమోదుచేయబడింది.

**కృత్యం**

మీరు మార్కోపోలో అని ఊహించుకోండి. మీరు అక్కడ చూసిన ముద్రణా ప్రపంచాన్ని వివరిస్తూ చైనా నుండి ఒక లేఖ రాయండి.

## 2.1 Gutenberg and the Printing Press

Gutenberg was the son of a merchant and grew up on a large agricultural estate. From his childhood he had seen wine and olive presses. Subsequently, he learnt the art of polishing stones, became a master goldsmith, and also acquired the expertise to create lead moulds used for making trinkets. Drawing on this knowledge, Gutenberg adapted existing technology to design his innovation. The olive press provided the model for the printing press, and moulds were used for casting the metal types for the letters of the alphabet. By 1448, Gutenberg perfected the system. The first book he printed was the Bible. About 180 copies were printed and it took three years to produce them. By the standards of the time this was fast production.



*Fig. 5 – A Portrait of Johann Gutenberg, 1584.*

The new technology did not entirely displace the existing art of producing books by hand.

In fact, printed books at first closely resembled the written manuscripts in appearance and layout. The metal letters imitated the ornamental handwritten styles. Borders were illuminated by hand with foliage and other patterns, and illustrations were painted. In the books printed for the rich, space for decoration was kept blank on the printed page. Each purchaser could choose the design and decide on the painting school that would do the illustrations.




*Fig. 6 – Gutenberg Printing Press.*
*Notice the long handle attached to the screw. This handle was used to turn the screw and press down the **platen** over the printing block that was placed on top of a sheet of damp paper. Gutenberg developed metal types for each of the 26 characters of the Roman alphabet and devised a way of moving them around so as to compose different words of the text. This came to be known as the moveable type printing machine, and it remained the basic print technology over the next 300 years. Books could now be produced much faster than was possible when each print block was prepared by carving a piece of wood by hand. The Gutenberg press could print 250 sheets on one side per hour.*

In the hundred years between 1450 and 1550, printing presses were set up in most countries of Europe. Printers from Germany travelled to other countries, seeking work and helping start new presses. As the number of printing presses grew, book production boomed. The second half of the fifteenth century saw 20 million copies of printed books flooding the markets in Europe. The number went up in the sixteenth century to about 200 million copies.

This shift from hand printing to mechanical printing led to the print revolution.

**New words**

Platen – In letterpress printing, platen is a board which is pressed onto the back of the paper to get the impression from the type. At one time it used to be a wooden board; later it was made of steel

## 2.1 గూటెన్ బర్గ్ మరియు ముద్రణా యంత్రం

ఒక వ్యాపారస్తుని కుమారుడైన గూటెన్ బర్గ్ ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రంలో పెరిగాడు. అతడు చిన్నతనం నుండి వైన్ మరియు ఆలివ్ ఆయిల్ ప్రెస్ లను చూశాడు. అపై అతను రాళ్లను పాలిష్ చేసే విధానంలో నైపుణ్యం సంపాదించి గొప్ప స్వర్ణకారుడయ్యాడు. నగలను తయారు చేయడానికి ఉపయోగించే లెడ్ అచ్చులు తయారు చేయడంలో ప్రావీణ్యం కూడా సంపాదించాడు. తన జ్ఞానం అధారంగా ప్రస్తుత సాంకేతికతను ఉపయోగించుకుంటూ నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేశాడు. ముద్రణా యంత్రం తయారు చేయడంలో అతనికి ఆలివ్ ప్రెస్ ఒక నమూనాగా ఉపయోగపడింది. వర్ణమాల అక్షరాలను తయారు చేయడానికి లోహపు అచ్చులను వాడాడు. 1448 నాటికి గూటెన్ బర్గ్ ఈ పద్ధతిలో పరిపూర్ణత సాధించాడు. అతను మొదటగా ప్రచురించిన పుస్తకం బైబిల్. అతడు సుమారు 180 ప్రతులను ముద్రించాడు. దీనికి అతనికి మూడు సంవత్సరాల సమయం పట్టింది. అ కాలం నాటి ప్రమాణాలకు అది ఎంతో త్వరగా ఉత్పత్తి చేయబడినట్లు.



చిత్రం.5 - 1584 నాటి జోహాన్ గూటెన్‌బర్గ్ యొక్క చిత్ర పటం

కానీ ఈ నూతన సాంకేతికత అప్పటికే వాడకలో ఉన్న చేతిరాత విధానానికి పూర్తిగా ప్రత్యామ్నాయం కాలేకపోయింది.

వాస్తవానికి ముద్రిత పుస్తకాలు రూపంలోనూ, కూర్పులోనూ దాదాపు చేతిరాత పుస్తకాలను పోలిఉండేవి. లోహపు అక్షరాలు కళాత్మక చేత్రివాత శైలులను అనుకరించేవి. చేతితో వేసిన ఆకులు తదితర ఆకృతులతో అంచులకి మెరుగులు దిద్దబడి, చిత్రీకరించబడేవి. ధనవంతుల కోసం ముద్రించిన పుస్తకాలలో అలంకరణ కోసం ముద్రించిన పేజీలో కొంత ఖాళీని ఉంచేవారు. ప్రతి కొనుగోలు దారుడు డిజైన్ ఎన్నుకొని, వాటిని వేసేందుకై పెయింటింగ్ స్కూలును కూడా నిర్ణయించుకునేవాడు.

1450 నుండి 1550 మధ్యగల వంద సంవత్సరాలలో యూరప్ లోని వివిధ దేశాలలో ముద్రణా యంత్రాలు ఏర్పాటు చేశారు. ముద్రణా కర్తలు జర్మనీ నుండి ఇతర దేశాలకు వెళ్ళి పని సంపాదించుకొని కొత్త ప్రింటింగ్‌ప్రెస్‌లను ప్రారంభించటానికి సహాయం చేసేవారు. ప్రింటింగ్ ప్రెస్ లు పెరిగే కొద్ది పుస్తక ప్రచురణ బాగా విస్తరించింది. 15వ శతాబ్దపు రెండవ అర్ధ భాగంలో యూరోపా మార్కెట్‌ను 200 మిలియన్ల ముద్రిత పుస్తకాల ప్రతులు ముంచెత్తాయి.

చేతి ముద్రణ నుండి యాంత్రిక ముద్రణకు మారటం ముద్రణా విప్లవానికి దారి తీసింది.




చిత్రం 6 – గూటెన్‌బర్గ్ ముద్రణా యంత్రం

స్క్రూకు జోడించబడిన పొడవైన హ్యాండిల్‌ను గమనించండి. ఈ చేతిపిడి స్క్రూను తిప్పడానికి మరియు తడిగా ఉన్న కాగితపు షీట్ పైన ఉంచిన ప్రింటింగ్ బ్లాక్‌పై ప్లేటెన్‌ను నొక్కడానికి ఉపయోగించబడింది. గుటెన్‌బర్గ్ రోమన్ వర్ణమాలలోని ప్రతి 26 అక్షరాల కోసం మెటల్ టైప్ అభివృద్ధి చేశాడు. విషయంలోని విభిన్న పదాలను రూపొందించడానికి వాటిని కదిలించే మార్గాన్ని రూపొందించాడు. ఇదివరిలే రకానికి చెందిన ముద్రణా యంత్రం అని పిలువబడింది. ఇది ఆ తరువాత 300 సంవత్సరాలలో ప్రాథమిక ముద్రణా సాంకేతికతగా మిగిలిపోయింది.

చేతితో చెక్క ముద్రను చెక్కడం ద్వారా ప్రతి బ్లాక్ తయారు చేయడం కంటే ఇప్పుడు చాలా వేగంగా పుస్తకాలు ముద్రించబడతాయి. గూటెన్‌బర్గ్ ప్రెస్ గంటకు 250 షీట్లపై ఒకవైపు ముద్రించగలదు.

### కొత్త పదాలు

ప్లాటెన్ – ప్లాటెన్ అనేది లెటర్‌ప్రెస్ ప్రింటింగ్‌లో ముద్రణను పొందడానికి కాగితం వెనుక భాగంలో నొక్కే బోర్డు. ఒకప్పుడు ఇది చెక్క పలకగా ఉండేది. తరువాత అది ఉక్కుతో తయారు చేయబడింది.



*Fig. 7 –* ***Pages of Gutenberg's Bible, the first printed book in Europe.***

*Gutenberg printed about 180 copies, of which no more than 50 have survived.*
*Look at these pages of Gutenberg's Bible carefully. They were not just products of new technology. The text was printed in the new Gutenberg press with metal type, but the borders were carefully designed, painted and illuminated by hand by artists. No two copies were the same. Every page of each copy was different. Even when two copies look similar, a careful comparison will reveal differences. Elites everywhere preferred this lack of uniformity: what they possessed then could be claimed as unique, for no one else owned a copy that was exactly the same.*
*In the text you will notice the use of colour within the letters in various places. This had two functions: it added colour to the page, and highlighted all the holy words to emphasise their significance. But the colour on every page of the text was added by hand. Gutenberg printed the text in black, leaving spaces where the colour could be filled in later.*




*Fig. 8 –* ***A printer's workshop, sixteenth century.***
*This picture depicts what a printer's shop looked like in the sixteenth century. All the activities are going on under one roof. In the foreground on the right,* ***compositors*** *are at work, while on the left* ***galleys*** *are being prepared and ink is being applied on the metal types; in the background, the printers are turning the screws of the press, and near them proofreaders are at work. Right in front is the final product – the double-page printed sheets, stacked in neat piles, waiting to be bound.*

**New words**

Compositor – The person who composes the text for printing

Galley – Metal frame in which types are laid and the text composed



చిత్రం.7 – ఐరోపాలో మొట్టమొదటి ముద్రిత పుస్తకమైన గూటెన్‌బర్గ్ బైబిల్ లోని పేజీలు.
గూటెన్‌బర్గ్ దాదాపు 180 కాపీలను ముద్రించాడు. కానీ వాటిలో 50 కంటే ఎక్కువ కాపీలు మనుగడలో లేవు.
గూటెన్‌బర్గ్ బైబిల్‌లోని ఈ పేజీలను జాగ్రత్తగా చూడండి. అవి కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తయారైనవి మాత్రమే కాదు. గూటెన్‌బర్గ్ కొత్త యంత్రంలో మెటల్ టైప్‌తో ముద్రించబడింది, అయితే అంచులు జాగ్రత్తగా డిజైన్ చేయబడి కళాకారులచే చేతితో పెయింట్ చేయబడ్డాయి. ఏ రెండు కాపీలు ఒకేలా లేవు. ప్రతి కాపీలోని ప్రతి పేజీ భిన్నంగా ఉంటుంది. రెండు కాపీలు ఒకేలా కనిపించినప్పటికీ, జాగ్రత్తగా పోల్చడం ద్వారా తేడాలను గమనించవచ్చు. ప్రముఖులు ఈ ఏకరూపత లేకపోవడాన్ని ఇష్టపడతారు: సరిగ్గా అదే కాపీ మరెవరికీ లభించదు. తను కల్గి ఉన్నది ఒక ప్రత్యేకమైనది.
ఈ పాఠ్య పుస్తకంలో మీరు వివిధ ప్రదేశాలలో అక్షరాలలో రంగును ఉపయోగించడం గమనించవచ్చు. ఇది రెండు విషయాలను తెలుపుతుంది: ఇది పేజీకి రంగును జోడించింది. వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి అన్ని ప్రముఖమైన పదాలను హైలైట్ చేసింది. కానీ ప్రతి పేజీలోని విషయానికి రంగు చేతితో వేయబడింది. గూటెన్‌బర్గ్ విషయాన్ని నలుపు రంగులో ముద్రించాడు. తర్వాత రంగుతో నింపడానికి అవసరమైన ఖాళీలను వదిలివేసాడు.




చిత్రం .8–16 వ శతాబ్దం లో ముద్రణా కార్యశాల
16 శతాబ్దంలో ముద్రణదారుని దుకాణం ఎలా ఉందో ఈ చిత్రం వర్ణిస్తుంది. కార్యకలాపాలన్నీ ఒకే తాటిపై సాగుతున్నాయి. కుడి వైపున ముందు భాగంలో కంపోజిటర్లు పని చేస్తున్నారు. ఎడమ వైపున గాలీలు తయారు చేయబడుతున్నాయి. లోహపు అచ్చులపై సిరా అద్దుతున్నారు. వెనుకభాగంలో ముద్రణా యంత్రం యొక్క ప్రస్తాలను తిప్పుతున్నారు . వాటికి సమీపంలో ప్రూఫ్ రీడర్లు పని చేస్తున్నారు.
కుడి వైపున అంతిమ ఉత్పత్తి ఉంది – రెండు వైపులా ముద్రించిన షీట్లు చక్కగా గుట్టలుగా ఏర్పడి ఉన్నాయి. వాటిని బైండింగ్ చేయవలసి ఉంది.

## కొత్త పదాలు

కంపోజిటర్–ప్రింటింగ్ కోసం విషయాన్ని కూర్పు చేసే వ్యక్తి.
గాలీ–విషయాన్ని కూర్చడం ద్వారా కంపోజ్ చేసిన లోహపు చట్రం.

# 3 The Print Revolution and Its Impact

What was the print revolution? It was not just a development, a new way of producing books; it transformed the lives of people, changing their relationship to information and knowledge, and with institutions and authorities. It influenced popular perceptions and opened up new ways of looking at things.

Let us explore some of these changes.

## 3.1 A New Reading Public

With the printing press, a new reading public emerged. Printing reduced the cost of books. The time and labour required to produce each book came down, and multiple copies could be produced with greater ease. Books flooded the market, reaching out to an ever-growing readership.

Access to books created a new culture of reading. Earlier, reading was restricted to the elites. Common people lived in a world of oral culture. They heard sacred texts read out, **ballads** recited, and folk tales narrated. Knowledge was transferred orally. People collectively heard a story, or saw a performance. As you will see in Chapter 8, they did not read a book individually and silently. Before the age of print, books were not only expensive but they could not be produced in sufficient numbers. Now books could reach out to wider sections of people. If earlier there was a hearing public, now a reading public came into being.

But the transition was not so simple. Books could be read only by the literate, and the rates of literacy in most European countries were very low till the twentieth century. How, then, could publishers persuade the common people to welcome the printed book? To do this, they had to keep in mind the wider reach of the printed work: even those who did not read could certainly enjoy listening to books being read out. So printers began publishing popular ballads and folk tales, and such books would be profusely illustrated with pictures. These were then sung and recited at gatherings in villages and in **taverns** in towns.

Oral culture thus entered print and printed material was orally transmitted. The line that separated the oral and reading cultures became blurred. And the hearing public and reading public became intermingled.

### Activity

You are a bookseller advertising the availability of new cheap printed books. Design a poster for your shop window.

**New words**

Ballad – A historical account or folk tale in verse, usually sung or recited

Taverns – Places where people gathered to drink alcohol, to be served food, and to meet friends and exchange news

# 3 ముద్రణా విప్లవం – దాని ప్రభావం

ముద్రణా విప్లవం అంటే ఏమిటి? ఇది కేవలం అభివృద్ధి మాత్రమే కాదు, పుస్తకాల ప్రచురణలో నూతన పద్ధతి; సమాచారం, జ్ఞానం, సంస్థలు, ప్రభుత్వాలతో వారి సంబంధాలను మార్చడం ద్వారా ప్రజల జీవితాలలో పరివర్తన తెచ్చింది. ప్రసిద్ధ దృక్పథాలను ప్రభావితం చేసి, ప్రపంచాన్ని చూసే నూతన మార్గాలకు తెరలేపింది.

ఈ మార్పులను కొన్నింటిని పరిశీలిద్దాం

## 3.1 పుస్తకాలు చదివే నూతన ప్రజ

ముద్రణా యంత్రం రాకతో పుస్తకాలు చదివే ఒక నూతన ప్రజ అవిర్భవించింది. ముద్రణ వల్ల పుస్తకాల ధర తగ్గింది. ప్రతి పుస్తకాన్ని ముద్రించడానికి అవసరమైన సమయం, శ్రమ తగ్గి అనేక కాపీలను చాలా సులభంగా తయారు చేశారు. మార్కెట్లో పుస్తకాలు విరివిగా రావడం వలన నిరంతరం పెరుగుతూ ఉన్న పాఠకులకు అందుబాటులోకి వచ్చాయి.

పుస్తకాలు అందుబాటులోకి రావడం వల్ల ఒక నూతన పఠన సంస్కృతి ఏర్పడింది. ఇంతకు ముందు పఠనం ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమై ఉండేది. సామాన్య ప్రజలు మౌఖిక సంస్కృతి ప్రపంచంలో జీవించేవారు. అధ్యాత్మిక గ్రంథాలు చదువుతూ ఉంటే, యక్షగానాలు వల్లిస్తూ ఉంటే, జానపద కథలు చెబుతూ ఉంటే వినేవారు. జ్ఞానం మౌఖికంగా ఒకరి నుండి ఒకరికి చేరేది. ప్రజలంతా ఒక చోట చేరి ఒక కథ వినేవారు, ఒక ప్రదర్శనను ఇచ్చేవారు. మనం 8వ అధ్యాయంలో చూడబోతున్నట్లు వారు ఒక పుస్తకాన్ని వ్యక్తిగతంగా గానీ, నిశ్శబ్దంగా గానీ చదవలేదు. ముద్రణా యుగానికి ముందు పుస్తకాలు ఎక్కువ ఖరీదు ఉండటమే కాదు, అవి ఎక్కువ సంఖ్యలో ప్రచురింపబడేవి కాదు. ప్రస్తుతం పుస్తకాలు చాలా వర్గాల ప్రజలను చేరగలుగుతున్నాయి. గతంలో వినే ప్రజ ఉంటే నేడు చదివే ప్రజ తయారైంది.

ఈ మార్పు అంత సులభంగా జరగలేదు. పుస్తకాలు అక్షరాస్యులచే మాత్రమే చదవబడేవి. 20వ శతాబ్దం వరకు యూరోపియన్ దేశాలలో అక్షరాస్యతా రేటు చాలా తక్కువగా ఉండేది. అటువంటప్పుడు ముద్రించిన పుస్తకాలను స్వాగతించమని ప్రచురణ కర్తలు సామాన్య ప్రజలను ఎలా ఒప్పించగలరు. ఇలా చేయాలంటే వారు ముద్రిత పుస్తకాల యొక్క పరిధిని తెలుసుకోవాలి. చదవలేని వారు కూడా, పుస్తకాలను వేరొకరు చదువుతూ ఉంటే కచ్చితంగా విని అనందించవచ్చు. కాబట్టి ప్రచురణకర్తలు జనాదరణ పొందిన యక్షగానాలు, జానపద కథలు మొదలగు పుస్తకాలను విస్తృతంగా బొమ్మలతో వివరిస్తూ ప్రచురించడం ప్రారంభించారు. గ్రామాలలో జనం గుమికూడిన చోట్ల, పట్టణాలలో, పానశాలలలో పాడేవారు వల్లించేవారు.

ఈవిధంగా మౌఖిక సంస్కృతి ముద్రణలోకి ప్రవేశించింది. ముద్రిత సామగ్రి మౌఖికంగా ప్రసారం చేయబడింది. మౌఖిక మరియు పఠన సంస్కృతులను వేరు చేసే గీత కనుమరుగయింది. వినే ప్రజలు మరియు చదివే ప్రజలు పరస్పరం కలిసి పోయారు.

**కృత్యం**

మీరు కొత్తగా చౌకగా పుస్తకాల లభ్యతను గురించి ప్రకటన ఇస్తున్న ఒక పుస్తక విక్రేత అనుకోండి. మీ దుకాణం కిటికీ వద్ద ఉంచడానికి ఒక పోస్టర్‌ను తయారుచేయండి.

**కొత్త పదాలు**

యక్షగానాలు – ఒక చారిత్రక కథనం లేదా పద్యరూపంలో ఉన్న జానపద కథ. సాధారణంగా పాడతారు లేదా వల్లిస్తారు.

పానశాల – మద్యం సేవించడానికి, ఆహారంకోసం, స్నేహితులను కలవడానికి మరియు వార్తలను మార్పిడి చేసుకోవడానికి ప్రజలు పోగయ్యే ప్రదేశాలు.

## 3.2 Religious Debates and the Fear of Print

Print created the possibility of wide circulation of ideas, and introduced a new world of debate and discussion. Even those who disagreed with established authorities could now print and circulate their ideas. Through the printed message, they could persuade people to think differently, and move them to action. This had significance in different spheres of life.

Not everyone welcomed the printed book, and those who did also had fears about it. Many were apprehensive of the effects that the easier access to the printed word and the wider circulation of books, could have on people's minds. It was feared that if there was no control over what was printed and read then rebellious and irreligious thoughts might spread. If that happened the authority of 'valuable' literature would be destroyed. Expressed by religious authorities and monarchs, as well as many writers and artists, this anxiety was the basis of widespread criticism of the new printed literature that had begun to circulate.



*Fig. 9 – J.V. Schley, L'Imprimerie, 1739.*
*This is one of the many images produced in early modern Europe, celebrating the coming of print. You can see the printing press descending from heaven, carried by a goddess. On two sides of the goddess, blessing the machine, are Minerva (the goddess of wisdom) and Mercury (the messenger god, also symbolising reason). The women in the foreground are holding plaques with the portraits of six pioneer printers of different countries. In the middle ground on the left (figure encircled) is the portrait of Gutenberg.*

Let us consider the implication of this in one sphere of life in early modern Europe – namely, religion.

In 1517, the religious reformer Martin Luther wrote Ninety Five Theses criticising many of the practices and rituals of the Roman Catholic Church. A printed copy of this was posted on a church door in Wittenberg. It challenged the Church to debate his ideas. Luther's writings were immediately reproduced in vast numbers and read widely. This lead to a division within the Church and to the beginning of the **Protestant Reformation**. Luther's translation of the New Testament sold 5,000 copies within a few weeks and a second edition appeared within three months. Deeply grateful to print, Luther said, 'Printing is the ultimate gift of God and the greatest one.' Several scholars, in fact, think that print brought about a new intellectual atmosphere and helped spread the new ideas that led to the Reformation.

**New words**

Protestant Reformation – A sixteenth-century movement to reform the Catholic Church dominated by Rome. Martin Luther was one of the main Protestant reformers. Several traditions of anti-Catholic Christianity developed out of the movement

## 3.2 మతపరమైన చర్చలు మరియు ముద్రణ పట్ల భయం

భావాల విస్తృత ప్రచారానికి ముద్రణ అవకాశం కల్పించింది. ఇది వాదనలు, చర్చ వంటి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. స్థాపిత ప్రభుత్వాలతో విభేదించినవారు కూడా తమ భావాలను ముద్రించి ప్రచారం చేసుకోవచ్చు. ముద్రిత సమాచారం ద్వారా వారు ప్రజలను విభిన్నంగా ఆలోచించేలా చేసి వారిని కార్యోన్ముఖులను చేయవచ్చు. దీనికి జీవితపు విభిన్న రంగాలలో ప్రాముఖ్యత ఉంది.

ముద్రణ పట్ల ఉన్న భయంతో ప్రతి ఒక్కరూ పుస్తకాలను స్వాగతించలేదు. పుస్తకాలు విస్తృతమవడంతో ప్రజల మనసుపై అవి చూపే ప్రభావాలను గురించి భయపడ్డారు. పుస్తకాలపై నియంత్రణ లేకపోతే మతరహిత ఆలోచనలు, తిరుగుబాటు వంటివి వ్యాప్తి చెందుతాయని భయపడ్డారు. దీనివలన విలువైన సాహిత్యం నశించిపోతుంది. మతాధికారులు, చక్రవర్తులు అనేక మంది రచయితలు, మరియు కళాకారులు కూడా పై అభిప్రాయాన్నే వ్యక్తీకరించారు. ఎక్కువగా వాడకంలోకి వచ్చిన ఈ కొత్త ముద్రణా సాహిత్యంపై విస్తృత విమర్శ రావడానికి వారి అభిప్రాయాలే ఆధారమయ్యాయి.

ఆధునిక ఐరోపాలో ప్రారంభంలో జీవితం యొక్క ఒక రంగంలో దీని యొక్క ప్రభావాన్ని పరిశీలిద్దాం - ఉదా: మతం



చిత్రం.9-1739లో J.V. చేత ఎల్. ఇంగ్రైవరీ
ఆధునిక పూర్వ ఐరోపాలో ముద్రణను స్వాగతిస్తూ జరుపుకునే వేడుకలను తెలిపే చిత్రాలలో ఇది ఒకటి. ఒక దేవత ముద్రణా యంత్రాన్ని మోసుకుని స్వర్గం నుండి దిగడం మీరు చూడవచ్చు. దేవత యొక్క రెండు వైపులా యంత్రాన్ని ఆశీర్వదిస్తూ మినర్వా (విజ్ఞాన దేవత ) మెర్క్యూరీ(దేవదూత, విచక్షణకు సంకేతం) లను చూడవచ్చు. ముందు భాగంలోని మహిళలు వివిధ దేశాల ప్రసిద్ధ ముద్రణకారుల ఫలకాలను పట్టుకొని ఉన్నారు. ఎడమ వైపు మధ్య మైదానంలో గూటెన్ బర్గ్ చిత్రపటం ఉంది.

1517లో మత సంస్కర్త అయిన మార్టిన్ లూథర్ రోమన్ క్యాథలిక్ చర్చి యొక్క అనేక పద్ధతులు, ఆచారాలను విమర్శిస్తూ 95 సిద్ధాంత వ్యాసాలను రాశాడు. ముద్రించబడిన కాపీ విట్టెన్బర్గ్ చర్చి తలుపు పై అతికించబడింది. ఇది అతని ఆలోచనలను చర్చించవలసినదిగా చర్చికి సవాలు విసిరింది. లూథర్ రచనలు పెద్ద సంఖ్యలో పునర్ ముద్రించబడి విస్తృతంగా చదవబడ్డాయి. ఇది చర్చిలో విభజనకు, ప్రొటెస్టెంట్ సంస్కరణ ప్రారంభానికి దారితీసింది. లూథర్ కొత్త నిబంధన అనువాదం కొన్ని వారాల్లోనే 5000 కాపీలు అమ్ముడు అయ్యాయి. మూడు నెలల్లోనే రెండో ప్రచురణ వెలువడింది. ప్రచురించినందుకుగాను లూథర్ కృతజ్ఞతతో ఇలా అన్నాడు."ముద్రణ అనేది భగవంతుని యొక్క అంతిమ బహుమతి మరియు అతి గొప్పది". అనేకమంది పండితులు ముద్రణ కొత్త మేధో వాతావరణాన్ని తీసుకువచ్చిందనీ, సంస్కరణకు దారి తీసిన కొత్త ఆలోచనలను వ్యాప్తి చేయడంలో సహాయపడిందనీ అనుకున్నారు.

### కొత్త పదాలు

ప్రొటెస్టెంట్ సంస్కరణ- 16వ శతాబ్దంలో రోమ్ ఆధిపత్యంలో ఉన్న కాథలిక్ చర్చిని సంస్కరించడానికి వచ్చిన ఉద్యమం. మార్టిన్ లూథర్ ప్రధాన ప్రొటెస్టెంట్ సంస్కర్తలలో ఒకరు. ఈ ఉద్యమం నుండి అనేక కాథలిక్ వ్యతిరేక సంప్రదాయాలు వచ్చాయి.

### 3.3 Print and Dissent

Print and popular religious literature stimulated many distinctive individual interpretations of faith even among little-educated working people. In the sixteenth century, Menocchio, a miller in Italy, began to read books that were available in his locality. He reinterpreted the message of the Bible and formulated a view of God and Creation that enraged the Roman Catholic Church. When the Roman Church began its **inquisition** to repress **heretical** ideas, Menocchio was hauled up twice and ultimately executed. The Roman Church, troubled by such effects of popular readings and questionings of faith, imposed severe controls over publishers and booksellers and began to maintain an Index of Prohibited Books from 1558.



*Fig. 10 – The macabre dance.*
*This sixteenth-century print shows how the fear of printing was dramatised in visual representations of the time. In this highly interesting woodcut the coming of print is associated with the end of the world. The interior of the printer's workshop here is the site of a dance of death. Skeletal figures control the printer and his workers, define and dictate what is to be done and what is to be produced.*

## Discuss

Write briefly why some people feared that the development of print could lead to the growth of dissenting ideas.

**New words**

Inquisition – A former Roman Catholic court for identifying and punishing heretics
Heretical – Beliefs which do not follow the accepted teachings of the Church. In medieval times, heresy was seen as a threat to the right of the Church to decide on what should be believed and what should not. Heretical beliefs were severely punished
Satiety – The state of being fulfilled much beyond the point of satisfaction
Seditious – Action, speech or writing that is seen as opposing the government

***Source A***

**Fear of the book**

Erasmus, a Latin scholar and a Catholic reformer, who criticised the excesses of Catholicism but kept his distance from Luther, expressed a deep anxiety about printing. He wrote in *Adages* (1508):

'To what corner of the world do they not fly, these swarms of new books? It may be that one here and there contributes something worth knowing, but the very multitude of them is hurtful to scholarship, because it creates a glut, and even in good things **satiety** is most harmful ... [printers] fill the world with books, not just trifling things (such as I write, perhaps), but stupid, ignorant, slanderous, scandalous, raving, irreligious and **seditious** books, and the number of them is such that even the valuable publications lose their value.'

Source

## 3.3 ముద్రణ–అసమ్మతి

ముద్రణ మరియు ప్రజాదరణ పొందిన మత సాహిత్యం తక్కువ విద్యా వంతులైన శ్రామిక ప్రజలు కూడా మతాన్ని తమదైన పద్ధతిలో వివరించేలా ప్రేరేపించింది. 16వ శతాబ్దంలో ఇటలీలో మెనోచియో అనే మిల్లర్ తన ప్రాంతంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదవడం ప్రారంభించాడు. అతను బైబిల్ యొక్క సందేశాన్ని పునర్ నిర్వచించాడు. దేవుడు, సృష్టి గురించిన అతని దృక్కోణం రోమన్ కాథలిక్ చర్చికి ఆగ్రహం కలిగించింది. రోమన్ చర్చి మత విశ్వాసాలను ఉల్లంఘించినందుకు విచారణ ప్రారంభించింది. మెనోచియో రెండుసార్లు శిక్షింపబడి చివరికి ఉరి తీయబడ్డాడు. ప్రజాదరణ పొందిన పుస్తకాలతో ఇబ్బందులకు లోనై, మత విధానాలను ప్రశ్నించడం వంటి వాటితో రోమన్ చర్చి కలత చెంది ప్రచురణ కర్తలు మరియు పుస్తక విక్రయాలపై తీవ్రమైన నిబంధనలను విధించింది. 1558 నుంచి నిషేధించబడిన పుస్తకాల సూచికలను తయారు చేయడం ప్రారంభించింది.



*చిత్రం.10–భయంకరమైన నృత్యం*

*16వ శతాబ్దపు ప్రచురణ. ఆ సమయంలోని ప్రచురణ పట్ల ఉన్న భయాన్ని నాటకీయ దృశ్యాలతో చూపిస్తుంది. అత్యంత ఆసక్తి కలిగించే వుడ్ కట్ లో ముద్రణ రాకడాన్ని ప్రపంచం అంతరించడంతో ముడిపెడుతుంది. ఇక్కడ ప్రింటర్ వార్కుశాల లోపలి భాగం మృత్యువు యొక్క కరాళ నృత్యాన్ని సూచిస్తుంది. అస్థిపంజర బొమ్మలు ప్రింటర్, అతని పనివారిని నియంత్రించడం, ఏది చేయాలో, ఏమి ఉత్పత్తి చేయాలో నియంత్రించి, నిర్వచించి, నిర్దేశిస్తున్నారు.*

### చర్చించండి

ముద్రణ యొక్క అభివృద్ధి భిన్నాభిప్రాయాల పెరుగుదలకు దారి తీస్తుందని కొందరు ఎందుకు భయపడుతున్నారో క్లుప్తంగా రాయండి.

### కొత్త పదాలు

ఇన్‌క్విజిషన్(విచారణ) – మత వ్యతిరేకులను గుర్తించి శిక్షించే మాజీ రోమన్ క్యాథలిక్ కోర్టు.

మత భ్రష్టత: చర్చి ఆమోదించిన బోధనలను ఆచరించని నమ్మకాలు. మధ్య యుగ కాలంలో వదంతుల వ్యాప్తి చర్చి యొక్క హక్కుకి ముప్పుగా భావించబడింది. మత విశ్వాసాలలో ఏది నమ్మాలి ఏది నమ్మకూడదు అనే దానిపై సందిగ్ధత ఏర్పడింది. మత వ్యతిరేక విశ్వాసాలు కఠినంగా శిక్షించబడ్డాయి.

అతి సంతృప్తి (వెగటు)–సంతృప్తి స్థాయికి మించి నెరవేరే స్థితి.

రాజద్రోహం–ప్రభుత్వాన్ని వ్యతిరేకించే చర్య, ప్రసంగం, రాత.

*మూలం A*

పుస్తకం పట్ల భయం

లాటిన్ పండితుడు మరియు క్యాథలిక్ సంస్కర్త అయినటువంటి ఎరాస్మస్ క్యాథలిక్ ల మితిమీరిన చర్యలను విమర్శించాడు. కానీ లూథర్ అభిప్రాయాలకు దూరంగా ఉండేవారు. ప్రచురణ గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. 1508లో అడేజెస్ అనే సూక్తుల పుస్తకంలో ఈ విధంగా రాశాడు.

ప్రపంచంలో ఈ పుస్తకాల ప్రవాహం లేని మూల ఏదీ లేదు? వాటిలో తెలుసుకోదగ్గ విషయాలు గలవి అక్కడొకటి అక్కడొకటి ఉండవచ్చు. వాటిలో వివిధ రకాలు పాండిత్యానికి హానికరం. ఎందుకంటే అవి అతిగా ఉన్నాయి. మంచి విషయాలలో కూడా సంతృప్తిస్థాయిని మించడం అనేది అత్యంత హానికరం.... (ముద్రించేవారు) ప్రపంచాన్ని పుస్తకాలతో నింపుతారు. వాటిలో ఉండేవి ఏవో చిల్లర మల్లర విషయాలు కావు (బహుశా అటువంటివి నేను రాస్తాను) అవి మూర్ఖత్వం, అజ్ఞానం, దూషణ, అవమానం, వెర్రి, మతానికి భిన్నమైన, రాజద్రోహంతో కూడిన పుస్తకాలు, వీటి వలన విలువైన ప్రచురణలు కూడా వాటి విలువను కోల్పోతాయి.

# 4 The Reading Mania

Through the seventeenth and eighteenth centuries literacy rates went up in most parts of Europe. Churches of different **denominations** set up schools in villages, carrying literacy to peasants and artisans. By the end of the eighteenth century, in some parts of Europe literacy rates were as high as 60 to 80 per cent. As literacy and schools spread in European countries, there was a virtual reading mania. People wanted books to read and printers produced books in ever-increasing numbers.

New forms of popular literature appeared in print, targeting new audiences. Booksellers employed pedlars who roamed around villages, carrying little books for sale. There were **almanacs** or ritual calendars, along with ballads and folktales. But other forms of reading matter, largely for entertainment, began to reach ordinary readers as well. In England, penny **chapbooks** were carried by petty pedlars known as chapmen, and sold for a penny, so that even the poor could buy them. In France, were the "Biliotheque Bleue", which were low-priced small books printed on poor quality paper, and bound in cheap blue covers. Then there were the romances, printed on four to six pages, and the more substantial 'histories' which were stories about the past. Books were of various sizes, serving many different purposes and interests.

The periodical press developed from the early eighteenth century, combining information about current affairs with entertainment. Newspapers and journals carried information about wars and trade, as well as news of developments in other places.

Similarly, the ideas of scientists and philosophers now became more accessible to the common people. Ancient and medieval scientific texts were compiled and published, and maps and scientific diagrams were widely printed. When scientists like Isaac Newton began to publish their discoveries, they could influence a much wider circle of scientifically minded readers. The writings of thinkers such as Thomas Paine, Voltaire and Jean Jacques Rousseau were also widely printed and read. Thus their ideas about science, reason and rationality found their way into popular literature.

**New words**

Denominations – Sub groups within a religion

Almanac – An annual publication giving astronomical data, information about the movements of the sun and moon, timing of full tides and eclipses, and much else that was of importance in the everyday life of people

Chapbook – A term used to describe pocket-size books that are sold by travelling pedlars called chapmen. These became popular from the time of the sixteenth-century print revolution

***Box 2***

In 1791, a London publisher, James Lackington, wrote in his diary:

'The sale of books in general has increased prodigiously within the last twenty years. The poorer sort of farmers and even the poor country people in general who before that period spent their winter evenings in relating stories of witches, ghosts, hobgoblins ... now shorten the winter night by hearing their sons and daughters read them tales, romances, etc. If John goes to town with a load of hay, he is charged to be sure not to forget to bring home *Peregrine Pickle's Adventure* ... and when Dolly is sent to sell her eggs, she is commissioned to purchase *The History of Joseph Andrews.*'

## 4 పఠన వ్యామోహం

17, 18 శతాబ్దాలలో ఐరోపాలోని చాలా ప్రాంతాలలో అక్షరాస్యత రేటు పెరిగింది. రకరకాల సంప్రదాయాలకు చెందిన చర్చిలు (కాథలిక్, ప్రొటెస్టెంట్) గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు, చేతి వృత్తి కళాకారులకు అక్షరాస్యతను అందించాయి. 18వ శతాబ్దం చివరికి ఐరోపాలోని కొన్ని ప్రాంతాలలో అక్షరాస్యత ఎక్కువగా 60% నుంచి 80% మేర ఉండేది. ఐరోపా దేశాలలో పాఠశాలలు అక్షరాస్యతను వ్యాపింపచేయడంతో పఠనంపై వ్యామోహం ఏర్పడింది. ప్రజలు పుస్తకాలు చదవాలని కోరుకోవడంతో ప్రచురణ కర్తలు నిరంతరం ఎక్కువ సంఖ్యలో పుస్తకాలు ప్రచురించారు.

కొత్తగా చదవాలనే వారి కోసం కొత్త రూపాలలో ముద్రణ సాహిత్యం ప్రచురింపబడేది. పుస్తక విక్రేతలు గ్రామాలలో చిన్న పుస్తకాలను అమ్మే వర్తకులను నియమించుకున్నారు. వాటిలో యక్షగానం, జానపద కథలతో పాటు పంచాంగాలు మరియు ఆచారాలు తెలిపే క్యాలెండర్లు ఉండేవి. ఇతర రూపాల పఠన సామగ్రి, ముఖ్యంగా వినోదాన్నందించేవి సాధారణ పాఠకులను చేరడం ప్రారంభమయ్యింది. ఇంగ్లాండులో చాప్ మెన్‌గా పిలవబడే పెన్నిచాప్ పుస్తకాలను చిన్న వ్యాపారులు ఒక పెన్నికి అమ్మేవారు. అందువల్ల పేదలు కూడా వాటిని కొనగలిగారు. ఫ్రాన్స్‌లో 'బిలియోతిక్ బ్లూ' అనే తక్కువ ధర కలిగిన చిన్న పుస్తకాలు చవకైన నీలిరంగు కవర్‌తో తక్కువ నాణ్యత గల కాగితంపై ముద్రించబడ్డాయి. నాలుగు నుండి ఆరు పేజీలలో శృంగార అంశాలు, గతం గురించిన కథలతో కూడిన చాలా విస్తృత చరిత్ర ఉండేది. విభిన్న ప్రయోజనాలను, అభిరుచులను తీర్చే వివిధ సైజుల పుస్తకాలు ఉండేవి.

18వ శతాబ్దం ప్రారంభం నుండి నియత కాలిక పత్రికలు అభివృద్ధి చెందాయి. వీనిలో వినోదంతో పాటు సమకాలీన సమాచారం కూడా కూర్చబడింది. వార్తాపత్రికలు, జర్నల్స్ లో యుద్ధాలు, వ్యాపారంతో పాటు వివిధ ప్రదేశాలలోని అభివృద్ధిని గురించిన వార్తలు ఉండేవి.

అలాగే శాస్త్రవేత్తలు, తత్వవేత్తల భావాలు సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చాయి. పురాతన, మధ్యయుగ శాస్త్రవిజ్ఞాన గ్రంథాలు సంకలనం చేసి ప్రచురించబడ్డాయి. పటాలు, శాస్త్రీయ రేఖా చిత్రాలు విస్తృతంగా ముద్రించబడ్డాయి. ఐజాక్ న్యూటన్ వంటి శాస్త్రవేత్తలు తమ ఆవిష్కరణలను ప్రచురించడం ప్రారంభించినప్పుడు శాస్త్రీయ ఆలోచలు కలిగిన పాఠకులను విస్తృతంగా ప్రభావితం చేయగలిగాయి. థామస్ పైన్, వోల్టేర్, జీన్ జాక్వీస్, రూసో వంటి తత్వవేత్తల రచనలు కూడా విస్తృతంగా ముద్రించబడి చదవబడ్డాయి. అందువలన సైన్స్, తర్కము, హేతుబద్ధత వంటి వారి ఆలోచనలు జనాదరణ పొందిన సాహిత్యంలోకి ప్రవేశించాయి.

### కొత్త పదాలు

భిన్న సాంప్రదాయాలు–ఒక మతంలోని ఉప సమూహాలు.

పంచాంగం–ఖగోళ సమాచారం, సూర్య చంద్రుల కదలికల సమాచారం, ఆటుపోట్లు, గ్రహణాల సమయం మరియు ప్రజల దైనందిన జీవనంలో చాలా ముఖ్యమైన వాటిని అందించే వార్షిక ప్రణాళిక.

చాప్ బుక్–చాప్‌మెన్ అని పిలవబడే ఊరు ఊరు తిరిగి పాకెట్ పరిమాణం గల పుస్తకాలను విక్రయించే వారి గురించి పుస్తకాలను తెలపడానికి ఉపయోగించే పదం.ఇవి16వ శతాబ్దపు ముద్రణ విప్లవకాలం నుండి ప్రాచుర్యం పొందాయి.

*బాక్స్ 2*

1791లో లండన్‌కు చెందిన జేమ్స్ లాకింగ్ టన్ అనే ప్రచురణ కర్త తన డైరీలో ఇలా రాశాడు.

'గత 20 ఏళ్లలో పుస్తకాల విక్రయం విపరీతంగా పెరిగింది. అంతకు ముందు తమ శీతాకాలపు సాయంత్రాలను మంత్రగత్తెలు, దెయ్యాలు, హాబ్‌గోబ్లిన్‌ల కథలను వినడంలో గడిపిన పేద రైతులు, సాధారణ పేద ప్రజలు కూడా వారి కొడుకులు మరియు కుమార్తెలు చదివి పెట్టే కథలు, ప్రేమకథలు మొదలైన వాటిని వింటూ శీతాకాలపు రాత్రులను ఆనందంగా గడుపుతున్నారు. జాన్ ఎండుగడ్డితో పట్టణానికి వెళితే, పెరిగ్రైన్ పికిల్స్అడ్వెంచర్ పుస్తకాన్ని ఇంటికి తీసుకురావడం మర్చిపోకూడదని ఆతనిని ఆదేశించారు. డాలీ తన గుడ్లను విక్రయించడానికి వెళ్ళినప్పుడు, ఆమెను ది హిస్టరీ ఆఫ్ జోసెఫ్ ఆండ్రూస్‌ను కొనాలని ఆదేశించారు.'

### 4.1 'Tremble, therefore, tyrants of the world!'

By the mid-eighteenth century, there was a common conviction that books were a means of spreading progress and enlightenment. Many believed that books could change the world, liberate society from **despotism** and tyranny, and herald a time when reason and intellect would rule. Louise-Sebastien Mercier, a novelist in eighteenth-century France, declared: 'The printing press is the most powerful engine of progress and public opinion is the force that will sweep despotism away.' In many of Mercier's novels, the heroes are transformed by acts of reading. They devour books, are lost in the world books create, and become enlightened in the process. Convinced of the power of print in bringing enlightenment and destroying the basis of despotism, Mercier proclaimed: 'Tremble, therefore, tyrants of the world! Tremble before the virtual writer!'

**Source B**

This is how Mercier describes the impact of the printed word, and the power of reading in one of his books:

'Anyone who had seen me reading would have compared me to a man dying of thirst who was gulping down some fresh, pure water ... Lighting my lamp with extraordinary caution, I threw myself hungrily into the reading. An easy eloquence, effortless and animated, carried me from one page to the next without my noticing it. A clock struck off the hours in the silence of the shadows, and I heard nothing. My lamp began to run out of oil and produced only a pale light, but still I read on. I could not even take out time to raise the wick for fear of interrupting my pleasure. How those new ideas rushed into my brain! How my intelligence adopted them!'

Quoted by Robert Darnton, *The Forbidden Best-Sellers of Pre-Revolutionary France*, 1995.

Source

### 4.2 Print Culture and the French Revolution

Many historians have argued that print culture created the conditions within which French Revolution occurred. Can we make such a connection?

Three types of arguments have been usually put forward.

First: print popularised the ideas of the Enlightenment thinkers. Collectively, their writings provided a critical commentary on tradition, superstition and despotism. They argued for the rule of reason rather than custom, and demanded that everything be judged through the application of reason and rationality. They attacked the sacred authority of the Church and the despotic power of the state, thus eroding the legitimacy of a social order based on tradition. The writings of Voltaire and Rousseau were read widely; and those who read these books saw the world through new eyes, eyes that were questioning, critical and rational.

Second: print created a new culture of dialogue and debate. All values, norms and institutions were re-evaluated and discussed by a public that had become aware of the power of reason, and recognised the need to question existing ideas and beliefs. Within this public culture, new ideas of social revolution came into being.

Third: by the 1780s there was an outpouring of literature that mocked the royalty and criticised their morality. In the process, it raised

**New words**

Despotism – A system of governance in which absolute power is exercised by an individual, unregulated by legal and constitutional checks

## 4.1 ప్రపంచ నిరంకుశులారా భయంతో వణకండి!

ప్రగతిని, చైతన్యాన్ని వ్యాపింపజేయడానికి పుస్తకాలు సాధనాలని 18 శతాబ్దం మధ్య కాలానికి సామాన్య ప్రజలు దృఢంగా విశ్వసించారు. పుస్తకాలు ప్రపంచాన్ని మార్చగలవని, నిరంకుశత్వం మరియు దౌర్జన్యం నుండి సమాజాన్ని విముక్తి చేయగలవని, వివేచన, మేధస్సు రాజ్యమేలే కాలం వస్తుందని వందల మంది నమ్మారు. 18 శతాబ్దంలో ఫ్రాన్స్ లోని నవలా రచయిత లూయిస్ సెబాస్టియన్ మెర్సియర్ ఇలా ప్రకటించాడు. 'ముద్రణ యంత్రం ప్రగతికి అత్యంత శక్తివంతమైన ఇంజన్. ప్రజాభిప్రాయం నిరంకుశత్వాన్ని పారద్రోలగల శక్తి. మెర్సియర్ యొక్క అనేక నవలలు చదవడం ద్వారా హీరోలలో మార్పు వచ్చింది. వారు పుస్తకాలను వేగంగా చదివి, పుస్తకాలు సృష్టించిన ప్రపంచంలో మునిగిపోయి, ఈ ప్రక్రియలో చైతన్యం పొందారు. జ్ఞానోదయాన్ని తీసుకురావడంలో మరియు నిరంకుశత్వం యొక్క ఆధారాలను నాశనం చేయడంలో ముద్రణా శక్తి యొక్క పాత్రను తెలియజేస్తూ మెర్సియర్ ఇలా ప్రకటించాడు. 'ప్రపంచ నిరంకుశులారా రచయితల ముందు భయంతో వణకండి!'

## 4.2 ముద్రణా సంస్కృతి – ఫ్రెంచ్ విప్లవం

ఫ్రెంచ్ విప్లవానికి దారి తీసిన పరిస్థితులను ముద్రణా సంస్కృతి సృష్టించిందని చాలామంది చరిత్రకారులు వాదించారు. మనం అలాంటి ఒక అనుసంధానాన్ని ఏర్పరచగలమా?

సాధారణంగా మూడు రకాల వాదనలు ముందుకు వచ్చాయి.

మొదటిది: చైతన్యవంతులైన మేధావుల భావాలను ముద్రణ ప్రాచుర్యంలోకి తెచ్చింది. వారి రచనలు సాంప్రదాయం, మూఢనమ్మకం మరియు నిరంకుశత్వంపై విమర్శనాత్మకంగా వ్యాఖ్యానించాయి. వారు ఆచారం కంటే వివేచన ముఖ్యమని వాదించారు. వివేచన, హేతుబద్ధత ద్వారానే ప్రతిదీ నిర్ధారించబడాలని వాదించారు. వారు చర్చి యొక్క పవిత్రమైన అధికారాలు, రాజ్య నిరంకుశ అధికారాలపై దాడి చేశారు. తద్వారా సాంప్రదాయం ఆధారంగా ఏర్పడ్డ సామాజిక వ్యవస్థ చట్టబద్ధతను నిర్వీర్యం చేశారు. వోల్టేర్, రూసో యొక్క రచనలను విస్తృతంగా చదివారు. ఈ పుస్తకాలను చదివిన వారు ప్రపంచాన్ని ఒక కొత్త కోణంలో చూశారు. అంటే విమర్శ, ప్రశ్నించడం, హేతుబద్ధత అనే దృష్టితో చూశారు.

రెండవది: సంవాదము, చర్చ అనే కొత్త సంస్కృతిని ముద్రణ సృష్టించింది. అన్ని విలువలు, నిబంధనలు, సంస్థలు వివేచనా శక్తిచే చైతన్య పరచబడిన ప్రజలచే పునః మూల్యాంకనం చేయబడ్డాయి, చర్చించబడ్డాయి. మరి అప్పటికే వాడుకలో ఉన్న భావాలను, నమ్మకాలను ప్రశ్నించవలసిన అవసరాన్ని సమాజం గుర్తించింది. సామాజిక విప్లవం గురించిన నూతన ఆలోచనలు ఈ ప్రజా సంస్కృతిలో ప్రవేశించాయి.

మూడవది: 1780ల నాటి రాజరికాన్ని అపహాస్యం చేసే, వారి నైతికతను విమర్శించే సాహిత్యం వెల్లువెత్తింది. ఈ ప్రక్రియ ప్రస్తుత సామాజిక వ్యవస్థపై

*మూలం B*

మెర్సియర్ తన పుస్తకాలలో ఒకదానిలో ముద్రిత పదం యొక్క ప్రభావాన్ని, పఠనం యొక్క శక్తిని ఈ విధంగా వివరించాడు. నేను చదవడం చూసిన ఎవరైనా దాహంతో చనిపోతూ తాజా స్వచ్ఛమైన నీటిని గుటుక్కున తాగుతున్న వ్యక్తితో నన్ను పోల్చి ఉంటారు. అత్యంత జాగ్రత్తతో దీపాన్ని వెలిగించి, ఆకలితో ఉన్నట్లు చదవడంలోకి వెళ్లాను. అప్రయత్నంగా, ఉత్సాహంగా ఒక ప్రవాహంలా ఒక పేజీ నుంచి మరొక పేజీకి వెళ్ళేవాడిని. నీడలో నిశ్శబ్దంలో గడియారపు గంటల చప్పుడు నాకు వినబడలేదు. దీపపు నూనె అయిపోతుండడంతో కాంతి పేలవమైంది. కానీ చదువుతూనే ఉన్నాను. ఆనందానికి అంతరాయం కలుగుతుందనే భయంతో దీపం యొక్క ఒత్తిని కూడా పెంచడానికి సమయం తీసుకునే వాడిని కాను. ఈ కొత్త భావాలు నా మెదడులోకి ఎలా దూసుకుపోయాయి! నా తెలివి తేటలు వాటిని ఎలా స్వీకరించాయి.

1995లో రాబర్ట్ దారంటన్‌చే ఉటంకించబడిన 'ది ఫర్బిడ్డెన్ బెస్ట్ సెల్లర్స్ ఆఫ్ ప్రి రెవల్యూషనరీ ఫ్రాన్స్' లోనిది.

### కొత్త పదాలు

నిరంకుశత్వం: చట్టపరమైన మరియు రాజ్యాంగపరమైన తనిఖీలచే నియంత్రించబడని వ్యక్తి, సంపూర్ణ అధికారంతో చేసే పరిపాలన వ్యవస్థ.

questions about the existing social order. Cartoons and caricatures typically suggested that the monarchy remained absorbed only in sensual pleasures while the common people suffered immense hardships. This literature circulated underground and led to the growth of hostile sentiments against the monarchy.

How do we look at these arguments? There can be no doubt that print helps the spread of ideas. But we must remember that people did not read just one kind of literature. If they read the ideas of Voltaire and Rousseau, they were also exposed to monarchical and Church propaganda. They were not influenced directly by everything they read or saw. They accepted some ideas and rejected others. They interpreted things their own way. Print did not directly shape their minds, but it did open up the possibility of thinking differently.

## Activity

Imagine that you are a cartoonist in France before the revolution. Design a cartoon as it would have appeared in a pamphlet.




***Fig. 11 – The nobility and the common people before the French Revolution, a cartoon of the late eighteenth century.***
*The cartoon shows how the ordinary people – peasants, artisans and workers – had a hard time while the nobility enjoyed life and oppressed them. Circulation of cartoons like this one had an impact on the thinking of people before the revolution.*

## Discuss

Why do some historians think that print culture created the basis for the French Revolution?

ప్రశ్నలు లేవనెత్తింది. రాచరికం భౌతిక సుఖాలలో మునిగి తేలుతున్నదని, సామాన్యులు భరించరాని కష్టాలతో బాధపడుతున్నారని కార్టూన్లు, వ్యంగ్య చిత్రాలు సూచించాయి. ఈ సాహిత్యం అజ్ఞాతంగా ప్రచారం చేయబడి, రాజరికంపై వ్యతిరేక భావనలను పెంచడానికి దారి తీసింది.

ఈ వాదనలను మనం ఎలా చూడాలి? భావనల వ్యాప్తికి ముద్రణ సహాయ పడుతుందనడంలో సందేహం లేదు. కానీ ప్రజలు కేవలం ఒకే రకమైన సాహిత్యాన్ని చదవలేదు అని మనం గుర్తుంచుకోవాలి. వారు వోల్టేర్ మరియు రూసో ఆలోచనలను చదివారు, దీనితో పాటు రాచరికం మరియు చర్చి ప్రచారానికి కూడా లోనయ్యారు. వారు చదివిన లేదా చూసిన ప్రతిదానివల్ల నేరుగా ప్రభావితం కాలేదు. వారు కొన్ని భావాలను అంగీకరించారు, మరికొన్నింటిని తిరస్కరించారు. వారు విషయాలను వారి స్వంత పద్ధతిలో అర్థం చేసుకున్నారు. ముద్రణ వారి మనస్సులను నేరుగా రూపొందించలేదు కానీ అది వారు వైవిధ్యంతో ఆలోచించే అవకాశాన్ని ఇచ్చింది.

**కృత్యం**

మీరు విప్లవానికి ముందు ఫ్రాన్స్‌లో ఒక కార్టూనిస్ట్ అని ఊహించుకోండి. కరపత్రంలో కనిపించే విధంగా కార్టూన్‌ను రూపొందించండి.




*చిత్రం.11 – ఫ్రెంచ్ విప్లవానికి ముందు ప్రభువులు మరియు సాధారణ ప్రజలు,* ***18*** *శతాబ్దం చివరి కార్టూన్.*
కులీనులు విలాసాలలో జీవిస్తున్నప్పుడు మరియు వారిని అణచివేస్తున్నప్పుడు సామాన్య ప్రజలైన రైతులు, చేతివృత్తులవారు, కార్మికులు ఎలా కష్టాలు పడ్డారో ఈ కార్టూన్ చూపిస్తుంది. ఇలాంటి కార్టూన్‌ల ప్రచారం విప్లవానికి ముందు ప్రజల ఆలోచనల పై ప్రభావం చూపింది.

**చర్చించండి**

ప్రింట్ సంస్కృతి ఫ్రెంచ్ విప్లవానికి పునాదిని ఏర్పరచిందని కొందరు చరిత్రకారులు ఎందుకు భావిస్తారు?

# 5 The Nineteenth Century

The nineteenth century saw vast leaps in mass literacy in Europe, bringing in large numbers of new readers among children, women and workers.

## 5.1 Children, Women and Workers

As primary education became compulsory from the late nineteenth century, children became an important category of readers. Production of school textbooks became critical for the publishing industry. A children's press, devoted to literature for children alone, was set up in France in 1857. This press published new works as well as old fairy tales and folk tales. The Grimm Brothers in Germany spent years compiling traditional folk tales gathered from peasants. What they collected was edited before the stories were published in a collection in 1812. Anything that was considered unsuitable for children or would appear vulgar to the elites, was not included in the published version. Rural folk tales thus acquired a new form. In this way, print recorded old tales but also changed them.




*Fig. 12 – Frontispiece of* **Penny Magazine**.
Penny Magazine *was published between 1832 and 1835 in England by the Society for the Diffusion of Useful Knowledge. It was aimed primarily at the working class.*

Women became important as readers as well as writers. Penny magazines (see Fig. 12) were especially meant for women, as were manuals teaching proper behaviour and housekeeping. When novels began to be written in the nineteenth century, women were seen as important readers. Some of the best-known novelists were women: Jane Austen, the Bronte sisters, George Eliot. Their writings became important in defining a new type of woman: a person with will, strength of personality, determination and the power to think.

Lending libraries had been in existence from the seventeenth century onwards. In the nineteenth century, lending libraries in England became instruments for educating white-collar workers, artisans and lower-middle-class people. Sometimes, self-educated working class people wrote for themselves. After the working day was gradually shortened from the mid-nineteenth century, workers had some time for self-improvement and self-expression. They wrote political tracts and autobiographies in large numbers.

***Box 3***

Thomas Wood, a Yorkshire mechanic, narrated how he would rent old newspapers and read them by firelight in the evenings as he could not afford candles. Autobiographies of poor people narrated their struggles to read against grim obstacles: the twentieth-century Russian revolutionary author Maxim Gorky's *My Childhood* and *My University* provide glimpses of such struggles.

# 5 19వ శతాబ్దం

19వ శతాబ్దపు ఐరోపా జన బాహుళ్య అక్షరాస్యతలో భారీ స్థాయిలో ముందడుగు వేసింది. పిల్లలు, మహిళలు, కార్మికులలో ఎక్కువ సంఖ్యలో కొత్త పాఠకులను తీసుకువచ్చింది.

## 5.1 పిల్లలు మహిళలు మరియు కార్మికులు

19వ శతాబ్దం చివరి నాటికి ప్రాథమిక విద్య తప్పనిసరి కావడంతో పిల్లలు ముఖ్యమైన పాఠక వర్గం అయ్యారు. పాఠశాల యొక్క పాఠ్య పుస్తకాల ప్రచురణ పరిశ్రమకు కీలకంగా మారింది. 1857లో ఫ్రాన్స్‌లో పిల్లల కోసం మాత్రమే అంకితమైన పిల్లల ముద్రణ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కొత్త రచనలతో పాటు పాత పురాణ కథలు, జానపద కథలు ప్రచురించబడేవి. జర్మనీలోని గ్రిమ్ బ్రదర్స్ సాంప్రదాయ జానపద కథలను రైతుల నుండి సేకరించడంలో అనేక సంవత్సరాలు గడిపారు. 1812లో, వారు సేకరించినవి ప్రచురించబడటానికి ముందు సవరింపబడ్డాయి. పిల్లలకు తగనిదిగా భావించే లేదా ఉన్నత వర్గాలకు అసభ్యంగా కనిపించే ఏదీ ప్రచురించబడిన రచనలో చేర్చబడలేదు. గ్రామీణ జానపద కథలు కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి. ఈ విధంగా ముద్రణ పాత కథలను రికార్డు చేసింది. వాటిని మార్చింది కూడా.




చిత్రం.12 పెన్నీ మ్యాగజైన్ ముఖచిత్రం
పెన్నీ మ్యాగజైన్‌ను ఇంగ్లాండులో 1832 నుండి 1835 మధ్య సొసైటీ ఫర్ డిఫ్యూజన్ ఆఫ్ యూజ్‌ఫుల్ నాలెడ్జ్ ప్రచురించింది. ఇది ప్రధానంగా కార్మిక వర్గానికి ఉద్దేశించింది.

మహిళలు పాఠకులుగా రచయితలుగా ప్రాముఖ్యం పొందారు. పెన్నీ మ్యాగజైన్‌లు (చిత్రం – 12 చూడండి) ముఖ్యంగా మహిళల కోసం ఉద్దేశించబడ్డాయి. నియమ సంపుటాల్లో మంచి ప్రవర్తన, గృహ నిర్వహణ గురించిన అంశాలు ఉండేవి. 19వ శతాబ్దంలో నవలలు రాయడం ప్రారంభమైనప్పుడు మహిళలను ముఖ్యమైన పాఠకులుగా చూసేవారు. జేన్‌ఆస్టిన్, బ్రాంట్ సోదరీమణులు, జార్జ్ ఇలియట్‌లు ప్రసిద్ధ మహిళా నవలా రచయితలు. వీరి రచనలు మహిళలను దృఢ నిశ్చయం, వ్యక్తిత్వ బలం, దృఢ సంకల్పం, ఆలోచనా శక్తి గల వారిగా చిత్రించాయి. వారి రచనలు మహిళలను కొత్త కోణంలో చూసాయి.

17వ శతాబ్దం నుండి బాడుగకు పుస్తకాలు ఇచ్చే గ్రంథాలయాలు వాడుకలోకి వచ్చాయి. ఇంగ్లాండ్‌లో ఈ లైబ్రరీలు 19వ శతాబ్దంలో ఆఫీసులో పనిచేసే వారికి, చేతివృత్తి కళాకారులకు, దిగువ మధ్యతరగతి ప్రజలకు విద్యను అందించడానికి ఒక సాధనంగా ఉండేవి. కొన్నిసార్లు స్వయంగా విద్యావంతులైన శ్రామిక వర్గ ప్రజలు తమ కోసమే రాసుకునేవారు.19వ శతాబ్దం మధ్య నాటికి పనిగంటలు తగ్గించబడ్డాయి. స్వీయ అభివృద్ధి, స్వీయ వ్యక్తీకరణకు కొంత సమయం దొరికింది. వారు పెద్ద సంఖ్యలో రాజకీయ కథనాలు, ఆత్మకథలు రాశారు.

**బాక్స్ 3**

యార్క్‌షైర్ మెకానిక్ అయిన థామస్ వుడ్ కొత్త వార్తాపత్రికలు కొనలేని కారణంగా అద్దెకు తీసుకున్న పాత వార్తాపత్రికలను సాయంత్రం వేళల్లో ఫైర్ లైట్‌లో ఎలా చదివేవాడో వివరించాడు. పేద ప్రజల ఆత్మకథలు వారు చదువుకోవడానికి గల తీవ్రమైన అడ్డంకులను, వారి పోరాటాలను వివరించాయి. 20వ శతాబ్దపు రష్యన్ విప్లవ రచయిత మ్యాక్సిమ్ గోర్కీ మై చైల్డ్‌హుడ్ మరియు మై యూనివర్సిటీ వంటివి వారు పడిన కష్టాలను పోరాటాలను సంక్షిప్తంగా అందిస్తాయి.

### 5.2 Further Innovations

By the late eighteenth century, the press came to be made out of metal. Through the nineteenth century, there were a series of further innovations in printing technology. By the mid-nineteenth century, Richard M. Hoe of New York had perfected the power-driven cylindrical press. This was capable of printing 8,000 sheets per hour. This press was particularly useful for printing newspapers. In the late nineteenth century, the offset press was developed which could print up to six colours at a time. From the turn of the twentieth century, electrically operated presses accelerated printing operations. A series of other developments followed. Methods of feeding paper improved, the quality of plates became better, automatic paper reels and photoelectric controls of the colour register were introduced. The accumulation of several individual mechanical improvements transformed the appearance of printed texts.

Printers and publishers continuously developed new strategies to sell their product. Nineteenth-century periodicals serialised important novels, which gave birth to a particular way of writing novels. In the 1920s in England, popular works were sold in cheap series, called the Shilling Series. The dust cover or the book jacket is also a twentieth-century innovation. With the onset of the Great Depression in the 1930s, publishers feared a decline in book purchases. To sustain buying, they brought out cheap paperback editions.

## Activity

Look at Fig. 13. What impact do such advertisements have on the public mind? Do you think everyone reacts to printed material in the same way?




***Fig. 13 – Advertisements at a railway station in England, a lithograph by Alfred Concanen, 1874.***
*Printed advertisements and notices were plastered on street walls, railway platforms and public buildings.*

## 5.2 భవిష్యత్ అవిష్కరణలు

18వ శతాబ్దం చివరి నాటికి ముద్రణ యంత్రం లోహంతో తయారు చేయబడింది. 19వ శతాబ్దంలో ముద్రణా సాంకేతికతలో మరిన్ని అవిష్కరణలు వచ్చాయి. 19వ శతాబ్దం నాటికి న్యూయార్క్‌కు చెందిన ఎం రిచర్డ్ హు విద్యుత్‌తో పని చేసే స్థూపాకార ప్రెస్ తయారీలో పరిపూర్ణత సాధించాడు. ఇది గంటకు 8000 షీట్లను ముద్రించగలదు. వార్తాపత్రికలను ముద్రించడానికి ఈ యంత్రం ప్రత్యేకంగా ఉపయోగపడింది. 19వ శతాబ్దం చివరలో ఒకేసారి అరు రంగులను ముద్రించ గల అఫ్‌సెట్ ప్రెస్ అభివృద్ధి చేయబడింది. 20వ శతాబ్దం ప్రారంభం నుండి విద్యుత్‌తో పనిచేసే యంత్రాలు ముద్రణా కార్యకలాపాలను వేగవంతం చేశాయి. ఆ తరువాత అనేక అభివృద్ధుల పరంపర కొనసాగింది. కాగితాన్ని అందించే పద్ధతులు మెరుగుపడ్డాయి. షీట్ల నాణ్యత మెరుగుపడింది. ఆటోమాటిక్ పేపర్ రీళ్ళు, రంగు రిజిస్టర్‌ల ఫోటో ఎలక్ట్రిక్ యంత్రాలు ప్రవేశ పెట్టబడ్డాయి. వివిధ యాంత్రిక అంశాల మెరుగుదలల సంచయం ముద్రిత విషయ రూపురేఖలనే మార్చి వేసింది.

ప్రింటర్లు, ప్రచురణ కర్తలు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి నిరంతరం కొత్త వ్యూహాలను అభివృద్ధి చేశారు. 19వ శతాబ్దపు పత్రికలు ముఖ్యమైన నవలలను ధారావాహికలుగా ప్రచురించాయి. ఇది ఒక ప్రత్యేక పద్ధతిలో నవలలు రాయడానికి కారణమైంది.1920లో ఇంగ్లాండ్‌లో షిల్లింగ్ సిరీస్ అని పిలవబడే ప్రసిద్ధ రచనలు చౌక సిరీస్‌లలో విక్రయించబడ్డాయి. పుస్తక కవర్ లేదా బుక్ జాకెట్ కూడా 20వ శతాబ్దపు అవిష్కరణే. 1930 లలో ఆర్థికమాంద్యం రావడంతో పుస్తక కొనుగోళ్లు తగ్గుముఖం పడతాయని ప్రచురణకర్తలు భయపడ్డారు. కొనుగోలును కొనసాగించడానికి వారు చౌక పేపర్ బ్యాక్ ఎడిషన్లను తీసుకువచ్చారు.

### కృత్యం

చిత్రం 13 చూడండి. ఇటువంటి ప్రకటనలు ప్రజల మనసులపై ఎలాంటి ప్రభావం చూపుతాయి? ముద్రణ సమాచారాలపై అందరూ ఒకే విధంగా స్పందిస్తారని మీరు అనుకుంటున్నారా?




చిత్రం 13 – 1874లో ఇంగ్లాండ్‌లో రైల్వే స్టేషన్‌లో ఆల్ఫ్రెడ్ కంకెనెన్ వే రాతిపై చెక్కబడిన ప్రకటనలు. ముద్రించిన ప్రకటనలను, నోటీసులను వీధి గోడలు, రైల్వే ప్లాట్ ఫారంలు, పబ్లిక్ భవనాలపై అంటించేవారు

## 6 India and the World of Print

Let us see when printing began in India and how ideas and information were written before the age of print.

### 6.1 Manuscripts Before the Age of Print

India had a very rich and old tradition of handwritten manuscripts – in Sanskrit, Arabic, Persian, as well as in various vernacular languages. Manuscripts were copied on palm leaves or on handmade paper. Pages were sometimes beautifully illustrated. They would be either pressed between wooden covers or sewn together to ensure preservation. Manuscripts continued to be produced till well after the introduction of print, down to the late nineteenth century.



*Fig. 14 – Pages from the* Gita Govinda *of Jayadeva, eighteenth century. This is a palm-leaf handwritten manuscript in accordion format.*

Manuscripts, however, were highly expensive and fragile. They had to be handled carefully, and they could not be read easily as the



*Fig. 15 – Pages from the* Diwan *of Hafiz, 1824.*
*Hafiz was a fourteenth-century poet whose collected works are known as* Diwan. *Notice the beautiful calligraphy and the elaborate illustration and design. Manuscripts like this continued to be produced for the rich even after the coming of the letterpress.*

Print Culture and the Modern World

# 6 భారతదేశం – ముద్రణ ప్రపంచం

భారతదేశంలో ముద్రణ ఎప్పుడు ప్రారంభమైందో, ముద్రణా యుగానికి ముందు భావాలు మరియు సమాచారం ఎలా వ్రాయబడ్డాయో చూద్దాం.

## 6.1 ముద్రణ యుగానికి ముందు చేతి వ్రాత ప్రతులు

భారతదేశంలో సంస్కృతం, అరబిక్, పర్షియన్‌లు అలాగే వివిధ మాతృ భాషలలో చేతితో రాయబడిన వ్రాత ప్రతుల సుసంపన్నమైన ప్రాచీన సాంప్రదాయం ఉండేది. రాతప్రతులు తాటి ఆకులపై లేదా చేతితో తయారుచేసిన కాగితంపై కాపీ చేశారు. కొన్నిసార్లు పేజీలు అందంగా చిత్రించబడ్డాయి. వీటిని సంరక్షించడానికి చెక్క కవర్ల మధ్య నొక్కి ఉంచి గాని, కలిపి కుట్టడం గాని చేసేవారు. ముద్రణ ప్రారంభించిన కొద్దికాలం వరకు కూడా రాత ప్రతులు కొనసాగాయి. ఇది 19వ శతాబ్దం చివరి వరకు ఉంటూ వచ్చింది.

అయితే చేతివ్రాత ప్రతులు చాల ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవి,పెళుసైనవి. వీటిని జాగ్రత్తగా వాడాలి. వీటిని వివిధ శైలులలో రాశారు. కాబట్టి వాటిని



చిత్రం.14
**18వ శతాబ్దపు జయదేవుని గీత గోవిందంలోని పేజీలు**
ఇది అర్కాడియన్ ఆకృతిలో తాళపత్రంపై వ్రాసిన చేతివ్రాత ప్రతి.



*చిత్రం.15 – **1824లో దివాన్ ఆఫ్ హఫీజ్ లోని పేజీలు***
*హఫీజ్ 14వ శతాబ్దపు కవి. సేకరించిన ఇతని రచనలను దివాన్ అని పిలుస్తారు. అందమైన చేతిరాత విశేషణాలు మరియు రూపకల్పనను గమనించండి. లెటర్ ప్రెస్ లు వచ్చిన తర్వాత కూడా ధనవంతుల కోసం ఇలాంటి రాతప్రతులు ఉత్పత్తి అవుతూనే ఉన్నాయి.*

script was written in different styles. So manuscripts were not widely used in everyday life. Even though pre-colonial Bengal had developed an extensive network of village primary schools, students very often did not read texts. They only learnt to write. Teachers dictated portions of texts from memory and students wrote them down. Many thus became literate without ever actually reading any kinds of texts.



*Fig. 16 – Pages from the Rigveda.*
*Handwritten manuscripts continued to be produced in India till much after the coming of print. This manuscript was produced in the eighteenth century in the Malayalam script.*

## 6.2 Print Comes to India

The printing press first came to Goa with Portuguese missionaries in the mid-sixteenth century. Jesuit priests learnt Konkani and printed several tracts. By 1674, about 50 books had been printed in the Konkani and in Kanara languages. Catholic priests printed the first Tamil book in 1579 at Cochin, and in 1713 the first Malayalam book was printed by them. By 1710, Dutch Protestant missionaries had printed 32 Tamil texts, many of them translations of older works.

The English language press did not grow in India till quite late even though the English East India Company began to import presses from the late seventeenth century.

From 1780, James Augustus Hickey began to edit the *Bengal Gazette*, a weekly magazine that described itself as 'a commercial paper open to all, but influenced by none'. So it was private English enterprise, proud of its independence from colonial influence, that began English printing in India. Hickey published a lot of advertisements, including those that related to the import and sale of slaves. But he also published a lot of gossip about the Company's senior officials in India. Enraged by this, Governor-General Warren Hastings persecuted Hickey, and encouraged the publication of officially sanctioned newspapers that could counter the flow of information that damaged the image of the colonial government. By the close of the eighteenth century, a number of newspapers and journals appeared in print. There were Indians, too, who began to publish Indian newspapers. The first to appear was the weekly *Bengal Gazette*, brought out by Gangadhar Bhattacharya, who was close to Rammohun Roy.

**Source C**

As late as 1768, a William Bolts affixed a notice on a public building in Calcutta:

'To the Public: Mr. Bolts takes this method of informing the public that the want of a printing press in this city being of a great disadvantage in business ... he is going to give the best encouragement to any ... persons who are versed in the business of printing.'

Bolts, however, left for England soon after and nothing came of the promise.

Source

సులభంగా చదవలేము. కాబట్టి రాతప్రతులను రోజువారీ జీవితాలలో విస్తృతంగా వాడేవారు కాదు. వలస పాలనకు ముందు బెంగాల్‌లో గ్రామ ప్రాథమిక పాఠశాలల విస్తృత నెట్‌వర్క్ ఉండేది. విద్యార్థులకు చదవడానికి పాఠ్యపుస్తకాలు ఉండేవి కావు. వారు రాయడం మాత్రమే నేర్చుకునేవారు. ఉపాధ్యాయులు వారికి జ్ఞాపకమున్న భాగాలను మౌఖికంగా చెప్పేవారు. విద్యార్థులు వాటిని వ్రాసుకొనేవారు. ఈ విధంగా వాస్తవానికి ఏ విధమైన పాఠ్యపుస్తకాలు చదవకుండానే చాలా మంది అక్షరాస్యులయ్యారు



*చిత్రం **16** – ఋగ్వేదం నుండి పేజీలు.*
*ముద్రణ వచ్చిన తర్వాత కూడా చాలాకాలం వరకు భారతదేశంలో చేతి రాత ప్రతులు ఉత్పత్తి అవుతూనే ఉన్నాయి. 18వ శతాబ్దంలో ఈ రాతప్రతి మలయాళ లిపిలో రూపొందించబడింది.*

### 6.2 భారతదేశానికి ముద్రణ రాక

16వ శతాబ్దం మధ్యకాలంలో పోర్చుగీసు వారు మిషనరీలతో పాటు మొదటి ముద్రణా యంత్రాన్ని కూడా గోవాకు తీసుకురావడం జరిగింది. జెస్యూట్ మతప్రచారకులు కొంకణి భాష నేర్చుకుని అనేక అంశాలను ముద్రించారు. 1674 నాటికి కొంకణి, కన్నడ భాషలలో దాదాపు 50 పుస్తకాలు ముద్రించబడ్డాయి. కాథలిక్ మత ప్రచారకులు మొదటి తమిళ పుస్తకాన్ని 1579లో కొచ్చిన్ లో ముద్రించారు. 1713 లో మొదటి మలయాళ పుస్తకాన్ని ముద్రించారు. 1710 నాటికి డచ్ ప్రొటెస్టెంట్ మిషనరీలు 32 తమిళ గ్రంథాలను ముద్రించారు. వాటిలో చాలా భాగం ప్రాచీన గ్రంథాలకు అనువాదాలు.

17 శతాబ్దం చివరి నుండి ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ముద్రణా యంత్రాలను దిగుమతి చేసుకోవడం ప్రారంభించినప్పటికీ భారతదేశంలో ఆంగ్ల భాష ముద్రణ అభివృద్ధి చెందలేదు.

1780 నుండి జేమ్స్ అగస్టస్ హిక్కి *బెంగాల్ గెజిట్* అనే వారపత్రికకు సంపాదకీయం చేయడం ప్రారంభించాడు. 'ఈ వాణిజ్య పత్రిక అందరికి అందుబాటులో ఉంటుంది. ఎవరి ప్రభావానికీ లొంగదు'. అని అతడు ప్రకటించాడు. కాబట్టి భారతదేశంలో ఇది ఆంగ్ల ముద్రణను ప్రారంభించిన ప్రైవేట్ ఆంగ్ల సంస్థ. తాను వలస రాజ్య స్థాపకుల ప్రభావానికి లోనుకాని స్వతంత్ర సంస్థ అని ఆ సంస్థ తన గురించి తాను గర్వపడింది. బానిసల దిగుమతి అమ్మకానికి సంబంధించిన వాటితో సహా చాలా ప్రకటనలు హిక్కి ప్రచురించాడు. కానీ అతను భారతదేశంలో కంపెనీ సీనియర్ అధికారుల గురించి చాలా పుకార్లను ప్రచురించాడు. దీనితో కోపోద్రిక్తుడైన గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ ఇతనిపై విచారణ జరిపించాడు. వలస ప్రభుత్వ ప్రతిష్ఠను భంగం చేస్తూ వచ్చిన సమాచార ప్రవాహాన్ని ఎదుర్కోవడానికి అధికారికంగా మంజూరుచేయబడిన ప్రచురణలను ప్రోత్సహించాడు. 18 శతాబ్దం చివరి నాటికి అనేక వార్తాపత్రికలు, జర్నల్స్ ప్రచురణలోకి వచ్చాయి. భారతీయ వార్తాపత్రికల ప్రచురణను ప్రారంభించిన భారతీయులు కూడా ఉన్నారు. రాజా రామ్మోహన్ రాయ్‌కి సన్నిహితుడైన గంగాధర్ భట్టాచార్య ప్రారంభించిన వారపత్రిక 'బెంగాల్ గజెట్' అలాంటి వాటిలో మొదటిది.

*మూలం B*

1768 నాటికి, విలియం బోల్ట్స్ కలకత్తాలోని ఒక పబ్లిక్ భవనంపై ఒక నోటీసును అతికించారు:
ప్రజలకు: "ఈ నగరంలో ప్రింటింగ్ ప్రెస్ లేకపోవడం వ్యాపారంలో చాలా ఇబ్బందిగా ఉంది అనే విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు మిస్టర్ బోల్ట్స్ ఈ పద్ధతిని అవలంబిస్తున్నాడు. ప్రింటింగ్ వ్యాపారంలో ప్రావీణ్యం కలవారు ఎవరైనా ఉంటే వారికి అతను గొప్ప ప్రోత్సాహాన్ని ఇవ్వబోతున్నారు." అయితే వాగ్దానం నెరవేరకుండానే బోల్ట్ వెంటనే ఇంగ్లండ్‌కు వెళ్లిపోయారు.

## 7 Religious Reform and Public Debates

From the early nineteenth century, as you know, there were intense debates around religious issues. Different groups confronted the changes happening within colonial society in different ways, and offered a variety of new interpretations of the beliefs of different religions. Some criticised existing practices and campaigned for reform, while others countered the arguments of reformers. These debates were carried out in public and in print. Printed tracts and newspapers not only spread the new ideas, but they shaped the nature of the debate. A wider public could now participate in these public discussions and express their views. New ideas emerged through these clashes of opinions.

This was a time of intense controversies between social and religious reformers and the Hindu orthodoxy over matters like widow immolation, monotheism, Brahmanical priesthood and idolatry. In Bengal, as the debate developed, tracts and newspapers proliferated, circulating a variety of arguments. To reach a wider audience, the ideas were printed in the everyday, spoken language of ordinary people. Rammohun Roy published the *Sambad Kaumudi* from 1821 and the Hindu orthodoxy commissioned the *Samachar Chandrika* to oppose his opinions. From 1822, two Persian newspapers were published, *Jam-i-Jahan Nama* and *Shamsul Akhbar*. In the same year, a Gujarati newspaper, the *Bombay Samachar*, made its appearance.

In north India, the ***ulama*** were deeply anxious about the collapse of Muslim dynasties. They feared that colonial rulers would encourage conversion, change the Muslim personal laws. To counter this, they used cheap lithographic presses, published Persian and Urdu translations of holy scriptures, and printed religious newspapers and tracts. The Deoband Seminary, founded in 1867, published thousands upon thousands of ***fatwas*** telling Muslim readers how to conduct themselves in their everyday lives, and explaining the meanings of Islamic doctrines. All through the nineteenth century, a number of Muslim sects and seminaries appeared, each with a different interpretation of faith, each keen on enlarging its following and countering the influence of its opponents. Urdu print helped them conduct these battles in public.

Among Hindus, too, print encouraged the reading of religious texts, especially in the vernacular languages. The first printed edition of

**New words**

Ulama – Legal scholars of Islam and the sharia ( a body of Islamic law)

Fatwa – A legal pronouncement on Islamic law usually given by a mufti (legal scholar) to clarify issues on which the law is uncertain

# 7 మత సంస్కరణలు - బహిరంగ చర్చలు

మీకు తెలిసినట్లుగా 19వ శతాబ్దం ప్రారంభం నుండి మతపరమైన సమస్యలపై తీవ్రమైన చర్చలు జరిగాయి. వలస సమాజంలో జరుగుతున్న మార్పులను వివిధ సమూహాలు వివిధ మార్గాల్లో ఎదుర్కొన్నాయి. వివిధ రకాల మత విశ్వాసాలకు వివిధ రకాల కొత్త వివరణలను అందించాయి. కొందరు ప్రస్తుత పద్ధతులను విమర్శించారు. వాటి సంస్కరణల కోసం ప్రచారం చేశారు, మరికొందరు సంస్కర్తల వాదనలను ప్రతిఘటించారు. ఈ చర్చలు బహిరంగంగాను, ప్రచురణల ద్వారాను జరిగేవి. ముద్రిత కరపత్రాలు, వార్తాపత్రికలు కొత్త భావనలను వ్యాప్తి చేయడమే కాకుండా చర్చల యొక్క స్వభావానికి రూపాన్ని ఇచ్చాయి. విస్తృత ప్రజానీకం ఇప్పుడు ఈ బహిరంగ చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. ఈ అభిప్రాయ సంఘర్షణ ద్వారా కొత్త భావనలు పుట్టుకొచ్చాయి.

సతీసహగమనం, ఏకేశ్వరోపాసన, బ్రాహ్మణ పౌరోహిత్యం, విగ్రహారాధన వంటి విషయాలపై సాంఘిక మత సంస్కర్తలు మరియు హిందూ సంప్రదాయవాదుల మధ్య జరిగే తీవ్రమైన వివాదాల సమయం ఇది. బెంగాల్‌లో విస్తృత చర్చల వల్లన జరిగే అనేక రకాల వాదనలు కరపత్రాలు, వార్తాపత్రికల ద్వారా వ్యాప్తి చెందాయి. అసంఖ్యాకులైన పాఠకులను చేరుకోవడానికి వారు మాట్లాడే స్థానిక భాషలో ప్రచురించబడ్డాయి. రామ్మోహన్ రాయ్ 1821 నుండి 'సంవాద కౌముది'ని ప్రచురించాడు. హిందూ సంప్రదాయవాదులు అతని అభిప్రాయాలను వ్యతిరేకించడానికి 'సమాచార చంద్రిక' ను ప్రారంభించారు. 1822 నుండి జామ్ -ఇ -జహాన్ - నామా, 'షంసుల్ అక్బర్' అనే రెండు పర్షియన్ వార్తాపత్రికలు ప్రచురింపబడ్డాయి. అదే సంవత్సరంలో 'బొంబాయి సమాచార్' అనే గుజరాతీ వార్తాపత్రిక కూడా ప్రచురించబడింది.

ఉత్తర భారత దేశంలో ఉలేమాలు ముస్లిం రాజవంశాల పతనం పై తీవ్ర ఆందోళన చెందారు. వలస పాలకులు మతమార్పిడిని ప్రోత్సహిస్తారని, ముస్లిం వ్యక్తిగత చట్టాలను మారుస్తారని వారు భయపడ్డారు. దీనిని ఎదుర్కోవడానికి వారు చవకైన లితో గ్రాఫిక్ ముద్రణను ఉపయోగించడం, పవిత్ర గ్రంథాలను పర్షియన్ మరియు ఉర్దూ భాషలోకి అనువదించడం మరియు వార్తాపత్రికలను, కరపత్రాలను ముద్రించడం చేశారు. 1867లో స్థాపించబడిన 'దేవ్‌బంద్ మత పాఠశాల' ముస్లిం పాఠకులకు వారు దైనందిత జీవితంలో ఎలా నడుచుకోవాలో తెలియజేస్తూ, ఇస్లామిక్ సిద్ధాంతాల అర్థాలను వివరిస్తూ వేల కొద్ది ఫత్వాలను ప్రచురించింది. 19వ శతాబ్దం అంతా అనేక ముస్లిం వర్గాల, మత పాఠశాలలు పుట్టుకు వచ్చాయి. ప్రతి ఒక్కటి తమ మతానికి విభిన్న వ్యాఖ్యానాలు చేసింది. ప్రత్యర్థుల ప్రభావాన్ని ఎదుర్కొంటూ తమ అనుచరులను పెంచుకోవడానికి ప్రయత్నించింది. ఈ యుద్ధాలను బహిరంగంగా నిర్వహించడానికి ఉర్దూ ముద్రణ వారికి సహాయపడింది.

హిందువులలో కూడా మత గ్రంథాలను చదవడానికి ముద్రణ ప్రోత్సాహాన్ని అందించింది. ఇది ప్రధానంగా ప్రాంతీయ భాషలలో జరిగింది.

### కొత్త పదాలు

ఉలేమా: ఇస్లాం మరియు షరియా యొక్క న్యాయ శాస్త్ర పండితులు.

ఫత్వా: ఇస్లామిక్ న్యాయం గురించి ఇవ్వబడే న్యాయ ప్రకటన. చట్టం అనిశ్చితంగా ఉన్నప్పుడు 'ముఫ్తీ' (న్యాయ పండితుడు) ఇచ్చే స్పష్టీకరణ.

the *Ramcharitmanas* of Tulsidas, a sixteenth-century text, came out from Calcutta in 1810. By the mid-nineteenth century, cheap lithographic editions flooded north Indian markets. From the 1880s, the Naval Kishore Press at Lucknow and the Shri Venkateshwar Press in Bombay published numerous religious texts in vernaculars. In their printed and portable form, these could be read easily by the faithful at any place and time. They could also be read out to large groups of illiterate men and women.

Religious texts, therefore, reached a very wide circle of people, encouraging discussions, debates and controversies within and among different religions.

Print did not only stimulate the publication of conflicting opinions amongst communities, but it also connected communities and people in different parts of India. Newspapers conveyed news from one place to another, creating pan-Indian identities.

*Source D*

**Why Newspapers?**

'Krishnaji Trimbuck Ranade inhabitant of Poona intends to *publish a Newspaper in the Marathi Language* with a view of affording useful information on every topic of local interest. It will be open for free discussion on subjects of general utility, scientific investigation and the speculations connected with the antiquities, statistics, curiosities, history and geography of the country and of the Deccan especially... the patronage and support of all interested in the diffusion of knowledge and Welfare of the People is earnestly solicited.'

*Bombay Telegraph and Courier*, 6 January 1849

'The task of the native newspapers and political associations is identical to the role of the Opposition in the House of Commons in Parliament in England. That is of critically examining government policy to suggest improvements, by removing those parts that will not be to the benefit of the people, and also by ensuring speedy implementation.

These associations ought to carefully study the particular issues, gather diverse relevant information on the nation as well as on what are the possible and desirable improvements, and this will surely earn it considerable influence.'

*Native Opinion*, 3 April 1870.

Source

16వ శతాబ్దపు గ్రంథం అయినటువంటి తులసీ దాస్ యొక్క మొదటి రచన రామ చరిత మానస్ 1810లో కలకత్తా నుండి వెలువడింది. 19వ శతాబ్దం మధ్య నాటికి చవకైన లితో గ్రాఫిక్స్ సంచికలు ఉత్తర భారతదేశ మార్కెట్‌ను ముంచెత్తాయి. 1880 నుండి లక్నోలోని నావల్ కిషోర్ ప్రెస్ మరియు బొంబాయిలోని శ్రీవెంకటేశ్వర ప్రెస్ అనేక మత గ్రంథాలను ప్రాంతీయ భాషలలో ప్రచురించాయి. వీటిని మతానుయాయులు సులభంగా తీసుకొనివెళ్ళి ఏ ప్రదేశంలోనైనా, ఏ సమయంలోనైనా సులభంగా చదివే విధంగా వాటి ముద్రణ ఉంది. వీటిని నిరక్షరాస్యులు అయిన స్త్రీ పురుషుల పెద్ద సమూహాలకు చదివి వినిపించవచ్చు.

కాబట్టి మతాల లోపల, మతాల మధ్య చర్చలను, వాదాలను, వివాదాలను ప్రోత్సహిస్తూ మత గ్రంథాలు విస్తృత ప్రజా సమూహాలకు చేరువయ్యాయి.

గ్రూపుల మధ్య సంఘర్షణాయుత అభిప్రాయాలను ప్రచురించడమే కాకుండా ముద్రణ భారత దేశంలోని వివిధ ప్రాంతాలలోని సమూహాలను, ప్రజలను అనుసంధానం చేసింది. వార్తాపత్రికలు వార్తలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరవేయడం ద్వారా అఖిల భారత గుర్తింపును తెచ్చాయి.

*మూలం D*

వార్తా పత్రికలు ఎందుకు?

'పూనా నివాసి కృష్ణాజి త్రయంబక్ రనడే స్థానికంగా ఆసక్తి కలిగిన ప్రతి అంశంపై ఉపయోగకరమైన సమాచారాన్ని అందించాలనే ఉద్దేశంతో మరాఠీ భాషలో వార్తాపత్రికలను ప్రచురించాలనుకున్నారు. ఇది ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో సాధారణ ప్రయోజనం, శాస్త్రీయ పరిశోధన, పురాతన అంశాలకు సంబంధించిన ఊహా గానాలు, గణాంకాలు, ఉత్సుకతలు, చరిత్ర మరియు భౌగోళిక పరిశోధనలకు సంబంధించిన విషయాలపై స్వేచ్ఛా చర్చకు దారితీసింది. జ్ఞానవ్యాప్తి మరియు ప్రజాప్రయోజనాలపై ఆసక్తి ఉన్న వారందరికీ హృదయపూర్వక ప్రోత్సాహం మరియు మద్దతు అందించారు.

1849, జనవరి 6లో బాంబే *టెలిగ్రాఫ్ మరియు కొరియర్*

దేశీయ వార్తా పత్రికలు మరియు రాజకీయ సంఘాల పని ఇంగ్లాండ్‌లోని పార్లమెంటులో హౌస్ ఆఫ్ కామన్స్ లో ప్రతిపక్ష పాత్రతో సమానంగా ఉంటుంది. అంటే మెరుగుదలను సూచించడానికి ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలించడం, ప్రజలకు ప్రయోజనం కలిగించని భాగాలను తొలగించడం, త్వరితగతిని అమలయ్యేలా చూడడం. ఈ సంఘాలు ఈ ప్రత్యేక సమస్యలను జాగ్రత్తగా అధ్యయనం చేయాలి. దేశానికి సంబంధించిన విభిన్న సమాచారాన్ని సేకరించడంతో పాటు, సాధ్యమైన, అభిలషణీయమైన మెరుగుదలను సూచించాలి. తరువాత తగినంత ప్రభావాన్ని కలుగజేయవచ్చు.

నేటివ్ ఒపీనియన్, 3 ఏప్రిల్ 1870.

# 8 New Forms of Publication

Printing created an appetite for new kinds of writing. As more and more people could now read, they wanted to see their own lives, experiences, emotions and relationships reflected in what they read. The novel, a literary firm which had developed in Europe, ideally catered to this need. It soon acquired distinctively Indian forms and styles. For readers, it opened up new worlds of experience, and gave a vivid sense of the diversity of human lives.

Other new literary forms also entered the world of reading – lyrics, short stories, essays about social and political matters. In different ways, they reinforced the new emphasis on human lives and intimate feelings, about the political and social rules that shaped such things.

By the end of the nineteenth century, a new visual culture was taking shape. With the setting up of an increasing number of printing presses, visual images could be easily reproduced in multiple copies. Painters like Raja Ravi Varma produced images for mass circulation. Poor wood engravers who made woodblocks set up shop near the letterpresses, and were employed by print shops. Cheap prints and calendars, easily available in the bazaar, could be bought even by the poor to decorate the walls of their homes or places of work. These prints began shaping popular ideas about modernity and tradition, religion and politics, and society and culture.

By the 1870s, caricatures and cartoons were being published in journals and newspapers, commenting on social and political issues. Some caricatures ridiculed the educated Indians' fascination with Western tastes and clothes, while others expressed the fear of social change. There were imperial caricatures lampooning nationalists, as well as nationalist cartoons criticising imperial rule.



***Fig. 17 – Raja Ritudhwaj rescuing Princess Madalsa from the captivity of demons, print by Ravi Varma.***
*Raja Ravi Varma produced innumerable mythological paintings that were printed at the Ravi Varma Press.*

# 8 ముద్రణ యొక్క కొత్త రూపాలు

ముద్రణ కొత్త ఆలోచనలతో కూడిన రచనలను సృష్టించింది. ఎక్కువమంది ఇప్పుడు చదువగలిగారు. అందులో వారు తమ సొంత జీవితాలు, అనుభవాలు, భావోద్వేగాలు, సంబంధాలు ప్రతిబింబించేలా ఉండాలని కోరుకున్నారు. ఐరోపాలో అభివృద్ధి చెందిన 'నవల' అనే ఈ సాహితీ రూపం ఈ అవసరాన్ని ఎంతో బాగా తీర్చింది. ఇది చాల త్వరితగతిన విశేషంగా భారతీయ రూపాన్ని, శైలిని సంతరించుకుంది, ఇది పాఠకులకు అనుభవం యొక్క నూతన ప్రపంచాలను తెలుసుకోవడానికి అవకాశమిచ్చింది. మానవ జీవితాల వైవిధ్యాన్ని వ్యక్తపరచింది.

భావగీతాలు, చిన్న కథలు, రాజకీయ, సామాజిక అంశాలపై ఇతర కొత్త సాహిత్య రూపాలు కూడా పఠనా ప్రపంచంలోకి ప్రవేశించాయి. వాటికి ఆధారమైన మానవ విలువలు, సన్నిహిత భావాలను నొక్కి చెప్పడాన్ని బలోపేతం చేశాయి.

19వ శతాబ్దం చివరి నాటికి ఒక కొత్త దృశ్య సంస్కృతి రూపు దిద్దుకుంటూ ఉంది. ప్రింటింగ్ ప్రెస్‌లు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయటంతో దృశ్య చిత్రాలను పెద్దసంఖ్యలో పునర్ ముద్రించవచ్చు. రాజా రవి వర్మ లాంటి చిత్రకారులు తమ చిత్రాలను విస్తృత ప్రభావం కోసం చిత్రీకరించారు. చెక్క దిమ్మలు తయారు చేసే చెక్క నగిషీ పనివారు ప్రింటింగ్ ప్రెస్‌ల వద్ద దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రింటింగ్ ప్రెస్‌ల వారు వారిని ఉద్యోగులుగా నియమించుకున్నారు. చవకగా ముద్రితమైన సామగ్రి, కాలెండర్లు బజారులో సులభంగా లభ్యమయ్యేవి. పేదవారు కూడా వాటిని కొనుక్కొని ఇంటి గోడలపైన, పని ప్రదేశాలలోను అలంకరించుకోగలిగేవారు. ఈ ముద్రిత సామగ్రి ఆధునికత, సాంప్రదాయం, మతం, రాజకీయాలు సమాజం మరియు సంస్కృతికి సంబంధించి జనాదరణ పొందిన భావాలను రూపొందించేవి.



1870ల నాటికి సామాజిక రాజకీయ అంశాలపై వ్యాఖ్యానిస్తూ పత్రికలు, వార్తాపత్రికలలో వ్యంగ్య చిత్రాలు, కార్టూన్లు ప్రచురింపబడ్డాయి. కొన్ని వ్యంగ్య చిత్రాలు భారతీయులకు పాశ్చాత్య అభిరుచులు, దుస్తులపై గల ఆకర్షణను అపహాస్యం చేశాయి. మరికొన్ని సామాజిక మార్పుపై తమ భయాన్ని వ్యక్తం చేసాయి. జాతీయ వాదులను దుమ్మెత్తి పోస్తున్న సామ్రాజ్యవాద వ్యంగ చిత్రాలు, అలాగే సామ్రాజ్య పాలనను విమర్శించే జాతీయవాద కార్టూన్లు ఉన్నాయి.

చిత్రం.17–రవి వర్మ ముద్రిత చిత్రం. యువరాణి మదాలసను రాజా రితుధ్వజ్ రాక్షసుల చెర నుండి విముక్తి కలిగించడం.
రవివర్మ అసంఖ్యాక పౌరాణిక చిత్రాలను చిత్రించారు. అవన్నీ రాజా రవివర్మ ప్రెస్‌లో ముద్రించబడ్డాయి.

### 8.1 Women and Print

Lives and feelings of women began to be written in particularly vivid and intense ways. Women's reading, therefore, increased enormously in middle-class homes. Liberal husbands and fathers began educating their womenfolk at home, and sent them to schools when women's schools were set up in the cities and towns after the mid-nineteenth century. Many journals began carrying writings by women, and explained why women should be educated. They also carried a syllabus and attached suitable reading matter which could be used for home-based schooling.

But not all families were liberal. Conservative Hindus believed that a literate girl would be widowed and Muslims feared that educated women would be corrupted by reading Urdu romances. Sometimes, rebel women defied such prohibition. We know the story of a girl in a conservative Muslim family of north India who secretly learnt to read and write in Urdu. Her family wanted her to read only the Arabic Quran which she did not understand. So she insisted on learning to read a language that was her own. In East Bengal, in the early nineteenth century, Rashsundari Debi, a young married girl in a very orthodox household, learnt to read in the secrecy of her kitchen. Later, she wrote her autobiography *Amar Jiban* which was published in 1876. It was the first full-length autobiography published in the Bengali language.

Since social reforms and novels had already created a great interest in women's lives and emotions, there was also an interest in what women would have to say about their own lives. From the 1860s, a few Bengali women like Kailashbashini Debi wrote books highlighting the experiences of women – about how women were imprisoned at home, kept in ignorance, forced to do hard domestic labour and treated unjustly by the very people they served. In the 1880s, in present-day Maharashtra, Tarabai Shinde and Pandita Ramabai wrote with passionate anger about the miserable lives of upper-caste Hindu women, especially widows. A woman in a Tamil novel expressed what reading meant to women who were so greatly confined by social regulations: 'For various reasons, my world is small … More than half my life's happiness has come from books …'

While Urdu, Tamil, Bengali and Marathi print culture had developed early, Hindi printing began seriously only from the 1870s. Soon, a large segment of it was devoted to the education of women. In




*Fig. 18 – The cover page of* Indian Charivari.
*The* Indian Charivari *was one of the many journals of caricature and satire published in the late nineteenth century.*
*Notice that the imperial British figure is positioned right at the centre. He is authoritative and imperial; telling the natives what is to be done. The natives sit on either side of him, servile and submissive. The Indians are being shown a copy of* Punch, *the British journal of cartoons and satire. You can almost hear the British master say – 'This is the model, produce Indian versions of it.'*

***Source E***

In 1926, Begum Rokeya Sakhawat Hossein, a noted educationist and literary figure, strongly condemned men for withholding education from women in the name of religion as she addressed the Bengal Women's Education Conference:

'The opponents of female education say that women will become unruly … Fie! They call themselves Muslims and yet go against the basic tenet of Islam which gives Women an equal right to education. If men are not led astray once educated, why should women?'

## 8.1 మహిళలు–ముద్రణ

మహిళల జీవితాలు, వారి భావోద్వేగాలను గురించి స్పష్టంగా, వివిధ రకాలుగా మార్కెట్లో రచనలు రావడం ప్రారంభించాయి. అందువలన మధ్యతరగతి కుటుంబాలలో మహిళల చదువు విపరీతంగా పెరిగింది. ఉదారవాద భర్తలు, తండ్రులు తమ మహిళలకు ఇంటి వద్ద విద్యను అందించడం ప్రారంభించారు. 19వ అర్ధ శతాబ్దం తర్వాత నగరాలు, పట్టణాలలో బాలికల పాఠశాలలు ప్రారంభించినప్పుడు వారిని పాఠశాలలకు పంపారు. మహిళలను ఎందుకు విద్యావంతులను చేయాలో వివరిస్తూ మహిళలు వ్రాసిన వ్యాసాలను అనేక పత్రికలు ప్రచురించడం ప్రారంభించాయి. ఇంటి వద్ద చదువుకునేవారికి ఉపయోగపడగల సిలబస్‌ను, తగిన పఠన సామగ్రిని జతపరచాయి.

కానీ అన్ని కుటుంబాలు ఉదారంగా ఆలోచించలేదు. బాలికలు విద్యావంతులైతే వితంతువులు అవుతారని సాంప్రదాయ హిందువులు నమ్మేవారు. ఉర్దూ శృంగార సాహిత్యాన్ని చదివితే ముస్లిం మహిళలు పతితులు అవుతారని ముస్లింలు భయపడ్డారు. తిరుగుబాటు చేసిన మహిళలు కొన్నిసార్లు అలాంటి నిషేధాన్ని ధిక్కరించారు. రహస్యంగా చదవడం రాయడం నేర్చుకున్న ఉత్తర భారత దేశపు సాంప్రదాయ ముస్లిం కుటుంబంలోని బాలిక కథ మనకు తెలుసు. తనకు అర్థం కాని అరబిక్ ఖురాన్ మాత్రమే చదవాలని ఆమె కుటుంబీకులు కోరుకున్నారు. కానీ ఆమె తనసొంత భాషను మాత్రమే చదవడం నేర్చుకోవాలని పట్టు పట్టింది. 19వ శతాబ్దం ప్రారంభంలో, తూర్పు బెంగాల్‌లో సాంప్రదాయ కుటుంబానికి చెందిన రాష్ సుందరి దేవి అనే ఒక వివాహిత తన వంటగదిలో రహస్యంగా చదువుకోవడం నేర్చుకుంది. ఆమె అమరజీవి పేరుతో తన ఆత్మ కథను రాసింది. అది 1876లో ప్రచురించబడింది. ఇది బెంగాలీ భాషలో ప్రచురించబడిన మొదటి పూర్తిస్థాయి స్వీయ చరిత్ర.

ఇప్పటికే సాంఘిక సంస్కరణలు, నవలలు మహిళల జీవితాలలోను, భావోద్వేగాలలోను ఆసక్తిని సృష్టించాయి. అయితే మహిళలు తమ జీవితాలను గురించి ఏమి చెప్పాలనుకుంటున్నారో అనే మరొక ఆసక్తి కూడా ఉంది. 1860ల నుండి కైలాష్‌బాషిని దేబీ వంటి కొంతమంది బెంగాలీ స్త్రీలు, స్త్రీల అనుభవాలను తెలుపుతూ రచనలు చేశారు. ఇందులో స్త్రీలు ఇంట్లో బంధించబడటం, అజ్ఞానంలో ఉంచబడటం, కఠినమైన ఇంటి పని చేయవలసి రావటం మరియు వారు సేవ చేసిన వ్యక్తులచే తృణీకరించబడటం గురించి ఎత్తి చూపుతూ పుస్తకాలు రాశారు. 1880వ దశకంలో ప్రస్తుత మహారాష్ట్రలో అగ్రవర్ణ మహిళల, వితంతువుల దుర్భర జీవితాన్ని గురించి తారాబాయి షిండే, పండిత రమాబాయి వంటి వారు రచనలు చేశారు. సామాజిక కట్టుబాట్లలో బంధించబడిన మహిళకు చదువు యొక్క విలువ ఏమిటో ఒక మహిళ ఒక తమిళ నవలలో ఇలా వ్రాసింది. 'వివిధ రకాల కారణాల వల్ల నా ప్రపంచం చాలా చిన్నది. అందులో సగం కంటే ఎక్కువ సంతోషం నాకు పుస్తకం ద్వారా లభించింది'.

ఉర్దూ, తమిళం, బెంగాలీ మరియు మరాఠీ భాషలలో ముద్రణా సంస్కృతి ముందే అభివృద్ధి చెందింది. కానీ హిందీ ముద్రణ పరంపర 1870 నుండే ప్రారంభమైంది. అయితే అతి త్వరలోనే అందులోని ఎక్కువ భాగం మహిళా విద్యకు కేటాయించబడింది.




చిత్రం. **18** – భారతీయ చరివారి ముఖచిత్రం. పంతొమ్మిదవ శతాబ్దం చివరలో ప్రచురించబడిన వ్యంగ్య మరియు పరిహాసానికి సంబంధించిన అనేక పత్రికలలో భారతీయ చరివారి ఒకటి.
సామ్రాజ్య బ్రిటిష్ బొమ్మ సరిగ్గా మధ్యలో ఉంచబడిందని గమనించండి. అతడు అధికారం చెలాయిస్తూ, సామ్రాజ్య వాద భావంతో ఉన్నాడు. ఏమి చేయాలో స్థానికులకు చెపుతున్నాడు. స్థానికులు అతనికి ఇరువైపులా, దాసులుగా మరియు అణిగిమణిగి కూర్చుంటారు. హాస్య మరియు వ్యంగ్యానికి సంబంధించిన బ్రిటిష్ జర్నల్ పంచ్ కాపీని భారతీయులకు చూపుతున్నాడు. బ్రిటిష్ అధికారి చెప్పేదం మీరు దాదాపు వినవచ్చు – 'ఇది నమూనా, ఇలాంటి భారతీయ రూపాలను తయారు చేయండి.

మూలం *E*

1926లో, ప్రముఖ విద్యావేత్త మరియు సాహిత్యవేత్త అయిన బేగం రోకియా సఖవత్ హుస్సేన్ బెంగాల్ మహిళా విద్యా సదస్సులో ప్రసంగిస్తూ మతం పేరుతో స్త్రీలకు విద్యను నిరాకరించినందుకు పురుషులను తీవ్రంగా ఖండించారు:
'దీని వల్ల స్త్రీలు అదుపు ఆజ్ఞలు లేకుండా పోతారు అని స్త్రీ విద్య వ్యతిరేకులు అంటున్నారు. వారు తమను తాము ముస్లింలుగా పిలుచుకుంటారు. స్త్రీలకు కూడా విద్యావంతులయ్యే సమానహక్కును కల్పించే ఇస్లాం మౌలిక సూత్రానికి వీరు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. విద్యావంతులైన పురుషులు తప్పుదోవ పట్టినప్పుడు, విద్యావంతులైన మహిళలు ఎలా తప్పుదోవ పడతారు?

the early twentieth century, journals, written for and sometimes edited by women, became extremely popular. They discussed issues like women's education, widowhood, widow remarriage and the national movement. Some of them offered household and fashion lessons to women and brought entertainment through short stories and serialised novels.

In Punjab, too, a similar folk literature was widely printed from the early twentieth century. Ram Chaddha published the fast-selling *Istri Dharm Vichar* to teach women how to be obedient wives. The Khalsa Tract Society published cheap booklets with a similar message. Many of these were in the form of dialogues about the qualities of a good woman.

In Bengal, an entire area in central Calcutta – the Battala – was devoted to the printing of popular books. Here you could buy cheap editions of religious tracts and scriptures, as well as literature that was considered obscene and scandalous. By the late nineteenth century, a lot of these books were being profusely illustrated with woodcuts and coloured lithographs. Pedlars took the Battala publications to homes, enabling women to read them in their leisure time.



***Fig. 19 – Ghor Kali (The End of the World), coloured woodcut, late nineteenth century.***
*The artist's vision of the destruction of proper family relations. Here the husband is totally dominated by his wife who is perched on his shoulder. He is cruel towards his mother, dragging her like an animal, by the noose.*



***Fig. 20 – An Indian couple, black and white woodcut.***
*The image shows the artist's fear that the cultural impact of the West has turned the family upside down. Notice that the man is playing the veena while the woman is smoking a hookah. The move towards women's education in the late nineteenth century created anxiety about the breakdown of traditional family roles.*

20 శతాబ్దం ప్రారంభంలో స్త్రీల కోసం కొన్ని సార్లు మహిళా సంపాదకులచే నడపబడిన కొన్ని పత్రికలు అత్యంత ప్రజాదరణ పొందాయి. వారు స్త్రీ విద్య, వైధవ్యము వితంతువుల పునర్వివాహాలు మరియు జాతీయ ఉద్యమం వంటి అంశాలపై చర్చించారు. వారిలో కొందరు మహిళలకు అవసరమైన గృహ సంబంధిత పాఠాలు, ఫ్యాషన్ సంబంధిత పాఠాలు అందించారు. చిన్న కథలు, సీరియల్ నవలల ద్వారా వినోదాన్ని అందించారు.



చిత్రం.19–19వ శతాబ్దం చివరలో వుడ్ కట్ తో ముద్రించిన ఘోర కలి (ప్రపంచ అంతం).
మంచి కుటుంబ సంబంధాల వినాశనం గురించిన కళాకారుడి యొక్క దృష్టి కోణం. ఇక్కడ భర్త భుజం పై కూర్చొన్న భార్య పూర్తిగా ఆధిపత్యం చెలాయిస్తుంది. అతను తన తల్లిని జంతువు లాగా ఉచ్చుతో లాగుతూ క్రూరంగా ప్రవర్తిస్తున్నాడు.

20వ శతాబ్దం ప్రారంభం నుండి పంజాబ్‌లో కూడా ఇలాంటి జానపద సాహిత్యం విస్తృతంగా ప్రచురించబడింది. బాగా అమ్ముడుపోయిన రామ్ చద్దా ప్రచురించిన స్త్రీ ధర్మ విచార్ లో విధేయులైన భార్యలు ఎలా ఉండాలో బోధించాడు. ఇలాంటి సందేశంతోనే ఖాల్సా ట్రాక్స్ సొసైటీ చవకైన చిన్న పుస్తకాలను ప్రచురించింది. వీటిలో చాలా పుస్తకాలు విధేయత గల స్త్రీ యొక్క లక్షణాలను సంవాద రూపంలో వివరించాయి .

బెంగాల్‌లోని సెంట్రల్ కలకత్తాలో గల 'బట్టాలా' అనే ఒక ప్రదేశమంతా ప్రాచుర్యం పొందిన పుస్తకాల ముద్రణ జరిగేది. ఇక్కడ చవక ధరలో మనకు మతపరమైన గ్రంధాలు, అధ్యాత్మిక సాహిత్యం దొరుకుతుంది. అశ్లీలమైన, అసభ్యకరంగా భావించబడే సాహిత్యం కూడా లభిస్తుంది. 19వ శతాబ్దపు చివరి నాటికి ఈ పుస్తకాలు చెక్క అచ్చులు, రాతి అచ్చులతో చిత్రించబడి ఎంతో అందమైన చిత్రాలతో వెలువడేవి. చిరు వర్తకులు బత్తాలా ప్రాంతంలో చేసే ప్రచురణలను ఇంటికి తీసుకువెళ్లేవారు. మహిళలు తీరిక సమయంలో వాటిని చదవడానికి వీలు ఉండేది.



చిత్రం.20–తెలుపు నలుపుల తో వుడ్ కట్ తో చిత్రించబడిన భారతీయ దంపతులు.
పాశ్చాత్య దేశాల సాంస్కృతిక ప్రభావం కుటుంబాన్ని తలకిందులు చేసిందనే చిత్రకళాకారుడి భయాన్ని చూపిస్తుంది. స్త్రీ హుక్కా తాగుతుంటే పురుషుడు వీణ వాయిస్తున్నాడని గమనించండి. పంతొమ్మిదవ శతాబ్దం చివరలో స్త్రీలు విద్యావంతులైతే సాంప్రదాయ కుటుంబ పద్ధతి విచ్ఛిన్నం అవుతుందనే ఆందోళనను సృష్టించింది.



*Fig. 21 – A European couple sitting on chairs, nineteenth-century woodcut.*
*The picture suggests traditional family roles. The Sahib holds a liquor bottle in his hand while the Memsahib plays the violin.*

### 8.2 Print and the Poor People

Very cheap small books were brought to markets in nineteenth-century Madras towns and sold at crossroads, allowing poor people travelling to markets to buy them. Public libraries were set up from the early twentieth century, expanding the access to books. These libraries were located mostly in cities and towns, and at times in prosperous villages. For rich local patrons, setting up a library was a way of acquiring prestige.

From the late nineteenth century, issues of caste discrimination began to be written about in many printed tracts and essays. Jyotiba Phule, the Maratha pioneer of 'low caste' protest movements, wrote about the injustices of the caste system in his *Gulamgiri* (1871). In the twentieth century, B.R. Ambedkar in Maharashtra and E.V. Ramaswamy Naicker in Madras, better known as Periyar, wrote powerfully on caste and their writings were read by people all over India. Local protest movements and sects also created a lot of popular journals and tracts criticising ancient scriptures and envisioning a new and just future.

Workers in factories were too overworked and lacked the education to write much about their experiences. But Kashibaba, a Kanpur millworker, wrote and published *Chhote Aur Bade Ka Sawal* in 1938 to show the links between caste and class exploitation. The poems of another Kanpur millworker, who wrote under the name of Sudarshan Chakr between 1935 and 1955, were brought together and published in a collection called *Sacchi Kavitayan*. By the 1930s, Bangalore cotton millworkers set up libraries to educate themselves, following the example of Bombay workers. These were sponsored by social reformers who tried to restrict excessive drinking among them, to bring literacy and, sometimes, to propagate the message of nationalism.

## Activity

Look at Figs. 19, 20 and 21 carefully.

- What comment are the artists making on the social changes taking place in society?
- What changes in society were taking place to provoke this reaction?
- Do you agree with the artist's view?



*Fig. 22 – Lakshminath Bezbaruah (1868–1938)*

He was a doyen of modern Assamese literature. *Burhi Aair Sadhu (Grandma's Tales)* is among his notable works. He penned the popular song of Assam, 'O Mor Apunar Desh' (O' my beloved land).



*చిత్రం.21–19వ శతాబ్దపు వుడ్ కట్ చిత్రం కుర్చీలపై కూర్చున్న ఐరోపా దంపతులు.*
*ఈచిత్రం సాంప్రదాయ కుటుంబ పాత్రలను సూచిస్తుంది. దొరసాని వయోలిన్ వాయిస్తుండగా, దొరగారు చేతిలో మద్యం సీసా పట్టుకొని ఉన్నాడు.*

## 8.2 ముద్రణ, పేద ప్రజలు

19వ శతాబ్దంలో మద్రాస్ రాష్ట్ర పట్టణాల్లో చాలాచౌకైన పుస్తకాలు మార్కెట్‌కు తెచ్చేవారు, వాటిని వీధి కూడళ్లలో అమ్మేవారు. మార్కెట్‌కు వచ్చే పేద ప్రజలు సైతం వాటిని కొనుగోలు చేసేవారు. 20 శతాబ్దం ప్రారంభం నుండి ప్రజా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం వలన పుస్తకాల అందుబాటు ఎక్కువైంది. ఇలాంటి గ్రంథాలయాలు ఎక్కువగా నగరాలు, పట్టణాలు మరికొన్నిసార్లు సంపన్న గ్రామాలలో ఉండేవి. ధనికులైన స్థానిక దాతలు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని ఒక ప్రతిష్ఠగా భావించేవారు.

19వ శతాబ్దం చివరి నుండి కుల వివక్షత సమస్యల గురించి అనేక ముద్రిత కరపత్రాలలో, వ్యాసాలు రావడం ప్రారంభమైంది. నిమ్న కులాల నిరసన ఉద్యమాలకు మరాఠా మార్గదర్శకుడైన జ్యోతిబా ఫూలే తన గులాంగిరి(1871)లో కుల వ్యవస్థ యొక్క అన్యాయాల గురించి రాశారు. 20వ శతాబ్దంలో మహారాష్ట్రలో బి.ఆర్. అంబేద్కర్ మరియు మద్రాస్‌లో పెరియార్ గా పిలువబడే ఇ. వి రామస్వామి నాయకర్ కులం మీద బలంగా రచనలు చేశారు. భారతదేశంలో ప్రజలంతా వారి రచనలు చదివేవారు. స్థానిక నిరసన ఉద్యమాలు, తెగలు ప్రాచీన మతగ్రంథాలను విమర్శిస్తూ, నూతన న్యాయబద్ధ భవిష్యత్తును కోరుకుంటూ ప్రాచుర్యం పొందిన పత్రికలు, కరపత్రాలు వెలువడ్డాయి.

ఫాక్టరీలలో కార్మికులు ఎక్కువ గంటలు పని చేయవలసి వచ్చేది. కాని వారి అనుభవాలను గురించి రాయడానికి తగిన విద్య వారికి లేదు. కాని కుల, వర్గ దోపిడీల మధ్య గల సంబంధాన్ని చూపుతూ 1938 లో కాశీబాబా అనే కాన్పూర్ మిల్లు కార్మికుడు 'ఛోటే ఔర్ బడే కా సవాల్' అనే పుస్తకాన్ని రాసి ప్రచురించాడు. 1935 మరియు 1955 మధ్యకాలంలో సుదర్శన్ చక్ర పేరుతో రాసిన మరో కాన్పూర్ మిల్లు కార్మికుని కవితలను ఒక చోటికి చేర్చి "సచ్చీకవితాయే" అనే సంకలనంలో ప్రచురించారు.1930 నాటికి బొంబాయి కార్మికులను ఆదర్శంగా తీసుకొని తమను తాము విద్యావంతులను చేసుకోవడానికి బెంగళూరు కాటన్ మిల్లు కార్మికులు లైబ్రరీలను ఏర్పాటు చేసుకున్నారు. వీటికి సంఘ సంస్కర్తలు నిధులు సమకూర్చారు. ఈ సంస్కర్తలు కార్మికులలో మితిమీరిన మద్యపానాన్ని నియంత్రించడానికి, అక్షరాస్యతను తీసుకురావడానికి కొన్నిసార్లు జాతీయవాద సందేశాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు.

### కృత్యం

19, 20 మరియు 21 చిత్రాలను జాగ్రత్తగా చూడండి

- సమాజంలో జరుగుతున్న సామాజిక మార్పులపై కళాకారులు ఎలాంటి వ్యాఖ్య చేస్తున్నారు?
- ఈ ప్రతిచర్యను ప్రేరేపించడానికి సమాజంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయి?
- మీరు కళాకారుడి అభిప్రాయంతో ఏకీభవిస్తారా?



*చిత్రం 22 – లక్ష్మీనాథ్ బెజ్‌బరూహా (1868–1938)*

ఇతను ఆధునిక అస్సామీ సాహిత్య ప్రముఖుడు. బుఢీ అయిర్ సాధు (అమ్మమ్మ కథలు) అతని ప్రముఖ రచనలలో ఒకటి. ఈయన 'ఓ మోర్ అపునర్ దేశ్ (ఓ' నా ప్రియమైన భూమి) అనే ప్రసిద్ధ అస్సామీ పాటను వ్రాసాడు.

## 9 Print and Censorship

Before 1798, the colonial state under the East India Company was not too concerned with censorship. Strangely, its early measures to control printed matter were directed against Englishmen in India who were critical of Company misrule and hated the actions of particular Company officers. The Company was worried that such criticisms might be used by its critics in England to attack its trade monopoly in India.

By the 1820s, the Calcutta Supreme Court passed certain regulations to control press freedom and the Company began encouraging publication of newspapers that would celebrate Britsh rule. In 1835, faced with urgent petitions by editors of English and vernacular newspapers, Governor-General Bentinck agreed to revise press laws. Thomas Macaulay, a liberal colonial official, formulated new rules that restored the earlier freedoms.

After the revolt of 1857, the attitude to freedom of the press changed. Enraged Englishmen demanded a clamp down on the 'native' press. As vernacular newspapers became assertively nationalist, the colonial government began debating measures of stringent control. In 1878, the Vernacular Press Act was passed, modelled on the Irish Press Laws. It provided the government with extensive rights to censor reports and editorials in the vernacular press. From now on the government kept regular track of the vernacular newspapers published in different provinces. When a report was judged as seditious, the newspaper was warned, and if the warning was ignored, the press was liable to be seized and the printing machinery confiscated.

Despite repressive measures, nationalist newspapers grew in numbers in all parts of India. They reported on colonial misrule and encouraged nationalist activities. Attempts to throttle nationalist criticism provoked militant protest. This in turn led to a renewed cycle of persecution and protests. When Punjab revolutionaries were deported in 1907, Balgangadhar Tilak wrote with great sympathy about them in his *Kesari*. This led to his imprisonment in 1908, provoking in turn widespread protests all over India.

*Box 4*

Sometimes, the government found it hard to find candidates for editorship of loyalist papers. When Sanders, editor of the *Statesman* that had been founded in 1877, was approached, he asked rudely how much he would be paid for suffering the loss of freedom. The *Friend of India* refused a government subsidy, fearing that this would force it to be obedient to government commands.

*Box 5*

The power of the printed word is most often seen in the way governments seek to regulate and suppress print. The colonial government kept continuous track of all books and newspapers published in India and passed numerous laws to control the press.

During the First World War, under the Defence of India Rules, 22 newspapers had to furnish securities. Of these, 18 shut down rather than comply with government orders. The Sedition Committee Report under Rowlatt in 1919 further strengthened controls that led to imposition of penalties on various newspapers. At the outbreak of the Second World War, the Defence of India Act was passed, allowing censoring of reports of war-related topics. All reports about the Quit India movement came under its purview. In August 1942, about 90 newspapers were suppressed.

*Source F*

**Gandhi said in 1922:**
'Liberty of speech ... liberty of the press ... freedom of association. The Government of India is now seeking to crush the three powerful vehicles of expressing and cultivating public opinion. The fight for Swaraj, for Khilafat ... means a fight for this threatened freedom before all else ...'

Source

# 9 ముద్రణ మరియు పూర్వ పరిశీలన

ఈస్ట్ ఇండియా కంపెనీకి వలస దేశంగా ఉన్న భారతదేశం 1798 ముందు వరకు పూర్వపరిశీలన (సెన్సార్‌షిప్) గురించి పట్టించుకోలేదు. భారతదేశంలోని కొందరు ఆంగ్లేయులు కంపెనీ దుష్ట పరిపాలనను విమర్శించేవారు. కొందరు అధికారుల నియంతృత్వ పోకడలను అసహ్యించుకునేవారు. ఈ విషయాల గురించిన రాతలను నియంత్రించడానికే కంపెనీ మొదట చర్యలు తీసుకుంది. ఈ విమర్శలను వాడుకొని ఇంగ్లాండ్ లోని తమ విమర్శకులు భారత దేశంలోని తమ వ్యాపార ఏకస్వామ్యంపై దాడి చేస్తారని కంపెనీ ఆందోళన చెందింది.

1820 నాటికి కలకత్తా సుప్రీంకోర్టు పత్రికా స్వేచ్ఛను నియంత్రించడానికి కొన్ని నిబంధనలను విధించింది. కంపెనీ బ్రిటిష్ పరిపాలనను స్తుతిస్తూ రాసే వార్తాపత్రికలను ప్రోత్సహించింది. 1835లో ఇంగ్లీష్ మరియు ప్రాంతీయ భాషా పత్రికలు అత్యవసర పిటిషన్‌లు దాఖలు చేశారు. గవర్నర్ జనరల్ బెంటింక్ పత్రికా చట్టాలను సవరించడానికి అంగీకరించాడు. ఉదారవాద అధికారి అయిన థామస్ మెకాలే మునుపటి స్వేచ్ఛలను పునరుద్ధరిస్తూ కొత్త నియమాలను రూపొందించాడు.

1857 తిరుగుబాటు తర్వాత పత్రికా స్వేచ్ఛ పట్ల వైఖరి మారింది. కోపోద్రిక్తులైన ఆంగ్లేయులు స్థానిక ప్రచురణలను అరికట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక వార్తాపత్రికలు జాతీయవాద భావాలను ప్రేరేపించడంతో బ్రిటిష్ ప్రభుత్వం పత్రికలపై కఠిన నియంత్రణ చర్యల గురించి ఆలోచించడం ప్రారంభించింది. 1878 ఐరిష్ పత్రిక చట్టాల తరహాలో వెర్నాక్యులర్ ప్రెస్ చట్టం ఆమోదించ బడింది. ఈ చట్టం స్థానిక పత్రికలో నివేదికలను మరియు సంపాదకీయాలను సెన్సార్ చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి విస్తృత అధికారాలను ఇచ్చింది. అప్పటినుంచి ప్రభుత్వం వివిధ వరగణాలలో ప్రచురితమయ్యే స్థానిక వార్తావత్రికలను క్రమం తప్పకుండా పరిశీలించేది. ఒక నివేదిక దేశద్రోహమైనదిగా (బ్రిటిష్ వ్యతిరేకమైన) నిర్ధారించినప్పుడు ఆ పత్రికను హెచ్చరించేవారు. హెచ్చరికను పట్టించుకోకపోతే సీజ్ చేయబడేది లేదా ప్రింటింగ్ సామాగ్రి జప్తు చేయబడేది.

అణచివేత చర్యలు చేపడుతున్నప్పటికీ దేశంలోని అన్ని ప్రాంతాలలో జాతీయవాద పత్రికల సంఖ్య పెరిగింది. అవి వలసరాజ్య దుష్ట పరిపాలన గురించి వ్రాసాయి. జాతీయవాద కార్యకలాపాలను ప్రోత్సహించాయి. జాతీయవాద పత్రికల పీక నొక్కే ప్రయత్నం హింసాత్మక నిరసనలను ప్రేరేపించింది. ఇది బాధింపు, నిరసనలు అనే నిరంతర ప్రక్రియకు దారి తీసింది. ఇవి బ్రిటిష్ వారి నియంతృత్వ పరిపాలనను ఎండగట్టడంతో పాటు జాతీయ వాద కార్యకలాపాలను ప్రోత్సహించాయి. 1907లో పంజాబ్‌లో విప్లవకారులను దేశాంతరవాసం పంపినపుడు బాలగంగాధర్ తిలక్ తన 'కేసరి 'పత్రికలో వారి గురించి చాలా సానుభూతితో రాశాడు. 1908లో అయనకు జైలుశిక్ష విధించడం భారతదేశం అంతటా విస్తృతస్థాయి నిరసనలకు దారితీసింది.

*బాక్స్ 4*

కొన్నిసార్లు, తమ అనుకూల పత్రికలకు సంపాదకులను కనుగొనడం ప్రభుత్వానికి కష్టమైంది. 1877లో స్థాపించబడిన స్టేట్స్‌మాన్ పత్రిక సంపాదకుడు శాండర్స్‌ను సంప్రదించారు, తన స్వేచ్ఛను కోల్పోయి నందుకు తనకు ఎంత చెల్లిస్తారని మొరటుగా అడిగాడు. ఇది ప్రభుత్వ ఆదేశాలకు కట్టుబడి ఉండవలసి వస్తుందని భయపడి 'ది ఫ్రెండ్ ఆఫ్ ఇండియా' పత్రిక ప్రభుత్వ రాయితీని నిరాకరించింది.

*బాక్స్ 5*

ప్రభుత్వాలు ప్రచురణను నియంత్రించడానికి అణిచి వేయడానికి చేసే ప్రయత్నాన్ని బట్టి ప్రచురణ యొక్క శక్తి కనిపిస్తుంది. వలస ప్రభుత్వం భారత దేశంలో ప్రచురితమైన అన్ని పుస్తకాలు, వార్తాపత్రికలను నిరంతరము నిఘావేసి ప్రచురణను నియంత్రించడానికి అనేక చట్టాలను చేసింది.

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో డిఫెన్స్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం 22 పత్రికలు సెక్యూరిటీలను చూపించాల్సి వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడవడం ఇష్టంలేని 18 పత్రికలు మూసివేసారు. 1919లో రౌలత్ నేతృత్వంలో ఇచ్చిన రాజ ద్రోహ కమిటీ నివేదిక వార్తాపత్రికలపై జరిమానాలు విధించేందుకు గల, నియంత్రణలను మరింత బలోపేతం చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సమయంలో భారత రక్షణ చట్టం ఆమోదించబడి యుద్ధ సంబంధిత అంశాలు, వార్తలను సెన్సార్ చేయడానికి అనుమతించింది. క్విట్ ఇండియా ఉద్యమం గురించిన అన్ని వార్తలు దీని పరిధిలోకి వచ్చాయి. 1942 ఆగస్టులో దాదాపు 90 వార్తాపత్రికలు అణచివేయబడ్డాయి.

*మూలం F*

**1922 లో గాంధీ ఇలా అన్నారు:**

ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తీకరించే, పెంపొందించే వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛ, సమావేశమయ్యే స్వేచ్ఛ–అనే ఈ మూడు శక్తివంతమైన సాధనాలను అణచివేసేందుకు ఇప్పుడు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. స్వరాజ్యం కోసం, ఖిలాఫత్ కోసం... అంటే ఈ ప్రమాదకర పరిస్థితిలో ఉన్న స్వేచ్ఛ కోసం పోరాటం .

మూలం

## Write in brief

1. Give reasons for the following:
   a) Woodblock print only came to Europe after 1295.
   b) Martin Luther was in favour of print and spoke out in praise of it.
   c) The Roman Catholic Church began keeping an Index of Prohibited books from the mid-sixteenth century.
   d) Gandhi said the fight for Swaraj is a fight for liberty of speech, liberty of the press, and freedom of association.
2. Write short notes to show what you know about:
   a) The Gutenberg Press
   b) Erasmus's idea of the printed book
   c) The Vernacular Press Act
3. What did the spread of print culture in nineteenth century India mean to:
   a) Women
   b) The poor
   c) Reformers

Write in brief

## Discuss

1. Why did some people in eighteenth century Europe think that print culture would bring enlightenment and end despotism?
2. Why did some people fear the effect of easily available printed books? Choose one example from Europe and one from India.
3. What were the effects of the spread of print culture for poor people in nineteenth century India?
4. Explain how print culture assisted the growth of nationalism in India.

Discuss

## Project

Find out more about the changes in print technology in the last 100 years. Write about the changes, explaining why they have taken place, what their consequences have been.

Project

## క్లుప్తంగా వ్రాయండి

1. క్రింది వాటికి కారణాలు తెలియజేయండి.
   ఏ) వుడ్ బ్లాక్ ప్రింట్ 1295 తర్వాత మాత్రమే ఐరోపాకు వచ్చింది.
   బి) మార్టిన్ లూథర్ ముద్రణకు అనుకూలంగా ఉండి ప్రశంసిస్తూ మాట్లాడారు.
   సి) 16 శతాబ్దం మధ్య నుండి రోమన్ క్యాథలిక్ చర్చి నిషేధిత పుస్తకాల సూచికలను పెట్టడం ప్రారంభించింది.
   డి) స్వరాజ్యం కోసం పోరాటం అంటే వాక్ స్వాతంత్రం, పత్రిక స్వేచ్ఛ మరియు సంఘాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం అని గాంధీ చెప్పారు.
2. మీకు తెలిసిన వాటిని గురించి సంక్షిప్త సమాచారం రాయండి.
   ఏ) గూటెన్ బర్గ్ యంత్రం
   బి) ముద్రిత పుస్తకం గురించి ఎరాస్మస్ భావన
   సి) వెర్నాక్యులర్ ప్రెస్ చట్టం
3. 19వ శతాబ్దంలో భారత దేశంలో ముద్రణా సంస్కృతి వ్యాప్తిని వీరు ఎలా అర్థం చేసుకున్నారు?
   ఏ) మహిళలు
   బి) పేదలు
   సి) సంస్కర్తలు

## చర్చించుము

1. 18వ శతాబ్దపు ఐరోపాలోని కొందరు వ్యక్తులు ముద్రణా సంస్కృతి చైతన్యాన్ని తీసుకువస్తుందని, నిరంకుశత్వాన్ని అంతం చేస్తుందని ఎందుకు భావించారు?
2. చౌకగా లభించే ముద్రిత పుస్తకాల ప్రభావము గురించి కొందరు ఎందుకు భయపడ్డారు? ఐరోపా నుండి ఒక ఉదాహరణను భారతదేశం నుండి ఒక ఉదాహరణను ఇవ్వండి.
3. 19వ శతాబ్దపు భారతదేశంలోని పేద ప్రజలపై ప్రచురణ సంస్కృతి వ్యాప్తి ప్రభావాలు ఏమిటి?
4. భారతదేశంలో జాతీయవాదం పెరగడానికి ముద్రణా సంస్కృతి ఎలా సహాయపడిందో వివరించండి?

## ప్రాజెక్టు

గత 100 ఏళ్లలో ప్రింట్ టెక్నాలజీలో వచ్చిన మార్పుల గురించి మరింత తెలుసుకోండి. మార్పుల గురించి వ్రాయండి, అవి ఎందుకు జరిగాయి, వాటి పరిణామాలను తెలపండి.

# WORLD MAP



# EUROPE MAP



# FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

**- Constitution of India,**
Part IV A (Article 51 A)

## Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children.
- Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education.
- No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time.
- Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.